THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

*Sixtyninth day of the First Session of the Andhra Pradesh Legislative Assembly*

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Friday, the 23rd February, 1968.*

The House met at Half-Past-Eight of the Clock

*(Mr. Speaker in the Chair)*

### PAYMENT OF HIGH PRICE FOR TRANSMISSION UNITS

1161—

*2698-(A) Q — Sarvasri T C Rajan (Palamaner) and A Eswara Reddy (Tirupathi) —Will the hon the Chief Minister be pleased to state

(a) whether it is a fact that the Electricity Board has paid abnormally high price over and above the estimated price for the four transmission units which were recently commissioned at Kothagudem Thermal Stations,

(b) if so, what was the original quotation given by Hitachi Company of Japan,

(c) what made the Government to enhance the rate, and

(d) what is the amount paid to that company apart from original estimation?

The Chief Minister (Sri K Brahmananda Reddy).—(a) No Sir,

(b), (c) and (d) The original quotations given by Hitachi Company for 1st and 2nd stages were Rs 296 94 lakhs and Rs. 255 36 lakhs respectively The final price schedule also was substantially the same. However, an additional amount of Rs 25 lakhs was paid for accelarating the programme of erection and commissioning necessitated by acute power shortage then prevailing in the State.

(శ్రీ) టి సి. రాజన్: — దీన్ని accelarate చేయడానికి అదనంగా Pay చేశాం అన్నారు ఇక్కడ power అంతా accelarate చేయడానికి, దానిని supply చేయడానికి సరిగా lines వేయడానికి అదనంగా pay చేయవలసిన అవసరం ఏమి వచ్చింది

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — మొట్ట మొదటి Programme ప్రకారం 4 Units April 65 కి మొదలు పెట్టేటట్లు, July 65, October 65, January 1966 మొదలు పెట్టేటట్లు, దాని తర్వాత 10 నెలలు దాని erection కి Turbo Generation erection కి పడుతుంది దాని Commission చేయాలంటే 2 నెలలు దాని test కి పడతుంది, అది మీకు తెలుసు మనశాసనసభలో కూడా చాలాసార్లు ప్రశ్నలు వచ్చాయి మనకు Auto Power Supply ఉండటంవలన మైసూరు నుంచి అయితే 10 8 లేక 11 పైసలు లేక కొన్నిచోట్ల 13 పైసలకు అవటం అక్కడ Fargo Gas Set లకు 45–50 పైసలు ఖర్చు కావటం జరుగుతోంది. అందువల్ల వాళ్ళతో agreement అయిన 4 నెలల advance గా వచ్చేట్లు agreement చేసుకొని కార్యక్రమానికి వచ్చాం

శ్రీ ఆర్ రాజగోపాలరెడ్డి (లక్కిరెడ్డిపల్లి) — ఎప్పుడైనా contract enter అయినప్పుడు కొన్ని agreement చేసుకొంటాం ఒక రేటు నిర్ణయిస్తాం. తర్వాత ఏది అయినాపస్తే రేటు మారుస్తాం కాని ఎట్లా ఈ రేటు మార్చారో నాకు అర్థం కావటంలేదు ప్రభుత్వం ఏ విధంగా దీనిని nullify చేసి, క్రొత్త agreement చేసింది?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — Nullify ఏమీ లేదండి. ఇది వరకు ఒక programme ఉంది దాని ప్రకారంగా ఒక programme ఉంది. ఆ programme తారీఖుకు 4 నెలల ముందు దీనిని commission చేయాలన్నప్పుడు వాళ్లకు extra pay చేస్తాం జపాన్ నుంచి extra engineers ను తీసుకొని వచ్చి, చేశారు కాబట్టి ఎక్కువ ఖరీదు అయింది. కాబట్టి, అటువంటి agreement కావలసి వచ్చింది

శ్రీ జి. శివయ్య (పుట్టూరు) — 'A' కి సమాధానం ఇస్తూ 'No' అని చెప్పారు దీనిలో Board has paid abnormally high price above the estimate amount అని ఉంది. దానికి మరేమి అయినా Revised estimate వేసి, Pay చేశారా? ఆ వివరాలు చెబుతారా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — నేను చెప్పానుగదండి. Abnormally high price అంటే కాదని చెప్పాను. మొత్తం కంట్రాక్టు చేసింది 5 కోట్లు చిల్లర ఉంది. మనం Advance ఇచ్చింది. మనం ఇతర రాష్ట్రాలకు supply ఇచ్చేది లెక్క వేసుకొంటే ముందు Commission చేసినందువల్ల మనం వాడుకొన్నది లెక్క వేసుకొంటే This is quert properly compensated Sir

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి):— కొంత కలిసి వస్తుంది. అది అట్లా ఉంచండి అసలు 25 లక్షలు outright rebate గా ఇచ్చారా? లేక gratuity గా ఇచ్చారా ? త్వరాగా చేసినందువల్ల ఇచ్చారా? త్వరగా చేస్తే అసలు Estimates మార్చలేదు.

Sri K. Brahmananda Reddy .—Rs 25 lakhs was paid as a package deal saying that they should commission like this and the extra cost they will have to incur and for all that this money is paid.

శ్రీ పి సుబ్బయ్య (ఎర్రగొండిపాలెం) — అధ్యక్షా! Extra cost లోనే వారికి ఎక్కువ price లభిస్తుందా? అని అంటే ఆ extra cost ఎక్కువ price కి దారితీస్తుంది 25 lakhs extra cost దీనిలో include అయి ఉందని అన్నారు extra cost అన్నప్పుడు high price పొందడానికి దోహదం ఇస్తుంది కదండీ?

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి — అది కాదండి తొందరగా చేస్తే ఇంత డబ్బు ఇస్తాం అన్నాం డిశంబరు 66 లో రావలసింది జూన్ 66 లో వచ్చింది మార్చి 67 లో కావలసింది. నవంబరు 66 లో వచ్చింది అక్టోబరు 66 లో రావలసింది మార్చి 67 లో వచ్చింది June 68 లో రావలసింది జూలై 67 లో వచ్చింది

శ్రీ సి వి కె రావు (కాకినాడ) — ముఖ్యమంత్రిగారు abnormally high price కాదని అన్నారు 25 లక్షలు normally high price అని ఒప్పుకొంటారా? ఇటాలియన్ కంపెనీతో దీనిని తగ్గించాలని ఏమి అయినా bargain చేశారా ?

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి — అదంతా కూడా Deal చేశాం. ఈ 25 లక్షలలో Unit No I కి 7 లక్షలు extra అయింది Unit No II కి 8.4 లక్షలు extra అయింది

Mr. Speaker —Say 25 lakhs extra

Sri K Brahmananda Reddy —Yes, Sir

### AIR STRIP AT SRISAILAM

1162—

*1597-Q —Sri P O Satyanarayana Raju (Yemmiganur) — Will hon the Chief Minister be pleased to state

(a) whether there are proposals before the Government to construct an Air Strip near Srisailam ,

(b) if so, whether all the preliminaries have been observed, and

(c) when is it likely to be made open for air travel ?

Sri K Brahmananda Reddy —(a) The proposal relating to the construction of an Air Strip near Srisailam Project had been examined and was deferred by the Srisailam Control Board at its meeting held on 28-12-65, pending acquisition of an Air Craft by the State Government

(b) A suitable site for the air Strip had been selected after investigation by competent Officers.

(c) Does not arise at this stage in view of the answer to clause (a)

శ్రీ జి. శివయ్య — తిరుపతి ప్రక్క ఒక air strip తీసుకువస్తారని తెలుస్తోంది అది నిజమేనా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — తిరుపతిలో Air Strip కావాలని కోరుతున్నాం. Air Officers కూడా కొంత మంది చూశారు దానికి కొన్ని లక్షలు ఖర్చు అవుతుందన్నారు దానికి దేవస్థానంవారు సగం పెట్టుకొంటాం అంటున్నారని విన్నాను. నాకు పూర్తిగా తెలియదు అది ముందు రోజులలో చెబుతాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — ఆంధ్రప్రదేశ మొత్తంలో తిరుపతి, శ్రీశైలం, కర్నూలు, గుంటూరు, విశాఖపట్టణం, శ్రీకాకుళం వీటన్నింటికి air strips ఏర్పాటుచేస్తే Ist Class Railway Ticket తో సమానంగా Air Lines నడుపుతాం అని ఎవరైనా ప్రైవేట్ వ్యక్తులు ప్రభుత్వం దగ్గరకు వచ్చారా ? అది ఏమి అయినా ఆలోచనలో ఉందా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — ఎవ్వరూ మా దగ్గరకు రాలేదండి. కాని కొన్ని అవసరాలు మాత్రం ఉన్నాయి. తిరుపతికి అత్యవసరం మన ప్రాజెక్టులు దగ్గరకూడా చాలా అవసరం. సీలేరు ప్రాజెక్టు దగ్గర పెడతాం అన్నారు. బలిమెల Upper Sileru దగ్గరదగ్గరే ఉన్నాయి. Lower Sileru Upper Sileru క్రింద 20 మైళ్లలో పెడతాం అన్నారు అది మన ఇంజనీర్లు చూచుకోవాలి కొత్తగూడెంలో ఇప్పుడు sink చేసింది ఇక sink చేయబోయేది, 100 కోట్లు ఉంటుంది. కొత్తగూడెంలో ఇప్పుడు complete చేసిన 4 units గాక అక్కడ Reservoir మొదలైనవి ఉంటాయి అది మనకు 170, 180 మైళ్లలో ఉంది అక్కడ Air Strip కావాలి శ్రీశైలంలో ఒక Air Strip కావాలని అంటున్నాం. కాని ఇదంతా ముందు రోజులలో చూస్తాం

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — నేను అడిగింది అది కాదు అధ్యక్షా, కె. ఎల్ రావుగారితోనూ మన Chief Minister గారితోనూ కలుస్తాము అన్నారు. ఆంధ్ర area లో ఒక కంపెనీవారు 50% పెట్టుబడితో Air flights concessional rates పై అంటె Railway first class fare కు దాటకుండా ఏర్పాటు చేస్తామని చెప్పారా ? చెప్పితే consider చేస్తారా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :— యింతవరకు Written proposal లేదు. రెండవది తమకు తెలుసు All these air lines are the concern of the Government of India business There is no private operator excepting some people who own some, not for commercial traffic అది ఆలోచించవలసి వుంటుంది When a firm proposal comes, then it has got to be examined in consultation with the Government of India

శ్రీ ఆర్ రాజగోపాలరెడ్డి — బెంగుళూరు, కడప, హైదరాబాదులకు fortnightly trips గాని weekly trips గాని ఏర్పాటు చేయడానికి ఆలోచన వుందా ?

Sri K Brahmananda Reddy —At the present moment of course we have got an airstrip at Cuddapah At present, the traffic would not justify the route from Bangalore/Cuddapah/Madras.

## COMMITTEE HEADED BY SECRETARY, MINISTRY OF IRRIGATION AND POWER TO REVIEW N S DAM

1163—

* 1496 (Q) Q —Sri Vavilala Gopalakrishnayya —Will hon the Chief Minister be pleased to state

(a) whether the Government are aware of a Committee constituted and headed by Sri K P Mathrani, Secretary, Ministry of Irrigation and Power, Government of India to review the progress of Nagarjunasagar Project,

(b) if so, what was their view on the progress of Nagarjunasagar Project, and

(c) whether they recommended funds for the completion of the Project?

Sri K Brahmananda Reddy —(a) Yes, Sir

(b) and (c) The Nagarjunasagar Project has not yet been taken up for review by the Committee

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —అధ్యక్షా. వారు నాగార్జునసాగర్ కు వచ్చి దర్యాప్తు చేస్తున్నప్పుడు నేను వారితో కలిశాను నాగార్జునసాగర్ reference దానిలో వుంది. రిపోర్టు ఏమైనా వ్రాస్తారా అని అడిగాను వారి రిపోర్టు వ్రాశారా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — వారి కమిటీ తరఫున నాకు ఏమీ రిపోర్టు రాలేదు.

శ్రీ యన్. రాఘవరెడ్డి ( నక్రెకల్ ) — అధ్యక్షా, యీ సంవత్సరం నాగార్జునసాగర్ ఎడమ కాల్వలో ఎంతవరకు నీళ్లు యిస్తారు? 44 వ మైలువరకు కాకుండా అదనంగా ఎంతవరకు యిస్తారు?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — నేను Budget speech లో మనవి చేశాను. యిప్పుడు వున్న మన డబ్బు కేటాయింపును బట్టి left canal క్రింద 23 thousand acres కు right canal క్రింద 30 thousand కు అదనంగా ఈ June, July నాటికి మనవి చేశాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — యీ సంవత్సరం 8 కోట్లకన్న అదనంగా Central Government యిస్తానన్నది ఏమైంది? లేక యీ 8 కోట్లతో సర్దుకోవాలా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — ప్రయత్నం వుంది. లేకపోలేదు. మనం చెప్పుతూ నేవున్నాము. Central Water Power Commission వారు Irrigation Ministry వారు నాగార్జునసాగర్, గండక్ మొదలైన ప్రాజెక్టులకు additional assistance యిచ్చినట్లయితే food production కు help చేస్తుందని అన్నారు. Probably it is under the sympathic consideration of the Government of India

EXTRACTION OF OIL FROM CASHEWNUT SHELL

1164—

* 1916 Q — Sri N Ramulu —Will the hon Minister for Industries be pleased to state

(a) whether the Government are aware that oil useful for painting of ships can be extracted from the cashewnut shell as it is done in Kerala State and

(b) if so, there is any proposal to start a factory to extract such oil in the State ?

[The Minister for Law deputised the Minister for Industries and answered the question]

Sri K V Narayana Reddy —(a) Yes, Sir.

(b) No, Sir.

ఒక గౌరవ సభ్యుడు —ఈ Cashew-nut oil extract చేసే machinery వుందా ?

శ్రీ కె వి. నారాయణరెడ్డి .—cashew-nut oil extract చేసేదానికోసం మనదగ్గర schemes వున్నాయి Factory setup కాలేదు Director of Industries అటువంటి scheme తయారు చేశారు. 31 లక్షల 25 వేల రూపాయలు తయారు అవుతుంది. 3 లక్షల 25 వేలు ఆదాయం వస్తుంది.

శ్రీ కె ప్రభాకరరావు —అధ్యక్షా, East Godavari District లో వేలూరిలో Cashew Industry చాలా ఎక్కువగావుంది అక్కడ oil extracting కోసం ప్రయత్నం చేస్తారా ?

శ్రీ కె. వి నారాయణరెడ్డి —శ్రీకాకుళం, విశాఖ, గుంటూరు జిల్లాలలో 41 వేల టన్నుల Cashew ఉత్పత్తి అవుతోంది దీనినుండి 13 వేల టన్నుల Cashew nut వస్తుంది. వీటిని export చేస్తున్నాము కేరళకు. ఇక్కడ మనకు factory లేదు Private Sector లో దీనిని takeup చేయాలని ప్రయత్నము చేస్తున్నారు.

శ్రీ టి. నాగేశ్వరరావు (మంగళగిరి) —Cashew-nut industrial units ఎన్ని వున్నాయి ? Modernise చేయడానికి పద్ధతులు ఉన్నాయా ?

శ్రీ కె వి. నారాయణరెడ్డి .—30 ఫ్యాక్టరీలు ఉన్నాయి. బాగానే పని చేస్తున్నాయి.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) —అధ్యక్షా, యీ Cashew-nut units Co operative basis లో పెట్టారు అవి—ఎలాగ పనిచేస్తున్నాయి. గుంటూరుజిల్లా చీరాలలో యిలాంటివి పెట్టారు అవి ఎలా పని చేస్తున్నాయి?

శ్రీ కె. వి. నారాయణరెడ్డి :—ప్రత్యేక ప్రశ్న.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఈ Cashew-nut మనం పంపిస్తున్నాం Shell పంపడంలేదు ఈ shell నుంచే oil వస్తుంది. ఈ shell నుంచి oil extract చేస్తే Commercial basis లో ఉపయోగపడుతుంది

శ్రీ కె. వి. నారాయణరెడ్డి :— Pursue చేస్తున్నాము Private parties ముందుకు రావడంలేదు. Schemes వున్నాయి

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— Third plan, Fourth plan అంటే ఎట్లా ? Raw material వూరికే పోతోంది.

శ్రీ కె. వి. నారాయణరెడ్డి :— ప్రయత్నం జరుగుతుంది.

WHITE STONE TAKEN BY CENTRAL GOVERNMENT

1165—

* 1485 (K) Q.—Sri K. Muniswamy (Satyavedu) :—Will the hon. Minister for Industries be pleased to state :

(a) the quantity (in tonnes) of white stone being taken away by the Central Government from Varadayapalam firka Satyavedu Taluk, Chittoor District for the construction of double line ;

(b) the extent of land in which quarries of the said stone are existing ; and

(c) the income being derived by the Government from the said quarries ?

Sri K. V. Narayana Reddy :—(a) 540 tonnes.

(b) S. No. 63-B grazing ground poramboke extent 198.94 acres of Nelavoy Village Satyavedu Taluk, Chittoor District.

(c) Rs. 207.30.

శ్రీ కె. మునుస్వామి :— ఈ metal సత్యవేడు తాలూకాలో చాలా ఎక్కువగా వుంది. ఈ metal Central Government వారు contractors రోజుకు అధమపక్షం వెయ్యి లారీలు తోలి double lines కు వుపయోగిస్తున్నారు Auction కు గాని పెట్టితే యీ contractors ద్వారా మనకు డబ్బు రావడానికి అవకాశం వుంది. ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ కె. వి. నారాయణరెడ్డి :— ప్రస్తుతం తహశీల్దారు permits ద్వారా యిస్తున్నారు. వారు చెప్పిందికూడా ఆలోచిస్తాం

DOBIKHANA AT GUDIVADA

1166—

* 2272 Q.—Smt. M. Kasturi Devi (Gudiwada) :—Will the hon. Minister for Municipal Administration be pleased to state :

(a) whether Government propose to construct a Dobikhana at Gudiwada Town, Krishna District ; and

(b) if so, when ?

The Minister for Municipal Administration ( Sri N Chenchurama Naidu ) —(a) No, Sir.

(b) Does not arise

(ఎ) లేదండి

(బి) ఉత్పన్నం కాదండి.

శ్రీమతి ఎం కస్తూరీదేవి:—అధ్యక్షా షుమారు 60 వేల జనాభా గలిగినటువంటి యీ town లో రజకులకు ఏ విధమైన సదుపాయాలు లేనందువల్ల చాలా యిబ్బందిగా వుంది ఆరోగ్యమే మహాభాగ్యమని మీ కందరికిని తెలుసును. మురికి గుడ్డలు కట్టుకుంటే అనారోగ్యం వస్తుంది అందుచేత వారికి యీసౌకర్యం వెంటనే ఏర్పాటు చేయించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్ చెంచురామానాయుడు .— విజయవాడ మునిసిపాలిటీవారు కొంత భూమి acquire చేయాలని proposal పంపించారు High school కు పడమటి భాగం దోభీఖానాకు acquire చేయాలనే ఆలోచన ఉండేది దాని cost ఒక లక్ష 30 వేలు అవుతుంది దాని విషయం మునిసిపాలిటీవారు ఆలోచించి చేస్తారు

శ్రీ పి. సుబ్బయ్య :— దోభీఖానాలు ఏర్పాటు చేయడానికి మ్యునిసిపాలిటీల ఆర్థిక పరిస్థితి ఎలాగవుందో తెలియజేయమని communication పంపారు ఆ communication ఏమయింది? ప్రభుత్వం సహాయం చేస్తుందా?

శ్రీ ఎన్. చెంచురామానాయుడు .— General గా Municipalities కు instructions పోతాయి. యిది ప్రత్యేకంగా ఒక Municipality కి సంబంధించింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— High school వంటి స్థలం occupy చేస్తాం అంటున్నారు దోభీఖానాలు దూరంగా వుండాలి. ఆ మురికి అంతా students నెత్తిన రుద్దడానికా?

శ్రీ ఎన్. చెంచురామానాయుడు :— అది drop చేశారు. ఒక లక్ష 23 వేలు భరించలేకపోవడంవల్ల వేరే స్థలంకోసం ఆలోచిస్తున్నారు.

ఒక గౌ. సభ్యుడు :— ప్రతి మునిసిపాలిటీలో ఏర్పాటు చేయడానికి యోచన వుందా?

శ్రీ ఎన్ .— చెంచురామానాయుడు :— అక్కడ వుండే అవసరాన్ని బట్టి మ్యునిసిపాలిటీవారు consider చేసి గవర్నమెంటుకు proposal పంపుతారు.

శ్రీ కె. ప్రభాకరరావు :— ప్రస్తుత మునిసిపాలిటీల ఆర్థిక పరిస్థితులను బట్టి వాటికి వచ్చే పన్నులు వారి జీతాలకే సరిపోవడంలేదు అందుచేత పంచాయతీలద్వారా చేయించడానికి ఆలోచన వుందా?

శ్రీ ఎన్ చెంచురామానాయుడు — అటువంటిదేమీ లేదండి.

శ్రీమతి ఎం కస్తూరిదేవి — అధ్యక్షా, గుడివాడ మ్యునిసిపాలిటీలో నూటికి నూరుపాళ్లు పన్నులు వసూలు చేయడం జరుగుతోంది కొంతవరకైనా మేము భరించడానికి సిద్ధంగా వున్నాము. మిగతాది ప్రభుత్వం భరిస్తుందా?

శ్రీ ఎస్ చెంచురామానాయుడు — Proposal materialise అయి వచ్చాక గవర్నమెంటుకు apply చేస్తే ఆర్థిక పరిస్థితులను బట్టి ఆలోచిస్తాం

ELECTRICITY DUES BY FERRO ALLOYS CORPORATION

1'67–

* 1481 (N) Q —Sarvasri Vobbilisetti Rama Rao (Vizianagaram) and A Madhava Rao —Will the Chief Minister be pleased to state

(a) whether it is a fact that Ferro Alloys Corporation, Garividi is due several lakhs of rupees to the Government towards the supply of electricity ,

(b) if so, what was the amount due and for how many months , and

(c) what steps the Government has taken to recover that amount ?

Sri K Brahmananda Reddy —The matter relates to the Andhra Pradesh State Electricity Board The position is as shown below .

| | Rupees | |
|---|---|---|
| Arrears outstanding as on 30-3-1967 (From August 1966 (Part) to February 1967. Service disconnected on 30 3-1967 | 44,15,977.02 | |
| Bank guarantee of Rs 11 00 lakhs encashed and adjusted on 1-4-1967 | 11,00 000 00 | 33,15,977 02 |
| Payment made on 6-5-1967 (Service reconnected on 6-5-1967). | 17,00,000.00 | 16,15 977 02 |
| *Less* amount already collected towards 15% surcharge levied from 1-3-63 to 28-2-66 but kept under arbitration award, collection kept in abeyance in B P Ms No 314 dated 8-5-67 Collection enforced by A P State Electricity Board in B P Ms No 595 dated 12-9-67 Collection of Rs 16 lakhs stayed by the interim order of High Court dated 7-11-67 made absolute in the order dated 30-11-67 pending disposal of main Writ petition | 16,00,000.00 | |
| Balance as on 6-5-1967 | 15,977 02 | |

| | | |
|---|---|---|
| | Balance B. F. | 15,977 02 |
| Bill for March 1967 Rs 4,13,986.80 | | |
| Bill for April 1967 Rs 2,76,777 70 | | |
| | 6,90,764 50 | 6,90,764 50 |
| Service was disconnected for non-payment of this amount on 10-7-1967 | | 7,06,741 52 |
| Service reconnected on 13-7-67 as per High Court Orders | | |
| Consumer paid this balance in 3 instalments as per High Court's Order dated 12 7-1967 as follows | | |
| On 24-7-67 Rs 2,36,000 00 | | |
| On 22-8-67 Rs 2,36,000 00 | | |
| On 22-9-67 Rs 2,34,741 52 | | |
| | 7,06,741 52 | 7,06,741 52 |

C. C. charges bills from May 1967 are paid

Special surcharge of 15% . . Rs 16,00,000 00

This amount was collected by the Electricity Board from the consumer for the period from 1-3-63 to 28-2-66 The consumer went in for arbitration and obtained the award in his favour. This award has been filed by the consumer in the City Civil Court, Hyderabad and Secunderabad for making the award the rule of the Court and Andhra Pradesh State Electricity Board has filed a petition to set aside the award The case is posted to 2-3-1968

శ్రీ వి. రామారావు (విజయనగరము) — ఇది ఒక stage లో 44, 15, 977-02 బాకీ ఉన్నట్లుగా ఈ statement లో చూపించారు. సాధారణంగా ఒక గృహస్థుడు 1 నెలగాని, 2 నెలలు గాని బిల్లు బాకీ ఉన్నట్లయితే ఆ service అప్పు చేయడమో fuse తీసివేయడం జరుగుతుంది. కాని ఇంత బాకీ ఉన్నప్పుడు, ఎందుకు అంతవరకు ప్రభుత్వము నిర్లక్ష్యము చేసింది?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — నిర్లక్ష్యం ఏమీ చేయలేదండి. తమరు statement గనుక చూచినట్లయితే, అంతా వసూలు చేయబడింది. point ఏమిటంటే, అసలు ఒక agreement ఉన్నది, 1959 నుంచి ten years force లో ఉండేటటువంటిది. 1963 లో 15 percent sur charge వేసినారు. దానిపైన arbitration వగైరాలు ఉన్నాయి తరువాత 1966 లో 1-3-66 నుంచి tariff rates Government order ద్వారా ఎక్కువ చేశారు. ఇంతవరకు three lakhs and odd every month బిల్లు ఉండెను. 1-3-66 తరువాత eight lakhs and odd బిల్లు అయినది దాని వల్ల కొంత arrears ఏర్పడినాయి. దానిని వసూలు చేయడం జరిగింది

శ్రీ కె గోవిందరావు (అనకాపల్లి) —ఇప్పుడు 1967 సంవత్సరముతో ఉన్నటువంటి ఈ లెక్కలన్నీ కూడా ఇచ్చారు, ఇంతకు ముందు outstanding arrears అంతా collect చేశామని, కాని 3, 4 ఏళ్లనుంచి కూడా వాళ్లు చాలా బాకీ పడినారు వాళ్ళ మీద తగినటువంటి prosecutionగాని ఇతర చర్య గాని తీసుకోవడం లేదు, అని complaints వస్తున్నాయి అప్పటినుంచి కూడా questions వేస్తూవచ్చినారు మరి, ఏ కారణం వల్ల మీరు ఇంత laxity చూపించడం జరిగిందో చెప్పుతారా!

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి —Laxity ఏమున్నదండి! August 1966 నుంచి ఫిబ్రవరి 16 వరకు ఇది వచ్చింది అసలు బిల్లు two months అయిన తరువాతనే pay చేయవలసిన అవసరం ఉన్నది The delay is about 2 or 3 months The point is, you must also take into consideration that a bill for above 3 lakhs and odd for a month was, by higher tariffs, changing into 8 lakhs and odd

శ్రీ ఎ మాధవరావు (నెల్లూరు) —ప్రతినెల వాళ్ళ మీద జారీచేయడము వాళ్లు ప్రతి నెల కట్టిన తరువాత tariff extension వల్ల ఏమైన arrears అయినాయా, లేక పోతే ప్రతి నెల Electricity Act ప్రకారం జారీ చేయడము, తరువాత వారు కట్టడము, ఆ తరువాత ఏమైనా difference వస్తే make up చేయడంలో ఇదేమైనా వచ్చిందా అని అడుగుతున్నాను

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి — లేదండి. వెనుకటిది కడుతూ ఉన్నారు ఈ ఆగస్టు 66 నుంచి ఫిబ్రవరి 1967 వరకు ఉన్నటువంటి విషయము ఇది.

శ్రీ ఎ మాధవరావు —1966 నుంచి ఫిబ్రవరి 1967 వరకు ప్రతి నెల మీరు notice issue చేస్తూ వచ్చారు ప్రతి నెల వాళ్లు కడుతూ వచ్చారు కట్టిన తరువాత, enhancement of tariff నెల నెల కట్టక పోతే, అది శోచనీయమైన విషయము కదా! మరి దాని విషయం Electricity Department ఏమి చేస్తున్నారో అది ఆలోచించారా?

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి —ప్రతి నెల బిల్లు జారీ చేసి ఉంటారు. In their routine, usual గానే మనము 1-8-66 నుంచి tariff ఎక్కువ చేశాము It is more than double the tariff దాని సందర్భంలో కొన్ని arrears పడినాయి మనకు Bank guarantee 11 లక్షలు ఉన్నది. దాంట్లో అది deduct చేసుకొన్నాము తరువాత, 17 లక్షలు వాళ్లు కట్టినారు. Disconnect చేసినాము Disconnect చేసిన తరువాత మళ్ళీ 17 lakhs కట్టినారు. మళ్ళీ connection ఇచ్చినాము

శ్రీ ఎ మాధవరావు :—అధ్యక్షా, ఇది by-passing the question. నెల నెల notice జారీ చేసిన తరువాత కడుతూ ఉన్నారా! కట్టక పోయినందుకు ఇది accumulation of arrears అంటారా లేక పోతే Monthly arrears అంటారా ఇది! దీనికి సమాధానము చెప్పండి

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి —అంతా కట్టినారు కదా.

Sri A. Madhava Rao —That is a different matter. But are there any lapses on the part of the Electricity Department in issuing demands and collecting the amounts regularly every month ?

Sri K. Brahmananda Reddy —I have to presume that there were no lapses in making a demand

శ్రీ వి. పాలవెల్లి (చోడవరం) :—వారు ఇంత బాకీ పడినప్పుడు, disconnect చేశారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —Disconnect చేశారు.

శ్రీ వై. వెంకటరావు (వేమూరు) :— ఇంత arrears accumulation అయిన తరువాత disconnect చేశారా ! మాకైతే. 10 రోజులకే disconnect చేసి, తరువాత re-connecting charges తీసుకొంటారు కనుక వెంటనే disconnect చేశారా, Arrears accumulate అయిన తరువాత చేశారా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — Service disconnected on 30-3-1967 Then payment was made and then service re-connected on 6-5-1967

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —44 లక్షలు రూపాయలు arrears అయిన తరువాత disconnect చేశారండి.

Mr Speaker —The whole thing has been recovered

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —Surcharge అన్నారు. Surcharge 16 లక్షలు అదనంగా వచ్చింది కాని 46 లక్షలు ఉంటె ఏమిటి ! Surcharge కాకుండా 30 లక్షలు arrears ఉందన్న మాట. 30 లక్షలు arrears అయ్యేంతవరకు outstanding గా ఎందుకు ఉంచారు ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — మనము rate ఎక్కువ చేశాము మన దగ్గర వాళ్ల guarantee 11 లక్షలు ఉన్నది August 1966 నుంచి వచ్చినటువంటి arrears ఎట్లా వసూలు చేసుకోవలెను అనేది ముఖ్యమైన విషయము 11 లక్షలు బిగబట్టు కొన్న తరువాత 17 లక్షలు వాళ్లు కట్టేటట్లు చేశాము కాబట్టి there is no lapse here

శ్రీ ఎస్ వేమయ్య ( సర్వేపల్లి ) — ముఖ్యమంత్రిగారు చెప్పిన దానిలో 11 లక్షలు మన వద్ద ఉంటే, అది బిగబట్టు కొన్నాము అన్నారు, బాగానే ఉంది 11 లక్షలు బిగబట్టుకొంగా, ఇంకా ఎంత arrears అయినారు? ఇది tariff పెంచినందువల్ల accumulation అని సెలవిచ్చారు. Tariff పెరిగిన రోజు నుంచి దరిమిలా ఎంత accumulate అయింది ? Tariff పెరగక ముందు ఆ date వరకు ఉన్నటువంటి arrears ఎంతో చెప్పగలరా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — ఆగస్టు 1966 ముందు arrears లేదు

శ్రీ కె. గోవిందరావు —1963 నుంచి కూడా arrears ఉన్నాయి.

Sri K Brahmananda Reddy —How can it be ?

RELEASE OF TUNGABHADRA WATER

1168

* 1485 (E) Q —Sri S R A S Appala Naidu (Paravada) — Will hon the Chief Minister be pleased to state

(a) whether any obstruction is being caused by the Mysore Government for the release of Tungabhadra water to Andhra, and

(b) if so, the steps taken by the Andhra Pradesh Government thereon?

Sri K Brahmananda Reddy —(a) No, Sir

(b) Does not arise

P R O AT N S DAM

1169

* 1985 Q —Sarvasri R Mahananda (Darsi) and Sri G Suryanarayana (Payakaraopeta) —Will hon the Chief Minister be pleased to state

(a) what are the duties of the Public Relations Officer at the Nagarjunasagar Dam,

(b) what is the total amount incurred annually on P R O and the two Asst P R Os during 1965-66 and 1966-67,

(c) whether it is not advisable to retrench at least two of these posts in view of financial stringency, and

(d) whether there is any Loss or Profit on the Project House and other Guest Houses at the Dam in 1965-66 and 1966-67?

Sri K Brahmananda Reddy —(a) The Public Relations Officer has to receive the visitors and to arrange for their boarding and lodging and to help them to see the places of interest He will also look after the running and maintenance of the rest houses situated at Nagarjunasagar Damsite including lawns and parks attached to them

| | | |
|---|---|---|
| (b) | 1965-66 | Rs 15,889 |
| | 1966-67 | Rs. 17,752 |

(c) The post of P R. O, Nagarjunasagar Project along with the incumbent has been transferred to the 'Janasambandha Sakha' in November' 67 It is not advisable to retrench any of the remaining two posts of Asst Public Relations Officers

(d) There was profit in respect of Project House and loss in respect of other Guest Houses

(శ్రీ) ఆర్ మహానంద — ఈ P R O ను ఇక్కడ ఈ post కు వేసే ముందు, వీరు ఎక్కడ పనిచేస్తున్నారు ? వీరిని Services Commission వారి ఒప్పుదల మీదనే వేశారా?

Sri K Brahmananda Reddy :— He was a Central Government employee Sir, He was brought here and appointed

శ్రీ ఎ. మాధవరావు — ఈ P R O Post లో Engineering Department వారిని వేస్తే బాగుంటుందేమో! వాళ్లు skillful గా ఉంటారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — P R O. కు ఇంజనీర్సుకు ఏమీ సంబంధం లేదు.

శ్రీ ఎ. మాధవరావు — అది కాదు Engineering Department వాళ్లు అంటే, they will be skillful in doing all these things అందులో వారు retrench అవుతున్నారు ఎక్కువగా.

Sri K Brahmananda Reddy – This P R O has done his job exceedingny well

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — ఇప్పుడు జనసంబంధ శాఖకు అప్పచెప్పారు, అంటే హైదరాబాదుకు పంపించారా వారిని?

Sri K Brahmananda Reddy – He is drafted to the Jana Sambandha Department

### Rural Electrification Schemes in Darsi Taluk

1170—

* 104 Q —Sri R Mahananda —Will hon. the Chief Minister be pleased to state

(a) the No and names of Rural Electrification Schemes technically sanctioned in Darsi taluk in Nellore district and estimated cost of each of the said schemes,

(b) the No of schemes in Cl (a) that are now in execution,

(c) what is the policy of the Government in execution of these schemes in giving priority,

(d) whether the Electricity Board officially intimated the panchayat samithi Tarlupadu that Darsi Chandulur Kurichedu scheme and Tarlapadu Naidupalli schemes are sanctioned, and

(e) if so, the reasons for delay in executing the schemes in Cl (d)?

Sri K Brahmananda Reddy —The answer to the question is placed on the Table of the House

## PAPER PLACED ON THE TABLE OF THE HOUSE

*Vide* Answer to L A Question (Starred) No 1170 (*104)

The matter relates to the Andhra Pradesh State Electricity Board.

*(a) the number and names of Rural Electrification schemes technically sanctioned in Darsi Taluk in Nellore District, and estimated cost of each of the said schemes*

The number of sanctioned schemes for extension of supply to villages in Darsi Taluk, Nellore District is 6 The names and the respective cost of those schemes are furnished below

| Sl No | Name of the schemes | Villages covered | Estimated cost |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |
| | | | Rs |
| 1 | E/s to Chandalur and Kurichedu | 1 Chandaluru<br>2 Kurichedu | 2,80,740 |
| 2 | E/s to Turakapalm and other villages | 1 Bellamkonda-varipalem<br>2 East Gangavaram<br>3 Somavarappadu<br>4 Madhavaram<br>5 Daramvaripalem<br>6 Ravanalavaripalem<br>7 Turakapalem | 4,01,770 |
| 3 | E/s to Donakonda | 1 Donakonda | 58,620 |
| 4 | E/s to Mundlamuru | 1 Mandlamuru | 1,77,280 |
| 5 | E/s to 2 Nos lift irrigation loads at Jammalamadaka and Gangannapalem (175 HP) and Maralla and other villages in Ongole and Darsi Taluks | 1 Ramayapalem } Ongole taluk of Guntur District<br>2 Thimmayapalem }<br>3 Bhatlapalli<br>4 Nuxellapalli<br>5 Khambhampadu<br>6 Gangannapalem<br>7 Maralla<br>8 Jammalamadaka | 5 26,300 |
| 6 | E/s to Pothakamuru and 8 other villages | 1 Virayapalem (East)<br>2 Pothakamuru<br>3 Botlapalem<br>4 Cheruvukemmapalem<br>5. Saravamitta<br>6 Seethasagaram<br>7 Singanapalem<br>8 Dosakayalapudu<br>9 Totavenganapalem | 4,12,000 |

*(b) the number of schemes in Clause (a) that are now in execution,*

Two schemes, viz , (1) extension of supply to Donakonda and (2) extension of supply to Pothakamuru and 8 other villages referred to above.

*(c) what is the policy of the Government in execution of these schemes in giving priority*

The extension schemes for supply of electricity to villages etc sanctioned by the Board and its officers are taken up for execution subject to availability of budget provision and according to priorities fixed in B. P Ms Nos 511 dated 21-12 61 508 dated 25-8-1966 and 649 dated 2-12 1966 However, during the current year 1967 68, due to paucity of funds, it has been decided that with the available provision the incomplete works in about 552 villages where 60% of works had been completed, will be completed

*(d) whether the Electricity Board officially intimated the Panchayat Samiti, Tarlupadu that Darsi-Chandaluru Kurichedu scheme and Tarlapadu-Naidupalli schemes are sanctioned, and*

In Board's letter No 183 B2/65-3 dated 22-5-1965, the President, Panchayat Samiti, Tarlupadu was informed that the scheme for extension of supply to Chandaluru and Kurichedu in Darsi Taluk had been sanctioned He was also informed that Tarlapadu and Nayadupalli in Podili Taluk, Nellore District were investigated and that a scheme was formulated and it was under examination of the Chief Engineer for Electricity (Operation)

*(e) if so, the reasons for delay in executing the schemes in col (d)*

The President, Panchayat Samiti, Tarlupadu, has not been informed that the schemes will be taken up for execution The schemes could not be taken up for execution due to paucity of funds

GOVERNMENT BLOCK GLASS FACTORY

1171—

* 3298 Q —Sri Badrivishal Pitti (Maharajgung) —Will the hon Minister for Industries be pleased to state

(a) the name of the place where Government Block Glass Factory is situated,

(b) when it has been established, and

(c) the amount of expenditure incurred so far on the said factory from the date of starting ?

Sri K V Narayana Reddy —(a) At Gudur in Nellore District

(b) 1955–A D

(c) Rs 3,24,128/—upto 31-3-1967

శ్రీ ఎ మాధవరావు: — ఈ గ్లాస్ ఫ్యాక్టరీ మన రాష్ట్రంలో ఉన్నటువంటి ముఖ్యమైన ఫ్యాక్టరీలలో ఒకటి. అట్లా ఉండికూడ—గవర్నమెంట్ అశ్రద్ధవల్ల గవర్నమెంట్ దానిని బాగా నడపకపోయినందువల్ల యీ రోజు లాస్ వస్తున్నదంటున్నారు. అది సక్రమంగా సవ్యంగా నడిపే పద్ధతులు ఆలోచించి సక్రమంగా నడుపుతారా? ఇపుడు మీరు దానిని స్మాల్ స్కేల్ ఇండస్ట్రీగా మార్చారు అట్లాకాకుండా దానికి ఒక పథకం నిర్ణయించి సక్రమంగా నడపుతారా అని అడుగుతున్నాను.

శ్రీ కె. వి. నారాయణరెడ్డి — ఈ ఫ్యాక్టరీ ఇప్పటిది కాదు. కాంపోజిట్ మద్రాసు స్టేటులో 1949 లో స్కీము వేసి—1955 నుండి దీనికి ఆదాయం 82,800 రు లు వస్తాయని అనుకొనిచేశారు అక్కడ బెంగుళూరు బెడ్ ట్రయినింగ్ సెంటర్స్ అని ఉండేవి. వాటిని ఫీడ్ చేయటానికి, ఆ ట్రయినీస్‌ను ఫీడ్ చేయాలని ఆలోచించి యీ ఫ్యాక్టరీ పెట్టబడింది. కాని 1955 నుండి 62—67 వరకు లాస్ ఏ చూపించబడింది దాని తర్వాత కేబినెట్ 26-10-1965 న మీటింగ్‌లో దానిని అమ్మేయాలని అనుకొన్నారు దానికి ఎడ్వర్‌టైజ్ చేస్తే ఎవరూ రాలేదు దాని తర్వాత—ఇపుడు స్మాల్ స్కేల్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్‌కు దానిని ట్రాన్స్‌ఫర్ చేశారు.

श्री बदरी विशाल पित्ती —इस तरह की जो संस्थाये है उन के लिये क्या एक अलग कारपोरेशन बना कर उस को यह सस्थाये देने की व्यवस्था करेंगे।

श्री के वी. नारायन रेडडी —यह स्माल स्केल इडस्ट्रीज कारपोरेशन को तबादिला किया गया है।

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య.— మనం ఒక్కొక్కటి గవర్నమెంట్ సెక్టార్‌లో పెట్టటం, దానికి నష్టం వచ్చిందని చెప్పటం అలవాటు అయింది ఎపుడూ నష్టజాతకం తప్పితే రెండవది లేదా? అక్కడ ఆఫీసర్‌ను వేశారు. ఆయనమీద శ్రద్ధ తీసుకొనేవాడు లేడు ఆయన అడగిన వస్తువు ఒకటీ ఇవ్వరు. నష్టం వచ్చిందని చెబుతారేమిటి? అది బాగుపడే విషయం ఆలోచిస్తారా లేదా? నష్టం వచ్చిందని అవతల పారేస్తే—మరొకరికి ఇస్తే — వారికి లాభం వస్తే మళ్లీ మనం తీసుకోవటమా?

శ్రీ కె. వి నారాయణరెడ్డి — స్మాల్ స్కేల్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్‌కు ఇచ్చాము వేరే ఎవరికి ఇవ్వటం లేదు.

శ్రీ ఎ. మాధవరావు — మొట్టమొదటి రెండుమూడు సంవత్సరాలు లాభం ఎక్కువ వచ్చింది లాభంతో నడిపారు తర్వాత మనవారి క్రీగంటి చూపు వల్ల నష్టం వస్తోంది.

శ్రీ కె. వి. నారాయణరెడ్డి — లాభం ఎప్పుడూ రాలేదు.

శ్రీ టి. నాగేశ్వరరావు — ఇప్పుడు గ్లాస్ బాటిల్స్ తయారుచేస్తున్నారు.

What are the causes for lower production and higher costs?

శ్రీ కె వి నారాయణరెడ్డి.— దీనికేమీ సంబంధం లేదు. ఇది బ్లాక్ గ్లాస్ ఫ్యాక్టరీ. ఇందులో బేంగిల్స్ ఆర్నమెంటల్ సోఫెస్టిగేటెడ్ వస్తువులు చేయాలని చెప్పి అనుకొన్నారు. ఇది రేర్ కమాడిటీ కాబట్టి దానివల్ల నష్టం వచ్చింది.

శ్రీ టి నాగేశ్వరరావు — అధ్యక్షా, దానిని ఇపుడు గ్లాస్ ఫ్యాక్టరీగా కన్వర్ట్ చేశారు

CONVERSION OF UNRESERVE FORESTS INTO RESERVE FORESTS

1172—

* 2182 Q.—Sri T. Chitti Naidu (Paderu) :—Will the hon. Minister for Municipal Administration be pleased to state:

(a) whether it is a fact that of late unreserve forests are being converted into reserve forests so as to deprive the public of the benefit of the same;

(b) if so, how the public are expected to meet their needs for house construction, agricultural implements, domestic use and where grazing of cattle, goats etc., is to be carried out;

(c) whether the poor shephards and cowhards are being harassed when their cattle go near the Reserve Forest; and

(d) whether Government will consider shifting the Reserve boundary at least 1/2 mile beyond every village?

Sri N. Chenchurama Naidu :—(a) No, Sir. Not in all cases.

(b) Does not arise.

(c) No, Sir.

(d) No, Sir.

శ్రీ టి. చిట్టినాయుడు :— విశాఖజిల్లా పాడేరు తాలూకా ఏజన్సీ గ్రామాలకు అనుకొని ఫారెస్ట్ రిజర్వ్డ్ లైను వేస్తున్నారు అందువల్ల ఆ ఏజన్సీ గ్రామాలన్నింటిలో కనీసం నాలుగు ఫర్లాంగులు దూరం ఉండేటట్లు ప్రతి ప్రజలకు చాలాయిబ్బందిగా యున్నది ఆ ఏజన్సీ గ్రామంతోకూడ ఫారెస్ట్ రిజర్వు లైన్ పొడిగించటానికి ఏమైనా అవకాశం ఉన్నదా? అని ప్రశ్నిస్తున్నాను.

శ్రీ ఎన్. చెంచురామానాయుడు :— ఇంతకుముందు వేసిన రిజర్వు ఫారెస్ట్ లైన్స్ అన్ని 3, 4 ఫర్లాంగుల దూరంలో ఉన్నవి ఇటీవల కొన్ని గ్రామాలు షిఫ్ట్ అయి కొత్త గ్రామాలు వచ్చినచోట్ల రిజర్వు ఫారెస్ట్ దగ్గరగా ఉంటే ఏవైనా చిక్కులు అక్కడ వస్తాయి వచ్చినపుడు ఆలోచిస్తాము.

మిస్టర్ స్పీకర్ :— చాలామంది మెంబర్స్ చెప్పేది— ఈ రిజర్వు ఫారెస్ట్ లిమిట్స్ గ్రామాలకు మరీ పూర్తిగా అనుకొని ఉన్నవి. కొన్ని గ్రామాలకు అర్థ ఫర్లాంగులో ఉన్నవి. వారి పశువులు ఊళ్ళోనుండి బయటకు పోయినపుడు అవి రిజర్వు ఫారెస్ట్‌లోపడినాయనిచెప్పి తీసుకుపోవటంవల్ల వారు బాధపడుతున్నారు. ఫారెస్ట్‌యాక్టు అమెండ్‌మెంట్ బిల్లు వచ్చినప్పుడుకూడ చాలామంది సభ్యులు యీ విషయం గురించి తమకు చెప్పారు మేము ఏదో ఒక ప్రత్యేకమైన కమిటీ వేసి, ఆ కమిటీద్వారా ప్రతి గ్రామానికి ఎంతెంత దూరంలో యీ రిజర్వు ఫారెస్టు లిమిట్స్ ఉండాలనే విషయం గురించి సమగ్రంగా ఆలోచించి ఏదో చేస్తామని చెప్పారు. దానిని గురించి వారు అడుగుతున్నారు. వారు ఏమి అంటున్నారంటే— గ్రామానికి చాలా దగ్గరగా ఉంది, కనీసం అరమైలు దూరం అయినా ఉండేటట్లు చేస్తారా అని వారు కోరుతున్నారు. ఆ విషయం గురించి ఏమి చెబుతారని అడుగుతున్నారు.

శ్రీ ఎన్ చెంచురామానాయుడు — అట్లా ఉంటే, నిజంగా ఇబ్బంది ఉన్నవి మళ్లీ విచారణచేసి చేస్తాము

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :— ఇపుడు ఫ్రీ గ్రేజింగ్ ఉన్నప్పుడు ఇబ్బంది ఏమి ఉన్నది?

శ్రీ ఎన్ చెంచురామానాయుడు — ఎక్కువగా పాత గ్రామాలలో దూరంగానే ఉన్నవి. ఇటీవల విలేజెస్ షిఫ్ట్ అయినచోట్ల యీ ప్రాబ్లమ్ వస్తున్నది అవికూడ వీలైనంతవరకు ఆలోచించి దూరంగా పెట్టటానికి ప్రయత్నం చేస్తాము

శ్రీ కె. గోవిందరావు — ఇపుడు కొన్ని గ్రామాలనే రిజర్వు ఫారెస్టులో కలిపేస్తున్నారు అటువంటిది తమ దృష్టికి వచ్చిందా? వారందరికి ఎవిక్షన్ నోటీసులు ఇచ్చారు. అవి కొంచెం దయచేసి కన్సిడర్ చేస్తారా?

శ్రీ ఎన్. చెంచురామానాయుడు — అసలు అక్కడ గ్రామస్థులే తేరని ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ వారి రికార్డులనుబట్టి కనుపిస్తున్నది అటువంటివి కొన్ని కాంప్లికేషన్స్ ఉన్నవి.

శ్రీ కె గోవిందరావు :— 30, 40 గ్రామాల ప్రజలు అక్కడ వైల్డ్ యానిమల్స్ వచ్చాయనిచెప్పి తాత్కాలికంగా బయటకుపోయి, తిరిగి రీఆక్యుపై చేస్తే— యీ లోపల వాటిని రిజర్వు ఫారెస్ట్ లైన్‌లో కలిపి వారిని ఆ గ్రామాల నుండి పొమ్మని ఐదు సంవత్సరాలనుండి వారిపైన ప్రెషర్ తీసుకువస్తున్నారు ఇపుడు వారందరిని వ్యవసాయం వదలుకొని పొమ్మంటే వారు ఎక్కడకు పోతారు?

మిస్టర్ స్పీకర్ :— అటువంటివి చాలా గ్రామాలు ఉన్నవి ఉదాహరణకు— రామవరం గ్రామం అనుకొని— 100 అడుగులకన్నా లోపలే రిజర్వు ఫారెస్ట్ లిమిట్స్ ఉన్నవి వారు ఎన్నోసార్లు నా వద్దకు వచ్చి బాధపడి చెప్పారు మిమ్మల్నికూడ స్వయంగా తీసుకుపోయి కొన్ని గ్రామాలు చూపించాను ఎంతకాలం మేము యీ విధంగా బాధపడాలని వారు అంటున్నారు వారు, పాపం, మొత్తుకొంటున్నారు.

శ్రీ బి రత్నసభాపతి (రాజంపేట) :— కడపజిల్లాలో రాజంపేట తాలూకాలో గండికోట రేంజ్ అని ఒకటి ఉంది. అది మొన్నమొన్ననే విచారణకూడ జరిగింది. ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్ అందరికి నోటీసులు ఇచ్చారు. అధ్యక్షులవారు 100 అడుగులు అన్నారు కాని ఇక్కడ ఊరికిని వారి పొలానికి గట్టే అడ్డం. అ రిజర్వు ఫారెస్టుగా చేస్తున్నారు. మంత్రిగారు ఆ విధంగా చేయుటం లేదంటే చాలా విచిత్రంగా ఉంది.

శ్రీ ఎన్. చెంచురామానాయుడు — సెటిల్‌మెంట్ ఆఫీసర్ అక్కడి ఎం ఎల్ ఏలను, పంచాయితీ సమితి అధ్యక్షులను, పంచాయితీబోర్డు ప్రెసిడెంట్‌ను అందరిని కన్సల్ట్ చేసిగాని చేయరు. ప్రస్తుతం సెటిల్‌మెంట్ ఆఫీసరే

5 సీటర్లయితే– ఇపుడు చేసేవన్నీ సక్రమంగా నోటిఫై చేసి చేస్తారు. అటువంటి కేసులు ఏవైనా ఉంటే తీసుకురండి చూస్తాము

శ్రీ జి లచ్చన్న (సోంపేట) — అసలు ప్రశ్న Whether it is a fact that of late unreserved forests are being converted into reserve forests so as to deprive the public of the benefit of the same" దానికి మంత్రి గారు ఇచ్చిన సమాధానం "నో". అది అబద్ధమని మెంబర్స్ ఆర్గ్యూ చేస్తున్నారు మా సోంపేట తాలూకాలో కూడ జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ ఫలాన రేంజ్ ఫారెస్ట్ రిజర్వుగా కన్వర్ట్ చేస్తున్నాము అని నోటీసులు ఇచ్చారు అక్కడ అట్లా జరుగుతుంటే ఇక్కడ మంత్రిగారు "నో" అని సమాధానం చెపితే, యీ సమాధానం పదేళ్ల క్రిందట వ్రాసినదా? డిపార్ట్మెంటులో జరుగుతున్నది యథాతథంగా ఇక్కడ చెప్పటంలేదనే సమస్య ఉంది ఇన్కరెక్ట్ స్టేటుమెంటు ఇవ్వడం తప్పు కదా.

శ్రీ ఎన్ చెంచురామానాయుడు .— "No Sir; Not in all cases" అన్నాను.

శ్రీ జి. లచ్చన్న :— మంత్రిగారు ప్రశ్న-ఎ-కు "No" అని సమాధానం ఇచ్చారు. అది అబద్ధం అని అంటున్నాము

శ్రీ ఎన్. చెంచురామనాయుడు — 'Not in all cases' అన్నాము

శ్రీ జి. లచ్చన్న —Not in all cases ధర్మరాజు లాగా మీరు నోట్లో మింగి వేశారేమో. బైటకి 'No' అనే వాక్యమే వినబడింది "Not in all" అనేది నోట్లో గొనుక్కొన్నారేమో!

శ్రీ టి. చిట్టినాయుడు —ఇంకో విషయం కూడ ఉన్నది, మా agency లో పాడేరు తాలూకా headquarter వరకే bus route ఉన్నది. పాడేరు బస్సు వస్తున్నది జీపులు వస్తున్నవి. పాడేరు గ్రామానికి ఎదురుగా ఉన్నటువంటి కొండలలో మాత్రం reserve line ఉన్నది పాడేరు తాలూకా లోపల interior లోకి వెడితే రెండు మూడు ఫర్లాంగులు distance లోనే line వేస్తున్నారు village లో ఎక్కువ దూరం లేదు 2, 3 ఫర్లాంగులే సాధారణంగా ప్రతి agency గ్రామం కొండకు ఆనుకొనే ఉంటుంది. కొండకు గ్రామానికి పెద్ద distance ఉండదు

శ్రీ ఎన్ చెంచురామనాయుడు — కొండ మీద ఉంటాయి. కొండ ప్రక్కనే reserve ను ఆనుకొని యిళ్ళు ఉంటాయి. మళ్ళీ shift అవుతూ ఉంటారు. Shifting cultivation అక్కడ complications వేరే ఉంటాయి.

శ్రీ ప్రగడ కోటయ్య :—4 వైపుల మాగాణి ఉన్నది. మధ్యలో ఆ reserve forest area అని చెప్పబడే దానిలో రెండు కాలవలు ప్రవహిస్తున్నాయి. దానిని యింకా reserve forest గానే ఉంచాలని అంటారు. రెండు మూడు సంవత్సరాల నుంచి పదే పదే చెప్పుకొన్నప్పటికీ—నాలుగు వైపుల మాగాణి 200 ఎకరాలు దాని మధ్యలో కాలవలు ప్రవహిస్తున్నాయి అందులో యివి పెరగడానికి

మార్గం లేదు అది reserve forest గా ఉండక పోతే మునిగి పోతుంది అని చెపుతున్నారు చీరాల area లో.

శ్రీ ఎన్ చెంచురామనాయుడు — అటువంటిది ఎప్పుడూ కోటయ్యగారు మా దృష్టికి తీసుకు రాలేదు ఏమిటో examine చేసి చెపుతాము

శ్రీ ఆర్ మహానంద :—Boundaries విషయంలో committee వేశాము అన్నారు ముఖ్యంగా Ex-Zamindari ప్రాంతాలక సంబంధించి కంచెలు అనే పద్ధతిలో ఉపయోగించుకొనే వాటిని లోగడ వారు ఎన్నో సంవత్సరాల నుంచి అనుభవించి నటువంటివి, కట్టె కంప తెచ్చుకోవడం, మేపుకోవడం యిలాంటివి లేకుండా reserve forests గా చేస్తున్నాను అది పద్ధతికి విరుద్ధం లోగడ Estate Land Act ప్రకారం సర్వ హక్కులతో అనుభవిస్తూ ఉండే వాటిని, Forest Act యొక్క provisions ఉపయోగించుకోడానికి వీలులేనటువంటివి కూడ చేస్తున్నారు కమిటీలు చెప్పినటు వంటివి అధికారులు వినడం లేదు. ఎంతసేపటికి percentage of acreage forest ను పెంచాలి అనే దృష్టితో చూస్తున్నారు దానిని పునరాలోచిస్తారా ?

శ్రీ ఎన్ చెంచురామనాయుడు —దర్శి తాలూకాలో అటువంటివి ఏమీ లేవు. దర్శి తాలూకాలో ఎక్కడ ?

శ్రీ ఆర్. మహానంద :—ప్రత్తి పాడ, కురిచేడు ఆ ప్రాంతాలలో యిది వరకు లేనటువంటివి క్రొత్తగా తీసుకు వచ్చి పెడుతున్నారు.

శ్రీ ఎన్ చెంచురామనాయుడు —Ex-Zamindari area లో మాత్రం తీసుకొన్నారు దీనిలో అన్ని reserve చేసేటప్పుడు M L. A. లను, సమితి ప్రెసిడెంట్లను అందరిని consider చేసి చేస్తున్నారు

Sri G Siviah —Minister wants a problem I can present one single problem Chittoor is a problem In my district 90% of the district was formerly Zamindari area and we have got this acute problem Wherever we go we are facing these things Therefore,

Mr Speaker —I am extremely sorry.

Mr G Siviah —I want.... ....

Mr Speaker —Kindly have the patience to hear me Now, when nearly 10 or 15 members got up and if each member wants to put a supplementary, will there be any time left for the other questions ? Already 10 minutes were taken for this question. So, if the opinion of the House is that the entire time should be taken for this question and not for the other questions, I have no objection absolutely When you say that I am not giving opportunity, every member can say the same thing

Sri K Goinda Rao —We are not saying Sir

Sri G. Sivaiah —I am saying because ..

Mr Speaker —I am extremely sorry

Sri G Siviah —You will pardon me for expressing like that One member puts one question and he will be going on putting questions Where as you are plesed to allow him

Mr Speaker —If one member perhaps thinks that he will not get an opportunityat all, there are several members who do not put questions but go on making speeches I am asking them to cut short and I have to control them in so many ways Still they do not pay heed to my instructions What am I to do ? A member Mr Mahananda, took four minutes to put a quest on Then he says second and third like that Then, what am I to do ? You do not realise my difficulty at all You will be going on making allegations against me What is that after all I am here to give opportunity to the members I know this is a very important problem I myself brought it to the notice of the Minister concerned of the importance of the problem, the difficulties of the ryots who were experiencing, inspite of the fact that the matter was under consideration and that a Committee will be constituted to fix the various limits I am fully aware of all these things But what am I to do? Can we do justice during question hour? I can understand if it is half-an-hour discussion I can only appeal to the members.

Sri K Govinda Rao —Because it is an important matter half an hour discussion may .

Mr Speaker —You can certainly ask for half-an hour discussion But what is the point in saying o alleging that you are not giving an opportunity? I will now take up next question

ELECTRIFICATION OF VILLAGES IN BANDAR TALUK

1173—

* 1485-(V) Q —Sri B Niranjan Rao (Malleswaram) —Will hon the Chief Minister be pleased to state

(a) how many villages have been electrified in Bandar Taluk,

(b) whether the estimates for the electrification of Bantumilli and other villages in Bandar taluk are prepared, and

(c) if so, when the works will be completed ?

Sri K Brahmananda Reddy —The matter relates to the Andhra Pradesh State Electricity Board

(a) 10 villages.

(b) No, Sir

(c) Does not arise.

శ్రీ బి నిరంజనరావు —బంటుమిల్లి గ్రామం సమితి Head quarters దీనిక్రైనా priority చూపించి ముఖ్యమంత్రిగారు వచ్చే సంవత్సరం budjet లో నైనా ఏర్పాటు చేస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి —బంటుమిల్లికి sanctioned scheme లేదు There is no sanctioned scheme to Bantumilli and other villages referred to in clause (b) Sir

THERMAL STATION AT KOTTAPALLI

1174—

* 799 Q —Sri Dhanankula Narasimham (Put by Sri Vavilala Gopalakrishnayya) —Will hon the Chief Minister be pleased to state

(a) whether any proposal is under consideration of the Government to construct a thermal sub-station at Kottapalli in Puttur taluk, Chittoor district, and

(b) if so, when?

Sri K Brahmananda Reddy —The matter relates to the Andhra Pradesh State Electricity Board

(a) Yes, Sir

(b) During the balance period of the IV Five Year Plan subject to availability of funds

ELECTRICITY TO THE VILLAGES OF GUNTUR DISTRICT

1175—

* 468 Q —Sri Y Venkata Rao —Will hon the Chief Minister be pleased to state,

(a) the number and names of villages that were supplied Electricity in Guntur District during 1966-67, and

(b) the number and names of villages that are going to be supplied Electricity during 1967-68?

Sri K Brahmananda Reddy —The answer to the question is placed on the Table of the House.

PAPER PLACED ON THE TABLE OF THE HOUSE

[Vide answer to Starred L A Question No 1175 (*468)]

The matter relates to the Andhra Pradesh State Electricity Board.

(a) The number and names of villages that were supplied electricity in Guntur District during 1966-67, and

The following 15 villages have been electrified in Guntur District during 1966-67 —

| S No | Name of village | Taluk |
|---|---|---|
| 1 | Varahapuram | Tenali |
| 2. | Amrutuluru | Tenali |
| 3. | Gorantla | Guntur |
| 4. | Ankireddipalem | Guntur |

| (1) | (2) | (3) |
|---|---|---|
| 5 | Vittamarajupalli | Vinukonda |
| 6 | Savalyapuram | Vinukonda |
| 7 | Vellacheruvu | Narasaraopet |
| 8 | Uppalapadu | Narasaraopet |
| 9 | Ravipadu | Narasaraopet |
| 10 | Kamepalli | Narasaraopet |
| 11 | Lingamguntla | Narasaraopet |
| 12 | Palidevanlapadu | Sattenapalli |
| 13 | Zillellamudi | Bapatla |
| 14 | Kasanapalli | Palnad |
| 15 | Inkupalem | Sattenapalli |

(b) the number and names of villages that are going to be supplied electricity during 1967-68

During 1967-68, it has been decided by Electricity Board to complete only the incomplete works in about 552 villages in the entire State where 60% or more of the work (of rural electrification) had been completed and also to intensify the load development in villages already electrified The list of such villages in Guntur district is furnished below —

| S No | Name of taluk | Name of Villages | Percentage of works completed. |
|---|---|---|---|
| 1 | 2. | 3 | 4 |
| 1 | Repalli | Alaparru | 80% |
| 2 | Narasaraopet | Uppalapadu | 85% |
| 3. | Ravipadu | Ravipadu | 84% |
| 4. | Lingamaguntla | Lingamguntla | 86% |
| 5. | Palnad | Khambhampadu | 99% |
| 6. | Narasaraopet | Santhamaguluru | 92% |
| 7. | Ongole | 1 Tangaturu<br>2 Ethamukkala<br>3 Madanuru<br>4 Kothapatnam<br>5 Allur | 83% |
| 8 | Guntur | 1. Yerrakulavaripalem<br>2 Veeranayakunipalem | 70% |
| 9 | Tenali | Avulavaripalem | 70% |
| 10 | Guntur | Gorantla | 78% |
| 11. | Guntur | Ankireddypalem | 60% |
| 12 | Guntur | Vellalacheruvu | 75% |
| 13. | Tenali | Amrathaluru | 60% |
| 14 | Guntur | Yerrubalem | 63% |

| (1) | (2) | | (3) | (4) |
|---|---|---|---|---|
| 15 | Ongole | 1 | Guravareddipalem | 64% |
| | | 2 | Rudravaram | |
| | | 3 | T' Sandrapadu | |
| | | 4 | Nekanambada | |
| | | 5 | Pallamilli | |
| | | 6 | Tellabadu | |
| | | 7 | Doddavaram | |
| | | 8 | Ilapavaluru | |
| | | 9 | Ghadiyapudi | |
| | | 10 | Dhenavukonda | |
| | | 11 | Nadimpalli | |
| | | 12 | Kotikalapudi | |
| | | 13 | Velamuripadu | |
| | | 14 | Addanki | |
| | | 15 | Yerapadu | |
| 16 | Vinukonda | 1 | Savalyapuram | 60% |
| | | 2 | Kanumarlapudi | |
| 17 | Palnad | | Kesanipalli | 63% |

శ్రీ వై వెంకటరావు మొత్తం State లో 552 spillover schemes ఉన్నాయి 60 % పైన schemes take up చేస్తాము అని ముఖ్యమంత్రి గారు తెలిపిచ్చారు తెనాలి తాలుకాలో చావలి చాలపెద్ద village దానికి repeated representations ఉన్నాయి electrify చేయాలని అది ఎందుకు చేయలేదో తెలియదు. ఈ list లో ఆ village కనబడదు అది చీఫ్ మినిస్టర్ గారి దృష్టికి తీసుకువస్తున్నాను అది ఏమైన చెపుతారా ?

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి :—ఇప్పుడు నేను ఏమి చెప్పేది ముందురోజులలో జరుగుతుంది

శ్రీ జి లచ్చన్న —ఈ గ్రామాలలో schemes తయారు చేయడంలో equity maintain చేయడంలేదు కొన్ని తాలూకాలలో ఎక్కువ schemes తయారు అవుతున్నాయి, sanction అవుతున్నాయి కొన్ని తాలూకాలలో స్కీములు తయారు కావడంలేదు అందువల్ల ప్రభుత్వం యికముందు అయినా అన్ని ప్రాంతాలకు సమానమైన న్యాయం జరిగేటట్లుగా ఒక విధానాన్ని అవలంభిస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి —ఆ న్యాయప్రకారమే చేస్తాము

శ్రీ జి లచ్చన్న —అన్ని ప్రాంతాలకు సరియైన న్యాయం జరిగేట్లు చూస్తారా ? అని అడిగితే న్యాయప్రకారంగా చేస్తాం అంటున్నారు, అది సరియైన సమాధానం కాదు

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి —సాధ్యమైనంతవరకు అన్ని జిల్లాలలను, అన్ని తాలూకాలను, అందులో మెట్టప్రాంతాలను, అందులో బాక్ వర్డు ఏరియాస్ ను దృష్టిలో పెట్టుకునే చేస్తాం.

శ్రీ పి. సుబ్బయ్య — మంత్రిగారు కరువు ప్రాంతాలకు ప్రయారిటీ యిస్తామన్నారు, అంటే ఎక్కువ ప్రయారిటీ బ్యాక్‌వర్డు ఏరియాస్‌కు యిస్తామన్నారు, ఎవరికీ సహాయం అందచేయకుండదని మా అభిప్రాయం కాదుగాని, కరువుతో క్రానిక్‌గా బాధపడే ప్రాంతాలకు [illegible] సహాయం చేయడానికి పూనుకుంటారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — కరువు ప్రాంతాలకు — ఎర్రగొండపాలెం వంటి కరువు ప్రాంతాలకు ప్రిఫరెన్సు యివ్వాలనే ఆలోచన.

ELECTRICITY TO NAGIREDDIPALLI

1176—

*724 Q.—Sri P. Venkata Reddy (Kanigiri) :—Will the hon. the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that estimates for the supply of electricity to Nagireddipalli and Kotalapalli villages in Kanigiri taluk, Nellore district have been sanctioned and work commenced in the year 1966-67 ;

(b) if so, what is the progress of the work ; and

(c) as it is a chronically famine affected area, whether the Government will be pleased to give priority and take speedy action for its early completion ?

Sri K. Brahmananda Reddy :—The matter relates to the Andhra Pradesh State Electricity Board.

(a) No, Sir.

(b) Does not arise.

(c) Due to limited funds, it has not been possible to complete the works already on hand. The question of according priority to this scheme can be considered only after the completion of the schemes on hand and when sufficient funds are available.

శ్రీ పి. వెంకటరెడ్డి — 'నో' అన్నారు 66-67 లో ఆ స్కీము మంజూరు చేశారు. ఆనాడు 20 వేల రూపాయలు రిలీజ్ చేయడం జరిగింది మూడున్నర మైళ్ళు స్థంభాలుకూడా నాటారు, తరువాత ఊడబెరికేశారు. ముఖ్యమంత్రిగారు నెల్లూరు జిల్లాకు పర్యటనకు వచ్చినప్పుడు వారికి మనవి చేసుకుంటే వారు డి. ఇ. ని పిలిచి మందలించడంకూడా జరిగింది. ఈ విధంగా కార్యక్రమాలను చేస్తూవుండడంవలన ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తున్నది కనుక యీ సంవత్సరం కార్యక్రమంలోనైనా దీనిని ఇంక్లూడ్ చేసి, పూర్తి చేయడానికి పూనుకుంటారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా చూస్తాం.

శ్రీ ఎ. వాసుదేవరావు (మహబూబ్‌నగర్) — యీ స్కీమ్సు తీసుకొనే విషయంలో — ముఖ్యంగా నల్గొండ జిల్లాలో నూటికి 80 స్కీమ్సు రెమ్యూనరేటివ్ కాదు, కాని, అవి రెమ్యూనరేట్ చేయబడ్డాయి. వెనుకబడిన ప్రాంతాల

విషయంలో పన్నెండున్నర పర్సెంట్ వుండాలనే విధంగా కాకుండా రెమ్యూనరేటివ్ పర్సెంటేజ్ ఆరు ఎర్సెంట్ కు తగ్గించే ఆలోచన చేస్తారా ? లేకపోతే, ఒక విధంగా కరప్షన్ పెరుగుతుందని మనవి చేస్తున్నాను

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — ఆ మాటకువస్తే పన్నెండున్నర పర్సెంట్ కు వచ్చేవే కావలసినన్ని వున్నాయి. నల్గొండ గాని, యితర బాక్ వర్డ్ ఏరియాస్ ను గాని వాటిని దృష్టిలో పెట్టుకునే సాధ్యమైనంతవరకు చేసే ప్రయత్నం చూడాలి

శ్రీమతి యం కస్తూరీదేవి — కొన్ని గ్రామాలలో స్తంభాలు పాతి అట్లానే వుంచేయడం జరిగినది కనీసం అలాంటిచోటనైనా త్వరగా యీ కార్యక్రమం పూర్తి చేయిస్తారా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — తమకు యిదివరకు మనవి చేశాననుకుంటాను ఆరవై పర్సెంట్ అండ్ ఎబౌవ్ వున్నవి—590 గ్రామాలు అవి ముందు పూర్తి చేయాలి అవి దాదాపుగా అయిపోయినవి. నలభై పర్సెంట్ అండ్ ఎబౌవ్ 231 గ్రామాలు — దాదాపుగా రేపు మార్చి ఆఖరికి పూర్తి అవుతాయి ఇది మనకు అంత మంచి సంవత్సరం కాకపోయినప్పటికి. ఆ 598 యీ 231 గ్రామాలలోను యీ కార్యక్రమం పూర్తి అవుతుంది ఇంకా కొన్ని విలేజెస్, కాస్తో కూస్తో పని చేసినవి కూడా టేకప్ చేసి పూర్తి చేయవలయునని సంకల్పించుకున్నాం ఇది మొత్తంమ్మీద వున్న ప్రోగ్రాం, రేపు ఎలక్ట్రిసిటీ డిమాండు వచ్చినప్పుడు తమకు వివరంగా అన్నీ మనవిచేస్తాను ఈ సంవత్సరం, యిన్ని యిబ్బందులు వున్నప్పటికి ఎన్ని గ్రామాలకు చేసుకోగలము ; ఎన్ని పంప్ సెట్స్ ఎనర్జయిజ్ చేసుకోగలము, ఎన్ని కోట్లు ఖర్చుపెట్టుకోగలము అనేది కూడా మనవిచేస్తాను

శ్రీ ఎన్ రాఘవరెడ్డి — ఈ ఎలక్ట్రిసిటీ యిచ్చిన గ్రామాలలో అక్కడ వంద బావులు వుంటే 20, 30 కి మాత్రం కనెక్షన్ చేసి. మిగతావాటికి యివ్వకుండా వదిలేశారు దానివలన ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటుకు నష్టం వస్తున్నది. పైరవీ చేసుకొనడానికిగాను రైతులు వందలకొలది ఖర్చు అవుతున్నది. గ్రామాలలోని అన్ని బావులకు ఎలక్ట్రిసిటీని ఎక్స్టెండ్ చేసేందుకు ఆర్డర్ జారీ చేస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — అట్లా ఏమీ వుండదనుకుంటాను కొన్ని చేసి కొన్ని చేయకుండా వుండివున్నట్లయితే తప్పకుండా చేద్దాం.

శ్రీమతి జె ఈశ్వరిబాయ్ (ఎల్లారెడ్డి) — ఇప్పుడే ముఖ్యమంత్రిగారు 590 గ్రామాలకు కరెంటు ఇచ్చామని చెప్పారు. ఆ గ్రామాల పేర్లు ఏమిటి ? తెలంగాణాలో ఎన్ని గ్రామాలకు, ఆంధ్రలో ఎన్ని గ్రామాలకు యిచ్చారు ? 68—69 లో ఎన్ని గ్రామాలకు యివ్వబోతున్నారు ? ముఖ్యంగా నా తాలూకాలో 164 గ్రామాలకు యీ20 సంవత్సరాలలోను నాలుగు గ్రామాలకు మాత్రం యిచ్చారు. ఎస్టిమెట్స్ తయారైనవి, వాళ్లు డబ్బు యివ్వడానికి కూడా తయారుగా వున్నారు. పంప్ సెట్సు తెచ్చుకుని కూర్చున్నారు అవన్నీ చెడిపోతున్నవి. ఎడ్డీ కడుతూ బాధపడుతున్నారు

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — ఆ లిస్టు అంతా వస్తుంది బిలున్నంతవరకు చేద్దాము నాలుగు గ్రామాలకు మాత్రమే వచ్చింది, డబ్బు కట్టడానికి సిద్ధంగా వున్నారు అన్నారు. డబ్బు కట్టడానికి సిద్ధంగా వుంటే, ఆలోచించడానికి మేము సిద్ధంగా వున్నాము.

శ్రీమతి కె. రుక్మిణీ బాయ్ — గవర్నమెంటు వన్ థర్డ్ కట్టమంటే అందుకు వారు తయారుగావున్నారు ఎన్ని మెట్లు తయారుగావున్నవి. ఎలక్షన్సుకు ముందు పోల్స్ పాతారు, ఎలక్షన్సు అయిపోయిన తరువాత పోల్స్‌ను తీసిపారేశారు

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — అది కరెక్ట్ స్టేట్‌మెంట్ కాదండి, వన్ థర్డ్ కట్టడానికి ఎక్కడ సిద్ధంగా వున్నారో, ఆ విలేజెస్ సమిటో వారు కొశ్చన్ అవర్ తరువాత చెబితే తప్పకుండా సహాయం చేయడానికి నేను ప్రయత్నం చేస్తాను.

### GOLD MINES AT BISANATHAM

1177—

* 1773 Q.—Sri D Venkatesam (Kuppam) — Will the hon. Minister for Industries be pleased to state

(a) whether the Government is aware of the Gold Mines at Bisanatham, Kuppam Taluk, Chittoor District, and

(b) whether there are any proposals before the Government for conducting Geological Survey of that area?

Sri K. V Narayana Reddy — (a) Yes, Sir

(b) The gold bearing area in Bisanatham, Kuppam Taluk, Chittoor District has already been examined by the Geological Survey of India, as such there is no programme by the State to take up investigation in this area at present

శ్రీ డి. వెంకటేశం — ప్రస్తుతం ఆ గోల్డ్ మైన్స్ ఎవరి స్వాధీనంలో వున్నవి ?

శ్రీ కె. వి. నారాయణరెడ్డి — గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రిజర్వు చేస్తున్నది, కోలార్ గోల్డ్ మైన్స్ కొరకు.

Sri D Venkatesam —Under whose possession the present gold mines are ?

Sri K V Narayana Reddy — The mines are under the management of the Gudur Mica Mines Owners The Electricity Department has attached it రిజర్వు అయిపోయినవి కోలార్ గోల్డ్ మైన్స్‌కు ఎక్స్‌టెండ్ చేయాలాని గవర్నమెంటు ఆఫ్ ఇండియా నోటిఫికేషన్ ఇష్యూ చేయడం జరిగింది

Sri D Venkatesam —Is it under the possession of the Electricity Department or under the Management of Gudur Mica Mines Owner

Sri K V. Narayana Reddy —The Central Government had issued a notification under Section 17 (2) of the Act

శ్రీ సి వి. కె రావు — ఈ గోల్డ్ మైన్స్‌లో మనకు ఎంత భాగంవస్తుందో చెబుతారా ? నేనిప్పుడొక సూచన చేయదలచుకున్నాను మనం ఇప్పుడు ఆర్థిక సూంద్యంలోవున్నాం మన మంత్రులు ఒక టీమ్‌గా బయలుదేరి గోల్డ్ మైన్స్ ఎక్కడవున్నవో చూస్తారా ? కావాలంటే నేనుకూడా వస్తాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — మైన్‌ను కనుక్కున్న వెంటనే సెంట్రల్ గవర్నమెంటు గాని, స్టేటు గవర్నమెంటుగాని ఇమీడియేటుగా హాండోవర్ చేసుకోవాలి హాండోవర్ చేసుకున్నారా ?

శ్రీ కె వి. నారాయణరెడ్డి — సెంట్రల్ గవర్నమెంటు ఆధీనంలోనే వున్నవి

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — హాండోవర్ చేసుకున్నారా ?

మిస్టర్ స్పీకర్ — ఆ ప్రయత్నమే జరుగుతున్నదంటున్నారు నోటిఫికేషన్ అయింది అన్నారు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — నోటిఫికేషన్‌కంటే ముందుగా తీసుకోవచ్చు, ఆక్టు ప్రకారంగా

మిస్టర్ స్పీకర్ — మంత్రిగారు దానినికూడా కన్‌సిడర్ చేయడంమంచిది

Sri K V Narayana Reddy — Yes We will consider

Mr Speaker — Answers for all the other questions except LAQ No, 1184 and SNQ No 1185 will be placed on the Table of the House

ELECTRICITY SCHEMES

1184—

* 157 Q —Sri T C Rajan —Will hon the Chief Minister be pleased to state

(a) whether the schemes to extend electricity to (i) Bommasomudram Palloor Pantoor—Mandikrishnapuram and other villages, (ii) Pitukanama, Andravaripalle and other villages in Chittoor taluk (iii) Lakkanapalli and Sankar Boyalpeta in Palamaner taluk, Chittoor district were sanctioned, and

(b) if so, when they will be executed?

Sri K Brahmananda Reddy.— The matter relates to the Andhra Pradesh State Electricity Board

(a) The villages Pothukanuma and Ayyappagaripalli are evidently referred to, as Pitukanama and Andravaripalle in item (ii) The schemes for extension of supply to all villages except Sankar Royalpeta referred to, have been sanctioned

(b) The sanctioned schemes will be taken up for execution when sufficient funds are available

శ్రీ టి. సి రాజన్ — ప్రతి పర్యాయముకూడ ఫండ్సు అవైలబుల్ అయితే అని చెప్పడం కంటె ఒక గడువు పెట్టితే అంతవరకు మేము అడగకుండా వుంటాముగదా.

శ్రీ ఎ మాధవరావు — ఆ రిఫరెన్సులో టరమ్స్ వున్నాయా ? రెప్యూ చేయమన్నారా ?

Sri K Brahmananda Reddy —There are no terms Only examining the progress of the Projects which are at advance stage of construction and to remove as far as the defects and bottle-necks experienced in the execution thereof

ఒక గౌరవ సభ్యుడు —ముఖ్యమంత్రిగారు 1/3 అమోంటు యిస్తే ఏ విలేజికి అయినా ఎలక్ట్రిసిటీ యిస్తాను, నా దగ్గరకు రండి అన్నారు నిన్ననే నేను విద్యుచ్ఛక్తిబోర్డు చైర్మనుతో మాట్లాడాను మొత్తం అమౌంటులో పదివేలు, ఐదు తక్కువ అయితేనే అటువంటి గ్రామాలు తీసుకుంటామని చెప్పారు. కాని 1/3 అమౌంటు అనేది చెప్పలేదు. అయితే, చైర్మనుగారు చెప్పింది కరెక్టా కాదా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —ఎవరు ఏమి చెప్పినా—అయినా తీసుకురండి, ఆలోచిద్దాము

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య .—ఇందాక ముఖ్యమంత్రిగారు ఒక స్టేటుమెంటు యిచ్చారు. దానికి కరక్షనుగా చెప్పేటప్పటికి విత్‌డ్రా అయిపోతున్నారు. బేజిసను ఏమిటి ? ఇందాక, తీసుకురండి విచారిస్తాము అన్నారు, ఇప్పుడు ఆలోచిస్తామనే రకంలోకి వచ్చింది.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —అందులో కొన్ని యిబ్బందులున్నాయి అనుకోండి. అయినప్పటికి శాంక్షన్డ్ అమౌంటులో మూడవ వంతు వే చేస్తామంటే తప్పకుండా

Mr Speaker —There is one short notice question by--
Mr R Mahananda

SHORT NOTICE QUESTION AND ANSWER

S No 1185-A·

TRANSFER OF STAFF FROM NELLORE MUNICIPALITY TO GUNTUR MUNICIPALITY

S N Q No 5348-A Q —Sri R Mahanada - Will the hon Minister for Municipal Administration be pleased to state

(a) whether it is a fact that number of Lower Division Clerks are transferred from Nellore Municipality to Guntur Municipality by the Director of Municipal Administration in the month of September, 1967 i e at the time of Municipal Elections, and

(b) if so what are the Special circumstances that led to their transfers ?

Sri N Chenchurama Naidu .—(a) Only two Lower Division clerks were transferred from Nellore Municipality to Guntur Municipality

(b) The transfers were effected on administrative grounds They were working in Nellore Municipality since 1951

శ్రీ అర్ మహానంద·—మంత్రిగారు ఇద్దరిని చేశామన్నారు కాని నలుగురిని చేశారు రెండవది, యీ ఇద్దరుకూడ నెల్లూరుకుసంబంధించిన వారేనా ? ట్రాన్స్‌ఫర్ చేయడములో—కారణము ఏమిటి ? ట్రాన్స్‌ఫర్ అనేది పనిష్‌మెంటా ? తప్పుపుంటే ఛార్జెస్ ఫ్రేముచేసి విచారించాలి కాని ఒకజిల్లానుంచి యింకొకజిల్లాకు ట్రాన్స్‌ఫరుచేస్తే యిబ్బంది అవుతుందికదా ?

శ్రీ ఎన్ చెంచురామనాయుడు :—గుంటూరు మునిసిపల్ ఛైర్మన్—అక్కడనుంచి ఇద్దరిని ట్రాన్స్‌ఫరు చేయాలని—డి. ఎం. కు అంతకుముందు జూనులో వ్రాశాడు. నెల్లూరు స్పెషలు ఆఫీసరుకూడ వ్రాసినందువల్ల ఎక్స్‌ఛేంజు చేశారు, అంతకంటె కారణాలులేవు.

శ్రీ ఎ. సంజీవరెడ్డి :—ఇద్దరు ఎల్ డి సి లను ఇద్దరు యు డి సి లను ట్రాన్స్‌ఫరుచేశారు గుంటూరు అయితే నెల్లూరే దొరికెనా? ట్రాన్స్‌ఫరుచేశారు మంత్రిగారు పర్సనలుగా ఇంటర్‌ఫియరు అయ్యారనేదికూడ అందరికి తెలుసు ఈపద్ధతులు రెక్టిఫై చేయడానికి ముఖ్యమంత్రిగారు వారికి అడ్వయిజు చేస్తారా?

శ్రీ ఎన్ చెంచురామనాయుడు :—డి ఎం. చేశారు. అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్సుమీద చేశారు గుంటూరు మున్సిపల్ ఛైర్మను

Mr Speaker The number of clerks transferred were not 2 but 4 according to Mr Mahananda and Mr Sanjeeva Reddy

శ్రీ ఎ. మాధవరావు :—సుబ్బారెడ్డి అనేవారిని కడపకుమార్చి ఛార్జి తీసుకున్నతరువాత మళ్ళా 15 రోజులకు గుంటూరు మార్చి మళ్ళీ కడపకు వేశారు దీనికి కారణాలేమిటో చెబుతారా?

శ్రీ ఎన్ చెంచురామనాయుడు :—అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్సుమీద ఇద్దరిని మాత్రము గుంటూరునుంచి నెల్లూరుకు—ఎక్స్‌చెంజి చేశారు. అంతకంటే కారణాలేమిలేవు.

శ్రీ జి లచ్చన్న. :—ఈప్రశ్నలు వచ్చాయని అసలుగురికి మళ్ళీ పిప్పింగు—ఫర్దరుగా ట్రాన్సుఫరులు ఉండవని నమ్మవచ్చునా?

శ్రీ ఎ. మాధవరావు :—ఇటువంటివి యింక ఏ మునిసిపాలిటిలోనైనా చేశారా?

శ్రీ ఎన్. చెంచురామనాయుడు :—ఇవన్నీ డి ఎం చేస్తారు. స్టేటులో యింకా చేసివుంటారు తరువాత, సామాన్యంగా చేయరు ట్రాన్సఫరులుకూడ అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్సుమీద తప్ప ట్రాన్సుఫరులు చేయరు

శ్రీ ప్రగడ కోటయ్య :— లోయరు డివిజను క్లార్కులను ఒక మునిసిపాలిటీ నుంచి ఇంకొక మునిసిపాలిటీకి ట్రాన్సఫరు చేయడానికి డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషనుకు కూడ అధికారం లేదుకదా యు డి సి లను మాత్రమే చేయాలి. మరి, ఇది ఎట్లా జరిగింది?

శ్రీ ఎన్. చెంచురామనాయుడు, :—డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మనిస్ట్రేషనుకు అధికారం వున్నది. అందువల్లనే చేశారు.

(Mr Deputy Speaker in the Chair)

శ్రీ పి సుబ్బయ్య, :— ఎల్ డి. సి లను ఒక మునిసిపాలిటీనుంచి యింకొక మునిసిపాలిటీకి మార్చకూడదు. ఇక్కడ ఒక జిల్లానుంచి యింకొక జిల్లాకు—అందులోను, ఎలక్షనులముందు మార్చారు ఎందువల్ల? వారిని వెంటనే తీసుకువచ్చి నెల్లూరులో వేయడానికి పూనుకుంటారా?

శ్రీ ఎన్. చెంచురామనాయుడు — అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్సుమీద రెండు మునిసిపాలిటీలను సస్పెండ్ చేసి వేశారు డి ఎం చేశారు

శ్రీ ఎన్ రాఘవరెడ్డి — రూల్సును అతిక్రమించారు అంటే అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్సు అంటారు ఏమిటి? రూల్సు పర్మిట్ చేయవు అనేది వాస్తవం అవునా కాదా?

శ్రీ పి సుబ్బయ్య — ఎల్ డి సి ని ఒక మునిసిపాలిటీనుంచి యింకొక మునిసిపాలిటీకి, ఒక జిల్లానుంచి ఇంకొ జిల్లాకు మార్చవచ్చా? ఎలక్షనులముందరే మార్చడం అన్యాయంగా వుంది న్యాయాన్ని న్యాయంగా చూచి వారిని వెంటనే మళ్లా మారుస్తారా అని మా ప్రశ్న

శ్రీ ఎ సంజీవరెడ్డి — ఆ నలుగురు క్లార్కులలో ముగ్గురు చైర్మను వార్డుకు సంబంధించిన వారనేది మంత్రిగారికి తెలుసా? ఇద్దరు యు డి సి లను ఇద్దరు ఎల్. డి. సి లను పిడపా కడప—గుంటూరుకు ట్రాన్స్‌ఫరు చేశారు

శ్రీ ఎన్ చెంచురామనాయుడు.— వారెవరో నాకు తెలియదు. డి ఎం. చేశారు

## WRITTEN ANSWERS TO QUESTIONS

### AMADALAVALASA CO-OPERATIVE HOUSE-BUILDING SOCIETY

1178—

* 933 Q —Sarvasri S Jagandham and K Krishnamurthy — Will the hon Minister for Municipal Administration be pleased to state

(a) whether there is any Co-operative House-Building Society in existence in Amadalavalasa and when it was started,

(b) if so, the names of the President and other office bearers of the Society,

(c) whether any amount was advanced by the Co-operative Central Bank, Srikakulam in favour of this House-Building Society, and

(d) if so, the progress so far achieved by the Society ?

A .—

(a) Yes, Sir The Society was started on 28-11-1964

(b) The following are the office bearers of the society —

| | | |
|---|---|---|
| 1 | Sri B Narayana Murthy | President |
| 2 | Sri V Appalaraju | Vice-President |
| 3 | Sri Y Savaraju | Director |
| 4 | Sri M V S Prakasa Rao | Director |
| 5, | Sri Jami Appa Rao | Director |
| 6 | Sri K Janakiramaiah | Director |
| 7 | Sri Gudla Ranganadham | Director |
| 8 | Sri B Suryanarayana | Director |
| 9 | Sri Executive Officer, Amadalavalasa Panchayat Samithi, Ex Officio Director | |

(c) No, Sir

(d) Though the Mahatma Gandhi Co-operative House Building Society limited, Amadalavalasa started on its work on 28-11-1954, it has not so far submitted any loan application for sanction of loans to any members and also had not borrowed any amount from the Government The Society has not also acquired any land either through private negotiation or through land Acquisition The progress so far achieved is therefore nil

AGREEMENTS FOR THE SUPPLY OF ELECTRICITY

1179 -

* 73 Q —Sri P Venkatesam —Will hon the Chief Minister be pleased to state

(a) whether agreements were taken from the agriculturists of Medapuram, Velpulamadugu villages of Dharmavaram taluk and Sodnapalli village of Anantapur taluk to supply electricity, and

(b) when the agreements were taken and when the schemes will be taken up ?

A —

The matter relates to the Andhra Pradesh State Electricity Board

(a) Yes Sir.

(b) Agreements were collected from consumers in March 1967 in the case of Medapuram for additional loads and in August 1966 in the case of Velpulamadugu

Medapuram was electrified on 22-3-1963 Sodanapalli village was electrified on 12-10-66 The scheme for extension of supply to Velpulamadugu will not be taken up for execution during 1967-68 for want of funds and as per the policy of the Andhra Pradesh State Electricity Board It will be taken up by Electricity Board, later when funds become available

ELECTRICITY LINE FROM KANAGANIPALLI

1180—

* 74 Q — Sri P Venkatesam — Will hon the Chief Minister be pleased to state ·

(a) whether there is any proposal to extend electric line from Kanaganipalli to the Thogarakunta in Dharmavaram Taluk, Anantapur District, and

(b) if so, when the scheme will be taken up ?

A —

The matter relates to the Andhra Pradesh State Electricity Board

(a) Yes, Sir.

(b) When sufficient funds become available and new villages are taken up for electrification

INSTALLATION OF DIESEL SET FOR ROCK CUTTING

1181—

* 104 (A) Q — Sri R Mahananda — Will hon the Chief Minister be pleased to state

(a) whether there is any proposal by the Nagarjunasagar Control Board to the State Electricity Board to install a diesel set to supply electricity for the rock cutting of right channel at Perubhotlapalem ,

(b) if so, the estimated cost of this Plant ,

(c) whether there is any proposal from the Tarlupadu Samithi to sanction a Rural Electrification scheme to connect Darsi to Donakonda (*via*) Chandulur and from there to Kurichedu (*via*) Pottlapadu to give agricultural supply and also to be used for the Perubhottapalem Right Channel cutting, and

(d) if so, the action taken by the Government in this regard ?

A —

(a) No, sir.

(b) Does not arise

(c) There is no such proposal from Tarlupadu Samithi

SERICULTURE INDUSTRIES

1182—

* 2700 Q —Sarvasri P Gunnayya, P O Satyanarayana Raju and Dhanankula Narsimham — Will the hon Minister for Industries be pleased to state

(a) the No. of Sericulture Industries in the State , and

(b) whether District-wise Schemes for production of silk have been prepared ?

A —

(a) 58 schemes are functioning under Sericulture Industry in the State

(b) No, Sir

SCHEME BY ELECTRICITY DEPARTMENT

1183—

* 154 Q — Sri T C Rajan : — Will hon the Chief Minister be pleased to state

(a) when the agreements were taken for 1 Patnam and Mudigulam scheme, 2 Thambuggaripalle and other villages scheme, 3. Kasiralla and other villages scheme, 4 Kukkalappalli and other villages schemes, by Electricity Department in Chittoor District, and

(b) the reasons for not executing the above schemes ?

A —

The matter relates to the Andhra Pradesh State Electricity Board

(a) Agreements were taken by the Andhra Pradesh State Electricity Board as follows –

| | *Scheme* | *When agreements were collected* |
|---|---|---|
| 1 | Patnam and Mudugolam (not Mudigolam as referred to) Scheme | Part of the agreements were collected in the years 1962–1963 in old forms Collection of agreements for the entire scheme in the revised forms has been taken up in December 1966 and completed |
| 2. | Thambuganipalle (not Theambuganipalle as referred to) and other villages scheme | In the month of May, 1962 |
| 3. | Kasualla, Kammapalle etc, villages scheme | In the month of February, 1962 |
| 4 | Kukkalapalli and other villages scheme | In the month of June, 1962 |

(b) Due to paucity of funds

## ELECTRICITY SCHEME TO KONIDENA

1185—

* 785 Q — Sarvasri K Butchayya and M Ch Nagiah — Will hon the Chief Minister be pleased to state

(a) when the electrification scheme for Konidena, Rajupaka, Degaramudi, Chintapallipadu, Yenamadala villages in Narasaraopeta taluk, Guntur district will be taken up,

(b) when the electricity extension scheme of Gopalamvaripaka, Maddirala villages, hamlets of Rajampet, Narasaraopet taluk, Guntur District will be completed , and

(c) the reasons for the delay in completing the said schemes ?

A:—

The matter relates to the Andhra Pradesh State Electricity Board.

(a) The scheme for extension of supply to Rajupaka, Yenemadla and Konidena will be taken up for execution when funds are available The schemes for other two villages referred to, viz., Degaramudi and Chintapallipadu, have not been investigated.

(b) When funds are available

(c) Due to paucity of funds

## BUSINESS OF THE HOUSE

Mr Deputy Speaker —I am to announce to the House that Sri Vittal Reddy, Member elected from the Jukkal Constituency has joined the Congress Party

## CONDOLENCE MOTION

### re DEMISE OF SRI G GOPALA REDDY FORMER M L A

Sri K Brahmananda Reddy —Sir, I beg to move

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri G Gopal Reddy, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the Mambers of the bereaved family

Mr. Deputy Speaker —Motion moved.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —అధ్యక్షా, గోపాలరెడ్డిగారు జనగామ నుంచి ఎలెక్టు అయినటువంటివారు. ఆంధ్ర మహాసభ కాలంలో ఎక్కువ శ్రద్ధ తీసుకున్న స్నేహితులు నల్లగొండ జిల్లాలో, వరంగల్లు జిల్లాలో కమ్యూనిస్టు పార్టీకి ప్రామినెంటు లీడరు. ఫ్యూడల్ లాండ్ లార్డిజముకు ఎగనెస్టుగా టెనెంట్స తరఫున శ్రమ చేసినవారు, 1957 లో శాసనసభకు ఎన్నిక అయినారు. 20-12-1967 న చనిపోయినారు వయస్సు చిన్నదే—53 సం॥ లు మాత్రమే. వారికి ముగ్గురు కొడుకులు, ఇద్దరు కుమార్తెలు. వారు తాలూకా కమ్యూనిస్టు పార్టీకి సెక్రటరీగా, డిస్ట్రిక్ట్ కమ్యూనిస్టుపార్టీకి సభ్యులుగా వుండేవారు వారు చిన్నతనంలోనే ప్రజాలోకానికి ఎంతో సేవ చేసిన స్నేహితులు ఇదివరలో మన శాసనసభలో సభ్యులుగా ఉన్నవారు, వారి మరణానికి మన సంతాపాన్ని వారి కుటుంబానికి తెలియ చేయడానికి ఈ తీర్మానం ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న .—అధ్యక్షా, శ్రీ గోపాలరెడ్డిగారితో నాకు సన్నిహితమైన పరిచయం లేకపోయినా ఆంధ్ర శాసనసభలో వారితో సాహచర్యం ఉండినది ముఖ్యమంత్రిగారు చెప్పిన విషయాలనుబట్టి చూస్తే పూర్వపు హైదరాబాదు సంస్థానంలోని ఆంధ్ర మహాసభ ఉద్యమంలో ఆయన పాల్గొన్నారంటే వారు ప్రజాఉద్యమాలకు ఎంత ప్రోత్సాహం కలిగించారో అర్థంఅవుతుంది ఆయన యవ్వనదశలోనే స్వర్గస్థులు కావడం ప్రజాసేవా రంగానికి తీరని లోటు అని భావిస్తున్నాను. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ సభానాయకులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను నా తరఫున మాపార్టీ తరఫున బలపరుస్తున్నాను.

శ్రీ ఎస్ వేమయ్య — అధ్యక్షా, మన శాసనసభలో సభ్యులుగా ఉండిన గోపాలరెడ్డితో పదకొండు సంవత్సరాలుగా నాకు సన్నిహిత సంబంధ ఉన్నది.

అనేక విషయాలలో వారితోకలిసి తిరగడంకూడ జరిగింది చాలా నెమ్మదిగా మితభాషిగా సౌమ్యంగా ఉండేమనిషి ఆయన వారు చనిపోవడం మాకు చాలా విచారం కలిగిస్తుంది అట్టడుగున సమాజంలోఉన్న వారికొరకు పని చేసేవారిలో ముఖ్యుడు వారిమరణంవల్ల మన రాష్ట్రానికే నష్టం సంభవించినట్లు నేను భావిస్తున్నాను ఫ్యూడల్ వ్యవస్థలో రైతులకు, వ్యవసాయ కూలీలకు జరిగే అనేక అక్రమాలను ఎదుర్కొని పోరాడిన ముఖ్య నాయకులలో ఒకరుగా ఆయన పరిగణింపబడుతున్నారు. ఈ విధంగా ఒకరివెంబడి మరొకరు మన నాయకులు వెళ్లిపోతున్నారు ఇటువంటి నష్టాన్ని భర్తీచేసుకోవడం కష్టం. ముఖ్య మంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని నాతరఫున మాపార్టీ తరఫున హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను. వారి కుటుంబానికి మా సానుభూతి తెలియజేస్తున్నాను

శ్రీ టి నాగిరెడ్డి (అనంతపురం)'—అధ్యక్షా, ఆశయాలకై పోట్లాడిన వారి ఆశయాలు పరిపూర్తి కాకముందే ఒకరొకరే రాలిపోవడమనేది బహుశా సహజమేమో మనదేశంలో ఇంకా ఏ ఆశయాలకై మనం అందరమూ కలిసి పోట్లాడుతూవచ్చామో అవి ఇప్పటికి పరిపూర్తి కాలేదు గోపాలరెడ్డిగారు కూడ ఒక తీవ్రమైన పోరాటంలో పాల్గొన్న వ్యక్తులలో ఒకరు. భారత దేశంలో ఫ్యూడలిజానికి వ్యతిరేకంగాను ఆ ఫ్యూడలిజాన్ని నిలపెట్టడానికి ప్రయత్నం చేసిన సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగాను పోరాడినవారిలో ఒకరు ఈ ఆశయాలు నెరవేరకముందే, ఈ ఆశయాలను సాధించేవారు ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోతారనే ఆశతోనే ప్రాణాలు అర్పించి ఉంటారు నేను ఈ సందర్భంలో చెప్పకలిగింది ఒక్కటే మనదేశంలో ఈనాటికి నిలబడిఉన్న ఫ్యూడల్ వ్యవస్థను నిరాఘాటంగా సాగిపోతున్న సామ్రాజ్య వాదుల దోపిడిని అంతంచేయడానికి వదలిపెట్టి పోయిన ఆశయాలను సాధించడానికి తప్పనిసరిగా మిగిలి ఉన్నవారము తమ కర్తవ్యముగా తీసుకొంటామని ఆ కర్తవ్యం పూర్తి అయ్యేటంతవరకు ముందుకు కొనసాగిస్తాంటామని ఇక్కడ ఉన్న మిత్రులకు మరొకసారి జ్ఞాపకం చేస్తున్నాను ఈనాడు ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానానికి నాసంపూర్ణమైన అంగీకారాన్ని తెలుపుతూ వారికుటుంబానికి నా విచారాన్ని తెలియజేస్తున్నాను

శ్రీ ఎ మాధవరావు —అధ్యక్షా, జాతస్యమరణం ధృవమ్-పుట్టినవాడు గిట్టక తప్పదు. అయినప్పటికి ఒక ధ్యేయంకోసం జీవితం అంతా ఎవరైతే నడుపుతారో అటువంటివ్యక్తులు ఉత్తమస్థాయికి చెందినవారు అవుతారు. ఆ ధ్యేయాన్ని ఎవరు అందుకోగలుగుతారో వారు ఉత్తమోత్తములు, అదిఏటువంటి ధ్యేయమైనా ఆలోచించవలసిన అవసరంలేదు గోపాలరెడ్డిగారు ఆ రోజులలో నైజాంరాష్ట్రంలో ఉన్నపరిస్థితులలో వారిధ్యేయాన్ని చేరుకోవాలని యుద్ధం చేసినట్లు చెసారంటే అందరు గర్వించవలసి విషయం. ఆయన మరణం తీరనిలోటు నాతరఫున మా పార్టీతరఫున ముఖ్యమంత్రిగారి తీర్మానాన్ని బలపరుస్తూ వారికుటుంబాన్ని మా సంతాపం తెలియజేయాలని కోరుతున్నాను.

श्री बद्री विशाल पित्ती :— अध्यक्ष महोदय, श्री जी. गोपालरेड्डी के देहान्त पर मैं आपकी श्रद्धांजली अर्पित करता हूं और मुख्य मंत्रीजी ने जो एक प्रस्ताव रखा है उसका समर्थन करता हूं।

డాక్టర్ టి. ఎస్. మూర్తి (వరంగల్లు) :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానంతో ఏకీభవిస్తూ నా తరఫున మా పార్టీ మెంబర్ల తరఫున దివంగతులైన గోపాలరెడ్డిగారి కుటుంబానికి సంతాపం తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన తీర్మానంతో నేను మా పార్టీ తరఫున ఏకీభవిస్తూ గోపాలరెడ్డిగారి కుటుంబానికి శ్రద్ధాంజలి అర్పిస్తున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, తెలంగాణా రాజకీయోద్యమంలో రావి నారాయణరెడ్డిగారి నాయకత్వాన మహోధృతంగా నడిచిన ఆంధ్ర మహాసభ ఉద్యమంలో శ్రీ గోపాలరెడ్డిగారు ప్రధాన నాయకుడు, ఆ రోజు భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన రైతు పోరాటంలో ప్రముఖంగా నిలబడ్డారు. తరువాత శాసనసభ ప్రవేశం అయిన తరువాత శాసనసభలో ప్రవేశించి 1957 నుంచి 1962 వరకు మా అందరితోబాటు ప్రతిపక్షంలో ఉన్నారు. అందరం కలసి ఆంధ్ర ఐక్యతకోసం రైతాంగం కోరికలకోసం పోరాటం సాగించాము. అందులోనే వారు ప్రాణాలు సమర్పించారు. వారియెడల సానుభూతి చూపించడమంటే వారి ఆశయాలకోసం ముందుకు పోవడంకూడా అవుతుంది వారు ఏ ఆశయంతో అట్టడుగున ఉన్నవారి పోరాటాన్ని ఆంధ్ర అభ్యుదయాన్ని సమన్వయం చేయాలని కోరారో అందుకు కృషి చేయడానికి ప్రతినపూర్వకంగా పునవిచేస్తూ ముఖ్యమంత్రిగారి తీర్మానాన్ని బలపరుస్తున్నాను

شری محمد کمال الدین احمد (جنگاؤں) — جناب اسپیکر صاحب — جو قرارداد پیش ہوئی اس کی تائید کرتے ہوئے میں کچھ باتیں عرض کروں گا۔ گوپال ریڈی صاحب سرے تعلقہ جنگاؤں ضلع ورنگل کے ایک اچھے عوامی کارکن تھے۔ اور گذشتہ ۳۰ - ۳۰ سال سے عوامی زندگی میں ایک اکٹو پارٹیسپنٹ کی حیثیت سے رہے ہیں۔ ان کی سیاسی زندگی آندھرا مہا سبھا کے زمانے سے شروع ہوئی اور اس میں وہ ایک بہت اچھے کارکن کی حیثیت سے کام کرتے رہے۔ اس کے بعد جب آندھرا مہا سبھا کی تنظیم ہوئی تو وہ کمیونسٹ پارٹی سے وابستہ ہوگئے۔ اور بہت سی عوامی تحریکات میں حصہ لیتے رہے۔ خصوصیت کے ساتھ نظام شاہی کے خلاف جو مسلح جدو جہد تلنگانہ میں شروع ہوئی اس میں وہ زیادہ بڑھ چڑھ کر حصہ لیتے رہے۔ غالباً یہ ان کے انڈرگراونڈ لائف گزارنے کا نتیجہ تھا کہ ان کی صحت خراب ہوچکی تھی۔ لیکن اس کے باوجود بھی وہ عوامی تحریکات سے بہت اچھی طرح وابستہ رہے۔ سنہ ۱۹۵۷ ع میں وہ دو رکنی حلقہ انتخاب چریال سے اس اسمبلی

کے لئے منتخب ہوئے۔ اس کے بعد سنہ ۱۹۶۲ء اور سنہ ۱۹۶۷ء میں میرا ان کا مقابلہ رہا۔ لیکن ان سے نظریاتی اختلاف کے باوجود ہم بہت اچھے دوست رہے۔ ان کا عوامی زندگی سے اٹھ جانا نہ صرف ہمارے ضلعہ کا نقصان ہے بلکہ سارے آندھرا پردیش کا نقصان ہے۔ میں دعا کرتا ہوں کہ ان کی آتما کو شانتی نصیب ہو اور ان کے پس ماندگان کو صبر عطا ہو۔ یہ کہتے ہوئے میں اپنی تقریر ختم کرتا ہوں۔

(శ్రీ) ఎం వెంకటనారాయణ (ఏలూరు) — అధ్యక్షా, గోపాలరెడ్డిగారితో నాకు సన్నిహిత సంబంధం లేకపోయినప్పటికికూడా ఉపన్యాసముల ధోరణినిబట్టి చూస్తే కమ్యూనిస్టు పార్టీకి చెందినవారని తెలుస్తోంది వారు ఏ పార్టీకి చెందినా లక్ష్యాలుమాత్రం శ్రేయోరాజ్య సాధన యేకైక లక్ష్యము వారి లక్ష్యముతో ఆశయాలతో ఆదర్శాలతో సన్నిహిత సంబంధం ఉందికనుక మూర్తుండాలనే కాంక్ష కలిగింది ఏమయినప్పటికీ చిన్న వయస్సులో పోయారని తెలుసుకొని చాలా విచారించాను. ఇట్లాంటి పరిస్థితులలో వారియొక్క కుటుంబానికి కాంగ్రెసుపార్టీ తరఫునకూడా మా సానుభూతి తెలుపుతూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను

(శ్రీ) టి సత్యనారాయణరావు (మహబూబాబాద్) — అధ్యక్షా, శ్రీ గోపాల రెడ్డిగారితో 14 సంవత్సరాలనుంచి కలిసి పని చేస్తున్నాను వారు కమ్యూనిస్టు పార్టీలో చాలా ఆదర్శముగా ప్రజా ఉద్యమంలో సేవచేస్తూ వచ్చారు వారిని గురించి ప్రత్యేకంగా మా తెలంగాణా ముఖ్యంగా రైతు పోరాటం ప్రారంభం అయినప్పుడు యిసునూరి రామచంద్రారెడ్డిగారికి వ్యతిరేకంగా పాల్గొన్నప్పుడు రౌడీలయొక్క దౌర్జన్యాలకు గురికావడం జరిగింది చిత్రహింసలకు గురికావడం జరిగింది వారు ఆంధ్ర మహాసభలో చేరారు అప్పటినుంచికూడా వారు పని చేశారు తదుపరి స్టేటు కాంగ్రెసు ప్రారంభమైనప్పుడు సత్యాగ్రహ దళాలలో పాల్గొన్నారు జైలుకు వెళ్లారు. కమ్యూనిస్టు పార్టీతో సంబంధం పెట్టుకుని పని చేస్తూ వచ్చారు వీరినిగురించి ముఖ్యమంత్రిగారు చెప్పారు. వీరియొక్క ఆరోగ్యం క్షీణించింది వీరి ఆర్థిక పరిస్థితికూడా కమ్యూనిస్టు పార్టీలో పని చేయడంవల్ల దాదాపు లక్ష రూపాయల ఆస్థి ఆవిధముగా నష్టం కావడం జరిగింది ఆరోగ్యం క్షీణించిపోయినది అయినప్పటికీ చాలా పట్టుదలతో చివర ఘడియవరకు కమ్యూనిస్టుపార్టీని అంటిపెట్టుకుని పనిచేశారు. వారికి కిడ్నీ ట్రబులు డాక్టర్సు డయాగ్నెసు చేయలేకపోయారు ఆపరేషను చేశారు. చేసిన తరువాత కేన్సరు జబ్బు అని చెప్పడం జరిగింది అది కేన్సరుజబ్బు అని యెప్పుడైతే తేలినదో జూను సెషనులోనే ఉస్మానియా ఆసుపత్రిలో ఆపరేషను జరిగింది. ఒక సంవత్సరం వరకైనా జీవించుతారని డాక్టర్సు అన్నారు ట్రీట్మెంటు జరుగుతూనే వున్నది. ఈ సందర్భంలోనే వారు చనిపోవడం జరిగింది వారి భౌతిక కాయాన్ని వారి గ్రామానికి తీసుకొని వెళ్లడం జరిగింది అయిదారువేల ప్రజలు ఊరేగింపులో పాల్గొన్నారు శ్రద్ధాంజలి ఘటించారు ఈ విధముగా వారియొక్క ఆదర్శమును కమ్యూనిస్టుపార్టీకి దేశానికి యేసేవ చేశారో యే ఆశయాలను సాధించదలచారో వాటిని సాధించడానికి నిలబడి ముందుకు పోవాలని ప్రతిజ్ఞ చేస్తూ వారి

కుటుంబానికి సానుభూతి తెలియపరుస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను

శ్రీ సి వి కె. రావు — అధ్యక్షా, మాజీ శాసన సభ్యులు శ్రీ గోపాల రెడ్డిగారి మరణానికి సభానాయకులు తీసుకు వచ్చినటువంటి సంతాపతీర్మానాన్ని నా తరఫున యితర 17 మంది ఇండిపెండెంటు సభ్యుల తరఫున నేను బలపరుస్తూ మా విచారాన్నికూడా ప్రకటిస్తున్నాను. కమ్యూనిస్టు ఉద్యమంలో చేరడం బహు కష్టమైనటువంటిది వర్గరహిత సమాజ నిర్మాణానికి వర్గభూయిష్ట సమాజంలో కృషి చేయడం సులభమైన విషయం కాదు జీవితం దుర్భరంగా ఉంటుంది అటువంటి జీవితానికి అంకితమైన వ్యక్తులు అకాలమరణంలో పోవడం ప్రజానీకానికి ఎంతో విచారకరమైన విషయం ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ఆయన స్పష్టంగా వివరించారు. మిత్రుడు మాజీ శాసన సభ్యుడు తన జీవితాన్ని ఫ్యూడలు లాండులార్డిజంకు వ్యతిరేకముగా పోరాటం సాగించారని చెప్పారు అది సమాజాన్ని ముందుకు తీసుకుపోవడంలో అత్యావసరమైన మార్గదర్శకమైన మార్గం. అందుచేత ముఖ్యమంత్రిగారు మా అందరితోకలిసి భూస్వామిక అవశేషాలను నిర్మూలించడానికి యీ నాడు తమ జీవితాన్ని దేశంలో యే పార్టీవారితో నైనాసరే ప్రజా శ్రేయస్సుకోసం కృషి చేస్తారని నమ్ముతున్నాను వారి ఆశయాల సాధనకు కృషిచేయడానికి కలిసికట్టుగా సిద్ధముగా ఉంటారని ఆశిస్తూ శ్రీ గోపాలరెడ్డిగారి కుటుంబానికి నా సానుభూతిని ప్రకటిస్తున్నాను

శ్రీ కె. అంజనరెడ్డి (హిందూపూర్) — అధ్యక్షా, శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానంతో నేను యేకీభవిస్తున్నాను స్వాతంత్ర్యం సంపాదించడానికి జరిగిన పోరాటంలో పాల్గొన్నటువంటి వ్యక్తులు సంస్థానాధీశ్వరులనుంచి ప్రజల విముక్తికోసం జరిగిన ఉద్యమాలలో పాల్గొన్నటువంటి వ్యక్తులు ఒకరొకరు రాలిపోతూ ఉండడం దేశానికి దురదృష్టకరం తెలంగాణా పోరాట సమరంలో మేము యువకులం వారు ఆరోజు వ్రాస్తున్నటువంటి లిటరేచరు ద్వారా బాగా పరిచయం అయిన వ్యక్తి. వారు చేసినటువంటి త్యాగం. పార్టీ లక్ష్యం. వీటన్నిటిని చూసినప్పుడు మాకు యెంతో ఉత్తేజాన్ని ఇచ్చినది. త్యాగశీలత యీ రకాలయిన భావాలు దేశానికి ఉపకరిస్తవనే ఉద్దేశ్యం ఉండేది. దురదృష్టవశాత్తు అటువంటివారు ఒకరొకరే రాలిపోవటం యీ రోజున అధికారంలో అన్నిటిని దిగజార్చే పద్ధతిలో పోతున్న సమయంలో అటువంటివారు పోవడం బాధాకరంగా ఉంటుంది వారి ఆశయాలకోసం పనిచేయడం ద్వారానే వారికి ఆత్మశాంతి కలుగుతుంది దానికి ప్రతిజ్ఞ పూనుతూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానంతో ఏకీభవిస్తూ శ్రీ గోపాలరెడ్డిగారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నాను

శ్రీ ప్రగడ కోటయ్య — అధ్యక్షా, మిత్రులు కీ. శే. గోపాలరెడ్డిగారు జీవితకాలములో చేసిన సేవావివరాలను గురించి మా సహచరులు చాల మంది చెప్పియున్నారు మన సభానాయకులు, ముఖ్యమంత్రిగారు తెలియచేశారు నిజానికి

పుట్టినవారు అందరూ చావడమనేది తథ్యము. చనిపోయికూడ బ్రతికివుండేవారి సంఖ్య చాల స్వల్పముగా వుంటుంది. పేదలకొరకు తమ జీవితాన్ని అంకితము చేసిన ప్రతివారు చనిపోయినా బ్రతికివున్నవారిలోకే వస్తారు. అలాంటి కోవకు చెందినవారు గోపాలరెడ్డిగారు వీరు అకాలముగా మరణము చెందడము విచారకరము వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియచేయడమే కాకుండా వారి ఆత్మకు పరమేశ్వరుడు శాంతిని కలుగచేయాలని ప్రార్థిస్తూ శలవు తీసుకుంటున్నాను

شری احمد حسین (ستارام باغ)- جناب اسپیکر صاحب - جو قرارداد تعزیت ایوان میں گوپال ریڈی صاحب کے انتقال کے سلسلہ میں پیش کی گئی ہے میں اس کی تائید کرتا ہوں - گو میرا تعارف ان سے نہیں تھا - لیکن اس ایوان کے ایک رکن کی حیثیت سے اور انہوں نے اپنی زندگی میں جو کارنامے انجام دئے ہیں اور عوامی خدمات انجام دئے ہیں اس کے پیش نظر میں ان کے دکھی پریوار کے غم میں برابر کا شریک ہوں - جو قرارداد تعزیت پیش کی گئی ہے میں اپنی اور اپنی جماعت کی جانب سے اس کی پوری تائید کرتا ہوں اور ان غم میں برابر کا شریک ہوں -

శ్రీ పి గున్నయ్య (పాతపట్టణం) — అధ్యక్షా, గోపాలరెడ్డిగారి మరణానికి సంతాపమును తెల్పుతూ ముఖ్యమంత్రిగారు move చేసినతీర్మానమును హరిజన, గిరిజన శాసన సభ్యుల తరఫున బలపరుస్తూ, గోపాలరెడ్డి గారి ఆత్మకు పరమేశ్వరుడు శాంతిని కలుగ చేయాలని ప్రార్థిస్తూ శలవు తీసుకొంటున్నాను.

Mr Deputy Speaker – I fully associate myself with the feelings expressed by all the members on the motion moved by the Chief Minister I am aware in the days of erstwhile Hyderabad Government when the Congress could not function and parties could not function in their own party names people had to assemble under the auspices of the Andhra Mahasabha and the struggle started under the auspices of that Association Members flocked together and fought the feudal and imperialistic tendencies too So you can imagine what difficulties they had to face and with what valour the struggle was carried on for the independence of the people As has been expressed by all the members we have been losing people like Sri Gopal Reddy at a time when we need every effort to go ahead with our independence I would pray God that peace be bestowed on the departed soul and that He may give courage to his dependents I would request you to pass the resolution unanimous by and stand for a minute in silence as a mark of respect to the departed soul

The question is ,

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri G Gopala Reddy, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family "

The motion was adopted *nem con.* all members standing in silence for one minute

## POINT OF INFORMATION

### *re* Overdraft on the Reserve Bank, of the Government of Kerala

శ్రీ జి. లచ్చన్న:—అధ్యక్షా, నిన్న మనం ఇక్కడ చేసిన స్టేటుమెంటు. మనమంతా కేరళ over draft గురించి చేసినది యిచ్చిన స్టేటుమెంటును ఖండిస్తూ కేరళ ఫైనాన్సు మినిష్టరుగారు మన ముఖ్యమంత్రి చెప్పినది అబద్ధమని వారు చెబుతున్నారు. ఇది చాలా బాధాకరమైన విషయము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—పేపరులో వచ్చిన విషయము కదా

శ్రీ జి. లచ్చన్న:—floor లో ఇచ్చిన స్టేటుమెంటుకదా మన ముఖ్యమంత్రిగారు అబద్ధమాడుతున్నారని కేరళ ఆర్థిక మంత్రి చెప్పడము ఎలాగా అని

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:—వారి దృష్టికి తేవడమేనా?

శ్రీ జి. లచ్చన్న:—దృష్టికి తేవటమవుతాడు

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:—దానికి ఎట్లా అవుతుంది? నిర్ధారించడము ఎట్లా మీరు చెప్పినది అబద్ధము వారు చెప్పింది నిజముఅని.

శ్రీ జి. లచ్చన్న:—మన అసెంబ్లీలో ముఖ్య మంత్రి గారు చెప్పినది మనందరము విన్నాము "ఇది అబద్ధము ఇది అనవసరమైన ప్రసంగము" అన్నట్లుగా, వారుచేసినది offensive statement గా వుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— ముఖ్యమంత్రి గారు వున్నపుడు చెపితే ఏమైనా చెప్పగలిగేవారు

శ్రీ జి. లచ్చన్న:—రాజుగారు వున్నారు అధ్యక్షా

శ్రీ టి. నాగిరెడ్డి:—అధ్యక్షా, పేపర్సులో వచ్చినది. He has made the announcement in their State Assembly So it is not a public statement made in a public speech but it is a recorded statement in which he refuted the reported statement of the Andhra Pradesh Chief Minister, Sri K Brahmananda Reddy that Kerala Government owed to the Reserve Bank a bigger amount on account of overdraft than the Andhra Govenment It was regrettable, the Chief Minister (of Kerala) said, that the Chief Minister of a neighbouring State should have made an "untrue" statement about the financial position of another State without knowing facts and he further says that they did not approach the Reserve Bank for any overdraft since the present ministry came to power ఇంత damaging refutation ఒకటివస్తే ఏమి చేయదలచారు?

There are two points in this – (1) Can a Chief Minister or a Finance Minister make a statement on the floor of the House against another Chief Minister – whatever the reason be. If he had at least

enquired into the facts of the case and found from Sri K Brahmananda Reddy whether he had made such a statement, that was a different matter, (2) Whether Mr Brahmananda Reddy made that statement that Kerala Government had made a overdraft much bigger than ours on the basis of facts If he had not, why he had made such a statement at all

(Some more members wanted to speak and rose up)

Mr Deputy Speaker — Let there be no discussion on this. He has brought it to the notice of the House

Sri C V K Rao — I am going to request you to request the Chief Minister to clarify this position - because it will amount to misleading the House

Mr Deputy Speaker — Please listen to me During the Chief Minister's reply he might make some observations on this

శ్రీ వి. బి రాజు — అధ్యక్షా, ఈ మధ్య పార్లమెంటులో ఫైనాన్సు మినిస్టరుగారు ఏ యే స్టేటుకు ఎంతెంత over draft వున్నదనే విషయము చెప్పినట్లుగా పేపర్సులో చూసినట్లుగా నాకుజ్ఞాపకము. ముఖ్యమంత్రి గారు ఇక్కడలేరు దానిలో మన ఆంధ్రప్రదేశ్ పేరు వున్నట్లులేదు ప్రత్యేకముగా చూశాను నాకు జ్ఞాపకములేదు. verify చేసుకుని చెబుతున్నాను

శ్రీ టి. నాగిరెడ్డి — Finance Minister గారు అక్కడ చప్పుడు స్టేటుమెంటు ఇచ్చారని చెబుతున్నారన్నమాట

శ్రీ వి బి రాజు — లేదు, లేదు

శ్రీ టి. నాగిరెడ్డి — మన ప్రసక్తిలేదు కాబట్టి తప్పేకదా ?

శ్రీ జి లచ్చన్న — అధ్యక్షా, ఆ స్టేటుమెంటు ఎప్పుడిచ్చారో కాని ఇక్కడ మన ముఖ్యమంత్రి గారు మనకు over draft వుంది Over draft చూసి మనము బాధపడుతున్నాము. అని చెప్పారు

శ్రీ వి. బి రాజు - అయినప్పటికి కూడ ఏదో Casual reference లో మనము బాగానే వున్నాము అని చెప్పడానికి ఒక argument గా చెప్పినా It is not meant as an aspersion or belittling The question of overdraft is a question of fact and not the opinion of anybody There is no question of any aspersion Anyhow the Chief Minister will take the opportunity to clarify

Sri C V. K Rao — Sir, I have got to bring to your kind notice this point – that is, Mr V B Raju has made a very serious statement that this State will go to political and social instability, that is a serious matter When we are discussing the budget and when it is said that unless the Central Government grants nearly 57 crores of rupees, this State will go to political and social instability, we have become very panicky We are discussing the budget now and if he rushes to the press and makes that statement, what are we

to do? Let him clarify. Are we really going to political and social instability? If so we have got to advise people not to get into such a ditch, Sir.

Sri B. Ratnasabhapathi — In his reply we got the impression that he has taunted us.

Mr Deputy Speaker — The Chief Minister might make some observations during his reply tomorrow.

శ్రీ బి. రత్నసభాపతి - Might అనేది చాలా ప్రమాదకరమైన పదము Sir.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ - అదేమీ లేదు

శ్రీ జి. లచ్చన్న. — వారి రిప్లైలలో దీనిగురించి క్లారిఫికేషన్ ఇచ్చే అవకాశం కల్పిస్తామనే ఈ నోటీసుకు తీసుకువచ్చాము. ఇంప్రెషన్ లేదని వి.బి. రాజుగారు ఉదారస్వభావం కలవారు కాబట్టి సిద్ధాంతంగా మాట్లాడుతూ వుంటారు. యింప్రెషన్ వుంది. మా లాంటి సంకుచిత స్వభావులకు కొంచెం అర్థం అవుతుంది. ఉదారస్వభావులు కనిపెట్టరు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — యింప్రెషన్ సమస్యకాదు కేస్ అఫ్ ఫాక్ట్. మన ప్రభుత్వం వారు ఓవర్ డ్రాఫ్ట్ తీసుకొన్నారని చెబుతున్నది. వారు ఎన్నడూ తీసుకోలేదని చెప్పారు. అది సీరియస్ ఇష్యూ. ఇతర స్టేట్స్ తీసుకొన్నది వారు చెబుతారు.

Mr Deputy Speaker —He has told us that tommorrow the Chief Minister will make his observations during his reply.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — వి.బి. రాజుగారు చెబుతూ ఏమన్నారంటే నిన్న పేపర్లో వచ్చిన స్టేటుమెంటు గురించి చెప్పారు. ఇచ్చినమాట నిజమే. అందులో మన స్టేటు లేదు. కేరళ స్టేటు కూడా లేదు. రాజుగారు అది జ్ఞాపకం పెట్టుకోవాలి. వీలైనంతవరకు ఇతర స్టేట్స్ గురించి చెప్పకుండా వుండటం బెటర్. ఫాక్ట్స్ అయితే చెప్పవచ్చు ఇబ్బంది లేదు. కాని వారు ఫాక్ట్ కాదంటున్నారు కనుక ఇది సీరియస్ ఇష్యూ ఆ దృష్టినుండి తీసికోవాలి.

శ్రీ పి. సుబ్బయ్య — మిస్ లీడ్ చేయడం జరుగుతున్నది. ఒక రాష్ట్రం ఓవర్ డ్రాఫ్ట్ ఎక్కువగా వుంది మన దానికంటె అంటే మన రాష్ట్రం కంటె అనడం వల్ల మనం సమర్థవంతులం అని చెప్పే వ్యవహారం కనుక మన ఎసెంబ్లీని మిస్ లీడ్ చేయడం అవుతుంది. కనుక ముఖ్యమంత్రిగారు సరైన స్టేటుమెంటు చేయాలి. లేకపోతే మిస్ లీడ్ అయ్యేదానికి ఆర్గ్యుమెంట్స్, కౌంటర్ ఆర్గుమెంట్స్ జరిగి దేశంలో పరిస్థితి తారుమారు అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది.

## PAPER LAID ON THE TABLE

AMENDMENTS TO THE ANDHRA PRADESH GENERAL SALES TAX RULES, 1957

Sri V B Raju — Sir, on behalf of the Chief Minister, I beg to lay on the Table under sub-section (4) of section 39 of the Andhra Pradesh General Sales Tax Act, 1957 a copy in each of the following Notifications containing amendments to the Andhra Pradesh General Sales Tax Rules, 1957 which have been published in the Andhra Pradesh Gazette as mentioned below —

| Sl No | No of the Government order and date | Details of the Gazette in which Rules have been published |
|---|---|---|
| 1. | G O Ms No 854, Revenue, dated 25-8-67 | Page 214 of Rules Supplement to Part I of the Andhra Pradesh Gazette dated 14-9-67 |
| 2 | G O Ms No 939, Revenue, dated 6-10-67 | Pages 265-267 of Rules Supplement to Part I of the Andhra Pradesh Gazette, dated 9-11-67 |
| 3 | G O Ms No 1172, Revenue, dated 1-12-67 | Page 2 of Rules Supplement to Part I of the Andhra Pradesh Gazette, dated 4-1-68 |

Mr Deputy Speaker —Papers laid on the Table

AMENDMENT TO THE ANDHRA PRADESH MOTOR VEHICLES RULES, 1964

Sri V B Raju Sir, on behalf of the Chief Minister, I beg to lay on the Table a copy of Government Orders issued in G. O Ms No 684, Home (Transport-I), dated 13-4-1967 together with an explanatory note appended thereto, issued to the Andhra Pradesh Motor Vehicles Rules, 1964 as required under sub-section (3) of Section 133 of the Motor Vehicles Act, 1939 (Central Act 4 of 1939)

Mr Deputy Speaker —Paper laid on the Table

Sri V B Raju —Sir, On behalf of the Chief Minister, I beg to lay on the Table under sub-section (2) of Section 9 of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963 (A P Act 5 of 1963) a copy of the Notification issued in the follwing G O under sub-section (1) of section 9 of the said Act

| G O Ms No and date | Date of publication in the Andhra Pradesh Gazette |
|---|---|
| G O Ms No 1811, dated 26-10-67 | 9th November, 1967 |

Mr Deputy Speaker —Paper laid on the Table

శ్రీ టి నాగిరెడ్డి — ఈ జి. వో కు సంబంధించి నాకో చిన్న సందేహం ఏర్పడుతున్నది It is said that this concession has been given to one Mr. Robert H Dubois, Irrigation Specialist, Agricultural Produc-

tion Promotion Project, Hyderabad I would like to know what actually does the Irrigation Specialist do and what this Agricultural Production Promotion Project is and under whose hegemony it exists and what its functions are

Sri V B Raju —We will get this information

Sri T Nagi Reddy —Whether Irrigation Specialists or whatever specialists they are–because a supervisor can be an Irrigation Specialist -- there are poultry specialists, sheep specialists pig specialists and so many other specialists I would like to know what exactly his position before he came here was, to become an Irrigation Specialist here

Sri V B Raju ,—In that notification itself, the condition is specified , the condition is so long as the Motor vehicle is used by the person to whom it belongs as a member of the personnel of the American Embassy

Sri T Nagi Reddy —True, I understand that But we are told along with that that what he is doing here is such and such a job and the job is that he is here as an Irrigation Specialist, Agricultural Production Promotion Project, Hyderabad This must have been a project of our own, not the American Embassy's That means he is here working over a project – might be under our supervision, doing certain duties When he is doing certain duties I would like to know what exactly he was doing before he was brought over here as an Irrigation Specialist of our State and what actually the Irrigation Specialist has been giving us the special education or technical know-how that we are unable to get from our own technical personnel

Sri V B. Raju —We will get the information

Sri T Nagi Reddy —Yes, I would like to have the information because there are so many Irrigation specialists roaming in our State

Sri Vavilala Gopalakrishnayya —My point is that only the notification is supplied to us, there is no explanatory note referred to

Sri V B. Raju —If it is incomplete we will make it complete.

Sri Vavilala Gopalakrishnayya --Half - placing is not placing at all (on the Table)

Mr Deputy Speaker --There is one explanatory note circulated ( It was passed on to Sri Vavilala Gopalakrishnayya )

శ్రీ ఆర్. మహానంద.— మున్న ముఖ్యమంత్రిగారు శృంగేరి పీఠాధిపతిని మినహాయించారని చెప్పారు అది దీనిలో లేదు.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ — అది ఇందులో ఎందుకుంటుందండీ?

శ్రీ టి. నాగిరెడ్డి —అధ్యక్షా, ఇవి ఎప్పటికప్పుడు క్లారిఫై చేసుకుంటే బాగుంటుందని అనిపిస్తుంది దీనిలో—మోటార్ వెహికిల్స్ సెకండ్ గ్రూపు

జరిగిన దానిలో జి ఓ, ఎం ఎస్ నెం 681కు సంబంధించి రిజిస్ట్రేషన్ ఫీజ్ ప్రిస్క్రైబ్డ్ అన్నారు దానికి సంబంధించి ఒక లిస్టు ఇచ్చారు There is a column here There is a list of persons exempted from payment of registration fee etc ఇది ఎంత ప్రిస్క్రైబ్డ్ చేశారు? నయాపైస చేశారా, పదిరూపాయలు చేశారా, ఎంత తక్కువ చేశారు? అందులోనే రిసెర్చి ఎడ్వైజర్, కాన్సాస్ స్టేట్ యూనివర్శిటి, హోమ్ సైన్స్ కాలేజ్, హైదరాబాద్ అని వ్రాసి ఆయన నేర్పుతున్నది ఏమిటి? ఆ ఎడ్వైజర్ కాన్సాస్ స్టేటు నుండి వంట ఎట్లా చేయాలి అనేది తెలియచెప్పటానికి అంతదూరం నుండి ఎందుకు రావలసివచ్చింది? రిజిస్ట్రేషన్ ఫీజ్ ప్రిస్క్రైబ్డ్ అనే కాలం ఎందుకు వచ్చినట్లు? ఎంత ప్రిస్క్రైబ్ చేశారు?

Mr Deputy Speaker —You are collecting some information For this also please collect the information

శ్రీ ఎ మాధవరావు —దీనిలో ఎగ్జెమ్షన్స్ వ్రాస్తూ ఒక ప్రక్క రిజిస్ట్రేషన్ ఫీజ్ ప్రిస్క్రైబ్డ్ అని వ్రాసివుంది ఎంత ఎమౌంట్ ఎగ్జెంప్ట్ చేస్తున్నారు?

Sri V B Raju —What-ever is prescribed under Law is exempted

Sri T Nagi Reddy —Where was the necessity for exemption? The question is as to what exactly is the great research that is being done in home science for which an inter-national expert is made necessary And that expert is given exemption All this is very fishy

Sri V B Raju —They are not fishy, Sir They are actually on the Table of the House

Annual Report on the Working of the Andhra Pradesh State Financial Corporation for 1966-67 and Audit Report

Sri V B Raju —Sir, On behalf of the Chief Minister, I beg to lay on the Table under section 37 (7) and 38 (5) of the State Financial Corporation Act, 1951 a copy of the Annual Report on the working of the Andhra Pradesh State Financial Corporation for 1966-67 and Audit Report with the comments thereon, of the Comptroller and Auditor-General of India

Mr Deputy Speaker —Paper laid on the Table

## BUSINESS OF THE HOUSE

శ్రీ జి లచ్చన్న —ఆ Reserch చేసిన తర్వాత. Exemption అనే conclusion వచ్చిందని అనుకోంటాను General debate మీద చాలమంది Speakers ఉన్నారు. సాయంత్రం కూడా ఉంటే బాగుంటుంది

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ —నా ఇబ్బంది ఏమిటంటే సాయంత్రం పూటకోరం వుండదు

శ్రీ జి లచ్చన్న —కోరం గురించి కోరుకున్నవాళ్లం అవస్థ పడతాం లెండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —తమకు తెలుసుగదా? నిన్న కోరంలేక రెండుసార్లు Bell ఇచ్చాం Chief, Whip Leader of the House అంతాకలసి మాట్లాడండి, If it is a thin House, it does not do good

శ్రీ జి లచ్చన్న — మేము అంతావచ్చాం శ్రీ వి బి రాజుగారు కూడా వస్తారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —అంతా వస్తారుగాని, Speech అయిపోయినవెంటనే నాపని అయిపోయిందని వెళ్ళిపోతారు, అది కొంచెం కష్టం అవుతుంది నిన్న Speech అయినవారందరూ వెంటనే వెళ్ళిపోయారు అందువల్ల House కి గౌరవం ఉండదు

శ్రీ వి బి రాజు — అధ్యక్షా, మనం ఉన్నది Speech ఇవ్వడానికా లేక వినడానికా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ — రెండూ కూడా There are a number of speakers even to-day More than 10 minutes are required for each member now

Sri V B Raju —There is the difficulty for the Ministers The Council is also sitting One leg there and one leg here is difficult

Mr Deputy Speaker —It may be difficult for Ministers and not for members

శ్రీ జి లచ్చన్న :—Council లేనప్పుడు కూడా, రెండు legs ఉన్నప్పుడు కూడా, ఇక్కడ ఒక leg కూడా లేని రోజులు ఉన్నాయి Council ఏమీ అడ్డురాదు.

Mr Deputy Speaker —I request you to meet and decide

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ఉపన్యాసాలు వినడానికి, చెప్పడానికి అంటే— రెండింటికి అన్నారు అది వారికి కూడా వర్తిస్తుందండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —అందరికి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అయితే మేము ఇచ్చినప్పుడు వారు ఉండరేమి?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —అప్పుడు వారికి Council ఉంది కదా! అది లేనప్పుడు ఉంటారు.

శ్రీ పి సుబ్బయ్య —8 వరకు అయితే ఉండరు అందువల్ల 4 గంటల నుంచి 6 గంటలవరకు అయితే అందరూ ఉంటారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ — సభ్యులు అందరూ ఉండగానే ఇదంతా చెబితే బాగా ఉండేది—

## ANNUAL FINANCIAL STATEMNT (BUDGET) FOR 1968-69
## ( GENERAL DISCUSSION )

శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి (మలక్‌పేట) — అధ్యక్షా, ముఖ్యమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డిగారు ప్రవేశపెట్టిన Budget ప్రతిపాదనను బలపరుస్తూ కొన్ని విషయాలు మీకు మనవి చేస్తాను వ్యవసాయ శాఖ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం చాలా ఉత్తమమైనదని మనవి చేస్తున్నాను వ్యవసాయదారులుకు, వ్యవసాయ పనిముట్లు చాలా అవసరం అవి సులభంగా దొరికేటట్లు చూడాలని మనవి చేస్తున్నాను కేంద్ర ప్రభుత్వం వారికి Tractors, Power drillers ఇవ్వటం చాలా ప్రశంసనీయమైన విషయమని మనవి చేస్తున్నాను రాష్ట్ర ప్రభుత్వం దీన్ని తొందరగా రూపొందించాలని ప్రార్థిస్తున్నాను అయితే విద్యుచ్ఛక్తి installed capacity 3 వ ప్రణాళిక ఆఖరుకు 292 మెగావాట్లు ఉంటే, రెండు సంవత్సరాలలో 592 మెగావాట్లకు పెరగటం శ్లాఘనీయం Electricity Board ఆదాయం 18 కోట్లనుండి 25 కోట్లకు ఒక సంవత్సరంలో వచ్చిందంటే, ఈ సంవత్సరంలో 33½ కోట్లకు పెరగటం, నిజంగా ప్రశంసనీయం ఖర్చు కూడా క్రమేనా, 70 శాతం నుంచి ఈ సంవత్సరంలో 49 శాతం తగ్గి వచ్చే సంవత్సరానికి 44 శాతం వరకు తగ్గటం ముదావహం గత సంవత్సరం ఆంధ్ర రాష్ట్రంలో Electricity కొరతగా ఉండేది కాని ఒక్క సంవత్సరంలో Shortage పోయి, Surplus అయిందంటే; చాలా ముదావహమైన విషయం అంతేకాకుండా దీనివల్ల వ్యవసాయదారులు, పట్టణవాసులు, పరిశ్రమల వారికి, ఎల్లవారలుకు దీని ఫలితాలు లభింపజేసినందులకు క్రొత్త Electricity Board Chairman నరసింహంగార్ని, ముఖ్యమంత్రిగార్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను

అయితే ఇంకో విషయంకూడా, మనవి చేస్తున్నాను ఈ సారి హెచ్చించిన రేట్లను వచ్చే సంవత్సరం తగ్గించాలని కోరుతున్నాను అయితే గ్రామ విద్యుచ్ఛక్తి విస్తరణ పథకం అమలు చేయడానికి అంచనా ప్రకారం 4 వ భాగాన్ని 2వ రూపంలో వసూలు చేసేపద్ధతి ఇప్పుడు క్రొత్తగా మొదలు పెట్టారు. కాని తెలంగాణా దరిద్ర దేశం దరిద్ర నారాయణుడు నివసిస్తూ ఉంటాడు దరిద్ర లక్ష్మి నృత్యం చేస్తూ ఉంటుంది అటువంటి స్థలంలో ప్రజలు 4 వ వంతు ఇవ్వాలంటే, వారికి ఇచ్చే శక్తి లేదని వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను కనీసం ఇది తెలంగాణాలో రద్దు చేయాలని ముఖ్యమంత్రి గార్కి మనవి చేస్తున్నాను నా నియోజకవర్గం రాజధానికి 10 మైళ్ల దూరంలో ఉంది అక్కడ 59 గ్రామాలు ఉంటే 4 గ్రామాలకు కూడా విద్యుచ్ఛక్తి లేదంటే చాలా విచారమైనటువంటిది.

ఇక పరిశ్రమలు ఆర్థిక మాంద్యం ఉన్నప్పటికి పరిశ్రమలు కొంత బాగానే ఉన్నాయి అదనపు incentives ఇచ్చి, ఇంకా పరిశ్రమలను ఆకర్షించాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను

అంతేకాకుండా, జంటనగరాలలో Employment Schemes ద్వారా 848 మందికి జీవనోపాధి కల్పించాం, ఈ Scheme క్రింద 1,382 మందికి Training

ఇచ్చాం. ఈ Scheme కు ఈ Budget లో provision 13½ లక్షలు కేటాయించారు 13½ లక్షలు ఖర్చు పెడితే, production scheme ద్వారా 11 లక్షలు సంపాదించగలం అని మనవి చేస్తున్నాను. అదిగాక ఈ production scheme ద్వారా నుంచి training ఇవ్వబడుతోంది. Training in tailoring, in composing, training in machine binding and training in shorthand and also in type writing has been taken by ఈ పథకం నిర్ణయించి 57 వేలు practical trainings కి ఇవ్వాలని కేటాయించబడింది.

అయితే, విజ్ఞానవంతులైన ఇంజనీర్లలో నిరుద్యోగం, విస్తృతం, తగ్గించాలని, ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రభుత్వానికి తను ద్వారా మనవి చేస్తున్నాను. ప్రస్తుతం 5 వేల మంది ఇంజనీర్లు నిరుద్యోగులుగా ఉన్నట్లు తెలియ వస్తోంది. అంతేగాక ప్రతి ఏట Engineering Colleges నుంచి Polytechnic College నుంచి దాదాపు 4 వేల మంది pass అవుతారని తెలియ వస్తోంది. వీరందరికి ఏ విధంగా ఉద్యోగాలు ఇస్తారో, ఉపయోగించుకుంటారో ప్రభుత్వం ముందుగానే తెల్సుకోవలసి ఉంటుంది ఎంతో డబ్బు ఖర్చుపెట్టి 4, 5 సంవత్సరాలు చదువుకొన్న తర్వాత, ఇంజనీర్లు బైటకు రాగానే ఉద్యోగం లేకుండా ఉండే పరిస్థితి లేకుండా చేయాలని మనవి చేస్తున్నాను. అంతేగాక ఈ ఇంజనీర్లు, Technologists, నిరుద్యోగులుగా ఉండకుండా, పల్లెసీమల్లో నీటి వసతులు, రహదార్లు పరిశోధనలకు వినియోగించుకోవటం చాలా మంచిది. ఇంకో Suggestion కూడా ఉంది అధ్యక్షా! Asiatic Countries India లో Engineers కు చాలా Demand ఉందని తెలియ వస్తోంది. Western Countries యొక్క వార్తా పత్రికల ద్వారా ఇటీవల తెలియవస్తోంది. కెనడాలో కూడా ఉందని తెలుస్తోంది. పొరుగు దేశాలకు పోవాలని ఉన్నవారికి అన్ని సౌకర్యాలు కలుగజేసి బయటి దేశాలకు పంపటం చాలా మంచిది. అదిగాక వారి remittances ద్వారా, మనకు Foreign Exchange కూడా పెరుగుతుంది.

విద్య త్రిభాషా సూత్రం పైన, ముఖ్యమంత్రి గారి వైఖరి అందరి సభ్యుల సమర్థన ముఖ్యంగా ప్రతిపక్ష నాయకుల సమర్థన చాలా ప్రశంసనీయమని మనవి చేస్తున్నాను. గడ్డు సమస్యలు భారతదేశాన్ని ఎప్పుడు ఎదుర్కొన్నా, ప్రతిపక్ష నాయకులు పార్టీ విభేదాలన్ని విస్మరించి సంకుచిత భావాలు లేకుండా, జాతి సమైక్యతనే దృష్టిలో పెట్టుకొని ప్రవర్తించటం ఆంధ్ర రాష్ట్రం యొక్క సాంప్రదాయం. ఈ సాంప్రదాయం చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖింపబడుతుంది. ఇక ఆర్థిక పరిస్థితి ఎంత గడ్డుగా ఉన్నప్పటికీ, కాబట్టి అందరికి Secondary Education ఉచితంగా ఇవ్వటం చాలా ముదావహం.

" బలవాన్ స్వసంఘే పూజ్యతే
ధనవాన్ స్వరాజ్యే పూజ్యతే
విద్వాన్ సర్వత్ర పూజ్యతే "

అని భర్తృహరి గారు అన్నారు. అందుచే ఆ పవిత్రమైన విద్యను ఉచితంగా Seconday Stage గానే ఇవ్వటం నిజంగా welfare state యొక్క ఆశయం,

ఉద్దేశ్యం అని ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను ఇక law and order విషయం మన రాజధాని పట్టణంలో శాంతి భద్రతలు ఏమాత్రం బాగా లేదని చెప్పడానికి చాలా విచారిస్తున్నాను నల్లగుడ్డలు ముఖాన కట్టుకొని Ration షాపులు loot చేయటం, private ఇండ్లు loot చేయటం, దొంగ సారా అమ్మకం ఇవన్నీ కూడా పెద్ద ఎత్తున జరుగుతున్నాయి దీన్ని ప్రభుత్వం అరికట్ట లేకపోవటం చాలా శోచనీయమైన విషయం పూర్వం రఘుమహారాజ తన ప్రజల గురించి భగవంతుని ప్రార్థిస్తూ "ప్రభూ! దేవభృత్య, భృత్య, భృత్య పరిచారి, భృత్యస్య, భృత్యస్య భృత్య" అని అస్పష్టంగా తెలియ వస్తోంది రాజులు రాజ్యాలు ఏలే కాలంలో ప్రజలకు రాజయిన నాకు, ప్రజలకు, సేవకుని, సేవకుని, సేవకుని సేవకుడు కావడానికి నాకు అర్హత ఇవ్వమని ఎప్పుడైతే కోరినాడో, ఈ భారత దేశంలో ఉత్తమ నాయకులు, ఏ పక్షానికి చెందిన వారైనా, ప్రజాసేవకులే అనుకోవాలి కాని Tax Payers డబ్బులో జీతాలు తీసుకొనే, Police Officers రాజులు అనుకోవటం చాలా ఆశ్చర్యంగా ఉంది తెల్ల దొరలు పోయిన తర్వాత, ఈ పోలీసు దొరలు రాజ్యం ఏలటం చాలా బాధగా ఉందని తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేసుకుంటున్నాను అందుకని, Police Administration ని చాలా streamline చేయాలని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు, మీకు కృతజ్ఞతలు తెలుపుతూ శలవు తీసుకొంటున్నాను

శ్రీ కె అచ్యుత రెడ్డి:—(కోడన్‌గల్) అధ్యక్షా! ఈ Regional imbalance విషయమై, నేను నా మిత్రులు అందరు కూడా మాట్లాడారు అయితే ఇప్పుడు అన్ని విషయాలు మాట్లాడకుండా, 1, 2 ముఖ్యమైన aspects గురించి మాట్లాడుతాను, Resources విషయంలో, తెలంగాణాలో వచ్చే ఆదాయం, గత పది సంవత్సరాలను బట్టిచూస్తే, ఆంధ్ర ప్రాంతానికంటె, 56 నుంచి ఇప్పటి వరకు చూస్తే 1 2 Ratio లో మాట్లాడుతున్నాం గనుక అదే Rs 10 ప్రకారంగా లెక్కలు వేసిచూస్తే 62 కోట్లు అదనంగా ఆదాయం వచ్చినట్లు కనబడుతోంది. Resources విషయం ఎందుకు చెబుతున్నానంటె ఈ తెలంగాణా వాళ్లు గోచిలేని వాళ్లు అని మాట్లాడటం ఎప్పుడూ అక్కడది తీసి ఇక్కడ పెట్టాలనే, ఉద్దేశ్యంలో కొందరు మాట్లాడుతున్నారు అందుకని నేను figures లో చెబుతాను 56 నుంచి, 61 వరకు ఆంధ్రలో వచ్చిన ఆదాయం 210 కోట్లు దానికిగాను ఖర్చు 215 కోట్లు. తెలంగాణాలో వచ్చిన ఆదాయం 127 కోట్లకు గాను ఖర్చు 101 కోట్లు ఈ తీరుగా చూస్తే minus 15 కోట్లు అక్కడి ఆదాయం కంటె ఖర్చు తక్కువ అయింది 56 నుంచి 61 వరకు 61 నుంచి 66 వరకు ఆంధ్రలో వచ్చింది 388 కోట్లు. తెలంగాణలో వచ్చిన ఆదాయం 241 కోట్లు దానికి గాను ఖర్చు ఆంధ్రలో 397 కోట్లు, తెలంగాణాలో 225 కోట్లు అంటే ఆంధ్ర ఆదాయం కంటె 16 కోట్లు తక్కువ ఖర్చు ఈ తీరుగా 16 కోట్లు అది 7 కోట్లు — 23 కోట్లు అక్కడి ఆదాయం కంటె తక్కువ ఖర్చు అయింది ఈ Budget figure చూస్తే గత రెండు సంవత్సరాలబట్టి చూస్తే Even in 3 years, in revenue account there is a deficit of Rs 22 crores in Andhra region and a surplus of Rs 2 crores in Telangana region and particularly in the present budget there is a deficit of Rs 9 crores in Andhra and a surplus of

Rs 3 crores in Telangana దీనిలో ఒక కారణం ఉంది అది ఏమిటంటే, ఆంధ్ర Region లో prohibition ఉంది తెలంగాణాలో prohibition లేదు, దీని మూలంగా దాదాపు 13 లేక 15 కోట్లు అదనంగా ఆదాయం వస్తోంది ఇప్పుడు ఇప్పుడు వన్నులలో per capita income ఏ తీరుగా ఉందో చూడండి గత సంవత్సరం లెక్కలు చూస్తే per capita income from to Telangana is Rs 52/-per head and expenditure on Telangana side is Rs 51/- Andhra per capita income is Rs 45/-where expenditure is 52/- ఈ తీరుగా Resources లో balance జరుగుతోంది ఈ Resources ఉండి కూడా, తక్కువ ఖర్చు పెట్టటం వలన, గత 10 సంవత్సరాల నుంచి ఈ ఆదాయం అంతా ఖర్చు పెట్టాలని కోరటం జరుగుతోంది మొన్న నే Regional Committee మీటింగు అయింది ముఖ్య మంత్రి పక్షాన మా Regional Committee Chairman ఏమి అన్నారంటే- 30 54 కోట్లు figures ఉందని ఒప్పుకొంటున్నారట ఆ figures లలో కొంత తగ్గా ఉన్నా ఆ figure అయితే గొప్ప మొత్తం ఇది ఖర్చు పెట్టబడలేదు ఇప్పటి position ఎట్లా ఉన్నదంటే- Central Government నుంచి వచ్చే Plan Assistance మీద ఆధారపడి ఉంది అక్కడి Resources అక్కడి ఆదాయంపైన ఆధారపడి ఉంది ఇప్పుడు నేను చూపించిన figures ప్రకారంగా చూస్తే తెలంగాణాలో ఎక్కువ ఉంది అయితే Plan Revision Govt of India Assistance ప్రకారంగా తెలంగాణాకు ఎక్కువ కేటాయించబడింది ఆ Proportionate గా ఆ తీరుగా మొత్తం కేటాయింపు జరిగింది. అయినా ఈ సంవత్సరం ఆ figures చాలా జాగ్రత్తగా చూశాం Actual గా ఎక్కడిది అక్కడ, వచ్చినట్లుగా ఏమీ లేదు 1 2 Ratio లో చేసి ఉంది అది సరి అయిన పద్ధతి కాదని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. Actual గా ఎంత ఆదాయం వచ్చింది, ఎంత ఖర్చు అయిందని ఆ figures కోసం వెతకలాడితే ఎక్కడ కనబడలేదు. ఇక రెండవ విషయం గత 10 సంవత్సరాలలో Extra taxes వసూలు విషయంలో తెలంగాణాలో II Five Year Plan and III Five Year Plan లలో కావలసిన దానికంటె ఎక్కువ collect చేయటం జరిగింది. III Five Year Plan లో 1.8 అంచనా వేస్తే 6 3 actual గా collect అయింది III Five Year Plan లో Extra Measures 8 crores అంచనా వేస్తే 11 37 అయింది. అయితే Expenditure ఏవిధంగా అయింది అంటే, III Five Year Plan లో 43 21 తెలంగాణా డబ్బు ఖర్చు అయింది Central Government కూడా, Plan Assistance చేసే దృష్టిలో ఒక సిద్ధాంతం చూపించారు ఆ సిద్ధాంతం ఏమిటంటే, in relation with their resources Provision చూస్తే, తెలంగాణాలో ఎక్కువ ఉంది ఖర్చు 1 2 Ratio లో పెడతాం అంటున్నారే గాని, 1 2 Ratio లో ఖర్చు కావటం లేదు వాగ్దానాలు అయితే ఇస్తున్నారు. ఉన్న Surplus ఇస్తాం అన్నారు. నా Concrete proposal ఏమిటంటే, Per Capita Low tax తెలంగాణా వారికి Relief జరగాలి తెలంగాణాలో రెండు తీరుగా taxation measures ఉన్నాయి ఒకటి, prohibition సరి మంచి పని చేస్తున్నాము ఆంధ్రలో prohibition పెట్టాము, అది strict గా

పని చేస్తున్నది, అది ఉపయోగపడుతున్నది, ప్రజలకు మేలు కలుగుతున్నది, గాంధీగారి సిద్ధాంతము పైన జరుగుతున్నది అంటె అది మంచి పని, అది తెలంగాణాకు కూడా చేయండి అని చెప్పుతాము Tax relief దొరుకుతుంది ఈవేళ 45 ఇచ్చి 52 ఖర్చు పెట్టే ఆంధ్ర రీజియన్‌లో, 52 ఇచ్చి, 51 ఖర్చు పెట్టే తెలంగాణాలో uniformity తీసుకురావాలి మనమంతా emotional integration అని మాట్లాడుతాము, policy, matters లో, rules and regulations లో merger అంటాము దేశమంతా ఒక్కటే, ఒకేరకంగా ఒకటే అయిపోవాలి అని మాట్లాడినప్పుడు ఈ రెండు పద్ధతులు, ఈ Taxation policies ఎట్లా ఉండగలవు, ఏ తీరుగా వర్తిస్తాయి ఇంకొకటి ఏమిటంటే, Andhra Region కు ఏదైనా మంచిది అనుకొని అక్కడ prohibition పెట్టినప్పుడు, మరి ఇక్కడ కూడా prohibition start చేస్తే ఇక్కడ 15 కోట్లు relief ఎక్కడ ప్రజానీకానికి దొరుకుతుంది అది కాదంటారు Resources పెంచాలి ఎందుకొరకంటె, plan outlay is dependant on the resources position అన్నప్పుడు, 105 నుంచి 71, 71 నుంచి 52 కోట్లకు దిగుకొంటూ వస్తున్నది అది చాలా anxious mood లో మన ముఖ్యమంత్రి గారు ఆ speech లో చెప్పారు We are sinking అని చెప్పారు ఆ పద్ధతిలో వచ్చినప్పుడు, మన resources position పెంచాలి. Resources position పెంచేందుకు, మనము saturation point కు వచ్చినాము అని చెప్పారు అయినప్పుడు, ఈ వేళ ధైర్యంగా మీ prohibition policy, ఇది successfull ఇది మంచిపని అని చెప్పి తెలంగాణాకు కూడా చేయండి లేదు, అది complet గా fail అయిపోయింది, దాని వల్ల State ఆదాయము తగ్గుతున్నది అన్నప్పుడు, prohibition ను scrap చేయండి Scrap చేస్తే, దాదాపు 25 కోట్లు Andhra Region లో పెంపుదల అయితే రెండు ప్రాంతాలు ఒక level కు వస్తాయి అప్పుడు formula 1 2, ఖర్చుగాని, ఆదాయముగాని, centre వాళ్లు పెట్టేది గాని ఉంటుంది ఆదాయము 1 2 proportion లో ఉండే ఖర్చు కూడా 1 2 proportion లో మీరు పెట్టవచ్చు అందుకొరకే, ముఖ్యంగా నా proposal ఏమిటంటె, ఏదైనాగాని ధైర్యంగా ఒకటి ఆలోచించవలసి యుంటుంది Prohibition అక్కడ పని చేయడం లేదు అనే పద్ధతిలో గనుక ఆలోచిస్తే దానిని scrap చేయవలసింది, దాని వలన resources position పెంచవలసింది దానివలన మన Central Government assistance పెరుగుతుంది దాని వలన developmental schemes ఇంకా ఎక్కువ చేసే దానికి ఆధారము కలుగుతుంది రెండవది ఏమిటంటె ఇప్పుడు unemployment question ఒకటి తెలంగాణాలో బాగా ఈ 10 సంవత్సరాల నుంచి బయలుదేరింది అని ఖచ్చితంగా చెప్పుతున్నాను అయితే ఒక problem ఏమిటంటె, ఇప్పుడున్న employees కు సరియైన treatment జరగలేదు, promotion జరగలేదు, చాలా అన్యాయాలు జరుగుతున్నాయని ఒక గొడవ 10 సంవత్సరాల నుంచి జరుగుతున్నది. రెండవది, recruitment policy లో 1 2 అయినాగాని, 1 10 అయినా గాని, ఏదైనా గాని ఖచ్చితంగా ఒక policy నిర్ణయం లేకుండా

ఈ వేళ, district cadres లో, ఏ ఊరిలో గాని, గ్రామంలో గాని ఉద్యోగస్థులు బయట నుంచి వస్తున్నారు. పంచాయితీ Executive Officer ఉద్యోగం నుంచి ఎవ్వరు L D C కూడా బయట నుంచి వస్తున్నారు. అక్కడ local గా ఉన్న వారికి talents గలవారికి, చదువుకున్న వారికి ఏమి కూడా అవసరం లేదు. ఏ వేళ 1 : 10 ratio లో కూడా recruitment జరుగుతుందో లేదో, ఈవిధంగా జరిగిన, తర్వాత 2, 3, 4, 5 సంవత్సరాలలో నిరుద్యోగ సంఖ్య మాత్రం cent per cent తెలంగాణాలో అవుతుంది. అది అట్లా అంటే ఒక స్థిరమైన policy మీద పోవాలి. దానిని implement చేసే కొరకు seriousness ఉండాలి. లేకపోతే, కాగితాలమీద జరుగుతుంది అంటే కాదు. పది సంవత్సరాల తరువాత integrated lists కాని ఉన్నవి అంటే, it is a very miserable state of affairs అని నేను చెప్పక తప్పదు. అయితే technical persons, engineers ను ఇంటనుండని retrench చేసినారు. వీరిని retrench చేసేటప్పుడు, proportion అనేది ఏకు ఏ. వీరిని ఏ ఏ zone నుంచి ఎక్కువ సంఖ్యలో retrench అవుతున్నారు. నేను ఇప్పుడు figures చెప్పలేను, ఇదివరకు చెప్పినవాళ్లు కూడా ఇదే పద్ధతిలో చెప్పారు. Ten thousand అని ముఖ్యమంత్రిగారు ఒక figure చెప్పారు. దీనిలో కనీసం 2/3 rds తెలంగాణాలో ఉంటారని చెప్పక తప్పదు. అయితే ఈ State policy నాకు కొంచెం వరకు అర్థం కావడం లేదు. ఒక ప్రక్క పనేమో ఉపవాసంతో street లో ఉన్నారు, un employed గా ఒక ప్రక్క ఏమో 8½ crores D A, T A పెంచుతున్నామని చెప్తున్నాము. ఒక ప్రక్క ఒక మనిషికి ఒక పూట కూడా అన్నం లేదు. కాని మరొక ప్రక్క ఒక మనిషికి రెండు పూటలు అన్నము పెడుతున్నాము. ఇదేమి policy నో ఏమిటో నాకు అర్థం కావడం లేదు. ఒక వేళ ఈవిధంగా ten thousand గాని, five thousand గాని two thousand గాని retrench చేసే పద్ధతిలో alternative గా వాళ్లకు ఏదైనా అవకాశం కలిగిస్తే బాగుంటుంది. ఎట్లా deficit లో పోతున్నాము, sinking లో ఉన్నాము, financial గా, అటువంటి పరిస్థితిలో. ఈవిధంగా మనము ఈ technical potential కలిగినటువంటి వారిని, పది వేల మందిని ఒకే సారి street లో పడవేయడం అంటే, చాలా అన్యాయంగా కన్పడుతుంది. ఒక ప్రక్కనేమో కొందరికి T A, D A 8½ crores వరకు పెంచుతున్నాము. మరి ఒక section వారినేమో ఉపవాసాలతో street లో పడవేస్తున్నాము. ఇందులో consistency లేదని చెప్ప తప్పదు.

డాక్టరు టి. ఎస్. మూర్తి —అధ్యక్షా, ఈ బడ్జెటు చదినప్పుడు "నానాటికి తీసికట్టు నాగంబొట్లు" అనే సామెత జ్ఞాపకం వస్తున్నది. ఇది నేను అనినటువంటి సంగతి కాదు. ముఖ్యమంత్రిగారే వారు చెప్పినటువంటి speech లో ఆఖరు paragraph లో వారు ఒప్పుకొన్నదే "మన రాష్ట్ర ప్రణాళికా ప్రమాణం క్రమేపి సంచించుకు పోతున్నదని అని గుర్తించవలసిన బాధ్యత నా పైన ఉన్నది" అని వారు అన్నారు. 1962 నుంచి 65, 65 నుంచి 71 ఈ విధంగా ఈ సంవత్సరం ఎంత వస్తుందో తెలియదు. వారు 87 ఇస్తామని అన్నారు.

మనం ఎంత తెలియదు వారు 57 ఇస్తామని అన్నారు మనం ఎంత పెట్టగలమో తెలియదు. ఏ 54 లో, 55 లో ఏస్తే రావచ్చు ఇదంతా చూస్తూఉంటే, బండి వెనుకకు నడుస్తున్నదే. ఏమి సంగతి అనేటటువంటి ఒక బాధ కలుగుతుంది మనము ఇప్పుడు 4వ ప్రణాళికలో ప్రవేశిస్తున్నాము ఇంకా ప్రవేశించలేదనుకోండి ఇప్పుడు 3rd and 4th ప్రణాళికల మధ్య, interim period లో ఉన్నాము. ప్రతి సంవత్సరము నెమ్మది, నెమ్మదిగా ఏదో కొంచెము gross national product పెరిగి, దేశములో ఉన్నటువంటి తలసరి ఆదాయము పెరిగి దేశము వృద్ధి పొందాలి అనేటటువంటి పరిస్థితిపోయి రోజు రోజుకు వెనుకకు పోతూఉంటే, నిజంగా అసలు planning కరెక్టా? Planning కరెక్టు అయితే, దీనిని నడిపించే వాళ్లయొక్క లోపమా? ఎందుచేత దేశము నానాటికి వెనుకకు పోతున్నది అనేటటువంటి అనుమానము కలుగక తప్పదు అయితే ఒకటి మాత్రము నేను చెప్పగలను Plan లో మాత్రం లోపములేదని నా దృఢమైన నమ్మకము. ముఖ్యంగా ఒక developing country కి, Colonial Rule నుంచి ఇప్పుడే బయటపడినటువంటి country ఆర్థికంగా ముందుకుపోవాల అన్నట్లయితే planning తప్ప వేరే మార్గం లేదు అనేటటువంటి దృఢమైన విశ్వాసం నాకు ఉన్నది కాని మనము చేస్తున్నటువంటి పొరపాటు ఏమిటంటె, మన స్వంతదానిమీద మనము ఆధారపడకుండా ఎంత సేపటికీ ఎక్కడనుంచో అప్పుతీసుకొని దానిని మన చేతిలో పట్టుకొన్నంత సేపూ ఊరికేచాలా ఉందికదా అని విరివిగా ఖర్చుపెట్టి దేశంలో ఒక విధమైన inflation పెంచి ఆ విధంగా మన ఆర్థిక పరిస్థితికి మనము దెబ్బతీసేటటువంటి పరిస్థితిని create చేయడం తప్ప, మనయొక్క resources ను పెంచుకోవడంలేదు. పెద్దపెద్ద వాళ్లదగ్గర ఉన్న resources నుంచి మనము తీసుకోగలిగామా? మన కాళ్లమీద మనము నిలబడగలిగే పరిస్థితి మాత్రం పోయింది అందుచేతనే యీ రోజు యీ అవ్యవస్థను పాలుపడవలసివచ్చింది అని నా ఉద్దేశ్యము ఈ పద్ధతి ముందుకు నడవాల అంటే ప్రభుత్వానికి ఒక ఫిక్సెడ్ ప్రిన్సిపుల్ ఉండి, దాని ప్రకారం నడవటం అనే పద్ధతి ఉండాలి మొదట సోషలిజమ్ అని ప్రారంభించాము దానినుండి కొంత దిగజారి సోషలిస్టిక్ పేట్రన్ ఆఫ్ సొసైటీ అన్నాము దానికంటే కొంచెం దిగజారి డెమొక్రటిక్ సోషలిజమ్ అన్నాము దానితర్వాత 10 పాయింట్స్ ప్రోగ్రామ్ అన్నాము అనికూడ మొన్న 20 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి చేసిన కాంగ్రెస్ మహాసభలలో పూర్తిగా వ్యర్థమైపోయింది ఆఖరుకు యునైటెడ్ ఫ్రంట్స్ గవర్నమెంట్స్‌ను పడగొడతామనే రిజల్యూషన్ పాస్ చేయటానికి 20 లక్షల రూపాయలు ఖర్చుపెట్టే పరిస్థితికి యీ నాడు కాంగ్రెస్ సంస్థ దిగజారింది నాడు కాంగ్రెస్ సంస్థ ఆశయాలతో తగాదా లేదు కాని ఆ ఆశయాలు అమలులో పెట్టే పరిస్థితిలేదు. కాంగ్రెసు వారు "యునైటెడ్ ఫ్రంట్ గవర్నమెంట్స్ నడవవు, అవి ఐడియాలజీతో నిలబడేవి కావు, అవి ఒకటే అభిప్రాయం, లైక్‌మైండెడ్ పీపుల్స్ యొక్క గవర్నమెంట్సు కావు, అందుచేత అవన్నీ కలసి పనిచేయలేవు'' అని చెప్పటం పరిపాటు అయింది ఇవాళ కాంగ్రెస్‌లో ఉన్న పరిస్థితి ఏమిటి? ఇదికూడ ఒక ఖిచిడీపోచ్‌యే హనుమంతయ్యగారికి మొరార్జీగారికి ఎక్కడ పొత్తు

జరుగుతున్నది? మీరు 10 పాయింట్స్ అంటే యింకొక 10 పాయింట్స్ పనికిరావు అంటారు. మీరు ట్యాక్స్ వేస్తున్నారా [illegible] వేయమంటే, ఇంకొకరు పనికిరావంటారు. మీరు అగ్రికల్చర్ ఇన్‌కమ్‌టాక్స్ అంటే ఇంకొకరు అసలు దానినిగురించి మాట్లాడటానికి వీలులేదు అంటారు. ఏదైనా కాని మీరు కాంగ్రెస్‌పార్టీవారము అంటే ఏ నిర్దిష్టమైన ఆదర్శములు [illegible] వారు కట్టుబడినట్లు? ఇదే అసలు వచ్చినతోవను [illegible] పద్ధతిలో ముందుకు పోదామనే స్థితిలేదు [illegible] ఈ స్పెషల్ డెడ్ [illegible] అని [illegible] పెట్టారు. ఈ కాన్ఫిడెన్స్ వల్ల [illegible] నెమ్మదిగా [illegible] ఈ పద్ధతి [illegible] కారం నడుస్తున్నంతవరకు యీ [illegible] బాగుపడము. సైలెన్స్ ఇన్ ది సయిర్ [illegible] ఇంకొకటి కనుపించలేదు. ఏ ఫీల్డ్‌లో చూసినా దొంగతనమే. [illegible] విషయానికి బస్సులు [illegible] డెమాక్రసీ అనే ఎక్స్‌పెరిమెంట్ మీద [illegible] డెమాక్రసీ సాధించుకొంటే, ఆ పార్లమెంటరీ డెమాక్రసీ పూర్తిగా పోయి ఎందుకిల్లా యీ పరిస్థితులు ఏర్పడ్డాయి? మనం ఎప్పుడూ తాత్కాలికమైన [illegible] కోసం, తాత్కాలికమైన కారణాలకోసం వెతుకుతున్నాము. అవి తాత్కాలికమైన కారణాలు తప్ప నిజమైన కారణాలు కావు. నిజమైన కారణం ఎకనమిక్ బాక్‌వర్డ్‌నెస్. దేశం అభివృద్ధిచెందనంతవరకు, ప్రతి మనిషికి కడుపునిండా తిండి దొరకనంతవరకు అసంతృప్తి అనేది ఉంటుంది. ఆ అసంతృప్తి ఎప్పుడో అప్పుడు ఏదోవిధంగా బ్రద్దలవక తప్పదు, బయటపడక తప్పదు. [illegible] వచ్చినప్పుడు లోపల తొక్కుకున్న [illegible] బయటపడుతూ ఉంటాయని చెబుతూ ఉంటాము. లోపల ఏదో అసంతృప్తి ఉంటుంది. ఎప్పుడో [illegible] మీదకోపంవస్తే, మొగుడుమీద కోపంవస్తే ఆడవాళ్లు చేతులూడించటం, కాళ్లు ఆడించటం, నవ్వటం ఏడ్వటం చేస్తూఉంటారు. ఎప్పుడైతే ఆర్థిక బాక్‌వర్డ్‌నెస్ ఉంటుందో, ఎప్పుడైతే అసంతృప్తి మనసులో కలుగుతున్నదో ఆ అసంతృప్తి ఏదో పద్ధతిలో బయటపడాలి. బస్సులు తగులబెట్టటం, మునిసిపల్ దీపాలు బద్దలు కొట్టటం ద్వారా ఆ అసంతృప్తి బయటపడుతున్నది. దీనికి ఏదో కారణం చూపించి, ఎవరిమీదనో కారణం [illegible] వారిని తిట్టి వారివల్లనే ఇవన్నీ జరుగుతున్నవి అంటే అది సరైనది కాదు. అయితే వారు దానిని ఎడ్వాన్‌టేజ్‌గా తీసుకొని ముందుకు [illegible] పోతూ ఉండవచ్చును. అసలు ఆ కారణాన్ని కలిగించిన వారు [illegible] ప్రభుత్వము, ఆర్థిక అసమానత్వాన్ని తొలగించకుండా చేస్తున్న ప్రభుత్వము అని మనవిచేస్తున్నాను. ఇవాళ ఒకవైపున బ్రహ్మాండంగా కోట్ల రూపాయలు సంపాదిస్తున్న వారు ఉండగా వారిదగ్గరనుండి టాక్స్ రూపంలో ఒక దమ్మిడీ వసూలు చేయలేని నిస్సహాయ పరిస్థితిలో పడిపోయి, బీదవాడిదగ్గరనుండి ఎక్సైజ్ డ్యూటీ లాంటి ఇన్‌డైరెక్ట్ టాక్సేషన్ ద్వారా కోట్ల రూపాయలు వసూలుచేస్తూ మరొకవైపున ఇంకా [illegible] డబ్బుకు అమెరికా దగ్గరకుపోయి తెచ్చుకొంటున్నారు. అసలు వారి ఆర్థి

విధానానికి సంబంధం ఏమిటి ? వారు పెరిగిన పద్ధతి వేరు మనం పెరిగిన పద్ధతి వేరు 200 సం॥ల దాస్యం తరువాత బయటపడి బీదతనంలో ఉన్న దేశం మనది. వారు ఒక విధంగా మొదటినుండి పైకి వచ్చినవారు ఈ మధ్య ఒకటి రెండు పత్రికలలో చదివాను "వీరందరు ఆరమ్‌చైర్ సోషలిస్టులు" వెనక హెరాల్డ్ లాస్కి పుస్తకాలు చదివి ఉపన్యాసాలు చేస్తూ ఉంటారు. యీ దేశంలో అది నడుస్తుందా అని వ్రాశారు మనం వారి దగ్గరనుండి డబ్బు తెచ్చుకొనే పరిస్థితులేర్పడినప్పుడు తప్పకుండా ఏదో విధంగా వారు మనలను వేళాకోళం చేయటం కూడా సహజము హెరాల్డ్ లాస్కి 30,40 సంవత్సరాల క్రిందటివాడు. కాని ఎప్పుడో ఏ ఆడమ్ స్మిత్ యో చెప్పినటువంటి ప్రవచనాలను పట్టుకొని చేయటంకంటే మొన్న మొన్నటి హెరాల్డ్ లాస్కి నయంకాదా అయితే ఫ్రాన్స్, వెస్ట్ జర్మనీ, జపాన్ వారంతా యుద్ధం అయిపోయిన తరువాత వాళ్ల కాళ్లమీద వాళ్లు నిలబడి యీ కేపిలిస్ట్ సిస్టమ్ ప్రకారం తొందరగా పైకి రాలేదా అని అంటారు అవి అంతకుముందునుండి డెవలప్ అయిన దేశాలు మధ్యలో తాత్కాలికంగా దెబ్బతిన్నారు వాళ్ల దగ్గర ఎక్స్‌పీరియన్స్ ఉన్నది, మెషినరీ ఉన్నది, టెక్నికల్ పర్సనల్ ఉన్నారు అన్ని ట్రయినింగ్ అయినవారు ఉన్నారు. మనం బూట్‌స్ట్రాప్స్ పైకి లేవవలసిన పరిస్థితి మనది మనకు వారికి ముడిపెట్టి, వారేగో మొనాపలీ కేపటలిజంతో పైకి వచ్చారు కాబట్టి మీరు పైకి రండి అంటే యీ కలోనియలిజమ్ క్రింద నలిగిపోయిన ప్రజలు యీనాడు పైకి రావాలంటే మొనాపలీ కేపటలిజమ్ పెడితే పదిమంది పెద్దవారు, వెయ్యిమంది దరిద్రులు మిగులుతారు తప్ప దేశానికి మిగిలేదేమీ ఉండదు మసి పూసి మారేడుకాయ చేసి దేశాన్ని పణం పెట్టవచ్చును. అమరికా నుండి డబ్బు తేవచ్చును దేశాన్ని నడిపించవచ్చును కాని అది తిరిగి తీర్చే పరిస్థితి ఉండదు. ఆ రాజ్యాలయొక్క ఎకానమీ మాత్రం ఏమంత మంచిగా నడుస్తున్నది ? వారిది యుద్ధంమీద ఆధారపడి నడిచే ఎకానమీ. యుద్ధం మధ్య మధ్య సృష్టించకపోతే వారి యుద్ధ పరికరాల పరిశ్రమలు సరిగా నడవకపోతే వారికి గతి లేదు వారు ఎపుడు దెబ్బతింటారో, ఎపుడు ఇన్‌ఫ్లేషన్ వస్తుందో మనకు తెలియదు. ప్రథమ యుద్ధం తర్వాత 1929లో దెబ్బతిన్న దేశాలు మళ్లీ యుద్ధం వచ్చిన తర్వాత కుదుటుకొన్నారు యుద్ధం లేకపోతే వారి ఎకనమిక్ సిస్టమ్‌కే గతిలేని పరిస్థితి ఉన్నప్పుడు—మనం వేరే పద్ధతి యీ ఎకనమిక్ డెవలప్‌మెంట్‌కు ఆలోచించాలి. కేవలం మేము సోషలిజమ్ అమలులో పెడతామని రోజూ మంత్రం చదివినంత మాత్రమున జరిగేలాటిది ఉండదు. మనం మొదటి ప్లాన్‌నుండి నాలుగవ ప్లాన్‌కు వచ్చేటప్పటికి మనకు ఉద్యోగ అవకాశాలు పెరగటానికి బదులు రోజురోజుకు ఉద్యోగాలు క్రొత్తవి సృష్టించబడటంలేదు సరికదా ఉన్నవి వెనక్కు పోతుంటే యీ ప్లానుఫలితం ఏమివచ్చింది? ఎందువల్ల యీ విధంగా జరిగిందిఅని ఎప్పుడైనా ఆలోచించారా? ఈరోజున టెక్నికల్ పర్సనల్ కావాలని లక్షల మందిని తయారు చేసి, వాళ్లను బజారులో కాఫీ హోటల్స్ పెట్టుకోమని, ఫ్యాన్సీగాపని చేయండని చెప్పే పరిస్థితి ఏర్పడింది. దీనికి ప్రభుత్వంనుండి జవాబురాదు మిక్సెడ్ ఎకానమీ అని పేరు పెట్టి చెప్పటంవల్ల ఇది జరిగింది. ఆ పద్ధతి మార్చుకోమని చెబు

స్తున్నాను. డెమాక్రసీ చాలా డేంజరస్ అయిపోయింది అని మొత్తుకొంటు న్నారు, నిజమే డెమాక్రసీ ఉండేటప్పుడు నుస్థిరత ఉండి అని పూర్తిగా నమ్మేవారిలో నేను ఒకడిని అంతరమైన దౌర్భాగ్యం దాపరిస్తుందా ఉండాలని అనుకొనే వారిలో నేను ఒకడిని అసలు పార్లమెంటరీ డెమాక్రసీని మొట్టమొదట పాడుచేసింది ఎవరు ? ఇవాళ ఫ్లోర్ క్రాసింగ్ అని ఉపన్యాసాలు చేస్తున్నవారు — మొట్టమొదట మన యొక్క ప్రిన్సిపుల్స్ అన్నీ దిగద్రొక్కి ముస్లింలీగ్ తో పొత్తుకలిపి కేరళలో గవర్నమెంటును స్థాపించింది కాంగ్రెస్ కాదా ? ఎవరివల్ల ఇటువంటి స్థితి వచ్చింది ? ఈనాడు పర్వతాలు అంతటి నీతులు చెబుతుంటే — ముందు నీ సంగతి నీవు చూసుకో — నాకు ఏమి చెబుతావయ్యా — అని అడిగే పరిస్థితి లేదా ? అసలు యీ రోజున ఎవరు ఎక్కువగా ఫ్లోర్ క్రాసింగ్ చేస్తున్నారు ? ఫ్లోర్ క్రాసింగ్ చేస్తున్నవారు కాంగ్రెస్ వారు అయినా అయి ఉండాలి లేదా, కాంగ్రెస్ టికెట్ ఇవ్వకపోతే ఎదురుతిరిగిన నాలాంటి దౌర్భాగ్యుడైనా అయి ఉండాలి, ఆర్గనైజ్డ్ పార్టీలోనుంచి మారినవాడు ఎవడూ లేడు. కమ్యూనిస్టువారు మారలేదు. లెఫ్ట్ కమ్యూనిస్టులు మారలేదు జనసంఘంనుండి ఎవరూ మారలేదు ఇండిపెండెంట్స్ కొందరు ఒకటి అర మారవచ్చును మెజారిటీమాత్రం కాదు కాబట్టి ఫ్లోర్ క్రాసింగ్, ఫ్లోర్ క్రాసింగ్ అని దానినిగురించి కూడ నీతులుచెప్పే పరిస్థితి మీకు లేదు కాని ఆ principles యొక్క పరిస్థితులు తప్పి రాజ్యం పరిపాలిస్తే ఈ గతిమాత్రం దేశానికి తప్పదు అని నేను సాక్షి ఒకమాటు చెప్తున్నాను Centre State relations గురించి చెప్పాలి Centre ఈ State ను ఏవిధంగా చూస్తున్నది నేను దానిమీద నేను మాట్లాడుతున్నాను. బలం ఉన్నవాడిదే రాజ్యంగా ప్రస్తుతం centre లో నడుస్తున్నది. ఎవరైతే ఎక్కువగా పంచాయితీ పెట్టుకుంటారో వారికే ఎక్కువ సౌకర్యాలు ఎన్నో సంవత్సరాలనుంచి మొత్తుకొనినా, మనకు జరుగుతున్న అన్యాయాల గురించి చెపితే ఒక్కనాడు centre మనకు ఒక అరణా యిచ్చినటువంటి పాపాన పోలేదు 37 కోట్లు, 57 కోట్లు చేయమని రోజూ ఒక రాయబారం వెళ్ళినప్పటికి వాళ్ళకు ఎక్కడా చెపికి ఎక్కడమే లేదు భయం లేదు, యిలాగే మొత్తుకుంటూ ఉంటారు మనం ఏమి చేసినప్పటికి వాళ్ళు ఏమి చేయలేరు, చేతకానివారు అని పూర్తిగా మన ఆంధ్రమీద ఒక ముద్ర వేశారు అందుచేత మనకు అక్కడనుంచి ఒక దమ్మిడి వస్తుందని నమ్మకం లేదు మనకు ఉన్నటువంటి 14 states లోను కాంగ్రెసువాళ్ళే ప్రభుత్వంచేసి centre లో కూడ Congress ఉండడంవల్ల వాళ్ళు organizational గా వ్యవహారం చేసినప్పుడు వీళ్ళను ఒత్తిడిచేసి క్రిందను ఒత్తికలిగిన శక్తి ఎప్పుడైతే సంపాదించుకొన్నారో అప్పుడు వాళ్ళలో ఉన్నటువంటి బలమైన వారికే వాళ్ళు మాపించడం మిగిలినవాళ్ళను త్రొక్కేయడం, ఆ విధంగా states కు ఉన్నటు వంటి rights ను కొద్దికొద్దిగా తగ్గించడం, Centre యొక్క powers ను పెంచు కోవడం అనేది వారు చేసుకొన్నారు ఒక్కటే organization రావడంవల్ల. ఇప్పుడు వేరే వేరే organizations states లోపల ప్రభుత్వం ప్రారంభించారో అప్పుడు ఈ question face చేయవలసి వచ్చినది ఇదే పరిస్థితిలోపల అవతల

వాళ్ళకు ఏదైనా consideration చూపించాలంటె అప్పుడు వాళ్ళ మనుష్యులనే నెత్తిమీద మొత్తపలసిన పరిస్థితి ఏర్పడుతున్నది ఆ పరిస్థితిలో మనం centre నుంచి సాధించగలిగినది ఏమీ కనబడడంలేదు అందుచేత మనం ఎప్పుడైతే centre ను గట్టిగా డబాయించి అవసరం అయితే రాజీనామా యిస్తాము, ఈ ప్రభుత్వం మాకేమి పనికివచ్చినట్లులేదు అని చెప్పగలిగే గుండెధైర్యం ఎంతవరకైతే రాదో అంతవరకు మనకు centre నుంచి ఏమైన వస్తాయనే నమ్మకం నాకు ఏమాత్రం లేదు ఒక ఉదాహరణ చెపుతాను నాగార్జునసాగర్ నే చూడండి Central Project క్రింద recognise చేయించాలని ఎన్ని సంవత్సరాలనుంచి తిప్పలుపడుతున్నారు ఇంతవరకు దానికి reply యే లేదు ఎన్నో ప్రాజెక్ట్సు వాళ్ళు తీసుకుంటున్నారుగాని నాగార్జునసాగర్ దగ్గరకు వచ్చేటప్పటికి తీసుకోలేరు పోనీ ఒక లెక్క తీయమనండి మూడు plans అయిపోయినాయి గదా! Total గా దేశం మొత్తం ఎంత అని చూడండి నేను చెప్పేది ఏడాదికి మనకు యిచ్చినటువంటి విచ్చం రూ 37 కోట్లు, 50 కోట్లు కాదు వాళ్ళకు ఉన్నటువంటి resources లో మొత్తంమీద అన్ని కోట్లలో ఎన్ని కోట్లు ఒక్కొక్క state మీద ఖర్చుపెట్టారు, ఎన్నికోట్లు Andhra మీద ఖర్చుపెట్టారు లెక్కతీసినట్లయితే, నేను అనుకుంటాను బహుశః అట్ట అడుగున ఉండవచ్చు. Andhra State, ఈ లెక్క తీసి కొట్లాడు పెట్టుకొని అవసరపడితే రాజీనామా యిచ్చే పరిస్థితి తీసుకువచ్చే ధైర్యం లేదా? లేకపోతేమాత్రం ఈ పరిస్థితులు ఎప్పటికీ మారవు, అని నేను మనవిచేస్తున్నాను తెలంగాణ గురించి అచ్యుతరెడ్డిగారు చాల విపులంగా చెప్పారు అందుచేత నేను ఎక్కువ చెప్పదలచుకోలేదు ఆ surpluses బాగా accumulate అయినాయి. అవన్నీ Fourth Plan లో తెలంగాణకు ఖర్చుపెడతామని హామీ యిచ్చారట. మొదటి సంవత్సరంలో రూ 2½ కోట్లు యిచ్చారు. రూ 14 కోట్ల చిల్లర ఉన్నదానిలో నుంచి 2½ కోట్లు యిస్తే మిగిలిన 4 సంవత్సరాలలో ఎంతెంత యిస్తారో ఎట్లా యిస్తారో ఏమి యిస్తారో నాకేమి అర్థం అవడంలేదు ఈ విధంగా ఒక్కొక్క drop ఒక్కొక్క drop చొప్పున ఖర్చుపెట్టి గి పెట్టగా మిగిలింది కాగితంమీద వ్రాసిపెట్టి ఆ అప్పు అంతా తీర్చమని అంటె అసలె ప్రభుత్వ పరిస్థితులు బాగాలేవు ఎక్కడనుంచి తీరుస్తామయ్యా యింకాకొన్ని సంవత్సరాలు అంటున్నారు అవన్నీ అయ్యేటప్పటికి ఎక్కడికి పోతాయో మనకు తెలియదు. రూ 2½, 2½ కోట్లు బదులు, 4 సంవత్సరాలు అని పెట్టుకొని దానిని సరిగా divide చేసి ఈ సంవత్సరం లేకపోతే వచ్చే సంవత్సరం పట్టుకొని రూ 10 కోట్లు. 15 కోట్లు చేసి ఈ విధంగా ఈ surpluses అన్నీ తొందర తొందరగా ఖర్చుపెట్టినట్లయితే యిక్కడ ఉన్నటువంటి institutions త్వరగా బాగుపడతాయని మనవి చేస్తున్నాను ఇంకో విషయం ఉన్నది ఈరోజు మనమందరం బాధపడుతున్నటువంటి విషయం. మన Hyderabad Broadcasting Station. ఇది central subject అని తీసిపేయివచ్చు అదేగనుక నిజంగా central subject అయినట్లయితే సుబోధ్ మిశ్రగారు ఆరోజున గట్టిగా బెదిరించేటప్పటికి గజగజ వణికినటువంటి A. I. R. మనం కూడ గట్టిగా బెదిరించినట్లయితే నిజంగా వణక

వలసిందే మనం చెపితేమాత్రం central subject వాళ్ళయొక్క గట్టిగా జరిగితే state subject అవుతుంది వాళ్ళతో compromise అవడం కోసమని వాళ్ళు A I R పెరుతీసి వసోవలి పేరు పెట్టుకొంటే దానిని గురించి అడిగినవాడు లేడు కాని మనకు ఉన్నటువంటి broadcasting time తగ్గించి పారేశారు కర్ణాటక సంగీతం అంటే అసలు వాళ్ళు ముట్టుకోవడమే మాని వేశారు. పైగా ఇంగ్లీషు సంగీతం తీసుకువచ్చి పెడుతారు 20 ఏళ్ళనుంచి యిక్కడ పనిచేస్తున్నటువంటి వారందరిని యిక్కడ అట్టిపెట్టేస్తే వారికి initiative లేదు. ఎప్పుడో ఉన్నటువంటి పాతపద్ధతులన్నీ యిప్పటికీ అవలంభించుతూ పోతూ ఉంటే, వాళ్ళను అట్లనే అట్లాగే అట్టిపెట్టి క్రొత్తవాళ్ళను తీసుకురావడానికి జెదిరిపోతూ ఉంటే ఏ విధంగా ఎప్పటికి ఈ station బాగుపడాలి? Hyderabad Radio Station అసలే power తక్కువ ఇది యిక్కడ చుట్టుపట్ల తప్ప, యింకా 50 కిలోవాట్స్ వేసినప్పటికీ అటు శ్రీకాకుళానికి విన్పించదు. యిటు అనంతపురమునకు విన్పించదు ఈ పరిస్థితులలో ఎన్నాళ్ళు దీనిని గుడ్డిగా నడపిస్తారు? మన గవర్నమెంటు శ్రద్ధతీసుకొని గట్టిగా వాళ్ళను press చసే శక్తి లేదా? Ultimate గా నాకు కన్పిస్తున్నది ఏమిటంటే—మన గవర్నమెంటుయొక్క మెత్తదనం వల్లనే యివన్నీ జరుగుతున్నాయి. Centre నుంచి సంపాదించుకొనే శక్తి మనకు లేకపోవడంవల్ల జరుగుతున్నాయిగాని వాళ్ళవల్ల జరగడం లేదేమోనని, వాళ్ళను blame చేయడం అనవసరమేమోనని నాకు అనిపిస్తున్నది Housing Board వాళ్ళు దిట్టంగా పెంచేశారు. వాళ్లు చెప్పిన పద్ధతి ప్రకారము—25% కంటె ఎక్కువ పెంచము అన్నారు. 11 వేలు పెట్టారు ఇప్పుడు 16 వేలు, 18 వేలకు తీసుకువచ్చారు ఏవిధంగా middle class వారందరు దీనిని భరిస్తారు. 20% ఎక్కువ పెంచము అని assurance ఉన్న తరువాత దానికి against గా పెంచి యిదికూడ provisional అంటున్నారు 11 నుంచి 15 కు పెంచి, 18 నుంచి 25 కు పెంచి అదికూడ ప్రొవిజనలే దీనికి finality లేదా? 16 తో నైనా సంతోషపడదాము అనుకొనే వాడికి 16 కూడ provisional అంటే రేపు యింకా ఎంత పెరుగుతుందో నమ్మకం లేనటువంటి పరిస్థితి ఎప్పటికప్పుడు కప్పదాట్లు వేసుకుంటూ నడచే టటువంటి పరిస్థితి తప్ప నిజమైనటువంటి మనస్సు మనకు లేదు. We do not know our own mind not only in this respect, but in any other respect అసలు మొత్తం state policy లోనే, మనయొక్క మైండ మనకు తెలియకుండా groping in the dark ఆ విధంగా వెళ్ళిపోయి తంటాలు పడేటటువంటి పరిస్థితి తప్ప వేరే పరిస్థితులు లేకపోవడంవల్ల ఈ పరిస్థితులన్నీ ఏర్పడ్డాయని మనవిచేస్తున్నాను. ఇది ఎంతవరకైతే మార్చుకోరో అంతవరకు ఈ రాష్ట్రం ఆర్థికంగా గాని వేరేవిధంగా గాని ముందుకు పడడం చాల కష్టం అని మనవిచేస్తున్నాను. ఇంకొక విషయం prohibition డబ్బులేదు డబ్బులేదు అని చెప్పబడుతు prohibition తీసివేసినట్లయితే ఎన్నినిలబెట్టవచ్చు. మాఊళ్లో ఉజంటాపా మిల్స్ ఉన్నది. Doldrums లో ఉన్నది ఇవ్వాళో రేపో మూసివేయడానికి తయారులో ఉన్నది. నాలుగు వేల కుటుంబాలు నాశనమైపోతాయి.

Human problem అది ఎటూసి అట్లయితే Law and Order problem కూడ ఉన్నది వారందరు రేపుప్రొద్దున వీధిలో పడితే ఊరుకుంటారా? ఎక్కడో కొంపలు తగలపెడతారు దానికోసం మళ్ళీ extra ఖర్చుపెట్టాలి వీటన్నిటికి డబ్బులేదు డబ్బులేదు అనేబదులు prohibition తీసివేస్తే వాళ్లు ఒడిగింది 40 లక్షల రూపాయలు—40 లక్షలు కాదు యిటువంటి 40 లక్షలు ఏటాడు యివ్వవచ్చు ఎందుకోసం పట్టుకొని వ్రేళ్ళాడుతున్నారో అర్థం అవడం లేదు త్రాగేవారు త్రాగుతూనే ఉన్నారు పోయేడబ్బు పోతూనే ఉన్నది. మిగిలినవాళ్ళమీద పన్నులు వేస్తున్నారు వచ్చే income పాడుచేసుకొంటున్నారు ఇది ఎంత తొందరగా తీసివేస్తే అంతమంచిదని మనవి చేస్తున్నాను

శ్రీ టి నాగిరెడ్డి —అధ్యక్షా, ఈ బడ్జెటునే ఏమని కేరక్టరైజ్ చేయాలో నాకు అర్థం కావడం లేదు ఎందుకంటే - ప్రారంభంలోనే యీ ఎకనామిక్ సిట్యుయేషన్ని గాని, బడ్జెటును గాని ప్రభుత్వం సరిగా అర్థం చేసుకోలేదని నా ఉద్దేశం. రానురాను యీ రెసిషన్ అనేది మన బడ్జెటును, మన ఆర్థిక విధానాన్ని సంపూర్తిగా తినివేస్తున్న అయితే ముఖ్యమంత్రిగారు యిందులో మొదటి వాక్యంలోనే "The economic recession which is overtaking the country as not abated At a time when economic recession is making galloping progress " అన్నారు

ఈ రకంగా దీనిని నెగెటివ్ సెన్స్లో పెట్టడం నాకు చాలా ఆశ్చర్యాన్ని కలిగించినది. ఈ ఎకనామిక్ రెసిషన్ వలన ముందుముందు ఫలితాలు ఎట్లా వుంటాయో వీరు ఆలోచించినట్లు లేదు

With a good rabi crop, the price level should be further stablized and thus enabling recovery of the lost tempo of economic growth

అనే ఒక ఫాల్స్ ఎసంప్షన్ చేశారని నేను చెప్పదలచుకున్నాను

"Therefore, Sir, we must first of all understand what an economic recession is, the second thing is, we should try to understand what an economic recession in the period of inflation and devaluation is it is not economic recession that we are facing, it is not even simple inflation that we are facing, it is the inflation, the economic recession plus the devaluation

ఈ మూడూ యీనాడు భారతదేశంపై ఏకోన్ముఖంగా దాడిచేస్తున్నవి. 'ఈనాడు మేము రూపాయినోట్లు పెంచలేదుగదా' అంటారు అదింకా చూడవలసి వున్నది, దానిని వెంటనే అంగీకరించడానికి ఎవరూ సంసిద్ధంగా లేరు. ఈనాడు డివాల్యుయేషన్ వలన వచ్చిన ఫలిత మేమిటి? నేను గత సంవత్సరం సెప్టెంబరులో దీనిని గురించి అదేపనిగా ఒక statement issue చేశాను అందులో ఏమని చెప్పానంటే — ఈ మూడింటినీ దృష్టిలో పెట్టుకుని చూస్తే భారతదేశం యొక్క ఆర్థిక విధానంలో ప్రధానమైనదైన

వ్యవసాయ రంగం చాలా తీవ్రమైన సంక్షోభంలో పడుతున్నది. ఈ సమయం లోనే మనకు వ్యవసాయ రంగం సంక్షోభంలో పడితే భారత దేశం మొత్తం ఆర్థిక విధానమంతా తీవ్రమైన సంక్షోభానికి గురి అవుతుంది. దాని నుండి మనం తప్పించుకోలేము అని చెప్పాము. I told them "The rising prices of industrial goods due to devaluation, due to inflationary tendency on the one side, falling prices in agricultural commodities, due to the recession which is having its impact on agriculture as the first target would shatter our economy into to,' recession will have its toll, where, on the agricultural economy. The prices of groundnut, cotton, tobacco, chillies, main export commodities of Andhra, are already falling sharply, and today they are falling still further. This recession and its effects on agricultural economy will have a shattering effect especially in Andhra Pradesh, and particularly at a time when prices of goods necessary for the agriculturists are increasing because of devaluation and various other causes. I will give you one example the example is import of soya bean oil into our country. దానిని మీ దృష్టిలో పెట్టుకోకుండా మీరు ప్రారంభంలోనే మనకు రాబోతున్న సంక్షోభాన్ని జాగ్రత్తగా పరిశీలించడానికి బదులు ఒక good picture ను యివ్వాలనే ఆదుర్దాతో wrong understanding, wrong evolution యివ్వడం, యిది చాల ప్రమాదకరమైన విధానమని నేను మొదట హెచ్చరించ దలచుకున్నాను. అంత కంటే ఎక్కువగా దీనిలోనికి నేనిప్పుడు పోను. ఈ సందర్భంలోనే నేను మరొక విషయం కూడా చెప్పదలచు కున్నాను. ఈ రెసిషన్ యొక్క ప్రభావం మన దేశ మొక్క దానిపైననే పడినది కాదు. ఇది మొత్తం కాపిటలిస్టు మార్కెట్టులో, ముఖ్యంగా అమెరికన్ సామ్రాజ్యవాద ఆర్థిక విధానం లోనే ఒక భాగం. ఆర్థిక విధానంలో తనకు వస్తున్న కష్టనష్టాల నుండి బయటపడడం కోసం యిందులో యిరుక్కు కున్న దేశాలన్నింటి పైన దాని ప్రభావాన్ని రుద్దుతుంది. అమెరికన్ సరుకుల్ని యిక్కడ dump చేస్తున్న కారణంగా మన దేశంలో ఉత్పత్తి అయ్యే గూడ్స్ యొక్క ధరలు పడిపోతున్నవి. దానికొక ఉదాహరణ యిస్తాను. ఈ నాడు గ్రౌండు నట్ ధర 18, 19 రూపాయిల నుండి ఆరు నెలలో— నిన్న అనంతపురం జిల్లానుండి వచ్చినవారు చెప్పినది—8 రూపాయిలకు పడిపోయి నది. ఇది ఎంత shock గా పరిణమిస్తున్నదో యోచించండి. It should give us a shock, is it not true that our country is importing more than what is necessary when it has soyabean oil and it is being dumped in the market. దీనిని చాలా జాగ్రత్తగా పరిశీలించవలసిన అవసర మున్నది. ఈ వరల్డ్ కాపిటలిస్టు సిస్టమ్‌తో యింటిగ్రేట్ అయిన మన ఎకానమీ వరల్డ్ కాపిటలిజంలో వచ్చిన రెసిషన్ ప్రభావం మన మీద కూడా పడి, మొత్తం మన ఆర్థిక విధానాన్ని సర్వనాశనం చేయడానికి పూనుకున్న దశ యిది. Therefore, cotton, tobacco or groundnut, all these things which have got their direct relations with the international market, are facing this crisis because of the imperialistic monopolistic manoeuvre on the prices. The difference between the industrial goods price and the price of the agricultural commodities will go on increasing, that increase will be the death-knell of our economy, that is my first warning to the Government, take it or leave it. ఈ మెనోవర్ నుండి బయట

పడడానికి ఆలోచించి, పడిపోతున్న అగ్రికల్చరల్ గూడ్స్‌యొక్క ధరలు నిలబెట్టడానికి ప్రయత్నించకుండా, లేదా దీని ననుసరించి యిండస్ట్రియల్స్ గూడ్స్‌యొక్క ధరలను ఆ మేరకు తగ్గించడానికి, స్టెబిలిటీ ఏర్పాటు చేయడానికి పూనుకోనక పోతే—రెండవది—'రెసెషన్' అంటే, మీరు ధరలకు మాత్రమే relate చేశారు But the effect of recession is on the totality of the economy, అది ఒక చోట నిలుస్తుందా? మనం నిలబెడితాం అంటే నిలుస్తుందా? 'Unemployment is growing because of the recession industrial production is going down why? Because of the recession, only a kind of under-capacity in development we are seeing today, only half of our industrial machines are being used, why? Because of the recession కాబట్టి యీ 'రెసెషన్' అనేది prices కు మాత్రమే relative కు లేదు దీని ప్రభావం అన్నింటి పైనా వుంటుంది తద్వారా purchasing power of the people పడిపోతుంది అప్పుడు మార్కెట్లో గూడ్స్ అనవసరంగా నిలబడిపోతాయి ఇండస్ట్రీస్ ఆమ కెపాసిటీ వున్నంతవరకూ ఉత్పత్తి చేయకుండా తగ్గించుకోవలసివస్తుంది ఇదొక విషస్ సర్కిల్ ఇంక జరిగినా industrial goods ధరలుమాత్రం పడవు ఈ సమయంలోనే గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీస్ మన దేశంలో పెట్టడానికిగాను, ఫారిన్ రా మెటీరియల్ బేస్డు ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీకిగాను, నాలుగు సంవత్సరాల క్రిందట పర్మిషన్ యిచ్చారు అయితే డివాల్యుయేషన్ విషయంలో లొంగిపోయినట్లుగానే నాలుగు సంవత్సరాలు జరిగిన తరువాత అయిదో సంవత్సరంలో impe ialist pleassure కి వారు లొంగిపోయినట్లు కనబడుతున్నది. కొత్తగూడెం ఫ్యాక్టరీ విషయంలో ఏమికుతంత్రం జరుగుతున్నదో ఆంధ్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదా? అని అడుగుతున్నాను It is an international manoavie against the interests of our country ఇంటర్నేషనల్ కొలాబరేషన్ పేరుతో దేశం మొత్తం ఆర్థిక విధానాన్ని చాలా ప్రమాదకరమైన అవస్థకు తీసుకువెడుతున్నారని చెప్పకతప్పదు Production of food grains గూర్చి మాట్లాడుతూ 'పెరిగింది' అన్నారు నేను కొంచెం పరిశీలించి చూశాను 62—63 లో మనం అందుకున్న production 64—65 లో అందుకున్నామా, 64—65 లో అందుకున్నది '68 లో అందుకున్నామా? లేదు ఎందువల్ల? అంతా దేవుడిపైన భారం వేసేస్తే అయిపోతుందనుకున్నారా? ఈ ఎకనామిక్ క్రైసిస్‌లో ప్రజలకు వున్న అన్ని సమస్యలూ forefront కు వచ్చాయి ఎప్పుడూ అంతే ఈనాడు భూమి సమస్య forefront కు రాబోతున్నది. ఎందుకూ, మనం అవునన్నా, కాదన్నా వచ్చి తీరుతుంది మీరు నక్సల్‌బరీ అనండి, నల్గొండ అనండి, పార్వతీపురం అనండి, పది పేర్లు పెట్టి పిచ్చికుక్క అనండి.. but that is riality of the problem ఈ రెసెషన్ పీరియడ్‌లో—the problem is not solved by the Government The problem of land relations in the country, the problem of landlordship in the country has not yet been solved, it will come and stand in the forefront inevitably. నేను పలుసార్లు చెప్పాను. ఎన్ని ఇన్‌పుట్స్ అయినా వేయండి, బడ్జెటు అంతా తీసుకువెళ్ళి అగ్రికల్చరులో వేసినా production will

not increase so long as the social relations remain as they are. That is the fundamental principle Of course, Government will not agree with me, and of course the Government will not act upon it, and the result will be intensifying the crisis I can't help it అది జాగ్రత్తగా ఆలోచించాలి బ్రహ్మానందరెడ్డిగారు 68-69 వ సంవత్సరం బడ్జెటు క్రితం సంవత్సరంకంటె ఎక్కువ వుంటుంది అని చెబుతున్నారంటే it is trying to divert the minds of the Assembly member from the truth of the matter that we have been lagging behind from 1962 and we will not be reaching the 1962 production figure in 1968-69 అనే ప్రమాదాన్ని గుర్తింపజేసి, ఆ ప్రమాదానికి సంబంధించిన పరిస్థితులతో దీనిని దాటడానికి ఎకనామిక్, పొలిటికల్, సోషల్ రిలేషన్సులో మార్పులు తేవడానికి ప్రయత్నం చేయకుండా దాటవేస్తే వచ్చిన లాభమేమిటి? అట్లాగే ఇండస్ట్రియల్ ప్రొడక్షను గురించి వుంది Yet, these increases are, no doubt, impressive నాకు గుండెబాదుకునేంత పని అయింది యిది చదివేటప్పటికి ఇంప్రెసివ్‌గా అయనకు ఎట్లా కనుపిస్తోందో కాని నాకంతా డెప్రెసివ్ కనుపిస్తుంటే, వారు ఈ రెసిషను పీరియడ మాత్రమే ఎనలైజ్ చేయరు ఇదిమాత్రం ఎనలైజ్ చేస్తే ప్రమాదం కాబట్టి, ఎం. ఎల్. ఏ.ల నందరిని 1957 నుంచీ అభివృద్ధి చూడమన్నారు ఎవరో మీ అమ్మాయి బి. ఏ లో నాలుగు సార్లు పల్టీ కొట్టింది అంటే మా అమ్మాయి ఒకటవ తరగతినుంచి బి. ఏ. వరకు వచ్చింది చూచావా అన్నాడట. బి. ఏ లో ఎందుకు పల్టీలు కొట్టుతున్నది? చెప్పడు, You say slight increase, very small increase In the period of two plans and after that there has been a retrogression Economic retrogression has come to say where in it has into a crisis This crisis is going into a stage that it will not stop as economic crisis, it will become a social and political crisis దీనిని అర్థం చేసుకోకుండా పరిశ్రమలలో దీస్ ఇంక్రీజెస్ ఆర్ నో డౌట్ ఇంప్రెసివ్ (These increases are no doubt impressive) అంటే ఏమిటి? ఆయన ఒక లిస్టు యిచ్చారు ఆశ్చర్యం వేస్తుంది. అల్పసంతోషం కనబరుస్తున్నారు. అల్పసంతోషం అధికారంలో వుండేవారికి తగదు ఉంటే అది మాకు వుండాలి తప్ప అధికారంలో వుండే వారికి అల్పసంతోషమే వుంటే యీ దేశం ఎప్పుడూ బాగుపడదు I want to pinch and tell him that. ఈ అల్పసంతోషం చాల ప్రమాదం, దానిని కొంచెం అవతల బుట్టలో పెట్టి, వాస్తవం చూడాలి ఇప్పుడు మనం వెనుకకే పోతున్నాము కాని బండి ముందుకు వెళ్ళడం లేదని వారికి చెప్పాలి. ఇరిగేషనులో ప్రోగ్రెస్ కాలేదా అంటే కాలేదని నేను అంటానా, అయితే, ఒకటి అడుగుతున్నాను ప్రపంచంలో ఏ దేశంలో అయినా, ఏ చరిత్రలో అయినా మన ఇరిగేషను ప్రాజెక్టులు నడుస్తున్నంత నత్తనడక ఎక్కడైనా జరిగిందా? తుంగభద్ర ప్రాజెక్టు వుంది 1946 లో ప్రారంభం చేశారు. ఇంగ్లీషువారు పోకముందు. ఇది 1968, ఇప్పటికి పూర్తి కాలేదు గుంతకల్లు కాలవ త్రవ్వుతున్నాము, ఎప్పటికి అవుతుందో బ్రహ్మానందరెడ్డిగారికి తెలియదు పులివెందల కాలవ త్రవ్వాలి పునాది రాయి వేశాము. అది మునిగిపోయిందో—మునిగిపోదు లెండి, అక్కడకు వరద రాదు గాలికి యిసుక పడిపోయి వుంటుంది.

Is there a history of any country when a small project like Tungabhadra project is yet under construction after something like 20 years and that it will not be completed in another 10 or 15 years. That itself is an indication, not of progress, but of retrogression, yet, you say that it is progress, I wonder what the definition of 'progress' is. My definition of 'progress' is this. For instance నాగార్జునసాగర్ వుంది దేశభక్తి వున్న వారికెవరికైనా ముందు దీనిని ఎంత త్వరగా పూర్తి చేస్తే దేశానికంత మేలు అవుతుందని, డబ్బుఅంతా తెచ్చివానిమీద పెట్టరాదా? ఒక సంవత్సరములో చేయవచ్చు అక్కడవుండే లేకపోతే రెండేళ్లలో చెయవచ్చు 30–40 లక్షల ఎకరాలు సాగులోకి తీసుకురావచ్చు. Our dependence on America will not be reduced, we will not depend on every ship that is to come and anchor in our ports. You stay there as you are, లేదు రానురాను తగ్గిస్తాము. ఎక్కడవుంటే అక్కడే ఆగిపోవడము ఇప్పుడు మనమంతా ఉత్పత్తి సాధించిన వాటన్నిటిని పకట్బందీ చేసుకోవాలట, ఇప్పుడు ప్రోగ్రెస్ నిలిపివేసి ఇప్పటికి చేసిన వాటిని, సాధించినవాటిని సిమెంటు, వేసి భద్రము చేసుకోవాలట. ఆతరువాత 4-5 ఏండ్లలో మళ్లా ప్రారంభిస్తామట. అందువల్లనే ప్రారంభించినవన్నీ నిలబడి వున్నాయి. ఏదైనా పూర్తి అయిందా? పోచంపాడు, తుంగభద్ర, నాగార్జునసాగర్—ఏదీ పూర్తి కాలేదు, ఈనాడు మనమున్న దశ let us remember that our progress is the slightest in the whole world. Never in the history of any irrigation project has any nation taken such a long time to complete it, you correlate that with the history of our irrigation project, and tell me as to how long they have taken and how long we have been taking. మన ఎక్స్పెండిచరు అంతా అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్పెన్సెస్ అయిపోయాయి. అది తప్పుడు అడ్మినిస్ట్రేషను అట్లాగె వుండాలికదా. ఇంజనీర్సును తీసేయలేము, క్రిందివారిని మాత్రము తీసివేస్తాము. రెండువేల పైచిల్లర మందిని క్రిందివారిని తీసేస్తాము, ఆ 14 ఇంజనీర్లు అట్లాగె ఉండాలి నాకప్పుడు అనిపిస్తూ వుంటుంది కాళ్ళు చేతులు ఊడిపోయిన తరువాత ఆమొండెం ఏమిచేస్తుంది అని, Therefore, we are in a very severe crisis, the crisis of retrenchment because projects that are to be completed are not to be completed because of the financial crisis. దీనిని దృష్టిలో పెట్టుకోకుండా నిదానంగా ప్రోగ్రెస్ అవుతున్నామని అంచనా వేసుకొని. తుంగభద్రకాలువక్రింద 57 నుంచీ ఇంతఉత్పత్తి చేశాము, నాగార్జునసాగరులో ఇంత ఉత్పత్తి చేశాము అని అల్పసంతోషము ప్రకటించడము ప్రమాదకరమని నేను మరొకసారి హెచ్చరించదలచుకున్నాను. మనకు ఇక ప్రాజెక్టులు రావు, మీరంతా బెటర్మెంటు లేవీ ముందుగానే ఇచ్చేయండి అని రైతులను అంటున్నాము. ఇన్నిపన్నులు వేసినది చాలలేదు యీదినము వేస్తున్న పన్నులు చాలలేదు. ఇవన్నీ దేనికి ఉపయోగపడుతున్నాయో చెబుతాను. That means, every developmental project of the future has been stopped. విద్యుచ్ఛక్తి కావాలన్నా 25 పర్సెంటు డొనేషను యివ్వు, 50 పర్సెంటు అప్పు యివ్వు, అప్పుడు ఇస్తాము అంటారు, నేను మా రాయలసీమ వారికి అప్పుడే చెప్పాను. ఇక విద్యుచ్ఛక్తి మన ఊరికివస్తుంది అనుకోవద్దు

అనీ. అది డబ్బుఇవ్వగలిగినవారికే పోతుంది. మనము ఢిల్లీలో మొన్న జరిగిన ఇంటర్ నేషనల్ కాన్ఫరెన్సులలో Developing countries are developing faster and the undeveloped countries are going into the pit అని ఉపన్యాసాలిస్తాము. ఇక్కడకువచ్చి మనముకూడ అదేపద్ధతి అమలు చేస్తాము. ఎవరైతే 25 పర్సెంటు కాంట్రిబ్యూషను యిస్తారో, మరో 25 పర్సెంటు అప్పు ఎవరు యిస్తారో వారికే విద్యుచ్ఛక్తి యిస్తామంటే అది ఎవరికి యిస్తారు? Not places where the people are stricken with famine, but to places where the people have already enough resources for agriculture That means, you are today laying a foundation for further intensification of crisis Did you understand it? Are you capable of understanding it? Does your brain work in that direction? No, it does not Therefore, your methodology of administration today will be only leading to a greater crisis in our State Be careful of it అది నేను చెబుతున్నాను. ఈసందర్భములో మంత్రివర్యుల గురించి ఒకటి చెప్పాలి ఇదిమొన్ననే నా దృష్టికి వచ్చింది. దివి తాలూకానుంచి కొంతమంది రైతులు మంత్రిగారి దగ్గరకు వచ్చి మా గ్రామములో కాలవలకు నీరుయివ్వండి రెండవపంటకు అని అడిగారట, ఒక మెమొరాండము వ్రాసిఇచ్చారట అందులో ముఖ్యమంత్రిగారికి. చీఫ్ ఇంజనీరింగుగారికి కాపీలు వున్నాయట. ఒక కాపి నాగిరెడ్డి ఎం. ఎల్. ఏ గారికి అనికూడ వుందట మంత్రిగారు అది చూసి ఎవరు ఈనాగిరెడ్డి అన్నారట మన నాగిరెడ్డి అసెంబ్లీ మెంబరు—తరిమెల నాగిరెడ్డి, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ లీడరు అని చెప్పారట. అట్లా అయితే నాదగ్గరకు ఎందుకు వచ్చారు ఆయన దగ్గరకువెళ్లి నీరు అడగలేకపోయారా అని మంత్రిగారు అన్నారు This arrogance is going to be the doom of this Ministry I am not afraid, because he did not know me Quite a number of them do not know me - not that everybody should know me But his later sentence that "you go to him, and he will give you water" is bad Yes There will be a day when people will have to come—probably not to me- I may live or not live—but certainly to the Opposition There is no doubt about it You are not going to rule for ever ఈ arrogance చాలా wrong సుమా, మాటలు మాట్లాడేప్పుడు జాగ్రత్తగా ఉండాలని చెప్పడం అవసరం అనుకుంటున్నాను. నాకు కనబడే most important aspect of our economy ఏమిటంటే — అప్పులు చెల్లించడం తప్ప మరొక పని లేని తెలుస్తున్నది—అప్పులు, అప్పులుపై అయిన వడ్డీ సరుసగా చూచాను, 1957 నుంచి అభివృద్ధిని చూడాలని బ్రహ్మానందరెడ్డిగారు అంటూంటారు, ఆయన ఇచ్చిన lead, నేను క్రొత్తగా తీసుకునేది లేదు. 1957 నుంచే తీసుకుందాము, 1957 వ సంవత్సరంలో మనకు outstanding loans 12 కోట్లు, ఈనాడు 36 కోట్లు, ఏ రేటు ప్రకారం పెరిగిందో మనం చూడవచ్చును. I need not go, ఫలితం debt services కోసం—not the amount to be repaid—1957-58 లో 584 లక్షలయితే 1968-69 లో 31 కోట్ల 38 లక్షలు ఉంటోందని ప్రభుత్వ అంచనా. అంతే చెల్లిస్తున్నాము అనుకుంటున్నారేమో—మరొక వద్దు ఉన్నది. మనకు కేంద్ర ప్రభుత్వం నుంచి 52 కోట్ల 26 లక్షలు loans గా కాని ఇతర త్రాకాని

నష్టాయని అంచనా కట్టినట్లు ఈ పద్దులనుంచి అర్థం చేసుకోగలను Explanatary memorandum లో 28 వ పేజీలో ఇచ్చిన దానిని బట్టి కేంద్ర ప్రభుత్వం నుంచి రావచ్చును అనుకున్నాను Right గా వస్తుంది మనం repay చేయవలసింది 45 కోట్ల 91 లక్షలున్నది మనకు మిగిలేది 6 కోట్ల 35 లక్షలు అన్నమాట అంకెల విషయంలో జాగ్రత్తగా ఉండాలి కదా! మనం కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వవలసిన వడ్డీ 28 కోట్ల 19 లక్షలు ఇందులో నుంచి తీసివేస్తే— ఇందులో నుంచి తీసివేయలేమా? Mathematical గా తీసివేయవచ్చును దానితో మనకు తరుగు 16 కోట్ల 84 లక్షలైనది, కేంద్ర ప్రభుత్వం ఇస్తోంది అనుకుంటున్నాము మన నుంచి లాగుతోంది అనుకోవాలి, మన మీద గోచి కట్టే వరకు ఊరుకోరు, అదే మొదలు పెట్టారు The reverse has begun, It has begun for the nation as a whole And it is beginning for the State That is what I want to tell you ఎందుకు ఇట్లా జరుగుతోంది నేను అనేక సార్లు ప్రభుత్వాన్ని warn చేస్తూ వచ్చాను కేంద్ర ప్రభుత్వం ఇచ్చే లోన్సు ప్రొడక్టివ్ లోన్సు కావు, విపరీతమైన వడ్డీ చెల్లిస్తున్నాము, ఇది పైలాకియున్ మెథడ్ తప్ప కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు రాష్ట్రం బాగు చేసుకోడానికి ఇచ్చే అప్పులు కావు అని చెప్పినాను 1966-67 లో కమ్యూనిటీ డెవలప్‌మెంటును 50 లక్షలు ఇచ్చారు దానిపై $5\frac{1}{2}\%$ వడ్డీ వేసారు Is community development a productive thing? Construction of hostels 5 1/2 per cent, construction of hostels in educational institutions, slum clearance schemes 5 1/2 per cent అట్లాగే ways and means advances పై కూడా 5% వడ్డీ వేసారు కేంద్ర ప్రభుత్వంలో కూర్చున్న వారికి రూపాయిలు, అణా పైసలతో లెక్క కట్టుకోడం తప్ప economy as a whole discuss చేసి ఇవ్వడం లేదని అర్థమవుంది. Expenditure towards relief measures on account of drought conditions —దానిపై కూడా $5\frac{1}{2}\%$ వడ్డీ వేసారు May I tell you that the international socialistic countries like Soviet Union are giving loans to our country at 2 1/2 per cent and our Government in Delhi is giving loans to the State Government at 5 1/2 per cent and 5 3/4 per cent Fantastic nonsense దేనివల్ల అని నేను అడుగుతున్నాను Can our State at any time regroup its finances, recuperate its finances and march forward in the coming 5 years Impossible My charge against the Central Government is that the Central Government is getting certain grants from some international institutions and those grants are being diverted to the States in the form of loans—not only the loans that they are getting, even the grants are being diverted in the form of loans దీనిని అడ్డం పెట్టుకుని పనికిరావడానికి centrally sponsored schemes అని రాష్ట్రాలపై రుద్ది బహుశా మన రాష్ట్రంపై ఎక్కువగా రుద్ది రాష్ట్రం అభివృద్ధి కావాలంటే ఎక్కువ పన్నులు వేసుకోవాలని చెబుతున్నారు. పన్నులు వేసుకోడం అభివృద్ధికి కాదు, అది వడ్డీ చెల్లించడానికే చాలడం లేదు పన్నులు వేసేది అభివృద్ధికి కాదు; వడ్డీకి డబ్బు లేక, ఆ కారణం చేతనే ఈ ప్రమాదాన్ని జాగ్రత్తగా గమనించాలని కోరుతున్నాను ఏ మోతాదులో కేంద్ర ప్రభుత్వానికి

మనం చెల్లించవలసిన వడ్డీ పెరుగుతున్నదో అమె తాదులోనే మన capital expenditure తగ్గుతోంది In 1965–66, capital expenditure was Rs 68 crores; in 1966-67, it was Rs 60 crores, in 1967–68, it was Rs 39 crores and this year, our estimation itself is Rs 31 crores దానికి కారణం? I relate this to the unnecessary and unorthodox loans that have been disbursed by the Central Government and today that has been tagged on to our economy ఆ danger ను జాగ్రత్తగా చూడాలని మీకు చెప్పాలి Finally on this economic question I would like to say— మొత్తం capitalist countriesలో వచ్చిన సంక్షోభంగాల international monopolists అమెరికన్ ఇంపీరియలిస్టుల నాయకత్వాన, ఢిల్లీలోని అంతర్జాతీయ చర్చలలో మనకు అర్థం అవుతున్నట్లు, వారి crisis ను మన నెత్తిమీద రుద్దడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఢిల్లీ ప్రభుత్వం వారిని తట్టుకోలేక దానిని రాష్ట్రాల నెత్తిపై రుద్దడానికి ప్రయత్నం చేస్తున్నారు. వీరు తట్టుకోలేక జనం నెత్తిమీద రుద్దడానికి ప్రవాహం మాదిరి బయలుదేరుతోంది This is my contention about the totality of our economy today నేను త్వరగా రెండు important points cover చేసి పూర్తి చేస్తాను, ఒకటి—The question—what I call it—let me call it in a very mild term—as political corruption కాంగ్రెసు సెషను జరిగింది మంచిదే జరగాలి కాని ఆ కాంగ్రెసు సెషనుకు ప్రభుత్వ యంత్రాంగం వినియోగించిన పద్ధతిని గురించి చాలా పత్రికలు యెడిటోరియల్సు వ్రాసిన సంగతి ముఖ్యమంత్రి గారి దృష్టికి వచ్చి ఉంటాయి One of the evidences which came to me is మన జనసంబంధ శాఖవారు జనంతో సంబంధం ఉన్నవారని మార్చేశారు ఆ శాఖ వారు ప్రత్యేకంగా యీ సెషనుకు గాను ఒక బ్రోచరును ప్రొడ్యూసు చేశారు ఆశ్చర్యం లాల్‌బహదూర్ నగర్ అని పేరు పెట్టారు ఆ నగర్‌లో యే గంటలో ఏ వర్కింగు కమిటీ మీటు అవుతుందో, ఏ సబ్జెక్ట్సు కమిటీ ఏమీ చర్చిస్తుందో లిస్టు 5 రోజులకు యిచ్చేశారు ఆ నగరంలో ఏ నిముషానికి ఏ డాన్సు నృత్యం అవుతుందో యిచ్చేశారు ... వేసి ఉంటే బాగుండేది కూచిపూడి నృత్యం ఎన్ని గంటలకో పాటలు ఎన్ని గంటలకో మొత్తం లిస్టు తయారు చేశారు అంతటితో వదలలేదు. ఏ ఏ ఏ ఐ సి. సి మెంబర్సు ఏ చోట్ల బస చేస్తున్నారో జనసంబంధశాఖ వారికి అవసరమైనది ఇది కాంగ్రెస్ జనసంబంధ శాఖా, లేక గవర్నమెంటుకు చెందిన శాఖా? వారి పేరు నేషనల్ నేమ్ కాబట్టి దానికి తగినట్లుగా ప్రవర్తిస్తున్నారని అంటారా? నా భయం ఏమిటంటే అసలు నేషనల్ నేముకే చాలా ప్రమాదం వస్తుందేమోనని భయపడుతున్నాను. This is a very crude method of using the administrative machinery అంతటితో వదిలిపెట్టినారా? అధ్యక్షా, అసలు యీ ఏమూపాకుగాను ఎంతమంది ...చ్చారో పోయినారో ఐ యాం నాట్ వరీడ. కాని గవర్నమెంటు హౌసింగ్ స్కీములో ఉన్నవారి ఐ యాం ఒప్పింక్ ఎంత ఖర్చుపెట్టారు? అవసరమైన ... యివ్వడానికి రోడ్సు ... ఎలక్ట్రిసిటీ యివ్వడానికి. Is it not Government money? Is it not Government machinery that has

worked ? If it has, why did it ? అట్లాగే యీ లాలబహదూర్ స్టేడియంను వినియోగించారు వినియోగించడం మంచిదే Any stadium could be used for any political party, if it is free అక్కడ ఏమీ టెన్నిస్ మ్యాచెస్ గాని క్రికెట్ మ్యాచెస్ గాని జరగకపోతే ఎవరైనా వినియోగించడం న్యాయం తప్పు ఏమీ లేదు కాని అందరికి యిస్తారా ? ఒక రూలు పాసు చేశారా ? వీరికి మాత్రం ఎందుకు యిచ్చారు ? అంటే ప్రభుత్వంలో ఉన్నాం కాబట్టి మేము దుర్వినియోగం చేయవచ్చునని అర్థమా ? మా రోడ్డు ఉంది ఓల్డు ఎం ఎల్ ఎ. క్వార్టర్సు రోడ్డు ఉంది. దురదృష్టవశాత్తు ఆ రోజున కొన్ని గంటలకాలం ఉండడం జరిగింది ఉదయం ఆరు గంటల నుండి 12 గంటలలోపల లారీలు ధనాధన్ వచ్చాయి. ఒక్కొక్కరు వచ్చి ఆ రోడ్డును కలర్‌ఫుల్‌గా పెట్టేశారు. కండ్లు తెరిచేలోపల జరిగిపోయింది యీ పని ఇంత ఎఫిషియంట్ గవర్నమెంట్ ఎప్పుడు వచ్చింది ఆంధ్ర రాష్ట్రానికి ? ఎప్పుడూ నిద్రపోతూ ఉండేవారిని ఎవరు యింజెక్షన్ యిచ్చి లేవగొట్టాడు అని ఆశ్చర్యమైనది. అంతే కాదు యీ లాల్‌బహదూర్ స్టేడియంకే తీసుకు వచ్చి ఒక పెద్ద పవర్‌ఫుల్ ట్రాన్స్‌ఫార్మర్ పెట్టవలసి వచ్చింది. పెట్టవచ్చు అందరికి అడిగినప్పుడల్లా పెడితే మంచిదే దానికి ఎంత ఖర్చయినది ? ఎంత మంది ఇంజనీర్సును పంపించారు ? ఎన్ని వేండల్సు పెట్టారు ఎంత శక్తివంతమైన బల్బులు పెట్టారు ఈ విషయాలన్నీ యీ హౌస్‌కు ప్రభుత్వం వారు తెలియచేసే మంచిదని అనకుంటున్నాను. అంతటితో ఆగలేదు రోడ్సులో యాక్సిడెంటు జరగకుండా అక్కడ కొన్ని సిగ్నల్సు పెట్టారు ఒక సిగ్నలును లకిడీకాపూల్ దగ్గర ఉండేది దానిని బందు చేశారు. అది ఏమయినా స్ట్రయికు చేసిందా, వేళ్లు బందు చేశారా తెలియదు అవి ఎందుకు స్ట్రయికు చేస్తాయి మంత్రులంటే వాటికి భయం. వారే బందు చేశారు. మంత్రులు పోయేటప్పుడు లేకపోతే పెద్దవారు పోయే టప్పుడు రకీమని ఎర్రలైటు వస్తే మర్యాద పోతుందని ఎర్రలైటుని నోరుమూయమన్నారు అది నోరు మూసింది సమావేశం అయిన మరుసటి దినం నుంచి నోరు తెరచింది వెరీ బ్యాడ్ This method of using the State Government's resources and administrative machinery is very bad ఇంకా చెప్పవలసిన విషయాలు చాలా ఉన్నాయి కాని టైము లేదు కాబట్టి చెప్పలేను Finally, Sir, I will conclude, because he has also concluded with a very important message to the nation, probably or to us, in particular Good, Open-hearted discussion is always the best and I welcome it He has said

"A disquieting phenomenon which is assuming disturbing proportions is the out-break of public disorder . While it is the avowed aim of some subversive leaders to create disorder for disorder's sake, there are others whose profession is to avail themselves of every disorder for personal gain "

I would like him to name and enumerate those subversive leaders Yes, on the basis of this leadership which has been given by the Chief Minister, his party men have taken up the slogan That is also good They have been telling us that the Left Communists are doing certain things 'Look at all these things Enumeration has

taken place" Well and good, I want enumeration I want discussion about it and I have been pleading and I will plead again that I want an independent and impartial enquiry of all these incidents I am prepared for it I shall stand for it and let me tell you I will abide by it దేనికి? అధ్యక్షా, గత మూడు సంవత్సరాలుగా నాకు ఓపిక ఉన్నంత వరకు జరిగిన సంఘటనలను నేను యీ ప్లాట్‌ఫారం మీద పెట్టాను పెట్టినప్పుడల్లా నేను శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారికి విజ్ఞప్తిచేశాను అయ్యా యిది జరుగుతోందని నేననుకుంటున్నాను కాదంటారా యేదయినా చేయండి Because you are going to charge an important political party of the State and it will have no small repurcussions Certainly not Let me tell you మేము అన్నాము ఖమ్మంమెట్టు జిల్లాలో 1966 లో చింతకుర్తి గ్రామములో కన్నెగంటి వెంకయ్య అనే కమ్యూనిస్టు మర్డరు అయినాడా లేదా ఏ మస్ట్ అస్క్ ఇన్ ద సేమ్ వ 1966 లో కాయిగొండగూడెం పంచాయితి సమితి సభ్యుడు ఖమ్మంమెట్టు తాలూకాలో మర్డరు చేయబడినాడా లేదా? అతను కమ్యూనిస్టు అవునా కాదా? 1967 లో కొండిగూడెంలో అద్దంకి వెంకయ్య అనే కమ్యూనిస్టు కార్యకర్తను మర్డరు చేశారా లేదా వాస్తవమా కాదా? అట్లాగే 1968 లో తుమ్మలపల్లి గ్రామంలో ఒక కమ్యూనిస్టు కార్యకర్తను జనవరి 4 వ తేదీని మర్డరు చేశారా లేదా? Are they not facts? Have I not the right to ask for an enquiry? Now the whole thing is-they are few and it is better they hear They have charged me quite a number of times చేకులపల్లి ఉంటి చేకులపల్లి విషయం చెబితే ముఖ్యమంత్రిగారికి చాలా కోపం వచ్చినమాట నిజం. I expect that proper enquiry will be made May I ask him why a good number of police officials have been suspended or transferred from that place and under whose instigation It is the opinion of this Opposition it is the opinion of the public that a Minister has been responsible for it Yes, Sir In the same way, I must tell you నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టుపార్టీ వారిని ముగ్గురిని చంపివేశారు 1966 వ సంవత్సరంలో, 1967 ఫిబ్రవరిలో యిద్దరిని—ముగ్గురిని ఏమయినది? ఎవిరిబడీ నోస్ వాట్ ఈజ్ హ్యాపెనింగ్ నేను వెళ్లాను ఒకసారి నేలమ్రికి ఫైరింగు జరిగితే మీ తుపాకులు వారి చేతిలో లేకుండా చేయగలుగుతారా అని కోరాను. జరిగింది ఏమిటి? Everybody knows what is happening I can give you umpteen examples- not only from here, but from Guntur, from Parvathipur, etc పార్వతీపురం యేటి నక్సల్‌బారిగా తయారవుతోంది కత్తులు కటారులు, తుపాకులు వస్తున్నవి ఒరిస్సానుంచి అంటున్నారు. కాని చచ్చినది యెవరు? కమ్యూనిస్టులు. తుపాకులతో యిద్దరు కమ్యూనిస్టులను కాల్చిపారేశారు. తరువాత కమ్యూనిస్టులను పన్నలేదు ఈనాటివరకు కమ్యూనిస్టులు యెవరైనా వస్తే యేమయినా జరిగిందా? రిపోర్టు ఉందా? కాల్చడం కమ్యూనిస్టులను చంపుతున్నది కమ్యూనిస్టులను అయినా నేను ఒకటి చెబుతున్నాను. The Communist party has got immense patience Then I have a right to do what I like, and I would like to tell you that the Communist party is extremely patient. It will be patient ఆనాడు శ్రీకృష్ణభగవానుడు శిశుపాలునికి నూరు తప్పులువరకు క్షమించి 101 వ తప్పు చేసినప్పుడు శిక్షించినట్లు. Let not this patience be tested by undemocratic

and violent methods Even a cat will revolt and the Communists are not cats

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—మీరు నాన్‌సెన్స్ అనే పదం వాడారు దానిని రికార్డులోనుంచి తొలగిస్తాను

శ్రీ టి నాగిరెడ్డి .—దేనినిగురించి

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—అప్పులనుగురించి మాట్లాడుతూ చెప్పారు.

శ్రీ టి నాగిరెడ్డి —అప్పులనగురించి ఎకనామిక్ సెన్సులో వాడాను నాట్ సెన్స్ అని పెట్టండి That is not exactly unparliamentary You can say 'not sense' I have no objection

శ్రీ టి నాగేశ్వరరావు —అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటును బలపరుస్తున్నాను అభివృద్ధి కార్యక్రమాలకు ధనము చాలడములేదు కేంద్రమునుంచి మన ప్రణాళికలకు లభించే సహాయము తగ్గిపోతున్నది రాష్ట్ర ప్రభుత్వము తన ఆదాయమును పెంచుకోవలసిన అగత్యము వున్నది. ఈ సందర్భములో prohibition policy గురించి కొంత విచారణ చేయవలసి వుంటుంది ఈ మధ్యనే కొన్ని రాష్ట్రాలలో సడలించడమో లేక తీసివేయడమో జరిగింది మన రాష్ట్రములో కొంతప్రాంతములో మద్యనిషేధము అమలు జరుగుతోంది అంటున్నాము సగము భాగములో అసలు లేదు. త్రాగుడు మునుపుకంటె ఎక్కువ అయినదనే విషయము అందరికీ తెలిసినదే. అందువల్ల పునర్విచారణ చేసి పూర్తిగా ఎత్తివేయడమో, సడలించడమో ఎందుకు చేయరాదు ఇంగ్లండులోని లేబరు గవర్నమెంటు యొక్క Pride of achievement అది. Health services free for one and all అనే ముఖ్యమయిన స్కీమును ధనాభావము వల్ల పోరాల్డువిల్సన్ కొంత మార్చుకోడానికి వెనుకాడ లేదు. ఆ మాదిరి మన ముఖ్యమంత్రిగారు కూడా ఇప్పుడున్న ఆర్థిక దుస్థితిని దృష్టిలో పెట్టుకొని prohibition policy ని పునర్విచారణ చేసి సడలించడమో, ఎత్తివేయడమో చేయాలని మనవి చేస్తున్నాను పరిపాలనలో అధికార భాషగా తెలుగును వాడే విషయము బడ్జెటు ప్రసంగములో ప్రస్తావించడం జరిగింది. సుమారు 25 శాఖలలో తాలూకా స్థాయివరకు తెలుగును వాడాలనే ఉత్తర్వు చేసినది క్రమముగా విస్తరించబడుతున్నదని చెప్పారు. సంతోషము. ఇటీవల Department of Public Relations జనసంబంధ శాఖ అని వ్యవహరిస్తున్నారు. అలాగే తక్కిన ప్రభుత్వ శాఖలను కూడ మారిస్తే బాగుంటుందేమో పరిశీలించాలి

ఇటీవల Land Revenue Enhancement Act ను ఆక్షేపిస్తూ హైకోర్టులో కొన్ని రిట్ పిటిషన్సు దాఖలయినవి ఒక బెంచి stay ని refuse చేసినా కూడ మరికొన్ని రిట్ పిటిషన్స్ వేసినప్పుడు ఈ సందర్భము వారి ఎదుట ప్రస్తావించకపోవడము వల్ల ఆ బెంచి stay ఇవ్వడం జరిగింది, తరువాత vacate చేశారనుకోండి అసలు విషయమేమంటే గవర్నమెంటు ప్లీడర్సు గవర్నమెంటు కేసులలో తగిన శ్రద్ధ చూపుతున్నారా అనే సందేహము వస్తుంది

వారి సంఖ్య సరిపడనంత వున్నదా అనే ఆలోచన కూడవున్నది. రిట్ పిటిషన్స్‌కు stay వస్తే private litigants అయితే వారు ప్లీడరు కు బాగా pay చేస్తారు. ఇలాంటి గవర్నమెంటు కేసులలో గవర్నమెంటు ప్లీడర్సు stay ఇవ్వకుండా oppose చేస్తే గవర్నమెంటు ప్లీడరుకు తగిన remuneration వున్నదా? ఇటువంటి లోటుపాట్లు సరియైన remuneration లేకపోవడము వల్లనే జరుగుతున్నదా అనే సందేహము వస్తున్నది. అసలు గవర్నమెంటు ప్లీడర్సును ఎక్కువ చేయవలసి వుంటుందేమో అనేది ఆలోచించాలి. Students లో అశాంతి, ఆందోళన విషయము ప్రస్తావన జరిగింది. విద్యార్థుల మీద దుష్ఫలితాలను ఇచ్చే) అశ్లీలమైన సినిమా పోష్టర్ల గురించి కొంత చెప్పదలచుకొన్నాను. చిత్రాలలో అశ్లీలమైన సన్నివేశాల మాట అలావుంచి పోష్టర్లు మరీ అధ్వాన్నముగా తయారవుతున్నవి. Young minds మీద వీటి ప్రభావము చాల హెచ్చుగా వున్నట్లు తోస్తున్నది. కాని వారి minds spoil అయి provoke చేయడానికి అవకాశము కల్గిస్తున్నది. ఇప్పుడు వస్తున్న చిత్రాలు భారతీయ సంస్కృతికి అనుగుణముగా వున్నవా, సమాజ శ్రేయస్సుకు తోడ్పడుతున్నవా అనే విషయమున్నది. Entertainment is all right. It should not degenerate. ఈ posters విషయముతో మద్రాసు గవర్నమెంటు ఒక కమిటీని నిర్ణయించినది. According to the Code agreed upon by them, the exhibition of the human form in a state of nudity and indecorous and suggestive postures such as to kindle baser instincts is not desirable అనే conclusion కి వారు వచ్చారు. ఇది అమలు జరపడానికి తగిన అధికారాలు కమిషనర్ ఆఫ్ పోలీసుకు దత్తత అయినది. మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ విషయములో తీవ్ర చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

మా నియోజక వర్గములో గుంటూరు కాలువ అను పథకానికి 1968-69 లో 15 లక్షలు కేటాయించారు. గత సంవత్సరము మొదట్లో కొంత త్వరిత గతిని జరిగింది కాని ఎందువల్లనో దాని ప్రోగ్రెస్‌లో కొంత మందకొడితనము వచ్చినది. వెంటనే సద్యఫలితాలను యిచ్చే పథకము. అదంతా developed ayacut నీరు కనుకవస్తే అధికోత్పత్తికి సహాయపడే పథకము. దీనికి అదనపు నిధులు యిచ్చి వెంటనే పూర్తి చేయడానికి ప్రయత్నము చేయాలని కోరుతున్నాను.

Scheduled Castes, Scheduled Tribes కాకుండా other backward classes అనే నిర్వచనము వున్నది, వీరి ప్రస్తావన బడ్జెటు ప్రసంగములో ఎక్కడాలేదు. దీనికి నేను చాల విచారిస్తున్నాను. జనాభాలో వీరు నూటికి 40 మందివుంటారు. ఆంధ్రప్రదేశ్‌లో వెనుకపడిన తరగతుల జాబితాను రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు యిచ్చినది. దానిమీద మన ప్రభుత్వము సుప్రీమ్‌కోర్టుకు అప్పీలు చేసినది, అప్పీలు దశలో వున్నది. Backward classes కి విద్యా సౌకర్యాలు, ఉద్యోగాలలో reservations మొదలైనవి constitution లో కొన్ని అవకాశాలను కల్పించారు. 2 సంవత్సరాలుగా ఈ అవకాశాలు వీరికి పోయినవి. సుప్రీం కోర్టు జడ్జిమెంటు ఎప్పుడు వస్తుందో చెప్పలేము. మనము అభ్యర్థన చేయవచ్చునే గాని పరిష్కారము చేయాలని వత్తిడి తీసుకురాలేము. వెనుకపడ్డ జాతుల

పురోభివృద్ధి కుంటుపడుతోంది. వెనుకబడిన తరగతులను నిర్ణయించడములో సరియైన ప్రాతిపదిక లేదని చెప్పినందువల్ల రద్దు అయినది కాని backward classes కి facilities ఇవ్వకూడదని ఎక్కడా లేదు. Constitution లో Art 15 sub-clause (4) 16 sub clause (4) 46 క్రింద backward classes కి safe guards ఉన్నవి కనుక వాటిని మేలు పొందాలన్న విధంగా ఒకవేళ సుప్రీమ్ కోర్టులో సుప్రీమ్ కోర్టు సరియైన ప్రాతిపదిక మీద backward classes list draw చేయలేదని అభిప్రాయపడితే మరల మొదలుపెట్టవలసి వుంటుంది. అప్పుడు నిర్ధారణ చేయడానికి కమిటీని నియమించవలసి వుంటుంది. అందువల్ల ఆ కమిటీని ఇప్పుడే వేసి, తగిన భోగట్టా సేకరించి backward classes జాబితాను పునరుద్ధరించడానికి చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను. వెనుకబడ్డ జాతులంటే ముఖ్యమంత్రిగారికి సాదరమైన దృష్టి వుంది. దీనిలో వారు శ్రద్ధ తీసుకొంటున్నారు. కాని సుప్రీమ్‌కోర్టు తీర్పు కొరకు వేచిచూడ్దామని అనుకొంటున్నారు. ఎప్పుడు వస్తుందో తెలియదు. ఇంకొక విధముగా తీర్పు వస్తే అప్పుడు నిపుణుల కమిటీని వేయవలసి వుంటుంది. అందువల్ల ప్రజలలో ఒక విశ్వాసము ఏర్పడుతుంది. కాబట్టి వెనుకబడ్డ జాతులకు రక్షణ కల్పించడానికి పూనుకోవలసినదని మనవి చేస్తున్నాను. గుమ్మలక్ష్మిపురంలో ఏజన్సీలో వున్న గిరిజనుల అలజడి గురించి ప్రస్తావన వచ్చింది. వారు లెఫ్ట్ కమ్యూనిస్టుల చేతుల్లో పడిపోతున్నారన్నారు. నిజంగా చూస్తే అక్కడ గిరిజనులయొక్క లివింగ్ స్టాండర్డ్ చాలా హీనంగా వుంది. వల్లపు ప్రాంతంలో భూములు వారికి దఖలు లయ్యాయి. వారు ఎంతో నికృష్టమైన జీవితం గడుపుతున్నారు. అక్కడ యాసిస్ అనే ట్రాపికల్ డిసీజ్ వుంది. దాని నివారణ జరగలేదు. వారు ఎన్నో విధాల కమ్యూనికేషన్స్ లేక, ఆర్థిక పరిస్థితులు బాగా లేక, ఆరోగ్య పరిస్థితులు చక్కగా లేక ఎంతో దుస్థితిలో వున్నారు. వారి కష్టాలు గమనించి వాటినుండి తప్పించవలసిన బాధ్యత ప్రభుత్వంమీద వుందని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటును బలపరుస్తున్నాను. బలపర్చక చేసేది ఏమీ లేదు. ఆ విషయం ప్రతిపక్షాలకుకూడా తెలుసు. ఇప్పుడు దేశంలో, మన రాష్ట్రంలో వున్న ఆర్థిక దుస్థితి ప్రతిపక్షాలకు తెలుసు. అధికార పక్షంలో వున్న సభ్యులకుకూడా తెలుసు. మీకు ముఖ్యంగా సభానాయకులు బాగా అర్థమైన అయినట్లు వారి బడ్జెటు స్పీచ్ చదివితే బాగా తెలుస్తుంది. మనం సుడిగుండంలో వున్నాము. ఇది మన రాష్ట్రంతోనే పరిమితమయింది కాదు. దేశ వ్యాప్తంగా వచ్చింది. దీనికి కారణాలు చాలా వున్నాయి. కొంతమంది ప్లానింగ్ రద్దుచేస్తే ఈ బాధలనుండి బైటపడతామనే దృష్టిలో వుండి వుండవచ్చు. ఇది ప్లానింగ్ వల్ల వచ్చిన అనర్థకం కాదు. ఇది రాంగ్ ప్లానింగ్, డిఫెక్టివ్ ప్లానింగ్, డిఫెక్టివ్ ఫిక్సేషన్ ఆఫ్ ప్రెయారిటీస్ మూలంగా వచ్చిన పరిస్థితి ఒకటి. రెండవది మనం ప్లానింగ్‌లో రాంగ్ నుండి స్టార్ట్ అయ్యామని నా అభిప్రాయం. విలేజస్‌నుండి స్టార్ట్ అయి వస్తే సక్రమంగా జరిగి వుండేది. కాని ఇప్పుడున్న పరిస్థితులలో ప్లానింగ్ కమీషన్ మోర్ సుపీరియర్, అండ్ మోర్ పవర్‌ఫుల్ దాన్ పార్లమెంట్‌గా తయారై

దానిచే తయారుచేయబడిన ప్లాన్స్ మనమీద రుద్దటంవల్ల ప్లానుకు కావలసిన పంథాంతరం గ్రామాలలో కాని, పట్టణాలలో కాని, రాష్ట్రాలలో కాని లేని కారణం చేత అనుకొన్న మేరకు ఖర్చు చేయలేకపోయామనేది నగ్న సత్యం. ప్లానింగ్ వల్ల మనం వ్యవసాయానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాము పవర్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాము. విద్యుచ్ఛక్తి జనరేట్ చేసుకొంటూ పోతున్నాము. కాని వాటిని వినియోగపర్చుకోటానికి కావలసిన సదుపాయాలు మనం ఈ రోజు చేసుకోలేని దుస్థితిలో వున్నాము. గ్రామాలలో ఎగ్రికల్చర్‌కు నిర్ణయించబడిన విద్యుత్ పథకాలను వినియోగించలేని పరిస్థితిలో పడ్డాము. అన్‌ప్రొడక్టివ్‌గా ఈ ఎలక్ట్రిసిటీ తయారైనది. వ్యవసాయోత్పత్తి పెంచడానికి ఉద్దేశించబడిన ఈ విద్యుచ్ఛక్తి గ్రామాలంకరణకు మాత్రమే ఉపయోగపడుతున్నది కాని దానివల్ల ఉత్పత్తి మాత్రం పెరగలేదు. ఇలా చెప్పవలసినవి చాలా వున్నాయి. ప్లాను ప్రగతి ఒకటి రెండు మూడు అని నేను చెప్పగలను కాని అనవసరం. ముఖ్యంగా మనం గత మూడు సంవత్సరాలు చూస్తే 66–67 లో వున్న రాబడులు 176 26 కోట్లు 67–68 లో 191.33 కోట్లు. 68-69 లో 199 కోట్లు వున్నాయి. అలాగే ఖర్చుకూడా 184 నుండి 193, 193 నుండి 204 కోట్లకు పెరిగింది? స్టేటు ప్లాను చూస్తే 105 కోట్లనుండి 95 కోట్లు, 95 కోట్లనుండి 71 కోట్లకు తగ్గి రాబోయే ప్లానులో 57 కోట్లు వుండబోతున్నది. ఇలా మూడు ప్లానులలోకూడా మన రాష్ట్రంలో కాని, ఈ దేశంలో కాని సెల్ఫ్ జనరేటింగ్ ఎకానమి మనం డెవలప్ చేయలేకపోయామంటే విచారించవలసిన విషయం. మన రాష్ట్రంలోవున్న ఈ పరిస్థితిని మనం ఎన్నోసార్లు కేంద్రానికి చెప్పుకున్నా. ఎన్నిసార్లు యాచించినా ఫలితం కలుగలేదు. కేంద్రంకూడా ఇటువంటి నిస్సహాయత పరిస్థితిలో వుంది. ఇప్పటికే కేంద్రం తీసుకున్న అప్పుకు వడ్డీ చెల్లించటానికి సరిపోతున్నది కాని అసలు తీర్చలేకుండా టైమ్ అడిగిన దుస్థితి పట్టిందని ఒక పత్రిక ప్రకటించింది నగ్న సత్యం. అదే పరిస్థితిలో మనంకూడా పడ్డాము. మన రాష్ట్రంలో వ్యవసాయం ముఖ్యమని కోట్లరూపాయలు కోపరేటివ్స్‌ద్వారా మన ఎగ్రికల్చరిస్ట్స్‌కు ఇవ్వటానికి మనం ప్రయత్నం చేస్తున్నాము. దానిలో లోపం వుంది. ఇవి పది పర్సెంటు కూడా రైతులకు చేరడంలేదు. ఎగ్రికల్చరల్ సొసైటీల కన్‌స్ట్రక్షన్‌లోనే లోపం వుందని మనవిచేస్తున్నాను. ప్రతి గ్రామంలో ఒకటికి మించి రెండు మూడు గ్రూపులు వుండటం అందరకూ తెలుసు. ఏ పార్టీ అధీనంలో సొసైటీ వుంటుందో ఆ పార్టీకి ఆ గ్రూపుకు సంబంధించి మెంబర్‌గా వుంటే తప్ప లేకపోతే అప్పు దొరకటానికి అవకాశం లేదు. కొత్తవారిని చేర్చినా ప్రయోజనం వుండదు. నేను దాదాపు 5, 6 సంవత్సరాలనుండి నేను కోపరేటివ్ డిపార్టుమెంటువారితో ఈ సమస్యను చర్చించి కొన్ని సూచనలు చేస్తూ వచ్చాను. ఒక గ్రామంలో ఒకే సొసైటీ వుండాలని నిర్ణయం మానుకోండి. 2, 3 సొసైటీలు వుంటే తప్పు లేదు. కాని ఒక మెంబర్ రెండు సొసైటీలలో వుండటానికి వీలు లేకుండా చేస్తే గ్రామస్థులలో రెండు మూడు పార్టీలున్నా గ్రూపులున్నా వేరు వేరు సొసైటీలు ఏర్పాటు చేసుకొని ప్రతివారు మెంబర్ కావడానికి అవకాశం వుంటుంది. వారికి సొసైటీద్వారా అప్పులు ఇవ్వటానికి వీలవుతుంది అని అది

పరిశీలించమని చెప్పాను. దానిని ఇప్పటికైనా పరిశీలించవలసిందని ప్రార్థిస్తున్నాను ఇక ధరల విషయంలో, ఎగ్రికల్చరల్ కమ్మొడిటీస్ విషయంలో, ఎసన్షియల్ కమ్మొడిటీస్ విషయంలో ఒక సూచన చేయదలచుకొన్నాను. ఇప్పుడున్న పాలసీ మనం ఎక్కువకాలం నిలబెట్టలేము సక్రమంగా రైతులకు గిట్టుబాటు ధర ఇస్తూ కన్స్యూమర్ కు గిట్టుబాటుగా వుండే పరిస్థితి ఏర్పాటు చేయాలంటే ఒకే ఒక మార్గం వుంది మోనోపలి ఆన్ స్టేట్ ట్రేడింగు వుండాలని మనవి చేస్తున్నాను సంవత్సరానికి ముందే ధరలు నిర్ణయించి ప్రొడక్షన్ కెపాసిటీబట్టి రైతుకు 25 పర్సెంటు ఎడ్వాన్సు ఇచ్చి ప్రొడక్షన్ అయిన తరువాత అతను ఇచ్చిన డెలివరి ప్రకారం మిగిలిన 75 పర్సెంటు యిస్తే రైతుకు ఎంత ఆదాయము వస్తుందో, ఎంత ఖర్చుపెట్టాలో తెలుస్తుంది. మనం ధరలను అదుపులో పెట్టటానికి అవకాశము వుంటుంది రోడ్లను మనం విస్తరితం చేయాలనుకొంటున్నాము. ఎగ్రికల్చర్ కు బండి యెంత అవసరమో ఆ బండి మార్కెటుకు చేరడానికి రోడ్డు అంత అవసరమని దృష్టిలో పెట్టుకొంటే యిప్పుడు మన దేశములో రోడ్లు యెంత దుస్థితిలో వున్నవో తెలుస్తుంది అధ్యక్షా! యీ రోడ్లను ఎక్కువ చేయడానికి నేను కొన్ని సూచనలను చేయదలచుకున్నాను యీ Sugarcane, tobacco, paddy పై special levy వేయడానికి సావకాశము వుంది ఇప్పటి పంచాయితీ చట్టములో వుంది ఇప్పటి పంచాయతీ special purposes కోసం equal purposes కోసం levy వేయవచ్చును గాని అది సర్వత్రా జరగలేదు. వాటిని ప్రభుత్వమే తీసుకొని అటువంటి సదుపాయాలు కలుగజేయడం మంచిగని నేను తలుస్తున్నాను అధ్యక్షా! యీ mining విషయంలో ఒక important విషయం చెప్పదలచుకోలేదు రాయలసీమలో యీ minerals 75% వరకు దొరుకుతున్నాయి వాటిలో ముఖ్యమైనది Asbestos sheets 4 కోట్ల రూపాయలుగల minerals ను మనం దిగుమతి చేసుకుంటున్నాము మన రాష్ట్రంలో యీ mining capacity ను పెంచడం అవసరము. యీ mining ను speed up చేస్తే famine relief జరగుతుందని మనవి చేస్తున్నాను రాష్ట్రంలో వనరులు పెరిగిన విషయం అందరూ కూడా ఒప్పుకొంటున్నారు దానిని అభివృద్ధి చేయవలసిన బాధ్యత మనపైవుంది నేను యీ విషయంలో కొన్ని సూచనలను చేయదలచుకున్నాను సరే prohibition తీయమని అందరూ చెప్పారు అధ్యక్షా! నేను సవినయంగా మనవి చేస్తున్నాను. రాష్ట్రం యొక్క ఆర్థిక దుస్థితిని గురించి చాలమంది వ్యక్తం చేస్తున్నారు యీ విషయం నేను ముఖ్యమంత్రి గారికి సవినయంగా మనవి చేస్తున్నాను. యీ prohibition ను scrap చేయమని ఏదైనా ఒక non-official resolution గాని వస్తే మన సభ్యులు కొంతమంది ప్రభుత్వమునకు వ్యతిరేకంగా ఓటు చేసే దుస్థితి కూడా ఏర్పడవచ్చును అంతే కాకుండా యిప్పుడు endowments ఉన్నాయి యీ endowments క్రింద ఎంతో ఖర్చు చేస్తున్నాము. వీటి నిర్వహణకు immovable properties ఉన్నాయి. యీ ధనం దుర్వినియోగం జరిగిన విషయం అందరికి తెలిసిందే ఒక ఎకరం పొలంపై రెండు మూడు బస్తాలు కౌలు రావడలేదు. దీనిపైననే

యా 400 కోట్లు రూపాయలు productive investment కి పెట్టి యుండారు ఆ అభివృద్ధి సాధించవలసి వచ్చేది ఈ విషయం ముఖ్యమంత్రిగారికి చెప్పాను గాని వారు ఆ ఆగ్రహంతో వెళ్లారు చేసినది ప్రజలు తిన్నారని వారు ప్రభుత్వంతో సరి సుస్తీ చేసుకుంటే అన్నారు డబ్బులు ఖర్చు చేస్తే అంతా పోతుంది [illegible] అది భూమి మీద [illegible] పండించే కొంతమంది argument చేస్తున్నారు అది సరికాదు ఏదో విధంగా వనరులను సమకూర్చుకోవలసిన బాధ్యత వుందని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను

Mr Deputy Speaker -- Now we have to decide The leaders have had a discussion They say we shall have a session in the afternoon, too సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు session వుంటుందని announce చేస్తున్నాను Members అంతా speeches అయ్యే వరకు వెళ్ళకుండా Quorum maintain చేయాలని మనవి చేస్తున్నాను

Smt J Eshwari Bai — Mr Speaker, Sir The budget presented by hon Chief Minister for the year 1968-69 has begun with a minus cash balance of Rs 2 56 crores and as expressed by the Chief Minister in his speech it is going to close with a minus cash balance of Rs 18 07 crores It clearly shows the financial bankruptcy of the Government This is also a clear indication of the fact that its financial administration in various departments of the State, is not at all sound It further shows that there are so many leakages in various departments of the State and Public undertakings run by it The government is not in a position to repay the debts which it is either getting from the Central Government or by floating loan in the open market Interest on debt is mounting by leaps and bounds This is due to the fact that it has drawn lot of over-draft from the Reserve Bank of India and is not able to repay it At this rate, the days are not far off when the financial wheels of the State will come to a complete halt and paralyse the Government It is high time that the Government resorts to severely cutting down its top heavy administration and prune its expenditure on public sector undertakings and its various unprofitable projects

The Budget speech mentions that due to the various Irrigation Projects in the State, Irrigation potential rose by eleven lakh acres and the power generating capacity by 300 Mega Watts during the past 2 years But what is our food tonnage in view of the new irrigation potential? The food production in 1956 57 was 57 99 lakh tonnes and the food production in 1966-67 was 62 42 lakhs tonnes In the current year it is expected to be a little higher than last year. It may be about 64 lakh tonnes but this also we are not sure in view of the failure of rains in September and October last Taking even 64 lakh tonnes for 1967-68, the rise in food production after the formation of the Andhra Pradesh State is only about 6 lakh tonnes This is a very bad symptom of the State Government's improper and bad utilization of its agricultural resources

Today right in the heart of Andhra Pradesh and in the Capital of "Annapurna" the so-called fine rice is being sold at Rs 107 per quintal, through Government controlled ration shops, let alone the

black-market price The price of rice in Andhra is a mockery of its being named as the rice granneiy of India Even the ration quantum of rice has been reduced In the same way the so-called rise in the power generation in the State has not in any way benefitted the consumer Unit cost of power supply to the millions of consumers is the highest in India The measuring rod of any production is the low cost of production and the low cost of its supply Mere juggling with figures is not going to fill the empty stomachs of the people and lighten the dark streets in the State

In view of re-organization of the district administration in the State and the establishment of district development boards, the zilla parishads which are the hot-beds of political intrigues and dual administration in the State should forthwith be abolished If the government wants all round improvement of the district administration, the zilla parishads which are mere financial white elephants and symbols of mal-administration should be immediately scrapped The common man in the village and district will see a new dawn of life after the abolition of zilla parishad and panchayats The Collector alone should be the symbol of district administration, if the panchayatiraj cannot be improved These institutions are the handmaids o the ruling part and its cliques

None of the big irrigation projects mentioned in the budget speech of the Chief Minister so far has benefitted the tiller of the soil or helped him to grow any extra food production as most of them are still in the process of completion or in the process of development, inspite of hundreds of crores of rupees invested on them The need of the hour is less investment and more production Into this category medium and small scale irrigation projects fall Our aim should be how much we can grow in the shortest possible time But inspite of so much experience, the government have not learnt any lesson in the matter of harnessing irrigation potential in the State

Now coming to the assignment of land to the landless poor, the Chief Minister had given huge figure of those who have been given land and granted pattas But in this connection, I want to ask the Chief Minister what is the number of harijans given lands and granted pattas district and taluk-wise Only after furnishing of this list this House will be able to know the land policy of government towards the harijans Only after knowing this list we will be able to know how much land is worthy of cultivation and how much of it unfit for cultivation, and is said to have been granted to the down-trodden poor landless Harijans With this furnishing of the list alone shall we be in a position to know how much land is paper land how much is the actual land This I am telling the House with my actual experience of the assignment of lands to Harijans Many a time, I know, land is assigned on paper but not actually The hon Revenue Minister has time and again stated in this House that all lands near nalas, beside rivers rivulets and tank-bed lands are being given to harijans for cultivation and where even if un-authorised cultivation has taken place on the part of this down-trodden communities, such land is being regularised and pattas given on those lands to harijans But also they are mere gullible statements Hundreds of harijans in Bhongir Taluk who have been cultivating government lands for

several years have been evicted by the Revenue Officials of that area, I can multiply instances from every district

Coming nearer home in the municipal limits of Secunderabad in Zamistanpur village, Seethaphalmandi 38 acres of land is a pure government land under survey No 45, out of which 13 acres is watery land The poor Harijans of that area wanted the government to allot to them the same for house sites So far nothing has been done either by the Revenue Minister or the Collector, inspite of a major portion of this government land being sold by certain persons under fictitious names of Nawabs or Jagirdars

इस के बारे में रेवेन्यू मंत्री वी बी राजू साहब का गवर्नमेंट पालिसी स्टेटमेंट है । इस के अलावा पेपर में भी दिया जाता है । लेकिन रिपब्लिकन पार्टी के मेम्बर्स जो हरिजन है जमीन मांगते हैं । झोपड़िया डालते हैं तो उनको निकाल दिया जाता है । वह हंगर स्ट्रैक करना चाहते है १२ तारीख से हंगर स्ट्रैक शुरू होनेवाला है ११ तारीख को टेंट डालते है तो उसको उखाड़ कर फेंक दिया जाता है । जब हम पूछते हैं कि ऐसा क्यों किया जा रहा है तो कहते है कि चीफ सेक्रेटरी श्री एन टी राजू साहब के हुक्म से ऐसा किया जा रहा है । उनको इसमें दखल देने की क्या जरूरत है । क्या पोलिस कमिशनर नहीं है । क्या वहां फसाद हो रहा था कोई लड़ाई हो रही थी । आखिर पोलिस को इसमें दखल देने की क्या जरूरत थी । म्युनिसपल कारपोरेशन जब परमीशन देता है परमीशन के लेहाज से टेंट डाला जाता है तो फिर इस तरह से जुल्म क्यों किया जाता है । उस वक्त जब मैं चीफ मिनिस्टर से कहती हूं कि इस तरह का अत्याचार पोलिस कर रही है क्योंकि चीफ मिनिस्टर पोलिस का भी पोर्ट फोलियो रखते हैं मेरे कहने पर वह कहते है कि " ఏం చెయ్యాలమ్మా " यह बड़े अफसोस की बात है ।

The proof of the pudding is in its eating Mere mentioning of G. Os for assignment of land to the harijans is not the actual proof of their being assigned Sir, so far they have fallen a prey to government's sweet words and statements but today they are not in a mood to listen to their pious words and statements They have to get their lands as tillers of the soil and as persons who have been so long deprived of their birth-right of possessing land by the machinations of landed gentry and landed classes Let the Government read the writing on the wall, the year 1968 shall be a year of land revolution in the country in general and this State in particular

The backward classes are also similarly neglected both in educational and farm fields, including services The minority community is not satisfied as could be seen by very many statements appearing in the Press and Platform

Coming to other points raised by the Chief Minister in his speech, let me mention that law and order situation in the State is far from satisfactory This is due to inefficiency on the part of the police administration on the one hand and their partisan attitude on the other Sprinkling of a few able officers, cannot solve the problem The entire machinery has to be reorganized There have been numerous complaints that officers of integrity and honesty are either not wanted or are posted to man home-guards.

The out-break of public disorder, resulting in vandalism, incendiarism and destruction of public properties, is really a disquieting phenomenon But let me ask as to who is responsible for goading the people or the student community to resort to such activities? If this question is answered by the Chief Minister who also happens to be the Home Minister, things will automatically clear themselves Is not Government responsible for taking such decisions which go against the interests of the student community in so far as fee enhancement or enforcement of Hindi on non-Hindi speaking is concerned? And again is not the Government responsible for enforcing additional land-levy despite general uproar against the same? The present Government is neither responsible nor responsive in this State

इस के बारे में मैं कुछ बातें कहना चाहती हूं। बच्चों की फीस जून के महीने में बढ़ाई जाती है जब कि हमारा सेशन रहता है। सेशन में भी अपोजीशन लीडर्स से नहीं कहा जाता। हाउस में इस मसले को नहीं उठाया जाता। जब उनके मन में आये फीस बढ़ा देते हैं। लेकिन इसका नतीजा क्या हुआ। बच्चों ही ने उनको नसीहत सिखाई। बड़े शर्म की बात है। जब बच्चे तोड़ फोड़ करते हैं तो चीफ मिनिस्टर साहब मान लेते हैं और फीस कम की जाती है।

The Government wants to do things which are against the wishes of the people Because of its brute majority it spurns every request of the people at large and does not condesend to consult the opposition before taking major decisions Democracy does not mean the tyranny of majority It is high time, government of the day realised this stark naked truth and behave as a responsible government

However, let me not forget to mention my gratitude to the hon Chief Minister for his having risen to the occasion to provide a sum of Rs 3 crores for Pochampad Project, a project of great importance to the people of Telangana region This project was neglected so far, not for want of funds but for want of sympathy and adjustment on the part of those who are at the helm of affairs

In passing, let me mention that had the Regional Committee been really courageous it could have created numerous deadlocks in the past, but that could not be It was not allowed to function properly and with out fear or favour Time has come for this body to give right directives to the Government for safeguarding the larger interests of the people of Telangana region in the years ahead.

The Chief Minister, has omitted to mention several important issues in his speech and skipped them By this I mean there was no mention of the fifth steel plant, creation of Nagarjuna University progress made to implement the States official language, prohibition policy and the surplus funds of Telangana

I do hope the hon Chief Minister will touch on the points raised by me, in his reply

Thank you, Sir.

Sri K Ramachandra Reddy (Nallamada) :—Mr Speaker, Sir, Before I commence my discourse about the Budget, I request you to show some indulgence to me with regard to time. అధ్యక్షా, నా

నాయకులు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను, proposals ను నిశితంగా పరిశీలిస్తే ఈ బడ్జెట్ నేలవిడచిన సాము గరిడీలవలె, స్వాతంత్ర్యానంతరంగా రాష్ట్రంలో నిండి నిబిడీకృతమై ఉన్నటువంటి ఆర్థిక సంక్షోభాన్ని, ఆర్థిక మాంద్యాన్ని, ఏవిధంగా లక్ష్యాలు తేకుండా, పరిగణనలోనికి తీసుకోకుండా వాస్తవ పరిస్థితులకు అతీతంగా తయారుచేసిన బడ్జెట్ కాబట్టి ఈ బడ్జెట్ ప్రజలకు చాలా నిరాశజనకంగా, నిస్పృహంగా ఉన్నదని మనవిచేయుడానికి చింతిస్తున్నాను. ఈ బడ్జెట్ ప్రతిపాదనలను గురించి ప్రతి కాంగ్రెసు సభ్యుడు ఒక విధమైన ఆందోళనలో, ఒక dilemma లో పడపోతున్నారు. బడ్జెట్‌ను పొగుడదామా అంటే conscience కు వ్యతిరేకముగా ఉన్నది, తేనిది చెప్పవలసి వస్తుంది. కాబట్టి పొగడడానికి సంకోచించవలసి వస్తుంది. లేదు, బడ్జెట్‌ను తెగడుదాము, నిశితంగా విమర్శిస్తాము, ఉన్నవిషయాన్ని బయటికి చెప్తాము అంటె క్రమశిక్షణ అనే ఖడ్గమును ఝళిపిస్తారు. కాబట్టి తెగడడానికి కూడా వీలులేదు. ఇటువంటి పరిస్థితులలో, ఒకవిధమైన అయోమయమైన స్థితిలో ప్రతి కాంగ్రెసు సభ్యుడు పడిపోతున్నాడు. అయినా కూడా కాంగ్రెసు సభ్యులు బడ్జెటు గురించి చేసే నిశితమైన విమర్శలు సహృదయముతో స్వీకరించాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఈ లోటు బడ్జెట్ విధానము మనకు పరిపాటి అయిపోయింది. ఏ సంవత్సరం చూచినా లోటు బడ్జెట్, లోటు బడ్జెట్‌తో అధిక పన్నులు. ఈ విధంగా పరిణమించడం, ఈ సందర్భంలో మిగులు బడ్జెట్ అనేది ఎప్పుడైనా మన రాష్ట్రానికి వస్తుందా, ఎప్పుడైనా దానిని చూస్తామా అని ఆలోచిస్తే అది గగనకుసుమమువలె మనకు అందరానిదిగా ఉన్నది. లోటు బడ్జెట్ అంటె, దాని వెంటనే అధికపన్నులు వస్తున్నాయి. ఈ బడ్జెట్ పైన ప్రజలకు ఎటువంటి విశ్వాసము ఉన్నదంటె, ఒక చిన్న ఉదాహరణము చెప్పుతాను, లోక్‌సభలో గాని, అసెంబ్లీలో గాని, Budget proposals పెట్టబోయే ముందు వ్యాపారస్థులు అధిక లాభాలు ఆర్జించేకోసం, బడ్జెట్‌లో తప్పకుండా ఎక్కువ పన్నులు వేస్తారు కాబట్టి మన సరకును ఎక్కువ ధరకు అమ్మవచ్చును అనే ఉద్దేశంతో వ్యాపారస్థులు అందరు market లో ఉన్న సరకును దాచిపెడతారు. ఎందుకంటె బడ్జెట్‌లో తప్పకుండా పన్నులు ఎక్కిస్తారు అని వారికి తెలుసు. ఇటువంటి పరిస్థితికి మనము దిగజారినాము అంటె ఇటువంటి అభిప్రాయాన్ని మనకు ప్రజలకు, వ్యాపారస్థులకు కలిగించినామంటె ఇది చాలా శోచనీయమైన విషయము. ఎవరిపైన పన్నులు వేస్తున్నారు. ఎవరిపైన పన్ను భారము పడుతుంది అనే విషయాన్ని గురించి ప్రభుత్వము ఏ మాత్రం పరిశీలించడం లేదు. ఈ పన్ను భారము పెన్నుపిరిగిన రైతాంగంపైన ఇంక అధికంగా పడేటట్లు ఈ లోటు బడ్జెటు విధానాన్ని రూపొందించిన ప్రభుత్వాన్ని ప్రశంసించాలో మరి ఏమి చేయాలో అర్థం కావడం లేదు. ఇప్పటికే రైతాంగం ఈ పన్నుల భారంతో నడుమువంగి, మోయలేని పరిస్థితిలో ఉన్నప్పుడు ఇంకా 15 కోట్లు 16 కోట్లు లోటు బడ్జెట్ పెట్టి మరి ఇంకొంత tax రూపంగా వారి పైన మరింత పన్నుల భారము వేస్తామంటె ఇది ఏంతమాత్రం నైతికంగా గాని న్యాయంగా గాని ఏ మాత్రం కన్పడడం లేదు అని ఇది సరియైనది కాదని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఈ పన్నులు భారాన్ని గత ఎన్నికల తరువాత

ఎన్ని పన్నులు వేశాము, రైతాంగంనుంచి ఎంతడబ్బులు వసూలుచేశాము, ఇన్ని పన్నులు వేసి, ఇంతసొమ్ము వసూలు చేసిన దానివల్ల ప్రజలకు రైతులకు మనము ఏ విధమైన ఉపయోగకరమైన పనులను చేశాము, వాళ్ళకు కావలసిన electricity ఇచ్చామా, కావలసిన సదుపాయాలు కలుగజేశామా అని ఆలోచించుకొంటె, మనము రైతులపైన వేసె పన్నులలో ఉన్న అన్యాయం సుబోధంగా అవగతం అవుతుంది, రైతులకు ఏవిధంగాను మేలుచేయకపోగా పైగా మనము ఒక కృత్రిమమైన, artificial విధానమువలన వారికి ఇంకా నష్టము కలిగిస్తున్నాము ఉదాహరణకు వేరుశనగ తీసుకోండి. వేరుశనగ దాదాపు 6 నెలల క్రిందట, పంటపెట్టే కాలములో, ఒకబస్తా రూ. 75 ల రూ 80 ల విలువచేసేటటువంటివి. ఈరోజు రైతు పండించిన పంట అమ్మడానికి సిద్ధంగా ఉండే ఈ తరుణములో రూ 25, 30 లకు దిగజారింది కారణము, మన ప్రభుత్వము ఇతరదేశాలకు బహుశా అప్పుగా సోయాబీను ఆయిల్‌ను మనదేశానికి import చేసుకుంటున్నాము అందువల్ల మన Oil వాడుకము, తగ్గిపోయింది. ఆకారణముచేత రైతుకు గిట్టుబాటు అయ్యే ధర లేకుండా రూ. 70 లనుంచి బస్తా 30 కు తగ్గిపోయింది ఇదేనా రైతుకు చేస్తుండే మేలు. ఈవిధంగా రైతు ఎప్పుడూ నల్లేరుపై బండిపోయినట్లు రైతు కష్టసుఖాలు ఏమాత్రము గమనించకుండా, అదేపనిగా రైతుమీద భారమువేసే మనము నిజంగా రైతుల ఓపికను సహనాన్ని ఒక పరీక్షకు పెడుతున్నామేమో, దీనికి ఒక అంతము ఏర్పడుతుందేమో అనే విషయాన్ని ప్రభుత్వము విచారించవలసియున్నది. ఎందుకంటే, రైతులు మనరాష్ట్రములో కోట్లలో ఉన్నారు, కాని వేల సంఖ్యలో ఉన్న ఉద్యోగులుగాని, విద్యార్థులుగాని, ఉద్యోగులుగాని, ఏదోఒక సమ్మె చేసినప్పుడు, ప్రభుత్వము వారికి లొంగి వారికి కావలసినది ఏదోకలగజేసే ఈతరుణములో కోటానుకోట్ల రైతులు ప్రభుత్వముపై తిరుగుబాటు చేసినప్పుడు ప్రభుత్వముగతి ఏమిఅవుతుంది అందువల్ల ప్రభుత్వానికి నేను మనవిచేసేది ఏమిటంటే, రైతుశక్తిని తక్కువగా అంచనా వేయకుండా రైతుకు సంఘములు లేకపోవచ్చు, రైతులు తిరుగబడినప్పుడు, ఏప్రభుత్వముకూడా నిలువలేదు అడుగుటయే ఎరుగని మహాత్ముడు దేశానికంతటికి అన్నదాత, దేశానికి జీవగఱ్ఱ అనేటటువంటి రైతుమీద పన్నుభారము పెంచడములో ఉన్న అన్యాయాన్ని మీరు కుణ్ణంగా ఆలోచించాలని నేను మనవిచేస్తున్నాను తరువాత బడ్జెటు విషయములో ఈ క్షామనివారణ, permanent famine relief విషయములో ఎంతోమందివ్యక్తులు ప్రభుత్వానికి తీసుకోవలసిన చర్యలుగురించి చెప్పడు జరిగింది మరికళ్ళుఉన్నా చూడడానికి నిరాకరించేవాళ్ళు, చెవులువున్నా వినడానికి నిరాకరించేవాళ్లు, ఉన్నప్పుడు ఈ శాసనసభ్యులయొక్క ధోరణి బధిరశంఖారవంవలే అరణ్య రోదనముగా మారి చెవిటివానిదగ్గర శంఖుఊదినట్లు నిష్ప్రయోజనము అయిపోతున్నది ప్రతిసంవత్సరము రాయలసీనులో ఏదో ఒక ప్రాంతము తీవ్రమైన క్షామానికి గురిఅయి. ప్రభుత్వానికి నివేదికలు అందజేస్తున్నప్పటికీ శాశ్వతక్షామ నివారణకు ఏవిధమైన చర్యకూడా ప్రభుత్వము

తీసుకోకుండా, ఏవిధమైన effort కూడా చేయకుండా పోయిందంటే ప్రజలకు, ఈ ప్రభుత్వ పరిపాలన ఎంతదూరంగా పోతుందో ఆలోచించవలసిన సమయము తప్పకుండా ఆసన్నమైందని నేను మనవిచేస్తున్నాను. గతవారం ఇది అసెంబ్లీలోనే చాలామంది సభ్యులు regional imbalances గురించి చాలా సార్లు ప్రభుత్వానికి హెచ్చరించడము జరిగింది. ఈ regional imbalances విషయములో రాష్ట్రములో ఉన్న ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ ఈ మూడు కూడా ఆంధ్రులే అనే ఏకభావాన్ని కలుగజేయడానికి ప్రభుత్వము పూనుకోక పోయినప్పుడు, ఇటువంటి అనుమానత్వానికి దారితీసే చర్యలను చూచినప్పుడు, ప్రభుత్వము దీనిని ఒక విధంగా indirect గా ప్రోత్సహిస్తున్నదా అని అనుకోవలసియుంటుంది. నేను ఉదాహరణగా చెప్పుచున్నాను. సేద్యపు బావులతో ఇరిగేటుచేసే ఏరియా కోస్తాజిల్లాలో 95 వేల ఎకరాలు, రాయలసీమలో 402 వేల ఎకరాలు తెలంగాణాలో 310 వేల ఎకరాలు ఉన్నవి. ఈ లిఫ్ట్ ఇరిగేషనుకు ఎలక్ట్రిసిటీ అత్యావసరము. ఈ లిఫ్ట్ ఇరిగేషను అత్యధికంగా ఉన్నటువంటి రాయలసీమ తెలంగాణా ప్రాంతాలకు ఏమాత్రము ఎలక్ట్రిసిటీ సప్లయి చేయకుండా చాలా తక్కువ సప్లయి చేస్తున్నారు. లిఫ్టు ఇరిగేషను తక్కువఉన్న సర్కారు జిల్లాలలో ఎక్కువ విద్యుచ్ఛక్తి సప్లయి చేస్తున్న విజ్ఞత నేను శంకిస్తున్నాను. ప్రభుత్వము యీ రీజియలు ఇంబాలెన్సును తొలగించటము లేదనే విమర్శకు గురికావలసి వస్తున్నది. పర్ కేపిటా కన్‌సంప్షను ఆఫ్ ఎలక్ట్రిసిటీ కోస్తాజిల్లాలో 165, రాయలసీమలో 45 తెలంగాణాలో 06, ఉన్నప్పుడు—ప్రభుత్వము పాక్షిక దృష్టితో వ్యవహరిస్తున్నది అని ఎవరైనా విమర్శిస్తే ఆవిమర్శలో సత్యంఉన్నది. ఈ విమర్శలకు అతీతంగా ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరించవలసి ఉన్నది. ప్రభుత్వము ఈ విషయము మనస్సులో పెట్టుకొని తదనుగుణంగా యీబడ్జెటును తీర్చిదిద్దాలని ప్రార్థిస్తున్నాను.

श्रीमती रमाकुमारी देवी (मडुगुला) —आदरनीय अध्यक्ष महोदय। श्री मुख्य मन्त्रीजी ने जो बजेट पेश किया है उसका समर्थन करते हुओ अपने जिले की कुछ कठनाइयों पर इस आशा के साथ प्रकाश डालती हूँ कि उन पर विचार किया जायेगा।

यह अनुभव तो पिछले वर्ष ही होचुका था कि आर्थिक कठनाइयाँ हमारे स्टेट के साथ ही नही पूरे देश के साथ है। इसका अनुभव इस बार बजेट देखने के बाद भी किया जासकता है। आकडे तो सब ही लोगों ने कहे मैं उनको दोहराकर समय नष्ट करना नही चाहती। मेरा यही कहना है कि विशाखपटनम् जिला दूसरे जिलों से बहुत ही पिछडा हुआ है। पिछडे हुओ होने का सवाल जो होता है वह आर्थिक है। बहुत सी चीजें ऐसी होती है जिन को अगले वर्ष पर छोड दिया जाता है। लेकिन बहुत सी आवश्यकताओं ऐसी होती है जिन को कल पर नही छोडा जासकता। जैसे मनुष्य के खाने पीने और स्वास्थ्य से सम्बन्धी आवश्यकताओं है। इन के सबन्ध मे विशाखपटनम् से समग्र के साथ डवलपमेंट नही हुआ है। जब कि बहुत से जिले जो वेट लैंड कहलाते है जैसे ईस्ट गोदावरी वेस्ट गोदावरी कृष्णा गुंटूर है उनमे पानी के लिये

और ट्यूब वेल्स के लिये जियालाजिकल सर्वे होरहा है लेकिन विशाखपटनम् में बरसमत के पानी को भी रोक कर नहीं रख सकते क्योंकि वहा तालाब नहीं है बान्ध नहीं है। यही कारण है कि विशाखपटनम् मे पिछले तीन वर्ष से बार बार सूखा गिरता जा रहा है। वहा न तो किसान सुखी है और गृहस्थ सुखी है। वहा अन्न की समस्या को दूसरे जिलो से अन्न भेजकर हल किया जाता है। यह ऐसी समस्याऐ हैं जिन को जितना जल्द होसके हल करना चाहिये।

इसी तरह से दूसरी आवश्यकताऐ है। विशाखपटनम् के लिये मास्टर प्लेन बनाया गया। उसका छोड दिया गया। ऐसा क्यो होता है। वहा पर भी मनुष्य रहते है वही मनुष्य जो दूसरे जिलो मे है। मै प्रार्थना करती हू कि आप इन बातो पर विचार करे। कम से कम विशाखपटनम जिले को जियालाजिकल सरवे वालो के हाथ मे दे दिया जाये ताकि वह ट्यूब वेल्स के लिये पता चलाये और जो पानी जमीन मे चला जाता है उसको ऊपर लाया जासके। क्योंकि ऐसा कोई साधन नहीं है। वहा कुवे खोदे जाते है लेकिन पानी नही मिलता। इसके अलावा कई ऐसे कुवे है जो सूख जाते हैं। वहा भी उन से मदद मिल सकती है।

ऐसे ही विशाखपटनम् मे गिनी की सडके है। हस्पताल तो उगलियो पर गिने जासकते हैं। वहा भी मनुष्य रहते है उनको भी अवसरों की आवश्यकता होती है। लेकिन इस के लिये वहा कोई हस्पताल नहीं। धान पकने पर आता है और सूख जाता है क्योंकि उन के पास बांध नहीं जहा पानी को रोक कर उसका उपयोग किया जासके पानी देने के लिये पानी नही। इसके लिये आप छोटी छोटी स्कीमे पास करदे जो बरसों से पडी हुई हैं। इनको हर साल अगले साल पर छोड दिया जाता है। इस से न केवल वहा का किसान सुखी हो सकेगा बल्कि वहा प्रतिवर्ष जो अनाज दूसरे जिलो से मगाने की आवश्यकता होती है वह भी न रहेगी और यह समस्या हल होगी।

इसी तरह वहा बिजली का सवाल है। हमारे जिले से बिजली चली जाती है। दूसरे जिलो मे छोटे छोटे ग्रामों मे रोशनी है लेकिन विशाखपटनम् मे नहीं। प्रतिवर्ष यही होता है कि स्कीम बनती है execution के लिये जाती है लेकिन funds नही दिये जाते। मनुष्य की जितनी आवश्यकताऐ हैं वह दिये जानी चाहिये। एक मनुष्य एक किसान क्या चाहता है। खाना पीना कपडा उसके बच्चो के लिये शिक्षा स्वास्थ्य के लिये अवसरों। मेरी आप से यही प्रार्थना है कि वहा स्कूल्स के लिये सडके बनाने के लिये कुछ कीजिये। वहा पाच छ हजार आबादी के कई ग्राम है लेकिन वहा बिजली नही। इस के लिये आप विचार कीजिये। कुछ जगह पर बस्ती दस हजार से ऊपर है वहा प्रोटेक्टेड वाटर की स्कीम बनी है। टेकनीकल सेंगशन भी होगया है। फिर भी उनको छोड दिया गया है। वहा foundation stone डालनेके लिये मंत्रियो के प्रोग्राम भी बने लेकिन कुछ भी नहीं किया गया।

It is my earnest request that atleast now Visakhapatnam district should be included for conducting geological survey which will be of a great help to the cultivators for having tube wells as well as for deepening open wells

Thank you, Sir

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —అధ్యక్షా, 20 సంవత్సరాల స్వాతంత్ర్యం అనంతరం ఇవాళ తెచ్చిన బడ్జెట్ చూస్తే మనం స్వాతంత్ర్యం సాధించామా అన్నది ప్రస్ఫుటంగా అగుపిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మాకేమీ డబ్బు ఇవ్వలేదు అంటున్నది కేంద్రప్రభుత్వం-పరాయి దేశాలు మాకు డబ్బు ఇవ్వలేదు అంటున్నది పరాయి దేశాలు-మా చేతిలో సామ్రాజ్యాలు పోయాయి, అని చెబుతున్నవి మళ్లీ మనకు డబ్బురావాలంటే వారికి పాత సామ్రాజ్యాలువస్తే వారు డబ్బు ఇస్తే-మనం తీసుకోగలము—అనే దురవస్థవచ్చినట్లు అగుపడుతున్నది. తెలుగు రాష్ట్రం కావాలని పోట్లాడి తెచ్చుకొన్నాము. ఆంధ్రప్రదేశ్ వచ్చిందికాని ఆ ధుల్లకు మాత్రం భవిష్యత్‌లో ఎక్కడా ఆశ లేకుండాపోయింది భాషావిషయంగా చూస్తే కొత్త భాషకావాలని కోరాము. కాని మరొక కొత్త విచ్చిన్నపు పనికిరాని హిందీతో కూడుకొన్న తెలుగు—మళ్లీ మనం ఎన్నడూ అడగకుండా ఉండే ఒక భాషను మన నెత్తిన రుద్దబోతున్నది. దేశం మొత్తంమీద ఉన్న భాషా సమస్యలో-ఎంతసేపటికీ దక్షిణాది అంటే తమిళము అనే దానితో ఆంధ్రులు ఎందుకూ కొరకాకుండా పోతున్నారు. వివాదం వచ్చినపుడు తమిళానికి దూరంగా ఉందామని ఆలోచిస్తున్నారు. కాని, ఆంధ్ర అభ్యుదయమునకు ప్రయత్నంచేయటానికి వెనుకు తగ్గుతున్నారు ఆంధ్రను అధికారభాషగా అమలు జరుపుతామన్నప్పుడు-తెలుగు లో విచ్చినమైన హిందీ పదాలు కలపకుండా పరిపూర్ణమైన తెలుగుభాషతో పరిపాలన నడపాలి అదేదో నామకః పోచేయడం కాక-సంవత్సరంలోగా అన్ని డిపార్ట్‌మెంట్స్‌లో పూర్తిగా తెలుగుభాషలో పరిపాలన అమలు జరపాలని కోరుతున్నాను. దేశంలో మొట్టమొదట అధికారవికేంద్రీకరణ ప్రారంభమైనది అయితే మన ఆంధ్రప్రదేశ్‌లో వచ్చినటువంటి వికేంద్రీకరణ వికృతీకరణ అయిపోయింది పంచాయితీరాజ్‌లో డబ్బు అంతా ధనవంతులకు ఎందుకూ కొరగానివారికి ఇవ్వటం జరిగింది అది సమాజాన్ని అవినీతిపరులనుచేసింది, లంచగొండులనుచేసింది, దోపిడీదారులనుచేసింది. దానిలోచేరిన ఉద్యోగస్థులందరు ఈ నరకం నుండి ఎపుడు బయటపడతామా అని అనుకొనే పరిస్థితి వచ్చింది. దానిని మళ్లీ బాగుచేస్తామని ఎం టి రాజుగారి కమిటీ రిపోర్టుఇచ్చారు. అందులో డెవలప్‌మెంట్ బోర్డులని చెప్పారు వారికి డబ్బులేదు మనుష్యులులేరు. కాని డెవలప్‌మెంట్ అంటున్నారు "మీరు ఎక్కడ నుండి అయినా అప్పు తెచ్చుకోండి, ఆఅప్పుకు మేము ప్రోగ్రామ్‌వేస్తాము. మా ఖర్చులుకూడ మీరు ఇవ్వండి నడపండి''-అంటున్నారు దానికిగాను లాండ్ మార్టిగేజ్ బ్యాంకులను డబ్బు అడగండి అంటున్నారు వారిని అడిగితే రీఫైనాన్సెస్ కార్పొరేషన్ మాకు ఇస్తే సరిపోతుంది అంటున్నారు రీఫైనాన్స్ కార్పొరేషన్‌వారు అమెరికావారు 40 లోన్‌క్రింద ఉన్న డబ్బు మాకు చాలదని అంటున్నారు ఉద్యోగస్థులను తగ్గించమన్నారు సెక్రటేరియట్‌లో ఉన్నటువంటి సెక్రటరీలను తీసివేసి మేము డిసెంట్రలైజేషన్‌కు జిల్లాలకు పంపించామంటున్నారు. ఇదివరకు జిల్లాకు కలెక్టర్ అని, జాయింట్‌కలెక్టర్ అని ఇద్దరిని పెట్టారు ఆ ఇద్దరు పోట్లాడుకుంటే, చివరకు అలా జాయింట్‌కలెక్టర్స్‌ను తీసివేసి, ఒక్క విశాఖపట్నం, హైదరాబాదు జిల్లాలకు

మాత్రము జాయింట్ కలెక్టర్‌ను ఉంచారు స్టాట్యూటరీగా జాయింట్ కలెక్టర్ అనే పేరు ఇస్తే చిక్కు వస్తుందని రెవిన్యూ ఆఫీసర్ అని పేరు పెట్టారు వసూళ్లు అంతా రెవిన్యూ ఆఫీసర్‌దీ, పెత్తనం అంతా జిల్లా కలెక్టరుది ఈనాడు నేను అడిగేది ఒకటే దీనివల్ల భారము తగ్గిందా ఎక్కిందా? ఆంధ్ర రాష్ట్రానికి మంచి చేయదలచుకొన్నట్లయితే మహారాష్ట్రగాని, మైసూరుగాని, ఆ తరువాత బెంగాల్‌గాని, ఒరిస్సాగాని చేస్తున్నటువంటి పని ఆలోచించండి వాళ్లు ఒకటే మాట చెప్పారు వాళ్ల రాష్ట్రంలో ఉన్నటువంటి Government of India Institute లో కూడా ఆ రాష్ట్ర పెద్దలే ఉండాలిగాని తక్కినవాళ్లను మేము ఉంచుకోము అని వెళ్ళగొట్టారు. Advertvisement వచ్చినప్పుడుకూడా Orissa లో clear గా చెప్పారు ఒరిస్సాలో వాళ్లే ఉంటారని అట్లాంటిది నేను అడుగుతున్నాను. మీరు ఎప్పుడైతే ఈ I A S Officer's ను అంతాకూడా మళ్ళీ జిల్లాలకు పంపించే పద్ధతిలో మన Budget లో డబ్బు తగ్గించే దానికోసం అని చెప్పి ఇక్కడ ఉన్నటువంటి Central Government Institutes ఏవైతే ఉన్నాయో, వాటిలోకి వీళ్లను ఎందుకు పంపించలేదు. అవి అడగడానికి దమ్ములు లేవు. ఎందుకోసం ప్రభుత్వానికి దమ్ములు లేవా అని అడుగుతున్నాను ఇక రాష్ట్రం మొత్తంపైన employment వచ్చేటప్పటికి. అది ఏ స్థితిలో ఉన్నదంటె, Budget లో economic review లో ఇచ్చారు క్రిందటి సంవత్సరం అంతా కూడా, ఎప్పుడూ సంవత్సరం మొత్తం ఎరిపోయే లెక్కలు ఇస్తే ప్రతి నెలది ఇస్తూ ఉంటె, ఈ తడవ ఒకసారే ఒక సంవత్సరానికి సరిపోయేది మాత్రం ఇచ్చారు. దాని వలన 9 5 per cent తగ్గినట్లుగా ఉన్నదని అంటున్నారు. నేను అడుగుతున్నాను ఇక్కడ ఈ ఉద్యోగస్తులందరిని తీసి పారేసిన లెక్క దీంట్లోకి వచ్చిందా, రాలేదు. అందువల్ల మన employment ఎంత అన్యాయంగా ఉన్నదంటె, చాలా తీవ్రస్థితికి వచ్చే చరమస్థితిలో ఉన్నాము మనము వేసినటువంటి planning ఏమైంది? ఎందుకు planning వేశాము? వేసిన మాట నిజమే. స్వతంత్రపార్టీ planning వద్దు అని చెప్పితే, అయ్యా మీరు ఎందుకు అడ్డము వస్తారు అని అన్నాము బహుశా వాళ్లు చెప్పింది correct అయింది వాళ్లు ఒకందుకు చెప్పారు. correct మాత్రం ఇంకొకటి అయింది అదేమిటంటె స్వతంత్రపార్టీ ఏ కోరికతో అయితే కోరిందో ఆ కోరిక ఈ plan లో వచ్చింది. అది బలవంతులను బలపరచి, evaders ను బలపరచి, tax ఎగొట్టేవాళ్ళను బలపరచి, గ్రామస్తులలో ఉన్నటువంటి కొద్ది ధనవంతులను ప్రోగుచేసి వాళ్ళ చేతులలో సర్వాధికారము అట్టిపెట్టేందుకు ఈ planning గాని ప్రజానీకం కోసం ఉపయోగపడేటటువంటి planning కాదు ఇది అని తేలిపోయింది. ఇన్ని సంవత్సరాల నుంచి ఈ planning జరుగుతూ ఉంటె ఎవరికి సుఖము వచ్చినట్లు recession వచ్చిందని ఒకసారి, devaluation వచ్చిందని ఒకసారి, inflation వచ్చిందని ఒకసారి, ఈ మూడు మనలేమైనా అవస్థపెడుతున్నాయి. ప్రభుత్వము ఏమైనా బయటపడుతుందా? పైనుంచి మాకు డబ్బు రాలేదు కాబట్టి taxes పెంచినామని అంటారు. ఎవరికోసం మీరు tax చేస్తున్నారు. ఎంత tax

వస్తున్నారు అని ఆలోచిస్తే, ఈ సంవత్సరం మనకు వేసేటటువంటి Central Excise, provincial excise అన్నీ లెక్క వేసుకొన్నట్లయితే 97 కోట్లు వేస్తున్నారు. ఇంత ఎందుకు tax వేస్తున్నారు? మీకు చెప్పతున్నాను. మొన్న Table మీద ఒక కాగితము పెట్టారు. దాంట్లో మనము వసూలు చేయవలసినటువంటిది చెప్పారు. ఏమనగా, Arrears of land revenue 5 కోట్లు, 18 లక్షలు, ఆ తరువాత తక్కావి loans 4 కోట్లు, 69 లక్షలు, over dues, ఆ తరువాత subsidy wells 75 లక్షలు, sales tax 3 కోట్లు, 33 లక్షలు, central taxes క్రింద 70 లక్షలు, Motor tax క్రింద 15 లక్షలు, మొత్తము కలిపి 15 కోట్లు arrears పెట్టుకొని, మళ్ళీ పన్ను వేయడానికి ఆలోచిస్తున్నాము అని చెప్పారు. పన్ను ఎవరిమీద వేస్తారయ్యా అంటె రైతులమీద, జనముమీద వేస్తామన్నారు. ముఖ్యమంత్రిగారు conclusion లో చెప్పింది ఏమిటంటె "As the hon Members are aware are aware, the avenues for State taxation which are themselves limited have already been well explored and unless Central assistance is forthcoming in a large measure or a fuller devolution of Central avenues is effected, the prospects for undertaking larger plans in the coming years will be dim" ఒక మాట ఒప్పుకొన్నారు. మనము వేసేటటువంటి పన్నులు అయిపోయి, కేంద్ర ప్రభుత్వము మనకు ఇస్తేనే గాని వీలులేదు అనేటటువంటి స్థితికి వచ్చారు. ఆంధ్ర రాష్ట్రము వచ్చినప్పటి నుంచి మన స్థితి ఎట్లా ఉన్నదంటె, అప్పులు ఒక్కటే లెక్క వేస్తే 1962 సంవత్సరం నుండి 1968 వరకు మనము ఎంత అప్పు ఇచ్చుకొన్నాము అంటె దాదాపు 150 కోట్ల రూపాయలు అప్పులు తీర్చాము. కనుక economy ఏమవుతుంది? 150 కోట్లు అప్పులు తీర్చడానికే అయితే, ఇక మనపని అంతా అప్పులు తెచ్చుకోవడము, అప్పులు తీర్చడము. అప్పులు ఎవరికి ఇస్తున్నారు? ఇచ్చినవారి దగ్గర వసూలు చేయము. కనుక ఈ economy ఎక్కడికి పోతుంది, tax ఎవరి మీద పడుతుంది? అడుగు వాటి మీద పడుతుంది. ఇక రాజకీయంగా ఆలోచిద్దామా, దేశములో ఉన్నటువంటి parliamentary సాంప్రదాయాన్ని భగ్నంచేసిన వాళ్లు congress వాళ్ళు 1952 New Constitution ఏర్పడిన మొట్టమొదటి రోజున రాజగోపాలాచారిగారు దాని ప్రారంభోత్సవం చేశారు. మద్రాసు రాష్ట్రములో Tamil Toilers party వచ్చి, U D F ఏర్పడితే, దానిలో నుంచి మంత్రుల పదవులు ఇచ్చి లాగుకొన్నారు. అది ఈ వేళ congress వాళ్ళు పూర్తిగా అమలు జరుపుతున్నారు. శాసన సభ్యులుగా ఎన్నుకోబడిన వారు అటూ ఇటూ పోతున్నారు ఇది తప్పు అని అటు Congress అంటున్నది. తమరేమైనా ప్రతి రాష్ట్రములో కూడా అది చేస్తున్నారు. Parliament సాంప్రదాయములో అవినీతిని నేర్పినటువంటు అప్రతిష్టగాని, అగౌరవంగాని ఎవరైనా పొంది ఉంటె, దానికి నాయకత్వము మాత్రం కాంగ్రెసు తీసుకోక తప్పదు అని చెప్పుతున్నాను. ఈ కాంగ్రెసు పెత్తనానికి ఏమి హక్కు ఉన్నదని అడుగుతున్నాను, పార్లమెంటరీ సాంప్రదాయాన్ని అమలు జరపడానికి తమరు ఎప్పుడైతే అవినీతిని నేర్పినారో, దానితో అన్ని చోట్ల అవినీతులు ప్రారంభమైనాయి. కాని రాజకీయంగా చూస్తే, మనము గ్రామసీమలలో civil life కావాలని ప్రతి నిమిషము కోరుతున్నాము. కాని political life యొక్క

atmosphere తీసుకొని వచ్చారు, ఈ వేళ ఆంధ్ర ప్రదేశ్‌లో ఎట్లా ఉన్నదంటె, civil life లేదు, political life లేదు ఉన్నదల్లా criminal life మాత్రమే అంతకన్నా ఏమీలేదు ఎక్కడవాళ్లు అక్కడ కొట్టుకోవడం ఆ తరువాత పోలీసు ఎక్కడ ఉన్నది పోలీసు వారు గుంటూరులోను, ఈ ఊరిలోను రెండు కరపత్రాలు పంచారు ఏమని, మీరు ఇళ్ల నుంచి బయటికి వెళ్ళిపోతున్నారట, మీరు బయటికి వెళ్లేటప్పుడు చెప్పండి అప్పుడు మేము దొంగలు పడకుండా చూస్తాము అని, అంటె వాళ్లు వెళ్ళిన తరువాత మాకు అప్పజెపుతే, మేము చూస్తాము దొంగలు పడకుండా అని, ఉన్నటువంటి పోలీసు రాజ్యాం త్రాగుడు. ఎవరూ పట్టుకొనేటటువంటి వారు లేరు ఇది ఉన్నదని చెపుతే వినేవాడు లేడు. బీదవాడేమైనా నలిగి నాశనమై పోతున్నాడు, ఇక education ఉన్నది విద్యార్థులు ఎంత ఆవేశమెక్కి మాట్లాడుతున్నారో మనం అర్థం చేసుకోవడం లేదు. ఈ నాడు మనము చేసినటువంటిది unemployment ప్లానేనా ? భవిష్యత్తు విద్యార్థులంతా అడుగుతున్నారంటె, అడగక ఏమి చేస్తారు మనము బానిసత్వంలో పుట్టాము. స్వాతంత్రము అనుభవించాము వాళ్లు స్వతంత్రంలో పుట్టారు, బానిసత్వం అనుభవించబోతున్నారు రేపు మేము అధికారములో ఉన్నాము తరువాత మా గతి ఏమి అని ఆలోచించినప్పుడు. మనము ఎదురు తిరగక తప్పదు ఎదురు తిరుగుతున్నారు. అందుకు కోపపడతే ఏమి ప్రయోజనము. తరువాత ఈ taxes వసూలు చేసేటప్పుడు ఈ పంచాయితీలలో జరుగుతున్న ఒక మహత్తర విషయం ముఖ్యంగా చెప్పాలి. కల్వకుర్తి పంచాయితీ సమితి Block Office నుంచి ఒక circular issue చేసారు, మీరంతా పన్నులు వసూలు చేసి మాకు ఇవ్వండి Copy to the Headmasters with instrictions to reader assistance School masters గతి ఏమి పట్టింది అంటె, జీతాలు ఇవ్వక పోగా, పంచాయితీ సమితి B D O వారు ఇచ్చిన Circular లో, మాస్టర్లంతా పోయి ఊరిలో శిస్తులు వసూలు చేయడానికి Deputy collector వగైరాలు వచ్చేటట్లయితే school మూసివేసి వాళ్ళవెంట పోయి శిస్తులు వసూలు చేయండి, వసూలు చేసిన తరువాత జీతము ఇవ్వవలసిన అవసరం ఉంటె ఇస్తాము లేకపోతే లేము అని చెప్పారు

Copy of Memo

No A2/193/68 Office of the Panchayat Samithi Block,
MOST URGENT. Kalwakurthy, Dt 9-2-68

EXPRESS MEMO

Sub —LOANS AND ADVANCES—Collection of taccavi dues—Launching of special drive—Regarding

Ref —This office ex-Memo No A2/193-68 d/22-1-1968

It is regretable to note the irresponsible collections of some of the Extension Officers who have been entrusted to the special responsibility of attending to collection drive, the Revenue Divisional Officer during the last visit to this Block has taken a very serious view about the poor collections in this block, and he has warned of serious disciplinary action against the defaulting Extension Officers who are avoiding their responsibilities.

A keen watch is kept upon, on such Extension Officers and they will have to suffer severe punishment in the event of their not showing better results by the end of Feb 1968, as it is impossible to make any more progress after that date

It has been observed that due to lack of coercive measures by the E Os there has been not only poor progress in collection but the defaulters have been adament in dodging payment Hence it is imperative that they should take extreme steps like that of distress of movable property as per rules In case of non-co-operation by the Head of Village Officer the matter should be promptly reported They should not hesitate to seek the police assistance in case of in performance of their duties

It is hoped the Extension Officers will not give scope for severe disciplinary action against them

Until substantial progress is made in the matter of collection, the salaries of the entire E staff will withheld for this month.

The receipt of this memo will be acknowledged

Sd/ P Sreehari,
BLOCK DEVELOPMENT OFFICER

To

All the E Officers concerned.

Copy to all V L Ws with instructions to assist the E Os. in this matter fully They are warned for the last time in case of complaint by the E O serious action will be taken against them

Copy to all the Headmasters with instructions to render full assistance to Collecting Officers, as it will not be possible for this office to make payment of their salaries.

Copy to All Sections to withhold preparation of pay bills of entire staff until further orders

శ్రీ కె రామయ్య (బూర్గంపాడు) —అధ్యక్షా! బూర్గంపాడు ఏరియా చాలా వెనుకబడినది. ఇంతవరకూ ఎక్కడ ఎటువంటి సహాయ కార్యక్రమాలు జరగలేదు ఈ సందర్భంలో నేను కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకు రావలయుననుకుంటున్నాను, అక్కడ ఉండే కోయ, లంబాడి వారు గత 20 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూములు రిజర్వు ఫారెస్టులో కలిసిపోయినవి. వీటిని వారికి తిరిగి ఇస్తేతప్ప బ్రతకడానికి వారికి ఎటువంటి అవకాశమూ లేదని వారు గోల పెడుతున్నారు వీరి విషయంలో సానుభూతితో ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవలసి ఉన్నదని మనవి చేస్తున్నాను మా బూర్గంపాడు ఏరియాలో నీటి వనరులేమీ లేవు వర్షంపైనే ఆధారపడాలి అందువలన పైర్లు అన్నీ ఎండిపోతున్నవి ప్రతి సంవత్సరం మాకు కరువే. అలాగే మా ప్రక్క నుండి లైన్సు వెళతాయి తప్ప మాకు మాత్రం ఎలక్ట్రిసిటీ లేదు రాకపోకల సౌకర్యాలు లేవు ఎడ్లబండ్లు పోవడానికి కూడా వీలు లేదు. రాళ్ళపాడు అనకట్ట

విషయం వుంది దాని క్రింద ప్రజలు ఎన్నో కష్టాలు పడుతున్నారు భూములు, యిళ్లు మునిగి పోతున్నవి దాన్ని గురించి యోచించవలసిందిగా కోరుతున్నాను. అంతేగాక, పుత్యాలపాడు గ్రామప్రాంతంలో ఒక చెరువుకు సర్వే చేశారు, యింత వరకూ దానికి ఏలాంటి తోడ్పాటు లేదు వర్షాకాలంలో బూర్గంపాడుకు పోవడం చాలా కష్టంగా వుంది ఈ విషయాలన్నీ ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాను పీటి వారికి తక్షణమే చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ యింతటితో సెలవు తీసుకుంటున్నాను

श्री बदरी विशाल पित्ती -अध्यक्ष महोदय। बजेट पर यह जो १८ सफहों का नोट दिया गया है मैं यह कहूंगा कि यह निरर्थक शब्दाडम्बर है बहुत ही चलताव ढग से कई विषयो पर अपनी राय व्यक्त की गई है। लेकिन आन्ध्र देश की दीवालिया आर्थिक व्यवस्था को सुधारने के लिये न तो इस मे कोई सुझाव है न इस के लिये कोई प्रयत्न करने का इरादा है। बजेट का जो भाषण होता है उस का मुख्य उद्देश्य यह होता है कि राजनीतिक दिशा या आर्थिक दिशा बतलाई जाये लेकिन इस बजेट के भाषण को पढ कर देखिये इस मे बाजी जैसी बाते कही गई है जो हमको सरकारी रपटो मे मिल सकती है। मै यह बात मानता हू कि मन्त्रियो और मुख्य मत्री के भाषण सरकार के नौकर लोग तैयार करते है लेकिन फिर भी इसमे राजनीतिक दिशा मिलनी चाहिये। आर्थिक मदी के बारे मे मेरी यह पक्की राय है कि इस मे कोई सुधार सभव नही है क्योंकि मुनिनारिग नीतियो का आधार है। इसका परिणाम यह हो रहा है कि फुजूल खर्ची ऐयाशी भ्रष्टाचार आधुनिकता की नाम पर सब जोर से चल रहा है। उदाहरण के लिये आन्ध्र प्रदेश सरकार का राजस्व और पूजीगत व्यय करीब २३८ करोड रुपये है योजना पर ७२ करोड इस तरह ३१० करोड खर्च करना चाहते है। मै सामान्य तौर पर कहना चाहता हू कि इस मे करीब एक चौथाई यानी ८० करोड की बचत हो सकती है जो कि भ्रष्टाचार और ऐयाशी मे खर्च किया जाता है। भ्रष्टाचार का सिलसिला ऊपर से नीचे तक जोरो मे चल रहा है। यह आश्चर्य की बात है जब कोई आदमी मत्री बन जाता है तो उसके गले का बटन नही लगता। कुर्ता और कोट छोटे हो जाते है। उनकी सपत्ति बढती जाती है। यही बात सरकार के बडे बडे नोकरो के बारे मे भी लागू होती है। मै यह चाहूगा कि मत्री और दूसरे बडे बडे लोग और अफसरो ने आजादी के बाद से जो सपत्ति जमा की है उसकी जाच का प्रबन्ध यहा पर होना चाहिये। एक ऐसी ही आश्चर्य की बात यह भी है कि इस सदन का शीतकालीन अधिवेशन नही बुलाया गया कीमते बढादी गई पानी की कीमते बढादी गई अनाज के दाम बस के किराये बढादिये गये। मै इस के बारे मे १५ नवम्बर को गवरनर और अध्यक्ष महोदय को एक तार दिया था लेकिन न तो गवरनर की ओर से और न अध्यक्ष की ओर से मुझे उस का जवाब मिला। जहा तक काग्रेस पार्टी का सवाल है वह तो काग्रेस अधिवेशन की तैयारी मे लगी हुई थी। ऐसे मालूम हो रहा था जैसे एक अखबार वाले ने मुझ से कहा १० करोड पतियो की शादी एक साथ हो रही हो। इस तरह काग्रेस अधिवेशन का इन्तेजाम किया गया। इसमे सरकारी मिशनरी और सरकारी पैसे का खुलकर दुरुपयोग किया गया। विधान सभा इस के बारे मे कुछ न कह सकी। एक सज्जन गया राम हो गये। इन सब चीजो के बारे मे विधान सभा को विचार करना चाहिये था। १९६४ मे

आगस्ट मे चावल के दाम ४८ पैसे थे आज ८७ पैसे होगये यह ३९ पैसे की वृद्धि चावल के दाम मे १९६४ तक हुअी। नवबर १९६७ मे चावल का दाम ७७ पैसे थे नवबर मे १९६८ में ८७ पैसे होगये पानी के दाम दोगुने होगये। उन पर २०० रुपये का मीटर लगा दिया गया। बसो के किराये मे तीन से पाच पैसे की वृद्धि की गई। ठोक कीमतो का सूचक अक मे आप के सामने रखना चाहता हू। जनवरी १९६६ मे ८०१ जनवरी १९६७ मे ९१४। यह १९३९ को आधार मान कर बताया गया है। डिसबर ६६ में ९२२ और डिसबर ७६ मे १०६७ इस तरह १५ ७% की वृद्धि हुअी। जहा तक शहर हैदराबाद का सवाल है नवबर १९६० को आधार वर्ष माना जाये तो नवबर ६५ मे १४५ था १९६६ में १६२ हुआ यानी इस मे ११ ७% और ८ ६% की वृद्धि हुअी। इस के साथ ही यहा तक अतिरिक्त का सवाल है, १९६४-६५ मे आमदनी ३९४ और १९६५-६६ मे ३४३ हुअी। योजनाओ के परिणामो का भी जम कर मुल्याकन होना चाहिये। विशेषत सिचाअी है। इस मे यह देखना है कि शुरु मे क्या अदाजा होता है और बाद मे खर्च कितना होता है और फिर इस मे लाभ कितना होता है। यदि यह देखा जाये तो भयानक नतीजे सामने आयेगे। सरकारी मूल्याकन पर पूरा भरोसा नही किया जासकता।

खेत की पैदावार के सबन्ध मे मै यह कहूगा कि जमीन सिचाअी और किसान इन तीनो में गहरा सबन्ध होना है। लेकिन इनकी बडी दुर्व्यवस्था है। जिस तरह उडीसा और बिहार में हुआ यहा भूमी शिस्त माफ करने के बारे मे कोअी कदम नही उठाया गया। बल्कि दरा मे और वृद्धि की गई। मुख्य मत्रीजी ने अपने भाषण मे बिजली की खपत के बारे मे कहा कि तीसरी योजना मे हमारी स्थापित क्षमता २९२ मेगावाट थी अब ५९३ मेगावाट हुअी है। लेकिन बिजली के बारे मे यह बहुत भयानक दृष्टि है। १९६३-६४ मे प्रति व्यक्ति बिजली की खपत २६ थी। १९६५-६६ मे २७ १ इस तरह से आप देखे तो यह ३०० की जो वृद्धि बताअी जारही है वह नजर नही आती। इस के अलावा हम लोगो पर यह आरोप लगाया जाता है कि हम आध्र बन्द करते है हैदराबाद बन्द करते है गलाटा करते है गडबड करते है लेकिन सरकार की तरफ से भी बिजली बन्द पानी बन्द अनाज बन्द चलता रहता है।

कारखानो के विकास के बारे मे मुझे यह कहना है कि शासन और परिशासन का एकाधिकार मुख्य मत्री साहब के हाथ मे है इसी तरह मे कारखानो वगैरह का एकाधिकार निडला साहब के हाथ में है इस के बारे मे अच्छी तरह से जाच होनी चाहिये।

भाषा के बारे मे जो तीन सूत्र वाला प्रस्ताव है वह व्योहारिक नही है। २० साल से हम इस गलती को बार बार करते चले आरहे हैं। लाजमी अग्रेजी के कारण कम से कम ३०% बच्चे परीक्षाओ मे नापास होजाते हैं। यह ३०% से ५०% तक जाता है। अगर यह लाजमी अग्रेजी की पढाअी खत्म करदी जाये तो ८०-९०% नतीजे पास के निकल सकते है। यह कहा जाता है कि आध्र प्रदेश प्रशासन मे धीरे धीरे तेलगु के इस्तेमाल का प्रयत्न किया जा रहा थै और २५ ताल्लुका लेवल पर तेलगु इस्तेमाल की जा रही है लेकिन मुझे बडे दुख के सा कहना पडता है कि जिस उद्देश्य से हमारे आध्र प्रदेश का निमाण हुआ है वह उद्देश्य पूरा

नही किया जारहा है। यहा कई लोगो की वाणी छीन ली गई है। यहा पी गुन्नैया साहब भी है जो काग्रेस के प्रतिभा सपन्न व्यक्ति है। यहा हमको बजेट के सबन्ध मे १५-१६ किताबे दी जाती है उनमे से केवल दो तेलगु मे है बाकी सब अग्रेजी मे है। मेरी समझ मे नही आता कि तेलगु की अभिवृद्धि कहा होरही है क्या केवल दमागो मे हो रही है। इसी तरह से यह कहना कि प्रशासन मे तेलगु की अभिवृद्धि हुआी है यह झूट साबित होता है। मै सब प्रश्न तेलगु मे पूछता हू तेलगु ही मे सब पत्र व्योहार करता हू लेकिन मुझे जवाब अग्रेजी मे आता है। शायद इस लिये कि वह बहुत रचेली भाषा है पुराने मालिको की भाषा है।

कानून और व्यवस्था के बारे मे मुख्य मन्त्रीजी ने बहुत बडा लेकचर पिलाया ओर कहा कि जनता गडबड करती है। कानून ओर व्यवस्था के दो अग होते है। एक अग होता है जनता और दूसरा अग होता है पोलिस। इस पोलिस अग के बारे मे तो वे खामोश है। एक माना मै जैसे वे पोलिस की पीट थपथपा रहे है कि हा तुमहारे साझे मे पाटनरशिप मे जो अन्ध्र प्रदेश मे शराब खाने जुव्वे खाने ओर नाजायेज वैश्यालय चलरहे है वह ठीक है चलने दो। यह हैदराबाद बार एसोसिएशन का प्रस्ताव है। इसको मै किसी और अवसर पर पेश करुगा क्योकि समय नही है। इस मे बताया गया है कानून और व्यवस्था के लिये जो काम पोलिस को करना चाहिये उस फर्ज को अदा करने मे पोलिस नाकाम रही है।

मै एक और बात कहने की इजाजत चाहूगा। मै समझता हू कि काग्रेस का सब से बडा गुनाह सब से बडा पाप जो इतने बरसो से चला जारहा है वह यह है कि जनता की उदासीनता और निराशय मे अभिवृद्धि हुआी है। जनता सरकार के अभिमुख होगई है। सरकार अपने कार्यदर्शी के अभिमुख होगई है। इस का नतीजा यह होरहा है कि देश अपनी जमीन को विदेशियो के हाथो सोपने मे अभिमुख होगया है। इस विशय पर मुझे इतना ही कहना था लेकिन मै तफसील से नही कह सका। फिर भी आप ने मुझे जो समय दिया और मर समय से जो अभिवृद्धि की है उस के लिये धन्यवाद।

శ్రీమతి ఎం కస్తూరిదేవి – అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన బడ్జెటును హృదయపూర్వకంగా సమర్థిస్తున్నాను. భూమి లేని పేదలకు బంజరు భూములను పంచిపెట్టడం జరిగింది బాలబాలికలకు స్కూలు ఫైనలు వరకు జీతాలు లేకుండా చేయడం జరిగింది స్వతంత్రపార్టీ వారు కోరినట్లు భూమి శిస్తు రద్దు చేయక పోయినప్పటికీ— పెద్దలు పాడి పంట అన్నారు పశువుల మేపు కొనేందుకు అడవులలో పుల్లరి లేకుండా చేయడం జరిగింది. ప్రభుత్వం ఇంత లోటు బడ్జెటు ఉన్నప్పటికి కూడా ఇన్ని సదుపాయాలు కలుగ జేస్తున్నందుకు మనం ప్రభుత్వాన్ని అభినందించవలసిన అవసరం ఉన్నది పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాల్లో ఇళ్లు కట్టుకునేందుకు రూ. 50 లు మంజూరు చేయడం ఇదివరకు ఉండేది దానిని ఇప్పుడు రూ. 100 లు చేస్తున్నారు, ప్రభుత్వాన్ని కొంత విమర్శించినా, కొంత అభినందించవలసిన అవసరం వున్నది మోసేవారికే బరువు తెలుస్తుందనే సామెత ఉంది మనం కూడా కొంచెం వెనుక ముందు ఆలోచించుకొని చూస్తే ఆర్థిక పరిస్థితులలో లోటు ఉన్నందువలన ఏమీ చేయలేక పోతున్నామనే బాధ

మనకు అందరకు ఉంటుంది. కనీసం ఖర్చు లేకుండా ఉండే పనులలోనైనా ప్రభుత్వం వెనుకాడకూడదని నేను భావిస్తున్నాను ఉదాహరణకు చెపుతాను. నా నియోజక వర్గంలో కోమటి కుంట లాకు వద్ద ఒక sub-channel వున్నది దానికి తలుపు క్రింద ఒక 10 అంగుళములు గుడపటుంది దానిని తీసివేస్తే రెండు మూడు వందల ఎకరాలకు అదనంగా నీరు సప్లయి అవుతుందని 20 సంవత్సరాలుగా రైతులు అధికారులకు విన్నవించుకుంటూ వచ్చారు వారి మొర ఎవరూ ఆలకించలేదు ఇటువంటి వాటికి ప్రభుత్వం ఎందుకు ఆలస్యం చేస్తున్నదో అర్థం కావటం లేదు దానిని తీసివేస్తే ప్రభుత్వానికి నష్టం ఏమీ లేదు దాని వల్ల డబ్బు ఖర్చు లేదు. ప్రజలు తీసుకోడానికి కూడా సిద్ధంగా వున్నారు ఇలాంటి పనులు చేయడానికి కూడా ప్రభుత్వం వెనుకాడుతోంది అంటే ప్రజలలో నిరుత్సాహం ఎక్కువవుతోంది ఎకరానికి 15, 20 బస్తాలు పండవలసిన భూములలో లేటుగా ఊడ్పులు కావడం వల్ల అయిదు బస్తాలు మాత్రమే పండుతోంది. ఈ అయిదారు బస్తాలు పండే భూములకు సకాలంలో నీరు సప్లయి చేయడానికి వెంటనే ప్రభుత్వం ఆ గడపను తీసివేయించాలని దాని వల్ల ఏమీ ఆర్థిక పరిస్థితులకు ఇబ్బంది రాదని అన్నదాత అని పేరుగన్న ముఖ్యమంత్రి గారు ఈ పనిని వెంటనే చేయించి వారి పేరు కలకాలం ప్రజలు చెప్పుకొనేటట్లు చేసుకోవాలని కోరుతున్నాను ప్రొహిబిషన్ నిరర్థకమని దీనిని ఎత్తివేయాలని గౌరవసభ్యులు పదేపదే చెబుతున్నారు నిజమే—దీనిని సరిగా అమలు చేయలేకపోతున్న మాట వాస్తవమే. ఒప్పుకోవలసిందే కాని అది నిరర్థకం అంటున్నాము డబ్బు అంటున్నాము, ఎత్తివేస్తే డబ్బు వస్తుంది అంటున్నాము, డబ్బు సంపాదించడమే ప్రధానమయితే చాలా పనులు ఉన్నాయి. డబ్బే ప్రధానంగా చూసుకోకూడదు మానవునికి నీతి, నిజాయితీ ఉండాలి. ధర్మం, కట్టుబాటు ఉండాలి, దానిని విస్మరిస్తే ఏదైనా డబ్బు సంపాదించడానికి అవకాశాలున్నాయి అది ముఖ్యం కాదు మన సమాజాన్ని ఉన్నత స్థాయి లోనికి తీసుకు పోవాలంటే దేశ శ్రేయస్సు, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మద్య పాన నిషేధం సంపూర్ణంగా అమలు చేయాలి అమలు చేయలేక పోతే మన ప్రభుత్వ సిబ్బంది అంతా దేనికి? వ్యర్థం అని నేను భావిస్తున్నాను నిజంగా తలచుకుంటే అమలు చేయవచ్చును మనిషి తలచుకుంటే ఏ పని అయినా చేయగలడు మనలోనే ఆ ఉదాసీనత్వం ఉన్నది తీసి వేద్దామా, అందరు తీసి వేయాలంటున్నారే, తీసి వేద్దాం అనే దృష్టిలో ముఖ్య మంత్రి గారు కూడా ఉండవచ్చును నిజంగా అమలు చేయాలనుకుంటే ముఖ్య మంత్రిగారు అందుకు అవసరమైన ఏర్పాట్లు తప్పని సరిగా చేయగలరు. వారు అలా తలచుకోనందుకే నాకు విచారంగా ఉన్నది ప్రతి దానికి గాంధీజీ పేరుతో సమర్థిస్తుంటాము గాంధీజీ చెప్పిన విషయాలకు మాత్రం ఆచరణలో మనం ఏమాత్రం అనుసరించలేక పోతున్నందుకు విచారంగా వుంది మద్య పాన నిషేధం తీసి వేస్తే కోట్లు వస్తాయని పదేపదే అంటున్నారు తెలంగాణాలో మద్య నిషేధం అమలులో లేకపోవడం ఆంధ్ర జిల్లాల్లో అమలులో ఉండడం వల్ల ఈ బాధ వస్తున్నది అక్కడవారు ఇక్కడకు త్రాగడానికి రావడం, కేవలం అదే కార్యక్రమంగా పెటుకోవడం వల్ల నష్టం

వస్తోంది తెలంగాణా, ఆంధ్ర రెండింటిలో ఏకంగా సంపూర్ణ నిషేధం అమలు చేస్తే అసలు ఈ బాధే రాదు ముఖ్య మంత్రి గారు తప్పనిసరిగా మద్య నిషేధం అమలు చేయాలని కోరుతున్నాను దీనిని ఎత్తి వేస్తే డబ్బు వస్తుంది అంటున్నారు ఏనుగులను వదిలి పీనుగులను పట్టినట్లు కాక income tax, sales tax లలో ఎగవేస్తున్న కోట్ల డబ్బును వసూలుచేయగలిగితే బాగుంటుంది ఆ దొంగ లెక్కలను అరికట్టి రావలసింది సక్రమంగా రాబట్టుకుంటే మన ఆర్థిక లోపాలు తీరుతాయి అంతే కాని మద్యనిషేధం రద్దుచేసి పేదలచేత త్రాగించి తందనాలాడించి డబ్బులు సంపాదిస్తే అది లోటు బడ్జెటును పూర్తి చేసుకోడం కాదు ఒక ఉదాహరణ చెపుతాను మా బజారులోనే ఒక కుటుంబం ఉన్నది. పగటి సమయంలో అంతా చక్కగా వుంటారు, రాత్రి అయ్యే సరికి అతడు త్రాగి వచ్చి యిల్లాలిని పట్టుకొని తన్నుతాడు, ఇంట్లో సామాను బయటికి విసరి వేస్తాడు, అంతా గోల. ఆమె ప్రక్క బజారులో దాక్కొని ఉంటుంది Night watchers గా వచ్చే పోలీసులు ఏదేదో దొంగతనం జరిగిందని వస్తే దొంగతనం కాదని, త్రాగి సామానులు బైట వేసినాడని తెలుస్తుంది మరునాడు తెల్లవారిన తరువాత ఇల్లు చేరుకోడం—ఇప్పుడు ఇటువంటివి జరుగుతూంటే మద్యనిషేధం తొలగించి ఇంకా తందనాలాడించాలా? అట్లా చేయడానికి వీలులేదు మనం అందరము సహకారం ఇస్తే బాగా అమలు జరుగుతుంది. ఇక రైతు విషయం—మన దేశానికి రైతు వెన్నెముక అందుచేత రైతు కష్టసుఖాలను ఆలకించవలసిన అవసరం ఉన్నది డబ్బు ఖర్చు ఎక్కువ లేకుండా, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితం పొందాలని ఏ రైతైనా ఆశిస్తాడు దానికి కావలసిన సౌకర్యాలను ప్రభుత్వం కలుగ చేయవలసి వున్నది రైతు ఎక్కువ పంట పండించాలంటున్నారు పండించే రైతుకు సకాలంలో విత్తనాలు అందజేయలేక పోవడం, వారు పండించిన పంటకు సరియైన విలువ ఇవ్వలేక పోవడం జరుగుతోంది ఉదాహరణకు ఈ మధ్య ఒక రైతు హైబ్రిడ్ జొన్న విత్తనాలు వేసాడు, వారికే ఇచ్చేటట్లు అగ్రిమెంటు కూడా వ్రాసుకోవడం జరిగింది. ఈ విధంగా 99 మందిని తీసుకున్నారు. ఒకరి నుంచి తీసుకోలేదు. Germination తక్కువగా ఉంది అన్నారు. Testing కోసం ఢిల్లీకి పంపారు రాజేంద్రనగర్‌కు కోయంబత్తూరుకు పంపారు సకాలంలో ఉంది అన్నారు అయినప్పటికి డైరెక్టరు తీసుకోడానికి అవసరం లేదని వ్రాశారు ఈ విధంగా 20 వేల రూపాయల ఆస్తి నష్టపోతూంటే అతడు మంచం ఎక్కుతాడా, మరణిస్తాడా, ఏమి అవుతాడో ఆలోచించండి. ఇటువంటి పరిస్థితులలో మనపై గౌరవం ఎట్లా ఉంటుంది? రైతు నిమిత్తమై మనం ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టలేక పోవచ్చును రైతు కష్టపడి పండించినపంటను సకాలంలో కొనుగోలుచేయించి సక్రమంగా వినియోగపడేటట్లు వ్యవహారం చేస్తే ప్రభుత్వంపై ఎక్కువ గౌరవం లభిస్తుంది రైతు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకోవాలి మిర్చి పంట గుంటూరు జిల్లాలో ఈ సంవత్సరం బాగా పండింది కొనుగోలు అయ్యే విధానం ఎట్లా అని తల్లడిల్లుతున్నారు ప్రతి విషయం కూడా అధ్వాన్నంగా ఉన్నది సకాలంలో కొనుగోలు చేయలేనందువల్ల ఉత్పత్తి దారులు చాలా బాధ పడ్డారు. పండించిన

పంటకు సకాలంలో కొనుగోలు ఏర్పాటు చేస్తే రైతును బాగు చేసినవారం అవుతాము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—మీరు మధ్యాహ్నం continue చేయవచ్చు.
The House is adjourned for lunch till four of the clock

The House reassembled after lunch at four of the clock

(Mr Deputy Speaker in the Chair)

శ్రీమతి ఎం కస్తూరిదేవి :—అధ్యక్షా. ప్రొహిబిషను విషయంలో యింకొక మాట చెప్పదలంచాను ఇప్పుడు కొన్ని నైటు సర్వీసు బస్సులు యే విధముగా నడుస్తున్నాయో అలాగే విజయవాడ నుంచి టాక్సీలు ఆ విధముగా హైదరాబాదుకు వస్తున్నాయి ఆ కార్లలో రాత్రిపూట విజయవాడకు బాటిల్సు చేరవేస్తున్నారు మరి దానిని అరికట్టలేకపోతున్నాము అలాంటి వాటన్నిటిని అరికట్టగలిగితే మనం ప్రొహిబిషనును సక్రమంగా అమలు పరచగలుగుతాము. ముఖ్యమంత్రిగారు ఒకసారి నోపి సవరించుకుంటే సమాధానం చెప్పగలుగుతారు ఎన్ని అయినా ప్లాన్సు దృష్టిలోకి వస్తాయి ఈ ప్రొహిబిషను అమలుపరచలేక పోతున్నారంటే వారికి దానియందు నిర్లక్ష్యమని భావిస్తున్నాను. అధ్యక్షా. వారిని నేను ముఖ్యంగా కోరేది యేమిటంటే వుంటే తెలంగాణా ఆంధ్ర మొత్తంలో ప్రొహిబిషను అమలు పరచాలి లేకపోతే పూర్తిగా యెత్తివేస్తే మంచిదని విన్నవిస్తున్నాను తరువాత రైతుకు కావలసిన సౌకర్యములు ముఖ్యంగా నీరు సప్లయి చేయడానికి కృషి చేస్తున్నారు కాని మురుగు నిరు పోవడానికి వసతులు యేర్పాటు చేయడం లేదు దానివల్ల నీరు సప్లయి వృధా అవుతున్నట్లుగా కనిపిస్తున్నది ఎకరమునకు 20 బస్తాలు పండేది 5 బస్తాలు పండుతుంది కాబట్టి మురుగు నీటి వసతులన్నిగురించి తీవ్రంగా కృషి చేయాలని ప్రార్థిస్తున్నాను నిరుద్యోగ సమస్య మనలను పిశాచిలాగ వెంటపడుతున్నది అందులో ఇంజనీర్ల రిక్రూటుమెంటు గురించి చాలా బాధపడవలసిన అవసరం వుంది. ఇప్పుడు ఇంజనీర్సును తయారు చేయాలంటే 5 సంవత్సరాలలోను మనం దాదాపు 10 వేల రూపాయలు ఖర్చు పెడుతున్నాము ఈ పది వేల రూపాయిలను వడ్డితో సహా రాబట్టుకోవాలంటే ఇంజనీర్లకు ఉద్యోగాలు కల్పించాలి అందువల్ల యిదివరకు ప్రయివేటు వారికి యిస్తున్న కంట్రాక్టులకు ఇంజనీర్లకు యిచ్చి 10 వేలు ఖర్చు పెట్టి చదివించినటువంటి ఖర్చును వారికి కొంత పెట్టుబడిగా యిచ్చి వారిద్వారా కంట్రాక్టులు చేయించితే యీ నిరుద్యోగ సమస్య కొంత వరకు తీరుతుందని నా అభిప్రాయం ఇంకొక సమస్య వుంది. అది యేమిటంటే ఆంధ్ర ప్రదేశ్ అన్నపూర్ణ అని ఆంధ్ర ముఖ్యమంత్రి అన్నదాత అని కేంద్రంలోను మిగిలిన రాష్ట్రాలవారు నాయకు యెంతో పొగుడుతున్నారు కాని 'అన్నపూర్ణ యింటిలోనే అన్నమే కరువాయెను' అన్నట్లు యిక్కడి నుంచి కేరళకు బియ్యాన్ని సప్లయి చేస్తున్నారు. అక్కడ కేరళలో వారు బియ్యాన్ని కిలో 75 పైసల చొప్పున అమ్ముతున్నారు కాని మనం మాత్రం పండించి కిలో రూ. 1-00, రూ. 1-25 కి బియ్యాన్ని అమ్ముతున్నాము ఈ

మధ్య నేను నా నియోజక వర్గంలో పర్యటనకు వెళ్లాను 'అమ్మా ఇక్కడ యింత ధాన్యం పండిస్తున్న మాకు మాత్రం తినడానికి నోచుకోలేదు రూపాయి పావలా పెట్టికొంటున్నాము. కేరళకు యెగుమతి చేస్తున్నారు ఏమిటి యీ పరిస్థితి ' అని అడిగారు దానిని అధికారులతో విన్నవించాను అధికారులు తగినంత సప్లయి లేనందున చౌక డిపోలు పెట్టలేక పోతున్నాం అని సమాధానం చెప్పడం జరిగింది అందుచే కూలీలు చాలా యిబ్బంది పడుతున్నారు అంట్ల శేత బియ్యాన్ని 75 పైసలకు కేరళ యే విధముగా సప్లయి చేస్తున్నారో అలాగ్గ యిక్కడ కూడా సప్లయి చేయించాలని కోరుతున్నాను తరువాత ఎలక్ట్రిసిటీ గ్రామాలలో ఎంతగానో అవసరంవుంది అధికాహారోత్పత్తి కావాలంటే ఎలక్ట్రిసిటీ అవసరం మెట్టప్రాంతాలలో వెనుక బడిన ప్రాంతాలలో గొట్టపు బావులు తీయించి ఎలక్ట్రిసిటీ సప్లయి చేయించి అధికాహారోత్పత్తికి తోడ్పడవలసినదిగా ముఖ్యమంత్రి గారికి కోరుతున్నాను అందులో కృష్ణా జిల్లాలో నూజవీడు తాలూకాలోను, మా జిల్లా కాకపోయినా రాయలసీమలో కూడా గొట్టపు బావుల అవసరం యెక్కువగా వుంది. ఎక్కడ యే అవసరం వుంటే అక్కడ వారికి యెక్కువగా సహాయపడవలసినదిగా నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను ఈ జిల్లా ఆ జిల్లా అని విచక్షణ లేకుండా సహాయం చేయాలి. మురుగు కాలువలో వేస్టు అవుతున్న నీరు మా నియోజక వర్గంలో చంద్రాయ కోడు దగ్గర నీరు కొల్లేరులోకి పారుతుంది అది కొల్లేటి పాలు కావడానికి ఒప్పుకుంటున్నారు గాని రైతులు పంపు ద్వారా వాడుకొని పండించుకొనడానికి అధికారులు ఒప్పుకొనడం లేదు 6వ నంబరు పెనాల్టీలు వేస్తున్నారు. నేను ముఖ్యంగా కోరేది యేమిటంటే పంపుల ద్వారా నీరు వాడుకొని పండించుకొనడానికి పర్మిషను అయినా యివ్వాలి, లేకపోతే పండించుకుంటున్న వారికి 6వ నంబరు పెనాల్టీ అయినా వేయకుండా చూడాలి అప్పుడు వారు సంతృప్తికరంగా యెక్కువ పండించుకొనడానికి అవకాశం ఉంటుంది. పంచాయతీ రాజ్యమును యే దృష్టితో పెట్టామంటే రామరాజ్యం కావాలని అనుకున్నాము. రామరాజ్యము కాకపోగా రావణ రాజ్యముగా ప్రవర్తిస్తున్నారని చెప్పడానికి విచారంగా వున్నది అక్కడ జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు ముఖ్యమంత్రిగారి దృష్టికి తెచ్చాను, పంచాయత్ రాజ్ మంత్రిగారి దృష్టికి తెచ్చాను ఒకసారి ఒక ఆర్డరు, మరొకసారి మరొక ఆర్డరు, యింకొకసారి వేరొక ఆర్డర యీవిధముగా మూడు ఆర్డర్సు పంపిస్తుంటే అడ్మినిస్ట్రేషనులో యేమి బాగుంటుంది అధ్యక్షా దానిని చూచిన వారికి మనయందు యెంత నమ్మకం ఉంటుందో ఆలోచించండి ఈ రోజు ఒక ఆర్డరు, రేపు ఒక ఆర్డరు, యెల్లుండి ఒక ఆర్డరు అలా జరగకుండా వుండాలని కోరుతున్నాను.

شری کے۔ رام کرشنا (عادل آباد) — جناب صدر صاحب - حنف مسٹر صاحب نے اسی حٹ کی تقریر میں جو کچھ کہا ہے میں تو سمجھتا ہوں کہ وہ ایک نیک شگون ہے۔ وہ یہ اسی تقریر کے آغاز پر بھی انہوں نے معاشی پستی کا ذکر کیا اور اختتام پر بھی معاشی پستی کا ذکر کیا ۔ اس لحاظ سے اگر ہم بجٹ کو دیکھیں تو

میں نہیں سمجھتا کہ سوشلسٹ سماج کا ہم جو نرمان کرنا چاہ رہے ہیں وہ پورا ہوگا۔ یوں تو مسلسل کئی سالوں سے یہ کہا جا رہا ہے کہ ہم سوشلسٹ طرح کا یا سوشلسٹ طرز کا سماج قائم کریں گے۔ لیکن میں نہیں سمجھتا کہ اس بجٹ سے وہ مقصد پورا ہوسکتا ہے۔ کیونکہ سوشلسٹ سماج کے قیام کا مقصد یہ ہے کہ کوئی محنت کش بھوکا نہ مرے۔ جبھی کوئی شخص محنت کرتا ہے ایسا اس کو معاوضہ ملنا چاہئیے۔ لیکن آزادی کے بعد سے عملاً یہ دیکھ رہے ہیں کہ ایسا کہیں بھی نہیں ہو رہا ہے۔ محنت کرنے والے بھوکے مر رہے ہیں۔ جو محنت نہیں کرتا ہے وہ دولتمند ہوتا جا رہا ہے۔ بجٹ میں یہ کہا گیا ہے کہ ہم نے کئی بے زمین لوگوں کو زمینات پٹہ پر دئیے ہیں۔ لیکن آپ کے آرڈرس پر برابر عمل آوری نہیں ہورہی ہے۔ کچھ حد تک لوگوں کو زمینات ضرور ملے ہیں۔ لیکن جسے اشخاص کو پٹہ پر زمینات ملے ہیں، میں دعوی کے ساتھ کہہ سکتا ہوں کہ وہ تو لوگ خود ایسے طور پر بھی خرید سکتے تھے۔ اس میں آپ کے آرڈرس سے کوئی فائدہ نہیں پہنچ رہا ہے۔ یہ کہا گیا ہے کہ ١٥ - اگسٹ سے لیکر اب تک ٢١ - لاکھ ایکڑ (٣) لاکھ لگانداروں کے نام پٹہ کی گئی تو یہ عمل صرف کاغذ پر ہی ہے۔ (٣) لاکھ لگانداروں کو پٹہ دیا گیا ہے وہ کاغذی عمل ہے۔ اس میں بھی کئی لوگ بے دخل ہوچکے ہیں۔ ان کا زمینات پر قبضہ تھا ان کو پٹے کے سرٹیفکیٹ بھی دیئے گئے تھے مگر وہ لوگ بے دخل ہوچکے ہیں اور ان کا قبضہ جاتا رہا۔ بجٹ کی تقریر میں کہا گیا ہے کہ ٢١ لاکھ ایکڑ زمین (٣) لاکھ لگانداروں میں تقسیم کی گئی ہے۔ لیکن واقعہ یہ ہے کہ کئی لوگ بے دخل ہوچکے ہیں۔

ٹیکسس کے تعلق سے میں یہ عرض کرونگا کہ ہر وقت جب بجٹ پیش کرتے ہیں ٹیکسس رکھے جاتے ہیں۔ اور پھر الگ طور پر ٹیکسس لگاتے ہیں۔ اس سال بھی ٹیکسس میں اضافہ کیا جارہا ہے۔ آپ ٹیکسس میں اضافہ تو کرتے ہیں لیکن ٹیکسس برابر وصول نہیں کرتے۔ اگر بقایا داروں سے ٹیکسس وصول کریں تو میں سمجھتا ہوں کہ نئے ٹیکسس کی ضرورت نہیں رہتی۔ آج سیلس ٹیکس اور انکم ٹیکس کے تحت کروڑوں روپیہ کا بقایا ہے۔ میں بقایا کی ایک اچھی مثال عادل آباد کے تعلق سے آپ کے سامنے رکھتا ہوں۔ وہاں کے کانگریسی ممبر کی جانب سے دس لاکھ روپیہ کا بقایا ہے۔ کئی مرتبہ ان سے یہ بقایا وصول کرنے کی کوشش کی گئی لیکن یہ بقایا وصول نہیں ہوسکا یہاں تک اب انہوں نے اپنی جائداد اپنی بیوی کے نام منتقل کردی ہے۔ جب ان سے وصول کرنے کی کوشش کی گئی تو انہوں نے یہاں سے ایک "اسٹے آرڈر" لے لیا۔ یہاں سے اسٹے آرڈر ان کو اس لئے ملتا ہے کہ وہ ایک کانگریسی ہیں۔ اور وہاں کی کانگریس سیٹی کمیٹی کے ممبر ہیں۔ جب خود حکومت ٹیکسس باقی رکھنا چاہتی ہے تو پھر یہ کیسے ممکن ہے کہ ٹیکسس وصول ہوں۔ آئے دن جو حراساں ٹیکسس کی وصولی کے سلسلہ

میں پس آرہی ہیں انہیں اسی طرح دور کیا جاسکتا ہے کہ جو لوگ مایہ دار ہیں ان سے سختی کے ساتھ ٹیکس وصول کریں۔ اور آئندہ ٹیکس کا مزید بوجھ عام لوگوں پر نہ ڈالیں۔

نشہ بندی کے تعلق سے میں یہ عرض کرونگا کہ اس ہاؤز کے تقریباً تمام ممبروں نے یہ کہا ہے کہ نشہ بندی کو برخاست کردینا چاہئے کیونکہ اس سے کوئی فائدہ نہیں ہورہا ہے۔ نشہ بندی برائے نام مگر عملاً ہم دیکھ رہے ہیں کہ گھر گھر میں شراب اتاری جارہی ہے۔ پہلے صرف ایک آدمی شراب پیتا تھا مگر اب پورا خاندان شامل ہورہا ہے۔ مجھے عملی تجربہ ہے کیونکہ میں مہاراشٹرا کے بارڈر پر رہتا ہوں۔ میں نے خود وہاں جاکر دیکھا ہے۔ بھٹیاں چلائی جاتی ہیں۔ اور سب لوگ استعمال کرتے ہیں۔ نشہ بندی کو ہم قانونی طور پر جو لاگو کرنا چاہتے ہیں وہ ناممکن ہے۔ میرا تجربہ یہ ہے کہ ہم جبر سے اس کو عمل میں نہیں لا سکتے۔

بجٹ میں کئی اسکیمات بتلائے گئے ہیں۔ کئی کارخانے بتلائے گئے ہیں۔ عادل آباد ضلع میں بھی کسی اسکیم کے سلسلہ میں تحقیقات ہورہی ہیں۔ دو تین سو آدمی اس کام پر لگے ہوئے ہیں اور تحقیقات کررہے ہیں۔ مگر یہ نہیں معلوم ہو رہا ہے کہ کس سلسلہ میں تحقیقات کی جارہی ہیں۔ عادل آباد کے تعلق سے پہلے کے بجٹ میں تو کچھ بھی نہیں بتلایا گیا۔ کم از کم چیف منسٹر صاحب یہ بتائیں کہ عادل آباد میں جو تحقیقات ہو رہی ہیں وہ کس سلسلہ میں ہو رہی ہے۔

عادل آباد میں کئی محفوظہ اراضیات ہیں ان پر گذشتہ ۱۵ - ۲ سال سے بعض ہریجن خاندان کاشت کررہے ہیں۔ حال ہی میں یعنی ۳ - ۴ مہینے قبل منسٹر صاحب وہاں آئے تھے۔ فارسٹ آفیسرس کی ایک میٹنگ بلائی گئی اور اس میں یہ طے کیا گیا کہ سنہ ۱۹۶۴ء سے قبل جو لوگ کاشت کر رہے ہیں ان کو بے دخل نہ کیا جائے۔ لیکن اس فیصلہ کی پابندی نہیں کی جارہی ہے اور غریب لوگوں کو بےدخل کیا جارہا ہے۔ مقدمات چلاکر لوگوں کو جیلوں میں ڈالا جارہا ہے۔ یہ ظلم و ستم بند کرنا چاہئے۔ جو لوگ ایک زمانے سے کاشت کر رہے ہیں ان کو وہ زمینات پٹہ پر دیدینا چاہئے۔ عادل آباد میں بعض ایسی زمینات بھی ہیں جو بالکل بنجر ہیں جہاں تک جانور بھی نہیں چر سکتے وایسی زمینات کو بھی محفوظہ قرار دیا گیا۔ اس کا معائنہ کر کے ان زمینات کو محفوظہ سے خارج کر کے پٹہ پر دینا چاہئے۔ ایسا کہتے ہوئے میں اپنی تقریر ختم کرتا ہوں اور آپ نے جو وقت دیا اس کا میں شکریہ ادا کرتا ہوں۔

(శ్రీ) పి నరసింగరావు (హుజూరాబాద్) :—అధ్యక్షా, మన ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఇటువంటి most depressing, gloomy budget ఎప్పుడూ ప్రవేశ పెట్ట బడలేదని నేను భావిస్తున్నాను గత 2 సంవత్సరాలలో ఆహార

ధాన్యాల అభివృద్ధి జరిగిందని, industrial progress ఏ విధంగా జరిగినది ముఖ్య మంత్రిగారు బడ్జెటు స్పీచ్‌లోనే చెప్పారు 105 కోట్ల నుంచి 71 కోట్ల రూపాయలకు capital expenditure ని తగ్గించుక వలసిన దుర్గతి మనకు పట్టినది ఏదైన మంచి జరిగితే ఎదో కృషివల్ల జరిగిందని చెప్పకోవటం ఏమైన పొరపాటు జరిగితే వాతావరణ పరిస్థితులవల్ల, external aggression అని ఇతర కారణాల వల్ల జరిగిందని చెప్పడము పరిపాటు అయిపోయింది ఏమైనా monsoon cycle మీద ఆధారపడి వుంటుంది 4 సంవత్సరాలలో ఒక సంవత్సరము వర్షాలు పడడము; ఒక సంవత్సరం చాల తక్కువగా పడడము, 2 సంవత్సరాలు moderate గా పడడము జరుగుతూవుంటుంది. మనం వేసే ప్రణాళికలుగాని, మనం పెట్టే పెట్టుబడులు కాని. మనం ఆశించే ఆశయాలు దాని కనుగుణంగా పెట్టుకొని అచరణలోకి తీసుకువస్తే సత్ఫలితాలు వస్తాయి కాని ఆ విధంగా చేయక పోతే సత్ఫలితాలురావు. మనం రెండవ ప్రణాళికలో, మూడవ ప్రణాళికలో 67-68 సంవత్సరం చూసుకొంటే మన రాష్ట్రంలో 1919 కోట్ల రెవిన్యూ కాపిటల్ వెచ్చించాము దాదాపు 2 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిన తరువాత ఈ రోజు ఆహారోత్పత్తి తగ్గిదంటే, పారిశ్రామికోత్పత్తి తగ్గిపోయిందంటే వాటికి ముఖ్యకారణం హ్యూమన్ ఫెయిల్యూర్ అని నేను అనుకొంటున్నాను దీక్షతో, పట్టుదలతో, ఎఫిషియంట్‌గా మనం ఆశించిన ఆశయాలను ఆచరణలోనికి తీసుకురావటానికి ప్రయత్నించినప్పుడు వాటి ఫలితాలు వెంటనే వస్తాయి కాని ఆ విధంగా చేయకుండా కోట్లకొలది రూపాయలు అప్పుతెచ్చి, అనవసరమైన, అనాలోచితమైన ప్రణాళికలు వేస్తే వాటి ఫలితాలు సాధించటం ఎలా సాధ్య పడుతుంది? నేను పుట్టినప్పటినుండి కొన్ని ప్రాజెక్టుల పేర్లు వింటున్నాను పోచంపాడు నాచిన్న తనం నుండి వింటున్నాను. అది పెద్ద ప్రాజెక్టు అనుకోండి. ఇంకా చిన్న చిన్న ప్రాజెక్టులు జట్పల్లి ప్రాజెక్టు, స్వర్ణప్రాజెక్టు, శ్రీకాకుళంలో నాగావళి, నారాయణపురం ఇలాంటి వాటికి గత 20 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం బడ్జెటులో కొంత ప్రొవిజన్ చూపటం జరుగుతూనేవుంది. ఆనకట్ట అయితే కెనాల్స్ వుండవు కెనాల్స్ అయితే ఏరియా డెవలప్ కాదు. అలాంటి ప్రణాళికలు వేసుకొంటె సత్ఫలితాలు ఎలా వస్తాయి? అన్నిటికన్నా ముఖ్యంగా ఎంతవరకు పొలిటికల్ లీడర్‌షిప్ ఎఫిషియంట్‌గా, ఆనెస్టుగా వుండదో అంత వరకు మనం పెట్టుకొన్న ప్రోగ్రాములు ఏవీ ఆచరణలోకి తీసుక రాలేము. కరప్షన్ అఫిషియల్ లెవెల్‌లో కన్పిస్తున్నది. దాన్ని దూరం చేసే బాధ్యత ఎవరి మీదవుంది? ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొన్నాము. ఒక cabinet system of Government ఇక్కడ వుంది కాబినెట్‌లో సమర్థులైన వారు. ఇంటిగ్రిటి కలిగిన వారు, కష్టపడి పనిచేసే వారు వుంటే వారి వారి డిపార్టుమెంటులు ఎఫిషియంట్‌గా, అనేదిగా పని చేసేట్లు చూడగలరు. మన ముఖ్యమంత్రిగారు చాలా అనుభవజ్ఞులు మంత్రిగా ముఖ్యమంత్రిగా చాలా కాలంగా వున్నారు, కాని వారితోపాటు ఏ ముగ్గురో, నలుగురో ఒక మోస్తరు కాబినెట్ కొలీగ్స్ వున్నంత మాత్రాన ప్రభుత్వం ఏ విధంగా ఎఫిషియంట్‌గా నడుస్తుంది? ఒకరు నిద్రపోయేవారు, ఒకరికి కళ్ళు సరిగా కనబడవు. ఒకరు

వణుకుతూ వుంటారు, యింకోరు ఏదో చేస్తూవుంటారు ఇటువంటి వారి నందరిని పెట్టుకొని ప్రభుత్వం ఎఫిషియంట్‌గా నడవాలంటే ఎప్పటికి నడవజాలదు. హ్యూమన్ ఎలిమెంట్ ఫెల్యూర్ ముఖ్యకారణమని అనుకొంటున్నాను ముఖ్య మంత్రిగారు బడ్జెటు స్పీచిలో పంచాయతిరాజ్ సక్రమంగా నడవటం లేదు ప్రొడక్షన్ పెరగటం లేదు కాబట్టి యం టి. రాజు గారి నాయకత్వాన ఒక కమిటి వేశామని చెప్పారు డెవలప్‌మెంట్ బోర్డుకు కలెక్టరును చైర్‌మన్‌గా చేసి ఎగ్జిక్యూటివ్ బాధ్యత వారి మీద పెడుతున్నారు కేవలం సెటప్ మార్చినంత మాత్రాన మంచి ఫలితాలురావు దానిలో సరైన వ్యక్తులను పోస్టు చేసినప్పుడే వారు తగిన గైడెన్స్ ఇస్తున్నప్పుడే సత్ఫలితాలు వస్తాయి. జిల్లా డెవలప్‌మెంట్ బోర్డు పెట్టిన తరువాత జిల్లా పరిషత్తులు, పంచాయతి సమితులు ఎందుకో నాకు అర్థం కావడం లేదు పంచాయితి సమితులు ఏర్పాటు చేసుకొన్నప్పుడు దాని వల్ల సత్ఫలితాలు వస్తాయి, ప్రజలతో దైనందిన సంబంధం వున్నవారు అధికారంలో వుంటే ప్రజల కష్టాలు దూరం చేస్తారు అని ఆశించాము ఆ ఆశలన్నీ అడియాసలై most irresponsible గా పంచాయతి రాజ్ జరుగుతున్నది. దాని ఎంత తొందరగా స్క్రాప్ చేస్తే అంత మంచిది పంచాయితి కమిటి వరకు వుంచి సమితులను, పరిషత్తులను తీసివేస్తే మంచిది స్టాట్యుటరి పంచాయితి సమితులు ఏర్పడక ముందు ప్రి ఎక్స్‌టెన్షన్ బ్లాకులలోపల ఎడ్వైజరి కమిటీలు వుండేవి అందులో అన్ని పార్టీల వారు లెజిస్లేటర్స్ వుండేవారు. అక్కడ R D O చైర్మన్‌గా జిల్లా లెవెల్‌లో కలెక్టర్ చైర్మన్‌గా వుండేవారు. ఆ కాలంలో జరిగిన పని ఎన్నికల ద్వారా వచ్చిన పంచాయితి సమితులు వచ్చిన తరువాత ఏ మాత్రం జరగిటం లేదు గ్రామాలలో కాని, జిల్లాలలో కాని ఎక్కువ ఉత్పత్తి కావాలని మనం పెట్టుకొన్న ఆశయం పూర్తి కావాలంటే ధైర్యంగా జిల్లా పరిషత్తులను, సమితులను స్క్రాప్ చేసి తాలూకా లెవెల్‌లో జిల్లా లెవెల్‌లో లెజిస్లేటర్స్‌తో కూడ ఎడ్వయిజరి కమిటీలు వేయాలి అప్పుడు అధికాయుల మీద కంట్రోలు వుంటుంది. ఇప్పుడు అధికారులను అడిగితే అనధి కారుల మీద పెడతారు అనధికారులను అడిగితే అధికారుల మీద పెడతారు ఇద్దరి మధ్యా ప్రజలు బాధపడుతున్నారు. దేశం నాశనం అవుతున్నది ప్రజలు నష్టపడుతున్నారు ఈ విధంగా లెజిస్లేటర్స్‌లో జిల్లా లెవెల్‌లో, తాలూకా లెవెల్‌లో ఎడ్వైజరి కమిటీలు వేసి కలెక్టరు, R. D O. తహసిల్దార్లను బాధ్యులుగా చేస్తే ఎక్కువగా పని అయి దేశంలో ఎక్కువ ఉత్పత్తి సాధించి, ఎక్కువ సత్ఫలితాలు సాధించ గలమని అనుకొంటున్నాను

ఇక హరిజనుల ఇండ్ల కొరకు 50 రూపాయల నుండి 100 రూపాయల వరకు, U. G C. Scales అమలులో పెట్టటానికి కొన్ని రూపాయలు ఏదో ఏడ్చే వారి కళ్ళ నీరు తుడవటానికి సౌకర్యాలు ఇలా చూపబడ్డాయి వాటన్నిటి కన్న హ్యూమన్ ఫెయిల్యూరును, కరప్షన్‌ను పొలిటికల్ లెవెల్‌లో దూరం చేయాలి.

ఇక తెలంగాణా విషయం చెప్పవలసి వుంది ఆంధ్ర ప్రదేశ్ ఫారమ్ అయి నప్పుడు జెంటిల్ మెన్ ఎగ్రిమెంటు జరిగింది. ఆ ఎగ్రిమెంటులో తెలంగాణానుండి

వసూలుఅయ్యే ప్రతి నయాపైస తెలంగాణాకే ఖర్చు పెట్టబడుతుందని హామీ ఇవ్వబడింది తెలంగాణా సర్వీసెస్‌కు సెక్యూరిటి ఇవ్వటం జరిగింది. రెండవ ప్రణాళికలో వున్న సర్‌ప్లస్ సెక్యూరిటీస్‌ను మూడవ ప్రణాళికలో ఖర్చు పెడతామన్నారు 15 కోట్లు అదనంగా ఇస్తామన్నారు చివరకు మూడవ ప్రణాళికలో తెలంగాణా రిజర్వ్స్ 30 కోట్లు వుండిపోయాయి అది ఖర్చు కాలేదు ముఖ్య మంత్రిగారు తెలంగాణా రీజినల్ కమిటిలో ఒప్పుకొన్నారు మేము లెక్కలు వేస్తే దాదాపు 70, 75 కోట్లు తెలంగాణాలో ఖర్చు పెట్టవలసింది ఖర్చుపెట్టకుండా తీసుకువెళ్ళి ఆంధ్ర ప్రాంతంలో ఖర్చుపెట్టారు దాని ఫలితం తెలంగాణా ఎక్కడ వున్నదో అక్కడే వున్నది విద్యుచ్ఛక్తి విషయంలో చూసినా, ఇర్రిగేషన్ విషయంలో చూసినా, విద్య, వైద్య, ఏ రంగంలో చూసినా తెలంగాణా అన్ని విధాల వెనకబడివుందని చెప్పవచ్చు. నెంబర్ అఫ్ బెడ్స్ ఎవైలబుల్ చూస్తే తెలంగాణాలో 18.60% beds వుంటే ఆంధ్రలో 59% beds వున్నాయి. ఇర్రిగేషను తెలంగాణాలో 16 6 % అయితే ఆంధ్రలో 48.3 % విద్యుచ్ఛక్తి తెలంగాణాలో 9 కిలో వాట్స్ అయితే ఆంధ్రలో 26 8 కిలో వాట్స్ వినియోగం అవుతున్నది 6-11 సంవత్సరాల మధ్య school going children in Telangana 36 % అయితే ఆంధ్రలో 70% వుంది. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడితే వెనుకబడిన ప్రాంతాలు తొందరగా అభివృద్ధి అవుతాయని ఆశించాము. ఆ రోజుల్లో ప్రత్యేక తెలంగాణా కావాలనే నినాదం బాగావుంది. అలాంటి వారు ఆంధ్ర ప్రదేశ్ ఫారమ్ అయితే బలమైన రాజ్యాంగాఅభివృద్ధి చెందుతామని ఆశించారు. ఆ విధంగా ఆశించిన వారందరూ కూడా నేడునిరుత్సాహంగా నిస్పృహతో ప్రజల ముందుకు వెళ్ళవలసి వస్తున్నది కనుక 4 ప్రణాళికలో అయినా మొత్తం 70 కోట్ల రూపాయలను తెలంగాణాకు కేటాయించి ఇక్కడ విద్యుచ్ఛక్తికి, ఇరిగేషన్‌కు, విద్యకు, వైద్యంకు ఖర్చు పెట్టవలసిన అవసరం వుంది. ముఖ్య మంత్రి leader గా ఎన్నికయినప్పుడు ఈ స్టేటుకు ఆనెస్టు ఎఫిషియంట్, ఇంపార్షియల్ ఎడ్మినిస్ట్రేషన్ ఇస్తానని చెప్పారు. కాని ఆచరణ అదిలేనట్లు నాల్గు రోజుల నుండి జరుగుతున్న చర్చలబట్టి తెలుస్తోంది ప్రతి చోట్ల ఎన్ని అన్యాయాలు, అక్రమాలు జరుగుతున్నయో వింటున్నాము వీటినన్నిటిని ఇప్పటికైనా దూరం చేయాలని కోరుతూ సెలవు తీసికొంటున్నాను.

శ్రీ ఎ. నరసింగరావు (మదనపల్లి) —అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటును బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్పదలచాను. శ్రీ నాగిరెడ్డిగారు కొన్ని విషయాలు చెప్పారు. ఈ రోజున economic inflation devaluation యివన్నీ మనదేశంయొక్క economy పై దెబ్బతీస్తున్నాయని చెప్పారు నిజమే అయితే ప్రతి developing country లోను యీ recession గాని inflation గాని devaluation గాని యివన్నీ natural, normal phenomenon అని చెప్పదలచుకున్నాను. In every developing country and in every developing economy it is so. Therefore it is not a peculiar feature in India ఇతర Countries లో యీవేళ recession, and inflation

devaluation రాలేదా ? అంతేకాకుండా వీటిన్నింటికి one effective answer is our planning మనం యిప్పుడు ప్లానులను తయారుచేసుకుంటున్నాము. అమలు జరుపుతున్నాము అయితే కావలసినంత development జరగడంలేదనే భావము వుండనేవుంది. డబ్బులేదనే కారణంచేత యిది అమలుజరుగక పోవచ్చును దీనికి మనం it is a matter of time అని చెప్పవలసి వుంటుంది మనం యితరదేశాలనుంచి అప్పు తెచ్చుకుంటున్నాము. వడ్డీపై కొంత అప్పు తెచ్చాము అయితే యీ డబ్బును సమగ్రంగా సమూలాగ్రంగా develop చేయాలనే దీక్షతో ఉద్దేశ్యంతో తెచ్చిన డబ్బు యీ డబ్బును ఖర్చు చేయడం నిమిత్తం Five Year Plans వేసుకున్నాము అయితే ఆశించినంత development జరగకపోయినా కొంతవరకైనా development జరుగుతుందనే సంతృప్తి మనకు వున్నది అంతేకాకుండా about the matter of prices విషయంకూడా చెప్పాను యీ matters of prices అనేసరికి ధరలు హెచ్చినా లేక తగ్గినా all these rule by one law that is the law of demand and supply యిప్పుడు ఉదాహరణకు ఎక్కువగా పండించగలిగితే ధరలు తగ్గిపోతాయి. తక్కువగా పండించగలిగితే ధరలు పెరుగుతాయి. ధరలు పెరిగినప్పుడు consumer దెబ్బ తింటాడు, ధరలు తగ్గినప్పుడు వ్యవసాయదార్లు దెబ్బతింటారు, అనడం సమంజసంకాదు ధరలను control చేయగలిగినప్పుడు యిటువంటిదేమీ రాదు ఉదాహరణకు చెప్పుతాను ఇప్పుడు మనం సోయాచీన్సు తెచ్చాము. దానివల్ల groundnut oil ధర పడిపోయింది. యిప్పుడు యీ సోయాబీన్స్ ఆయిల్ అవసరంలేదంటె groundnut oil ధర పెరుగుతుంది. Developing country లో సాధారణంగా కనబడేటటువంటి difficulties నేను మనవి చేస్తున్నాను. అంతేకాకుండా మన బడ్జెటులో కొన్ని సంతోషించవలసిన విషయాలు పేర్కొన్నారు Socialistic Pattern of Society కు అనుగుణంగా బాలికలకే కాకుండా బాలురకుకూడా Secondary stage వరకు ఉచితంగా విద్యాబోధన పథకము వర్తింపచేశారు. రైతులు పశువులు మేపుకొనడానికి వ్యవసాయానికి ఉపయోగించే పశువులను మేపుకొనడానికి డబ్బు లేకుండా ఉచితంగా మేపుకొనే పథకంకూడా వుంది అదేకాకుండా గృహనిర్మాణం కొరకు యిచ్చే డబ్బును 50 రూపాయలనుంచి 100 రూపాయలకు పెంచారు సంవత్సరం సంవత్సరం ప్రభుత్వంయొక్క ఆర్థిక పరిస్థితులు మెరుగుపడుతూవుంటె దానిని పెంచడానికి ఒక అవకాశం వుంటుంది. Education కు grants యిచ్చారు. బడిపంతుళ్లకు జీతాలు పెంచారు N G Os కు 8 కోట్ల 50 లక్షలు ఖర్చుతో కరవుభత్యం పెంచారు దీనిలో 50 % P F క్రింద జమ కట్టారు. ముఖ్యంగా N.G Os కు ధనరు పేణా సహాయం అవసరం అది మనం ఎంత శీఘ్రంగా చేయగలిగితే వారు అంత సంతోషపడుతారని ముఖ్యమంత్రి గారికి మనవిచేస్తున్నాను. అంతేకాకుండా Agro-Industrial Corporationఒకటి ప్రారంభం చేస్తున్నారు దానివల్ల tractors, drillers, ఇంకా వ్యవసాయానికి కావలసిన యితర పనిముట్లు శీఘ్రకాలంలో రైతులకు అందేటట్లుగా ఏర్పాట్లు జరుగుతున్నాయి అనే విషయం సంతోషించదగింది అంతేకాకుండా యీ Co-operative Sector యొక్క యితర Financing Corporations కొన్ని పథకా

లను చేసి అన్ని ప్రాంతాలను develop చేయడానికి ప్రయత్నం చేయడం సంతోషించవలసిన విషయం ప్రతి విషయంలోనూ కొంతవరకు development జరుగుతూనేవుంది. వ్యవసాయము నీటి పారుదల మొదలగు విషయాలలో కొంత development జరుగుతున్నా ముఖ్యంగా ప్రాజెక్టులు గురించి చెప్పారు. ఈ చిన్న నీటి వనరులు విషయమై ఎక్కువగా ఆలోచించవలసి యున్నది. వీటికి సక్రమమైన మార్గంలో మరమ్మతులు జరగడంలేదు ఈ విషయంపై ప్రభుత్వానికి ఎన్నోసార్లు చెప్పుకున్నాము. Supply channels, యీ long sources repair చేయడానికి కొంత యిబ్బంది వుంది వాటిని మరమ్మతు చేస్తేనేగాని యీ చిన్న నీటి వనరులకు నీరు వచ్చే పరిస్థితి లేదు. ఈ rules అడ్డం రాకుండా యీ code ను amend చేయవలసిన అవసరం వుంది అప్పుడు యీ supply channels, యీ long sources ను repair చేసుకొనడానికి మనకు అవకాశం వుంటుంది. ఇక Electricity విషయంలో నూటికి 25 వంతులు రైతులు అప్పుక్రింద యివ్వవలసి వున్నట్లుగా యీ బడ్జెటు ఉపన్యాసంలో వుంది ఇది చాలా విచారకరమైన విషయము. కొన్ని ప్రాంతాలలో డబ్బు యివ్వగలరు. కొన్ని ప్రాంతాలలోని రైతులు యివ్వలేరు. దీనిని తొలగించాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను అదీగాకుండా కరువు కాటకాలకు గురిఅయ్యే పంట ప్రదేశాలు చాలా ఉన్నాయి వీటిని permanent relief scheme తయారు చేయకుండాపోతే. ఎప్పుడూ కరువు కాటకాలకు గురి కావలసిన పరిస్థితి వస్తుంది. తెలంగాణా, రాయలసీమ మరియు Coastal Districts కూడా వున్నాయి ఒకవేళ Centre డబ్బు ఉంటేనే, ఈ పథకాలు అమలు చేయడానికి వీలుంటుంది, లేకపోతే లేదు అనేటువంటి వాదన ఎంతమాత్రం సమంజసం కాదని మనవి చేస్తున్నాను. Centre నుంచి దక్షిణ ప్రాంతాలకు చాలా అన్యాయం జరుగుతోంది. ఉత్తరప్రదేశ్‌లో కొన్ని Projects, National Projects గా తీసుకొన్నారు కాని కోస్తాలో ఎక్కువ పంటలు పండించి, ధాన్యాన్ని ఇతర రాష్ట్రాలకు పంపిస్తున్నా, కొన్ని ప్రాజెక్టులను nationalise చేయకుండా, సెంటర్ మనలను ఇబ్బంది పెడుతోంది. కొన్ని ప్రాజెక్టులు కేంద్రం తీసుకొన్నట్లయితే, ఎంతో డబ్బు మిగులుతుంది. వివిధ కార్యక్రమాలకు డబ్బు ఖర్చు చేయడానికి అవకాశం ఏర్పడుతుంది ఈ రోజు paper లో ఇందిరాగాంధిగారు చెప్పారు. మన ఆర్థిక పరిస్థితులు మెరుగయ్యే అవకాశం ఉందని చెప్పారు అదీగాకుండా emergency కూడా పోయింది కాబట్టి, ఎక్కువ డబ్బు Centre లో ఉండే అవకాశాలు ఉన్నాయి దీన్నిబట్టి, ఈ సభ కూడా కొంచెం ఆలోచించి, ఒక తీర్మానం ప్రతిపాదించి, సెంటర్‌కు తెలుపటం చాలా మంచిదని నా ఉద్దేశం. ఇక మనం ఈ afforestation కోసం చాలా డబ్బు ఖర్చు చేస్తున్నాం. ప్రభుత్వం ఏమీ schemes తీసుకోకుండా, forest భూములు private agencies కి గాని. private individuals కు lease basis పైన తోపు చేసుకొనడానికి permission ఇస్తే, ఇటు afforestation scheme జరుగుతుంది. అటు డబ్బుకూడా ఖర్చు కాదు, అటు వాళ్లకి revenue వచ్చే అవకాశాలుకూడా ఉన్నాయి. అదీగాకుండా famine సంవత్సరాలలో రోడ్లు చాలావరకు form చేశారు. రైతులకు, ఉచితంగా భూములు ఇచ్చారు, గవర్నమెంటు కొంత డబ్బు

ఖర్చుపెట్టింది ఆరోడ్లు వేసినతర్వాత మరల మరమ్మతు లేదు అట్లాగే రైతులకు భూమి ఇచ్చింది ప్రజలకు సౌకర్యాలు లేవు ప్రభుత్వం ఈ విషయము ఆలోచించటంలేదు వీటికి roads వెయ్యడుచేసి, మరమ్మతు చేస్తే, మారుమూల గ్రామాలకుకూడా రవాణా సౌకర్యాలు ఏర్పడతాయి చిత్తూరు జిల్లాలో పెద్ద పెద్ద routes 50 వరకు ఉన్నాయి ఈ విధంగా డబ్బు చేకూర్చడానికి చాలా మార్గాలు ఉన్నాయని చెబుతూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ వై. వెంకటరావు (వేమూరు) — అధ్యక్షా! ముఖ్యమంత్రిగారు present చేసిన budget చూస్తే, చాలనిరాశా, నిస్పృహ కొడ చూపుతోంది. ఇంతకు ముందు చాలా మంది సభ్యులు చెప్పారు ఇదంతా అంకెల గారడీగా ఉందని చెప్పారు దాన్ని గురించి నేను ప్రస్తావించ బోవడం లేదు ఇంతవరకు శ్రేయో రాజ్యం స్థాపించాలని, తినడానికి తిండి, కట్టడానికి బట్ట, వుండడానికి ఇల్లు, విద్య, వైద్య సౌకర్యాలన్నీ కల్పిస్తాం అని elections ముందర చెప్పాం ఈనాటికి అయినా వారి పరిస్థితులు మెరుగు కావడానికి ప్రయత్నాలు జరిగాయా అంటే, ఏమి జరగలేదని అందరు ఒప్పుకోనక తప్పదు పేదరికం నిర్మూలిస్తాం అన్నారు నిరుద్యోగ సమస్య నిర్మూలన చేస్తాము అన్నారు ఇవన్నీ చూస్తూ ఉంటే నానాటికి తీసికట్టు, నాగంబొట్టు చందంగా ఉంది అదిగాకుండా retrenchment problem ఉంది. అపరిష్కృతంగా ఉన్న సమస్యలు ఎన్నో ఉన్నాయి మీదు మిక్కిలి క్రొత్త సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి కొంత మంది కాంగ్రెసు సభ్యులు మాట్లాడుతూ పన్నులు లేకుండా ప్రభుత్వం ఎట్లా నడుస్తుందని అన్నారు. పన్నులు తప్పని సరిగా వేయవలసిందే పన్నులు వేయక పోతే పరిపాలన సక్రమంగా జరగదు. కాని వేసేటటువంటివి ఏ విధంగా వేయాలి ఇప్పటికే పన్నుల భారంతో కృంగి కృశించి పోతున్నా గ్రామీణప్రజల మీద మరింత పన్నుల భారం వేయాలని తలపెట్టడం చాలా శోచనీయం. ఉదాహరణకు motor vehicles tax ఉంది దాన్ని రెట్టింపుకు పెంచారు. అలాగే additional land revenue Enhancement నూటికి నూరు పాళ్లు పెంచారు

ఒక చిన్న విషయం మనవిచేస్తా అధ్యక్షా! Taxation policy చూస్తే— One should be liberal in taxation and sypathetic in collection అన్నారు చాల విపరీతంగా పన్నులు వేయటం జరుగుతోంది పన్నులు తప్పని సరిగా వేయవలసినదే కాని ఈ విధమైనటువంటి పన్నులు కాదని మనవి చేస్తున్నాను. పువ్వు నుంచి మకరందం ఎట్లా వస్తుందో, పన్నులు కూడా అట్లాగే వసూలు చేయాలి పువ్వుని నలిపి తీసుకొంటే మకరందం రాదని మనవి చేస్తున్నాను తుమ్మెద స్వీకరించినట్లుగా మనం కూడా స్వీకరించాలి. పన్నుల భారం tax payer మీద పడకూడదని మనవి చేస్తున్నాను ఆర్థిక వసతులు లేవు. పరిపాలన ఎట్లా సాగుతుందంటే కొంతమంది సభ్యులు, ప్రత్యామ్నాయ, నిర్మాణాత్మక సూచనలు చేశారు ఈ మధ్య మంత్రి రామలింగరాజుగారు మాట్లాడుతూ, పన్నులు వేస్తేనే The benefits are for the villagers అని మాట్లాడారు పన్నులు వేయకుండానే, ఈ retrenchment లేకుండానే, ఆర్థిక వనరులు సమకూర్చే అవకాశాలు ఉన్నాయి. Prohibition ఉంది. గౌరవ కాంగ్రెసు సభ్యులు కూడా,

prohibition తీసివేస్తే బాగా ఉంటుందని, అమలుపర్చలేక పోతున్నాం అని చెప్పారు మైసూరు రాష్ట్రం prohibition తీసివేసింది దాని వల్ల ఎంతో ఆదాయం వస్తున్న విషయం మనకు తెలుసు ఇది ఆచరణ సాధ్యం కాదని అందరికి తెలుసు. దీని వల్ల ఎంతో అవినీతి, లంచగొండితనం ఏర్పడ్డాయి. మీకు చెప్పాలంటే prohibition Sub-Inspectors Statistics కోసం, లేని పోని కేసులు బనాయించటం జరుగుతోంది కాబట్టి ఈ prohibition వల్ల మనకు మంచి sizable income వస్తుంది.

అదిగాకుండా చాలా autonamous bodies కూడా ఉన్నాయి. ఖాదీ Board, Finance Corporation ఇటువంటివి-14 Bodies దాకా మనకుఉన్నాయి. ఇవన్నీ లేకుండానే మనం చేసుకోవచ్చు R T C. ఉంది, R T C ఎంత సమర్థవంతంగా పని చేస్తోందో మీకు మనవి చేయవలసి ఉంది.

మిత్రులు సుబ్బయ్యగారు, నేను కలసి Deluxe Bus లో వచ్చాం. అది ఎన్నిసార్లు ఆగిపోయిందో, ఏదోరణిలో నడిచిందో వేరే చెప్పవలసిన పనిలేదు R T C బస్సులు వేలం వేసి చేస్తే చాలా సమర్థవంతంగా నడుస్తాయి బస్సులు వస్తే వరుసగా 3, 4 వస్తాయి, లేక పోతే అసలు రోజంతారావు. ఈ విధంగా ఎన్ని ఇబ్బందులు పడుతున్నారు అదిగాకుండా బోలెడంత దుబారా జరుగుతోంది. దీన్ని అపుచేస్తే, ఎన్నోవనరులు సమ కూర్చవచ్చు. పంచాయితి సమితులు ఉన్నాయి. M T Raju గారి సిఫార్సులు అమలు పరుస్తాం అంటున్నారు State Development Board అని, Zilla Development Board అని పెట్టారు కొంత మంది సభ్యులు కూడా సూచించారు సమితులకుగాని, Extension Officers కు గాని పని లేక గోళ్లు గిల్లుకొంటూ కూర్చొంటున్నారు. సమితుల మీద ఎక్కువ డబ్బు ఖర్చు చేయటం సబబుకాదని మనవి చేస్తున్నాను. పరపతి కోల్పోయిన ఋణగ్రస్తుడి పరిస్థితిలా తయారైంది ఈ ప్రభుత్వం. నాగిరెడ్డి చేసినఅప్పులకు వడ్డీలు చెల్లించడంలో సరిపోతుందని చెప్పారు. Important Offices లో కూడా telephones disconnect చేశారు అట్లాగే bring it to a state level and leave it to them అంటున్నారు. అది కూడా ఆపివేశారు. Teachers జీతాలవిషయంలో Call attention పెట్టారు. 4, 5 నెలల నుంచి జీతాలు లేక ఎన్ని ఇక్కట్లకు గురి అవుతున్నారు. వారిని అదనంగా పన్నులు కూడా వసూలు చేయమన్నారని మిత్రులు గోపాలకృష్ణయ్యగారు చెప్పారు. జీతాలు లేక ఇంటిలో మల మల మాడుతూ ఉంటే, పన్నులు వసూలు చేయడానికి teachers ని దెబ్బలు తినమని ఈ ప్రభుత్వం కోరుకొంటుంది అధ్యక్షా ! ఇవన్నీ చూస్తూ ఉంటే ప్రజలకు ఈ ప్రభుత్వం మీద విశ్వాసం పోతోంది. ప్రజలు కోరుకునేది నిర్మలమైన, నీతినిజాయితులతో కూడిన పరిపాలన లంచగొండితనం, ఆశ్రిత పక్షపాతం లేని పరిపాలన కావాలని ప్రజలు కోరుకొంటున్నారు. ఇవన్నీ జరుగుతున్నాయా అంటే, శూన్యం అని మనవి చేస్తున్నాను అధ్యక్షా, అంతే కాదు మరి చాలా మంది తెలంగాణా సభ్యులు సూచించారు regional imbalances తప్పనిసరిగా ఉన్నవని ముఖ్యంగా electricity లెక్కలు చెప్పారు, దాంట్లో చూస్తే, దాదాపు చాలా తక్కువ percentage వాడుతున్నట్లు కన్పడు

తున్నది. మరి అభివృద్ధి పొందిన భాగము అట్టిపెట్టి, అంతా direct చేసి regional imbalances లేకుండా చేయవలసిన బాధ్యత ప్రభుత్వముమీద ఉన్నది. తరువాత గ్రామసీమలు ఉన్నాయి ఈ గ్రామసీమలకు స్వర్గసీమలుగా చేయవలె నని పూజ్య బాపూజీ చెప్పారు మరి ఈ నాడు గ్రామసీమలుచూస్తే, కలుషిత వాతావరణంతో అవాంఛనీయమైన పరిస్థితులు ఏర్పడినాయి. Three Tier system పంచాయితీలు అనేటటువంటి దేవాలయాలు, trustees co-operative societies అన్నది. గెలిచినవాడు, ఓడినవాడు ప్రభుత్వము చుట్టు తిరుగు చున్నారు గెలచినవాళ్లు మరీ దమస్థానం నిలుపుకోడానికని, ఓడినవాడు గెలిచిన వాడిని ఓడించడానికని, మరి ఈ three tier system వల్ల గ్రామాలలో యీ విధంగా కలుషితమైన వాతావరణం ఏర్పడుతూ ఉంటె, అది మరమ్మత్తు చేయలేక ఈ ధోరణిలో వ్యవహరిస్తూ ఉండడం ప్రభుత్వానికి తగదు. అంతేకాదు, వ్యవసాయ కూలీల సంగతి తీసుకోండి Last year అసెంబ్లీలో చెప్పారు త్వరిత గతిన బంజరు భూములు అన్నీ పంచిపెడుతున్నామని చెప్పారు పంచిపెట్టక పోగా, 10. 15 సంవత్సరాలుగా వాళ్లు బాగుచేసి ఖర్చుపెట్టి సాగుకు లాయకీగా చేసిన భూములను రాజకీయవేత్తలు అనే పేరుతో వాళ్లను vacate చేయడం జరుగుతున్నది. అంతేకాదు, కనీసవేతనాలు, ఇప్పుడు 1-4-0, 1-8-0 fix చేశారు. ఈ నాడు వారికి నిత్య జీవిత వస్తువుల ధరలు పెరిగిపోయిన సందర్భంలో వారికి ఏ మాత్రం జరుగదు అంతేకాదు, చేతి వృత్తులవారుకూడా ఉన్నారు. మరి చేనేత పారిశ్రామికుల రక్షణ గురించి ప్రగడ కోటయ్యగారు విపులంగా మాట్లాడారు చాలా stocks accumulate అయిపోయినాయి, వారికి ఇవ్వవలసిన rebate కూడా Central Government ఇవ్వకుండా ఉన్నది అంతే ఇంతకంటె శోచనీయము ఏమీలేదు. ఈ దౌర్భాగ్య స్థితిని ఆపాలి అంతేకాదు రైతులకు నగు incentives ఇవ్వడంలేదు Levies విషయం చెబుతూ, assembling point అని ఒక ఊరు దగ్గర అనుకొనే ఒక rice మిల్లు ఉన్నప్పటికీ, 10 మైళ్ల దూరములో ఉన్న rice మిల్లుకు తీసుకుపొమ్మంటారు. రైతు తన ఖర్చు పెట్టు కొని తీసుకొని వెళ్ళవలసినటువంటి orders వేస్తున్నారు. అంతేకాదు, మరి అదనపు భూమి శిస్తు మీద enhancement Sections 6, 7 క్రింద నోటీసులు ఇవ్వ కుండానే ఇచ్చినట్లుగా affix చేశారు, Substituted service చేశారని చెప్పి, ఏ రైతుకుకూడా చెప్పుకోడానికి అవకాశము ఇవ్వకుండా ఈ ధోరణిలో ప్రభుత్వము వ్యవహరిస్తున్నది ఇదంతా తగదు. ఇంతేకాదు మరి N G O's ఉన్నారు 8 కోట్ల. 50 లక్షలు దాదాపు ఇచ్చాము కాని Provident Fund ద్వారా సగము ఇస్తున్నాము అన్నారు. కాని, on a par with Central D A రాలేదు మరి అన్ని వస్తువులు ఈ నాడు ప్రియము అయిపోతే, చౌక అయింది ఒక్క డబ్బు మాత్రమే పూర్వపు రోజులలో డబ్బు జేబులో తీసుకొనివెళ్ళితే, వస్తువులు సంచితో వచ్చేది కాని ఇప్పుడు సంచిలో డబ్బు తీసుకొనివెడితే వస్తువులు జేబులోకి కూడా రావడం లేదు. మరి నిత్య జీవిత వస్తువుల ధరలన్నీ పెరిగిపోయిన సందర్భంలో అటు N G O's చాలా అసంతృప్తి చెంది ఉన్నారు ఇటు రైతులు, వ్యవసాయ కూలీలు, చేతివృత్తులవారు కూడా, ఇంకా అన్ని

వర్గాలవారు అసంతృప్తిగా ఉన్నారు. విద్య విషయంలో కొంతవరకు free education ఇస్తున్నామని చెప్పారు చాలా అభినందించవలసిన విషయమే కాని విద్యార్థులమీద ఈ language అల్లరి సందర్భంలో వారిమీద పెట్టిన కేసులు withdraw చేయుమని కోరుచున్నాను ఈ అవకాశము ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వి. ఎన్. గౌడ్ (నాగర్ కర్నూల్) :—అధ్యక్షా, మాది మహబూబ్ నగర్ జిల్లా తెలంగాణాలోని పెద్ద జిల్లాలలో ఇది ఒకటి 12 తాలూకాలు గలది దీని వైశాల్యం 7,500 మైళ్లు, అంటే అమెరికాలో 8 States కలుస్తే ఆ వైశాల్యం అంత ఉంటుందన్న మాట ఇది agriculture లో, చాలా ముఖ్యమైనటువంటి జిల్లా కాని మా జిల్లాకు ఇప్పటిదుగాని, ఇక ముందుగాని projects వచ్చేటటువంటి సూచనలు లేవు అవకాశాలు కూడా లేవు క్రిష్ణా, తుంగభద్రా ఈ రెండు నదులు మాత్రం మా జిల్లాలో పారుతాయి కాని సముద్రపు నీటి మాదిరిగా అవి మాకు ఉపయోగపడేటట్లులేదు canals కూడా లేవు దీనివల్ల మాకు electricity చాలా ప్రాముఖ్యత వహిస్తుంది కాని ఆ జిల్లా చాలా వెనుకబడి ఉన్నది తెలంగాణా funds నుంచి ఏదైనా వస్తుందా అంటే అది చాలా తక్కువ అందులో తెలంగాణా అభివృద్ధి గురించి మాట్లాడితే అది అరణ్య రోదనము అది సభ్యులయొక్క time వృధాచేయడం అనే నా ఉద్దేశము అక్కడ projects గాని canals గాని లేకపోవడం వలన, ఉన్న చెరువులు కూడా ప్రతి సంవత్సరమూ పూడుతూ నీళ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. చెరువులు నిండినప్పటికీ, అక్కడ నీళ్ళు అందరికి లభించే అవకాశాలు లేవు మరి 1952 లో తీసుకొనినటువంటి చెరువులకు ఇంతవరకు కూడ construction జరగలేదంటే, ఎంత వృధాగా ఉన్నదో సభ్యులు తెలుసుకుంటారని మనవి చేస్తున్నాను. Irrigation సౌకర్యాలు పూర్తిగా బాగాలేవు ఇదివరకు తెలంగాణాలో Agricultural Assistant Engineers అని ఉన్నారు కాని ఆరు తాలూకాలు కలిగినటువంటి జిల్లాలకు వారిని ఇచ్చినారు, కాని 12 తాలూకాలు గలిగిన మా మహబూబ్ నగర్ కు ఒక Supervisor ను ఇచ్చినారు ఇటువంటి అధ్వాన్న పరిస్థితులు మాకు ఉన్నవి. తెలంగాణా మంత్రులు వాళ్ళ జిల్లాలకు ఏ రకంగా చూడడం లేదు. ఇది చాలా అన్యాయంగా ఉన్నది Prohibition విషయంలో model జిల్లాలని Minister గారు ఏవో 3 జిల్లాలను declare చేశారు. వాటిలో చిత్తూరు జిల్లా కూడా ఒకటి, అయితే విశేషం ఏమిటంటే, model జిల్లా 1st December నుంచి అమలులోకి వచ్చింది. అప్పటి నుంచి అక్కడ పని చేస్తున్నటువంటి Government ఉద్యోగస్థులకు జీతాలు ఆపి వేసింది అంటె వీళ్ళ ఉద్దేశం ఆ model జిల్లాలలో strict గా prohibition అమలు జరపాలని ఉన్నదా లేకపోతే ఈ రకంగా వాళ్ళకు జీతాలు లేకుండా ఇబ్బందులు పెడితే, వాళ్లు ఏ రకంగా మిగతా డబ్బుకు ఆశించకుండా దానిని అమలులో పెడతారో అది ప్రభుత్వం వారు గమనించాలి. ముఖ్యంగా దీనిని అమలులో పెట్టిన మంత్రిగారు దీనిని గురించి ఆలోచించాలి అక్కడ నుంచి revenue వచ్చే అవకాశాలు ఉన్నాయి ఈ prohibition తీసివేస్తే, మా తెలంగాణాకు సరిపోయేటటువంటిది చిత్తూరు

జిల్లా కూడ అక్కడ మాకు సంబంధించినటువంటి కొన్ని contracts ఉండడం వలన ఈ details బాగా తెలుసు, కాని అక్కడి పరిస్థితులు అధికారుల చేతులలో ఉన్నాయి గాని ప్రజల వలన ఈ అన్యాయాలు జరుగుతున్నాయని చెప్పడానికి వీలులేదు మరి వాళ్ళకు జీతాలు ఇవ్వకపోతే ఏ రకంగా జరుగుతుంది, మరి model జిల్లాగా ఎందుకు చేసిందో నాకు తెలియడంలేదు నెల్లూరు town లో 1 లక్ష, 84 వేలు population ఉంటె, నాగర్‌కర్నూలు తాలూకాలో 1 లక్ష, 51 వేలు మొత్తము జనాభా ఉన్నది అటువంటి population ఉన్న చోట కూడ అక్కడ spirit arrack ఏదో tincture ఈ మూడు త్రాగడానికి ఉపయోగిస్తున్నారు అటువంటి పెద్ద town లో దానిని control చేసే పద్ధతిలో గవర్నమెంటు లేదు మరి prohibition గురించి చెప్పుతూ అది ఉండాలి లేకపోతే బీదవాళ్ళు పాడైపోతారు అని కొందరు సభ్యులు చెప్పుతున్నారు కాని, ఈ రకంగా చెప్పడం అంటే, గవర్నమెంటుకు అధ్వాన్న పరిస్థితులలో దించడం ఒకటి తరువాత ఇంకా taxes వేసి ఈ congress ప్రభుత్వాన్ని ఇంకా అల్లరి పాలు చేయడం రెండవది అక్రమంగా వాళ్లు బ్రతకడం మూడవది ఈ రకంగా మనకు 15 సంవత్సరాల అనుభవము వచ్చిన తరువాత కూడ, ఇం prohibition గురించి మాట్లాడడం సమంజసమైనటువంటిది కాదు అని మనవి చేస్తున్నాను ఈ వేళ ఈ taxes వేయకుండా దానిని ఎత్తివేస్తే ఏ అనర్థాలకు పాలు కాకుండా కావలసిన కోట్ల రూపాయలు ఆదాయము వస్తుంది ఈ వేళ తెలంగాణా చాలా చిన్నదై, వెనుకబడినదై, వనరులు లేనటువంటిదైనప్పటికి కూడా, ఈ prohibition లేనిదానివలన కావలసిన డబ్బు వచ్చి, దానిని అంతా మాకు ఇవ్వడం లేదని తెలంగాణా సభ్యులు బాధ పడుతున్నటువంటిది మాకు తెలిసినదే ఆ రకంగా ఆంధ్రలో కూడా ఈ prohibition తీసివేస్తే ఈ గవర్నమెంటు అల్లరిపాలు కాకుండా ఆదాయము వచ్చి అక్కడ కూడా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ తెలంగాణా సొమ్మును తెలంగాణాకు ఉపయోగించే అవకాశాలు కలుగుతాయని మనవిచేస్తున్నాను

మొదటి జనరల్ ఎన్నికలనుండికూడ మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించిన ఎం ఎల్. ఏలు కాంగ్రెస్‌వారు అయిఉండటమో, లేక స్వతంత్రులుగా వచ్చిన వారు కూడా ప్రభుత్వాన్ని బలపరచే వారుగా ఉండటమో జరుగుతున్నది. ఈ ఎలక్షన్స్‌లో కూడ ఆరుగురు స్వతంత్రులుగా వచ్చి—ముఖ్యమంత్రిగారి మీద ఉన్న విశ్వాసంవల్ల యీ ప్రభుత్వాన్ని బలపరుస్తున్నాము అందుకు తగిన ప్రయోజనం కనపర్చాలని మనవి చేస్తున్నాను మహబూబ్‌నగర్ జిల్లాకు చాలా అన్యాయం జరిగింది అది తెలంగాణాలో పెద్ద జిల్లా 12 తాలూకాలకు సంబంధించినది. దానిని గురించి ప్రభుత్వం పట్టించుకోవటంలేదు అక్కడ ఉన్న వారిలో సభ్యత మర్యాద అనేది ఉంటుంది అక్కడివారు అమాయకులు. మా జిల్లాకు సంబంధించిన మంత్రిగారు—ఇబ్రహీంఅలీ గారిని చూస్తే — మా జిల్లా ప్రజలు అమాయకులకు ప్రతినిధి అన్నట్లుగా తెలుస్తుంది ఈ పొడుగు చేతులు గల మినిస్టర్స్ వారియొక్క జిల్లాలు గురించి ఆలోచించబడులు యీ పెద్ద జిల్లా గురించి కూడ ఆలోచించాలనేది వారి మనస్సులో పెట్టుకుంటే బాగుంటుంది.

వారు వారిజిల్లాలలో ఏవిధంగా చేసుకుంటున్నారో అదేవిధంగా యీ జిల్లాలో కూడ చేయాలని కోరుతున్నాను భవిష్యత్‌లో మహబూబ్‌నగర్ జిల్లా ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్నదనే అభిప్రాయంవారిలో కలుగుతుందని ఆశిస్తూ విరమిస్తున్నాను

శ్రీ ఎ భాస్కరరావు (కంకిపాడు)—అధ్యక్షా, ఈ బడ్జెట్‌ను సమర్థిస్తున్నాను మామూలుగా యీ సంవత్సరం బడ్జెట్ కూడ లోటు బడ్జెట్ అనే విషయం మనకు తెలుస్తూనే ఉంది ఈమధ్య ఎన్ జీ. ఓ ల సమ్మె జరుగుతున్న సందర్భంలో మన చీఫ్ సెక్రటరీగారు కొన్ని వివరాలు ఇవ్వటం జరిగింది దానిని చూసినప్పుడు మనం మొత్తంమీద 100 కోట్ల రు పైగా ఉద్యోగస్తులకు జీతాల క్రింద ఖర్చు చేస్తున్న విషయం అవగతం అవుతుంది ఇవాళ మన బడ్జెట్ 199 కోట్ల చిల్లర ఉంది అంటే మనం యీ 20 జిల్లాలలో ఏ అభివృద్ధి కార్యక్రమాలు నడపాలన్నా మొత్తం 90 కోట్లకు మించిలేదు అనేది మనకు అర్థం అవుతుంది ఇది కూడ కొన్ని అలజడులమధ్య, ఆక్షేపణలమధ్య, నిరసనలమధ్య కొన్నిపన్నులు వేస్తూండటంవల్ల యీ 90 కోట్లు అయినా మన అభివృద్ధికి కనుపిస్తున్నది ఈ బడ్జెట్‌లో కొన్ని హర్షించతగిన విషయాలు ఉన్నవి. ఇంతలోటులో కూడ మన సాంఘిక సంక్షేమం నిమిత్తం ఇంతకుముందుకంటె కొంచెం హెచ్చు మొత్తం ఖర్చు పెట్టటానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇంకొకటి రైతుకు సంబంధించి-నూతనంగా వ్యవసాయపరిశ్రమల కార్పొరేషన్ అని ఒకటి ఏర్పాటు చేయటం కూడ హర్షించ తగిన విషయము. అయితే యీ కార్పొరేషన్ ఏర్పడేటపుడు ఉన్న సంబరం నడిచేటపుడు ఉంటుందో లేదో దాని వ్యవహారం తర్వాత ఏర్పడవలసిఉంటుంది. మనకు కార్పొరేషన్స్ ఏర్పడటం సులభంగా ఉన్నదిగాని అవి పనిచేయటం మాత్రం అంత సంతోషదాయకంగా కనబడటంలేదు ఎన్నో సంఘటనలు చెప్ప వచ్చును ఇవాళ ఎ పి. ఎస్. ఆర్ టి సి యొక్క పరిస్థితి ఎలా ఉన్నదో మనకు అర్థం అవుతున్నది ఒక బస్సులో క్లీనర్ ఉండడు పై దుమ్ము పైననే ఉంటుంది సీట్లు తొలగిఉంటాయి ఎవరికి వాటిలో బాధ్యత లేదు వీటి స్థితి రోజురోజుకు అధ్వాన్నంగా ఉంది. ప్రయివేట్ ఆపరేటర్ 20 సంవత్సరాలు పని చేసే బస్సు యీ కార్పొరేషన్ క్రింద 4 సంవత్సరాలకు మించి పనిచేయుటం లేదు దాదాపు 60 వేలు ఖర్చుపెట్టి కొన్న యీ బస్సుకు ఎంత ఆదాయం వస్తున్నది ? దీని నిర్వహణ ఖర్చు ఎంత ? ప్రభుత్వానికి వచ్చే లాభం ఎంత? అన్నది ఆలోచిస్తే ఏమి బోధపడటంలేదు. మనం ఏదో సోషలిజం కావాలనే అభిప్రాయం ఇష్టం ఉన్నా లేకపోయినా, ఆ మాట అనకుండా ఉంటే బాధపడతారనే ఉద్దేశ్యంతో—ఆ మాట వాడుతున్నాము. ఈ సోషలిజమ్‌గురించి ఆక్షేపణరావటం లేదు. ఈ నిర్వహణమాత్రం యీ విధంగా జరగాలనే అభిప్రాయం పెరుగుతున్నది కాబట్టి సరాసరి మనం ప్రభుత్వయాజమాన్యం క్రిందకు తీసుకురాకపోయినా, సెమీ గవర్నమెంటుగా యీ కార్పొరేషన్స్ పెట్టి నిర్వహించాలని ప్రయత్నిస్తున్నాము. వీటి ఫలితాలు అంత సుముఖంగా కనుపించటం లేదు వ్యవసాయాన్ని ఒక పరిశ్రమగా గుర్తించటం జరగలేదు, అయినప్పటికి దాని బాగోగుల నిమిత్తం కార్పొరేషన్ ఏర్పడటం చాల సంతోషించతగ్గ విషయము. ఈ కార్పొరేషన్ వ్యవసాయ పరికరాల క్రయ విక్రయం జరుపుతుందని

చెబుతున్నారు, మంచిదే ఈ భూములలో ఉన్న నీటిని పైకి తీసుకురావటానికి పవర్ డ్రిల్లర్స్ చాలా అవసరము కృష్ణా,గోదావరి ఆయకట్టు, నాగార్జునసాగర్ క్రింద అయకట్టు, టాంక్స్ ఇరిగేషన్ క్రింద ఆయకట్టు ఇదంతా ఉన్నప్పటికీ ఇంకా మన రాష్ట్రంలో ఎక్కువగా డ్రయిలాండ్ ఉంది ఆ ప్రాంతంలో భూమిలో ఉన్నటువంటి నీటి వనరులను సక్రమంగా వినియోగించటానికి తగిన పరిస్థితి మనకు ఏర్పడలేదు ఈ కార్పొరేషన్ ప్రత్యేకంగా భూమిలో ఉన్న జలాన్ని బయటకు తీసుకురావటానికి హెచ్చు శ్రద్ధ తీసుకురావాలి నేడు పని చేస్తున్న పవర్ డ్రిల్లర్స్ సంవత్సరానికి 10, 12 బావులకంటే ఎక్కువ త్రవ్వ లేకుండా ఉన్నవి ఇవాళ పవర్ డ్రిల్లర్స్ యొక్క ఒక వస్తువు పోతే అది ఐడిల్‌గా వుండి పోతున్నది దానివల్ల ఎంతో నష్టం వస్తున్నది మనకు ఇవాళ పవర్ డిల్లర్స్ అవసరం ఎంతో ఉన్నది కాబట్టి పవర్ డ్రిల్లర్స్‌ను హెచ్చుగా పనిచేయించేటట్లు చేయాలి విద్యుచ్ఛక్తి పద్దులో గత సంవత్సరం 18 కోట్లు వచ్చిందని, యీ సంవత్సరం 20 కోట్లకు చేరుతుందని, వచ్చే సంవత్సరం అది 33 కోట్లకు చేరుతుందని ఒక ఆశ ప్రకటించబడింది ఇది క్రమంగా అభివృద్ధి చెందటం మనకు అవసరమే ఈ సంవత్సరం 20 వేల పంప్ సెట్స్‌కు పవర్ సప్లయి చేయబడింది అన్నారు. వచ్చే సంవత్సరం 30 వేలకు చేరుతుందని అన్నారు. ఇది అవసరమైనదే అయితే వీటికయ్యే ఖర్చు అంచనాలో నాలుగవవంతు రైతులు లోన్‌గా ఇస్తే తప్ప యీ కార్యక్రమాన్ని నెరవేర్చలేమనే స్థితి ఎంతవరకు దీని అభివృద్ధికి తోడ్పడుతుందనేది కొంచెం సందేహంగా ఉంది ఇవాళ ఎడ్మినిస్ట్రేషన్ ఎఫెక్టివ్‌గా లేకపోవటంవల్ల మనకు మెగావాట్స్ శక్తి వీటన్నింటికి తగినంతగా సరఫరా చేయటానికి లేకపోవటం వల్ల నాలుగోవంతు మనం లోన్ ఇచ్చినా యీ కార్యక్రమానికి ఇది పూర్తిగా తోడ్పడుతుందనే అభిప్రాయం కనబడటంలేదు తోట్ల వల్లూరు పాలెంలో లంక భూములు ఉన్నవి గత 3 సం.లుగా 121 బావులకు ఎలక్ట్రిసిటీ సప్లయి చేయవలసిందిగా అడిగారు 3 లక్షల రూ లకు ఎస్టిమేషన్స్ తయారైనవి అది ఇపుడు ఎలక్ట్రిసిటీ బోర్డు ఛైర్‌మన్ దగ్గర ఉంది వారు ఇపుడు ఆ అంచనాలో నాలుగవంతు ఇస్తే తప్పకుండా వేస్తామంటున్నారు. దీనికి ఐదారు ట్రాన్స్ ఫార్మర్స్ బిగించాలి అందువల్ల ఆలస్యం అవుతుంది అని వారు చెబుతున్నారు అందువల్ల మనం ఆశించిన మేరకు ఫలితాలు రావటంలేదు. అవి మాటల్లో అక్షరాల్లో కనపిస్తున్నవి కాని, ఆ కార్యక్రమం చూసి సంతోషించే పరిస్థితి కనబడటంలేదు గత సంవత్సరం ఆగస్టు నెలలో కృష్ణాడెల్టాకు నీరు అందింది. అక్కడ నీరు చాలా ఆలస్యంగా అందటం జరిగింది. నాగార్జునసాగర్ క్రింద 5 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చినప్పుడు— కృష్ణాడెల్టా బాగా అభివృద్ధి చెందుతున్నది. ఈ అభివృద్ధి చెందుతున్న డెల్టాకు ఆగస్టు నెలలో నీరు అందటంవల్ల చాలా ఈల్డు తగ్గిపోయిందని చెప్పటానికి సందేహం లేదు. కాలమాన పరిస్థితులు. వాతావరణం బాగా ఉండడంవల్లనైనా కనీసం ఆమాత్రం పండిందిగాని నిజంగా ఈ సంవత్సరం ఆలస్యంగా అందిన నీటికి, వాతావరణ పరిస్థితులు సక్రమంగా లేకపోయినట్లయితే ఎంత నష్టానికి గురిఅయిఉండేదో! అది

ఆంధ్రరాష్ట్రానికే కాకుండా భారతదేశం మొత్తానికి మనం ఎంత సక్కువ సరఫరా చేయగలిగిఉండేవాళ్ళమో స్పష్టంగా అర్థం అయిఉండేది ఈ పరిస్థితులలో వచ్చే సకాలంలో జూన్ నెలలో నీరుఅందుతుందా లేదా అని సందేహాపడవలసివస్తున్నది నేను యింకొకటి కూడ మనవి చేస్తున్నాను ఇదివరకు ఎగువన ఏమి ప్రాజెక్టులు లేవు. కాబట్టి వచ్చిన నీరు అంతా సరాసరి కృష్ణా డెల్టా దగ్గర ఆగడం, పోయింది పోగా మిగిలింది అయినా, జూన్ నెలలోనైనా సాగుకు సావకాశము యిచ్చినది ఇకముందు పరిస్థితులు చూస్తే అలా కన్పించవు. Crest gates బిగించిన తరువాత water అంతా storage అయిపోతే, tunnel ద్వారా వదలి పెట్టిన water కృష్ణాడెల్టాకు సేవ్ చేయవలసియుంటుంది అందువల్ల వదిలే నీరు దురుపయోగం కాకుండా, యింకిపోకుండా, అక్కడ పెద్ద కాలవకు lining వేసే కార్యక్రమం యిప్పటి నుంచి ప్రారంభించాలి అది వ్యయం అయినా ముందు ముందు డబ్బు ఖర్చు కంటె నీటి వ్యయం అదా చేయవలసిన అవసరం ఉన్నదని నేను మనవి చేస్తున్నాను ఈ పద్ధతి యిదివరకు యిక్కడ లేకపోవడం వల్ల నీరు ఎట్లాపోయినా యిబ్బందిలేని పరిస్థితి కన్పించింది ఇకముందు ప్రతి నీటిబొట్టు కూడ చాలప్రాణప్రదమైన నీటి బొట్టుగా కన్పిస్తున్నది కాబట్టి అక్కడ ఆ డెల్టాలో పెద్ద కాలవలకు ముందు lining వేసి ఆరకంగా దుర్వ్యయం అయ్యే నీటిని, ఇంకిపోయే నీటిని సంరక్షించి ఆ డెల్టాల యొక్క అభివృద్ధికి సంపూర్ణంగా తోడ్పడాలని, వచ్చే సంవత్సరం జూన్ నెలలోనే నీరు విడుదల చేయడానికి తగిన పరిస్థితులు యిప్పటినుంచి ఆలోచించి చేయాలని నేను మనవి చేస్తున్నాను. ఈనాడు పంచాయితీరాజ్ గురించి విమర్శలు వస్తున్నాయి అందులో ముఖ్యంగా జిల్లా పరిషత్‌లు గ్రామ పంచాయితీలకు మధ్య సమితులు అనుబంధ సంస్థలుగా ఉన్నాయి వీటివల్ల అభివృద్ధి కంటె అభివృద్ధి నిరోధం ఎక్కువ అయింది పార్టీ తగాదాలు హెచ్చు అయినాయి వీటివల్ల యికమీదట ఆశించిన మేరకు ఫలితాలు రాకపోగా దేశంలో అల్లకల్లోలం సృష్టించే పరిస్థితులు మాత్రం ఏర్పడ్డాయి పూర్వం జమీందారులు ఉంటారు అనుకొనేవాళ్ళం కాని యిప్పుడు అధికార పదవులలో సమితి ప్రెసిడెంట్లు జమీందారులులాగా తయారు అవుతున్నారని చెప్పడానికి ఏమాత్రం సందేహించడంలేదు. ఎందుకంటె— ప్రాథమిక విద్య కుంటుపడిపోయింది. ఏ రకమైన పరిస్థితిలో ఏ రోజున వ్యవహారాలలో include అయిపోతామో, ఏమి జరిగిపోతోందోనని వాళ్ళు చేతులు నలుపుతూ ప్రెసిడెంటుల దగ్గర దండం పెట్టడానికి తయారు అవుతున్నటువంటి ఉపాధ్యాయులుగా ఉన్నారు తప్ప విద్యను పోషించడానికి కావలసిన పరిస్థితులు తక్కువగా ఉన్నాయి అందుచేత పంచాయితీలకు grants యివ్వదలచుకుంటే సరాసరి పంచాయితీలకు ఆ జనాభాను బట్టి, ఆ జనాభా ప్రాతిపదిక మీద ఆయా గ్రామాలకు state aid యివ్వండి. ఇప్పుడు సమితులు చేసేపని ఏమి కన్పించడం లేదు. ఉపాధ్యాయులకు జీతాలు యివ్వలేని పరిస్థితులు ఉన్నాయి ఇక పోతే పోలీసు వ్యవహారాలలో కూడ సమితి ప్రెసిడెంట్లు పాల్గొని చిందరవందర చేస్తున్నవి కాబట్టి సమితులు యిప్పుడు ఉన్నస్థాయినుంచి తగ్గించివేసి దానిని పూర్తిగా abolish చేసి ప్రభుత్వం యివ్వదలచుకొన్న ఏ grant అయినా సరాసరి

పంచాయితీలకు యిచ్చి ఆ రకంగా కార్యక్రమాన్ని నిర్వహించడం చాల ఉత్తమమైన పని అని నేను చెపుతున్నాను అదే విధంగా land revenue లో కొంత భాగాన్ని పంచాయితీలకు కేటాయించాలని కూడ నేను మనవి చేస్తున్నాను.

శ్రీ జి. వెంకటేశం (కుప్పం) :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ budget ను వ్యతిరేకిస్తున్నాను వారు యిచ్చిన ప్రసంగంలో ఈ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు అయి ఎక్కువగా ఆహార ఉత్పత్తి జరిగిందని తెలిపినారు ఆహారోత్పత్తి జరిగిందనడంలో సందేహం లేదు. ఈ రోజు మన రాష్ట్రంలో చక్కెర ఉత్పత్తి ఎంత పెరిగినా మన పరిస్థితులు ఎలా ఉన్నాయో ఎప్పుడైనా గమనించారా? మొన్న మొన్ననే విన్నాను వి. బి. రాజుగారు ఏమి ఆంధ్ర రాష్ట్రంలో చక్కెర లేక చచ్చిపోతున్నారు యివ్వండి అంటే No You please don't ask అన్నారట మళ్ళీ వి. బి. రాజు హైదరాబాద్ రావడంతోనే Mr Raju, You please send rice అనడంతోనే మళ్ళీ కేంద్రానికి పంపించారు అని వార్త వినబడింది అది ఎంత వరకు నిజమో నాకు తెలియదు ఇలాంటి పరిస్థితిలో ఉన్నది మన యొక్క ఆహారోత్పత్తి, వాటి యొక్క పంపకం Community Development programmes అని పెట్టారు నడపడానికి Central Government డబ్బు యివ్వరేగు Stand still అయిపోయాయని ప్రభుత్వమే ఒప్పుకుంటున్నది. ఇది యిలా ఉండగా ఒక ప్రక్క retrenchment అని మరొక ప్రక్క యింకొక రాజుగారి committee report ప్రకారంగా జిల్లా అభివృద్ధి మండలాలు ఏర్పాటు చేయడం, వాటిలో Collectors కు post create చేయడం, యిది ఎంత వరకు సాధ్యమో, పైగా యిది ఏ శాఖలను నిర్వహిస్తుందో నాకు అర్థం కావడం లేదు Development Boards అయినా పెట్టండి లేదా Community Development programmes అయినా scrape out చేయాలి ఇప్పటికే dual system లో ప్రజలు చస్తున్నారు Loans అంటే Land Mortgage Banks అని లేక పంచాయితీ సమితులు అని లేక తాలూకా ఆఫీసులని తిరగలేకపోస్తూ ఉంటే యింకా ఈ board ఒకటి ఏర్పడితే ప్రజానీకంలో ఎంత ఆందోళన ఏర్పడుతుందో యోచించమని మనవిచేస్తున్నాను Agriculture లో విత్తనముల అభివృద్ధి Corporation పెట్టాలని ప్రభుత్వం యోచిస్తున్నది. ఇప్పుడు agriculture క్రింద ఎన్నో units పని చేస్తున్నాయి ఈ పొద్దు Rock block units, boring sets, tractors అన్నీ మూలబడి కూర్చున్నాయి. ఇంక corporations start చేసినంత మాత్రాన ఏ మాత్రం సక్రమంగా పని చేస్తున్నాయి? దీనిని కూడ నేను వ్యతిరేకిస్తున్నాను మేము గత సమావేశంలో కూడ తెలియజేశాము Agriculture develop చేయాలంటే ప్రత్యేకంగా crop survey చేయించండి. ఆయా ప్రాంతానికి తగిన అభివృద్ధి పథకాలను ఏర్పాటు చేయండి పంటల భీమా పథకాన్ని కూడ ఏర్పాటు చేస్తే తప్పని సరిగా గ్రామసీమలలో ఉండే రైతాంగానికి అనుకూలంగా ఉంటుందని కూడ పేర్కొన్నాము కాని అది ఏ మాత్రం కూడ గమనించకపోవడం చూస్తే చాల శోచనీయంగా ఉన్నది Agriculture development క్రింద pilot

project schemes యిచ్చారు అని central sponsered schemes అన్నారు కొద్ది మంది రైతులకు డబ్బు యిచ్చారు తరువాత centre ఒప్పుకోలేదనే అభిప్రాయంతో కాలువలన్నీ అట్లే పడి ఉన్నాయి దానిని పూర్తి చేయడానికి ప్రభుత్వం ఏ మాత్రం పూనుకోలేదు. Central Government డబ్బు యివ్వలేదు కాబట్టి ఆ scheme యింక మీకు రాదు అని ప్రభుత్వ అధికారులు తెలియజేస్తున్నారు. Irrigation side ఎన్నో కాలవలు డామ్‌లు కట్టినాము, చేస్తున్నాము అని reports ఉన్నాయి రాయలసీమలో మూలబడిన ప్రాంతాలను ముఖ్యంగా మా తాలూకా, Kibar Bolan pass కు ఎలా మార్గం ఉన్నదో అలాగ ఒక దారు రోడ్డులాగా ఆంధ్ర ప్రదేశ్‌తో సంబంధం ఉన్నటువంటి తాలూకా, మూడు ప్రక్కల యితర రాష్ట్రాలతో చుట్టబడినటువంటి తాలూకాలో ఏ అభివృద్ధి లేకపోతే కనీసం minor irrigation schemes అయినా remuneration point లేకుండా తీసుకోమని అంటే remuneration point చాలదు తీసుకోము అని త్రిప్పి కొడుతున్న పరిస్థితులలో ఆ తాలూకాలు ఎలా అభివృద్ధి అవుతాయో, దానిని సావధానంగా యోచించాలని తెలియజేస్తున్నాను. Electricity తో యితర రాష్ట్రాలు అభివృద్ధి చెంది, ఏ remuneration point లేకుండా —ముఖ్యంగా మద్రాసు రాష్ట్రంలో intensive agriculture scheme అని పెట్టి వాళ్ళు ప్రతి జిల్లాను develop చేస్తూ ఉంటే, మన వాళ్ళు నువ్వు డబ్బు కడితే electricity యిస్తాము లేకపోతే నీవు చావు నాకు సంబంధం లేదు అని ఎవరు డబ్బు యిస్తే వారికి యిచ్చే పరిస్థితిలో ఉంటే ఎప్పుడు మన ప్రజలకు మనం ఆశించిన ఫలితాలను చేకూర్చుకోగలం? అన్నమో రామచంద్రా అని చస్తూ ఉంటే అటువంటి వానికి దానం చేయవలెగాని అటువంటి వానికి priority యివ్వాలి గాని scheme కు డబ్బు కట్టే వ్యక్తికే మనం యిస్తే ఈ వెనుకబడిన తాలూకాలు ఎప్పుడు అభివృద్ధి చెందుతాయో యోచించవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. Mining విషయం ఉన్నది రాయలసీమలో చాలమటుకు ఖనిజ సంపద ఉన్నది దీనికి comprehensive గా geological survey చేస్తే మన రాష్ట్రానికి కావలసినటువంటి ఆర్థికాభివృద్ధి ఒనగూడే అవకాశాలు ఉన్నాయి. దానిని చేపట్టకుండా చాల వెనకబడిన పరిస్థితిలో పడ్డాము. దానిని వెంటనే చేయించవలసిందిగా కోరుతున్నాను. Education లో three language farmula చేపట్టి 7 సంవత్సరములు అయింది అన్నారు అవి ఏ మాత్రం జరుగుతున్నాయి అటు ఏకోపాధ్యాయ school లో వారు పాలపొడి పోస్తారా, పాఠే పంచి పెడతారా లేక మూడవ తరగతి నుంచి ఇంగ్లీషు చెప్పుతారా 5 వ తరగతి నుంచి హిందీ చెప్పుదురా? అన్నిటికీ మేము ఒప్పుకుంటాము. Yes అని చెప్పే పాలసీలు ఉండే దానికంటే —ఒక చిన్న మనవి చేయదలచుకొన్నాను రేపటి సంవత్సరం నుంచి 5 వ తరగతి వరకు తెలుగు, 6 వ తరగతి నుంచి ఇంగ్లీషు, 8 వ తరగతి నుంచి హిందీని ప్రవేశపట్టేటట్లుగా syllabus ను మార్చాలని ప్రత్యేకంగా మీ ద్వారా మనవి చేస్తున్నాను. 69 సంవత్సరం నుంచి కొంత syllabus change చేస్తున్నారు. P. U. C. రెండు సంవత్సరాలు, B. A. మూడు సంవత్సరాలు అని ఇది ఎలా

ఉన్నది అంటే వెనకటి రాజు Delhi to Devagiri, Devagiri to Delhi అన్నారు ఆరీతిగా ఇన్ని రోజులు దేవగిరిలో ఉన్నాము మళ్ళీ ఢిల్లీ పోతున్నాము ఈ పరిస్థితిని కూడ సానుకూలంగా చూడాలని కోరుతున్నాను. Land Mortgage Banks లో అప్పు మామూలు రైతులకు పుట్టడం లేదు Land Mortgage Bank ద్వారా అప్పులు యివ్వడానికి రు. 2 కోట్లు యిచ్చారట అది ఎందుకు Land Mortgage Bank కు యివ్వాలి అసలే ఖర్చు పెట్టలేని పరిస్థితిలో ఉన్నాము దానిని Electricity Board కు యివ్వవలసిందిగా కోరుతున్నాను. Social Welfare క్రింద oldage pensions యిచ్చారు ఈ విషయాన్ని చాల చింతతో చెప్పాల్సివస్తున్నది. ఏ స్కీము అయినా సరే yes అనడం Ours is the more or less sodagas temperment సోడా కొడితే gas ఎలా బస్ అని వస్తుందో ఆరీతిగా schemes పెట్టేయడం, మళ్ళీ డబ్బు లేదు అని చంపివేయడం ఈ పరిస్థితులలో—ఆ ముసలి వాళ్ళకు యివ్వవలసిన డబ్బు సకాలంలో యివ్వకుండా వాళ్ళను ఏడిపించే పరిస్థితిలో పడ్డాము ఇక, యిళ్లు కట్టుకొనడానికి వంద రూపాయిలు యిస్తామన్నారు దానికి ఒక సలహా యిస్తాను డబ్బుగాకుండా, వారికి వస్తురూపంలో, యాస్ బెస్టాస్, జింక్ షీట్స్ యివ్వవలసిందిగా నేను ప్రభుత్వానికి మనవి జేస్తున్నాను అడవులలో ఆవులను ఉచితంగా మేపుకొనడానికి అవకాశం యిచ్చామన్నారు ఈనాడు మన రాష్ట్రంలో 60 లక్షల మేకలు వున్నవి ఇప్పుడు ఒక్కొక్క దానికి 5 రూపాయిల చొప్పున ఎన్నో కోట్ల రూపాయిలు లంచంగా ప్రభుత్వానికి చెల్లిస్తున్నారు. దానివలన వారెంతో యిబ్బందులకు గురి అవుతున్నారు. మేకలు ప్రవేశించి నందువలన అడవులేమీ పాడైపోవు ప్రత్యేకంగా వీటిపైన ఆధారపడిన మారైతాంగానికి సహాయపడవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను

శ్రీ కె లక్ష్మీనరసింహారావు (జగిత్యాల) :—అధ్యక్షా, అయిదు సంవత్స రాల నుండీ నేనీ బడ్జెటును చూస్తూన్నా. వీటిపై వచ్చే ప్రసంగాలను. వింటున్నాను. కొత్తదనం ఏమీ కనిపించడంలేదు కొత్తదనం అంటే—revenue expenditure ఇందులో పెరగడం, capital expenditure తగ్గడం యీ రెండు సంవత్సరాలనుండీ కనబడుతున్నది. రానురాను capital expenditure తగ్గిపోతున్న యీ బడ్జెట్లు developing economy కి ప్రాతినిధ్యం వహిస్తాయా ? లేక మనకింక capital expenditure అవసరం లేకుండా పోతున్నదా అనుకోవలసివస్తున్నది అందు వలన, బడ్జెటుపై యిటువైపు నుండి చేసే ప్రసంగాలనుకూడా కొంత విని దీనిని సంస్కరించడానికి ప్రయత్నిస్తే బాగుంటుందని మనవి జేస్తున్నాను.

దేశంలో ప్రస్తుతమున్న పరిస్థితులను చూస్తుంటే దేశంలో ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిస్థితులు దినదినం దిగజారిపోతున్న వేగాని, అభివృద్ధి అవుతున్నట్లుగా మనకు కనబడడంలేదు. భాష, యితర సమస్యలనేకం యీనాడు తలెత్తి దేశాన్ని తికమకపరుస్తున్నవి ఈనాడు students స్కూల్సుకు వెళ్లే దినాలకంటే స్ట్రయిక్ చేస్తున్న దినాలే ఎక్కువగా వున్నవి ఉద్యోగులు, కార్మికులు స్ట్రయిక్స్ చేస్తున్నారు స్ట్రయిక్ చెయ్యని వారులేరు నిరుద్యోగ సమస్య తాండ విస్తున్నది ఇంజనీరింగు కళాశాలల నుండి వస్తున్నారు, వారికి వుద్యోగాలులేవు

ఇతర కళాశాలల నుండి వస్తున్నారు. వారికి ఉద్యోగాలు లేవు. అలాగే మెట్రిక్యులేషన్ pass అయివచ్చేవారు, నాన్ మెట్రిక్యులేట్స్ వున్నారు. ఇట్లా కొన్ని లక్షల మంది నిరుద్యోగులుగా బజారులో వుంటే యిది సంక్షోభానికి దారితీయక దేనికి దారితీస్తుందో కాస్త ఆలోచించవలసివున్నది. ఈ నాడు దేశంలో శివసేనలు, గోపాలసేనలు, కర్షకసేనలు, యితర సేనలు బయలుదేరుతున్నవి. దేశంలో అశాంతి వ్యాపిస్తున్నది. దీనికి మూలకారణమేమిటో ఆలోచించవలసి వున్నది. దీనిలో ఎక్కువ బాధ్యత ప్రభుత్వానిది. లేదనడానికి వీల్లేదు. భాషా సమస్య చూడండి — అక్కడ ఒక రిజల్యూషన్ adopt చేశారు. తరువాత గందరగోళం లేవగానే ప్రధానమంత్రి త్రిభాషా సూత్రంలో తమకు విశ్వాసం వున్నదన్నారు. అటువంటప్పుడు యింత తొందరపాటుతో ఎందుకు నిర్ణయం తీసుకోవలసి వచ్చిందని మనం అడగవలసివున్నది. అదేవిధమైన పరిస్థితిని మనం మొన్న యిక్కడ చూశాము. అది స్కూలు ఫీజుకు సంబంధించి. ఎందుకని తెలంగాణా ప్రాంతంలో స్కూలు ఫీజుపెంచే నిర్ణయం తీసుకోవలసి వచ్చింది. రభస జరగ్గానే తిరిగి తగ్గించారు. అంటే మనం దూరదృష్టితో ఆలోచించి పనిని చెయ్యడం లేదన్నమాట. దీనివలన దేశంలో ఎటువంటి ఆర్థిక పరిస్థితులు ఏర్పడుతున్నాయో గమనించారా? ఊరికే వారిపై నిందవేసికూడా లాభంలేదని మనవి జేస్తున్నాను. అందువలన, సరియైన నిర్ణయాలు, దూరదృష్టితో ఆలోచించి, చేసి అమలుజరపడం మంచిదని మనవి జేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు తమ ప్రసంగంలో డిస్ట్రిక్టు డెవలప్ మెంట్ బోర్డు విషయంలో ఆశాజనకంగా మాట్లాడారు. కానీ అక్కడ ఏమి చెయ్యడానికి డబ్బులేదనే విషయం మనం గుర్తుంచుకోవాలి. ఈ నాడు పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులు పూర్తిగా పొలిటికల్ బాడీస్‌గా తయారైనవి. అవి రాష్ట్రాభ్యుదయానికి ఏ విధంగానూ వుపయోగపడడం లేదని శాసన సభ్యులందరూ అభిప్రాయపడుతున్నప్పుడు యింకా ఆ దండుగమారు సంస్థలను అక్కడ ఎందుకు వుంచడమో నాకు అర్థం కావడంలేదు. కొంతమంది మనకు కావలసిన వారిని పోషించడానికి, ఉద్యోగాలు చూపించడానికి తాపత్రయపడడంకంటే దేశం సౌఖ్యం అభివృద్ధికి ఆటంకంగా వున్న యీ సంస్థలను తీసివేయడం మంచిది. లాల్ బహాదూర్ శాస్త్రి గారు ప్రధానమంత్రి కాగానే అక్కడి జీపుల విషయంలో నిర్ణయం తీసుకుంటూంటే వత్తిడి తీసుకువచ్చి ఆ నిర్ణయం ప్రకటించకుండా చేశారు. ఈ విధంగా ప్రజాస్వామ్యం నడుస్తున్నప్పుడు దేశం ఎట్లా ముందుకు వెడుతుందో అర్థం కావడంలేదు. ఇంక పోచంపాడు విషయం వున్నది. గత రెండు సంవత్సరాలుగా రిప్రజెంట్ చేస్తున్నాం. తెలంగాణాలో యిది ముఖ్యమైన ప్రాజెక్టు. పోయిన సంవత్సరం కోటి 60 లక్షలు కేటాయించారు. రివైజ్ చేసింది కోటి 60 లక్షలు. ఈ సంవత్సరం 3 కోట్లు కేటాయించాము అంటున్నారు. అయితే గత సంవత్సరం ఒక ప్రశ్న సందర్భంలో వారేమన్నారంటే — 4 వ ప్రణాళిక చివరలోగా 25 కోట్ల రూపాయలు వరకు ఖర్చుచేసి, రెండు లక్షల ఎకరాలకుపైగా నీరుయిస్తామనిఅన్నారు. కాని యీనాడు దానికి 3 కోట్ల రూపాయలు కేటాయించారంటే — 25 కోట్లలో 15 — 20 కోట్లు వచ్చే రెండు సంవత్సరాలలో ఎట్లా ఖర్చు చేయగలుగు

తారు ? ఇంజనీర్సు అందరినీ తీసేసి — ఇక్కడ అన్నిటిమీద తిరుపతి క్షవరం చేసినట్లు చేయడం కంటె పది కోట్ల రూపాయలు పోచంపాడులో పెట్టి ఇంజనీర్సు అందరికీ అక్కడే పని కల్పించి, హ్యూమన్ ప్రాబ్లెమ్ సాల్వ్ చేసి, భూమి సేద్యం చేయడానికి ప్రయత్నం చేస్తే అదే సరైనవిధానం కాదా? ఈ సంవత్సరం 3 కోట్లకు బదులు 5 కోట్లు అయినా పెట్టవలసివుండె. తెలంగాణా నిధులు మూడవ ప్లానులో 25 కోట్ల కంటె ఎక్కువ సర్ప్లసెస్‌గా వున్నాయని ఒప్పుకుంటున్నప్పుడు — తెలంగాణా నిధులనుంచి ఒక కోటి రూపాయలు ఎలక్ట్రిసిటీకి, ఇంకొక కోటి ఎనభై లక్షలు యింకొక దానికి యిస్తున్నాము అంటే తక్కినది యిచ్చేది ఎప్పుడు ? అదంతా లోనుఅక్కౌంటులో వుండవలసిందేనా ? 69 లో రీజినల్ కమిటీ పోతుందేమోనని వాసుదేవరావుగారు అంటున్నారు. అదే నిజమైతే, 25 కోట్లో, 30 కోట్లో, 50 కోట్లో ఎంతో తెలంగాణాకు వచ్చే వీలులేదని అనుకోవచ్చుకదా వ్యవసాయదారుల గురించి ఎన్నో మాటలు మాట్లాడుతూ వుంటాము — ఇప్పుడే ఒక సభ్యులు కాష్ క్రాప్స్ ధరలు పడిపోతున్నదానిని సమర్థించడానికి ప్రయత్నం చేశారు. పంటలు ఎక్కువ అయినప్పుడు ధరలు తగ్గుతాయన్నారు. కాని, పంట ఎక్కువయి కాదు, అవతల మనం మార్కెట్సు వదలుకుంటున్నాము, మిర్చి సిలోనుకు పోయేది, ఇప్పుడు అక్కడవారు తీసుకోవడం లేదు. ఆ మార్కెట్టుకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం యింకొక మార్కెట్టుకు ప్రయత్నం చేయలేదు. సిలోను మార్కెట్టు పోకుండా చూచుకోలేదు. అమెరికా నుంచి వచ్చే నూనెలు ఆపక — ఇక్కడ నూనె దొరకగాకూడ అమెరికానుంచి తెచ్చుకుంటున్నాము. దానివల్ల ఇక్కడ నూనెకు, వేరుసెనగకు ధరలు తగ్గుతున్నాయి. దీనికి కంట్రోలు చేసే పరిస్థితి లేదా ? అక్కడ నుంచి తెచ్చుకొని ఇక్కడ పరిస్థితులు క్షీణించిపోయి, వేరుసెనగ, నువ్వులు, మిరప — అన్నిటి ధరలు పడిపోయి దివాళా తీసి అప్పులపాలయ్యే పరిస్థితి వస్తే వ్యవసాయం ఏమిఅభివృద్ధి చేసినదో ఆలోచించవలసిన అవసరం వుంది. సివిలు సప్లయిల మంత్రిగారు పక్కలు కూడ — కో ఆపరేటివ్స్ లాభం పొందుతున్నాయని వాటిని తీసి ఫుడ్ కార్పొరేషన్‌కు అప్పగిస్తున్నాము అంటున్నారు. ఫుడ్ కార్పొరేషనువారు 40 కో 50 కో కొని ఓవర్ హెడ్ ఛార్జస్ 15, 16, 20 వేసుకొని 75 వరకు ధరచేసి, రైతులకు ఎప్పుడు కోరికే ధర రాకుండా, రైతులకు మెయిజ్ పండించడానికి ఉత్సాహం లేకుండా చేయడానికి పనికి వస్తుంది. ఎలక్ట్రిసిటీ — 20 వేల బావులు యిచ్చారు. అది బాగానే ఉంది. సంతృప్తి ప్రకటించారు, కాని ఆదాయంలో ఎంత భాగం రేటు వున్నదో. ఎక్కువ ఆదాయం ఏమి వచ్చింది ? నూతనంగా ఉత్పత్తి శక్తి ఎక్కువఅయి, కనక్షన్సు యిచ్చినందువల్ల ఎంతఎక్కువ వచ్చిందినేది చూపించలేదు. జనరేషన్ — పవర్ — ఎక్కువ అయినప్పుడు చౌకధరలకు రైతులకు సప్లయి చేసే బదులు రేట్సు ఎక్కువ చేస్తే రైతులకు సహాయంచేసినవారం ఎట్లా అవుతాము ? కోటయ్యగారు సర్టిఫికేట్సు విషయంలో చెప్పినదానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. 800 రు. లు ఆదాయం అని సర్టిఫికేటుకోసం మా దగ్గర కూడ చాల మంది వచ్చి బాధిస్తూ వుంటారు అది తప్పు అని తెలిసినాకూడ మొగమాటమునకైనా అప్పుడప్పుడు సంతకం పెట్టవలసి వుంటుంది. ఇటువంటివన్ని

తీసేసి న్యాయంగా, సక్రమంగా నడవడానికి ప్రయత్నంచేయాలని మనవి చేస్తూ, సమయంలేక ఇంతటితో, కృతజ్ఞతలు చెబుతూ విరమిస్తున్నాను.

శ్రీ పి గున్నయ్య —అధ్యక్షా, చాలా ఆనందంగా వుంది యీ బడ్జెటు. గ్రామ లెవెలులో ప్రజానీకానికి యిచ్చిన ధనం సద్వినియోగం చేయడానికి యీ మధ్యన డెవలప్‌మెంటు కమిటీలు వేశారు ఇక్కడ 17 మంది మంత్రులు వున్నారు. కాని ప్రతిజిల్లాలోను 20 మంది మంత్రులు వున్నారు. జిల్లాపరిషత్తు చైర్మన్, జిల్లా కలెక్టరు, జిల్లా పరిషత్తు చైర్మన్‌కు సిగరెట్లు అందివ్వడంలోను, రెండు కోడి పెట్లను తేవడంలోని దగ్గరవారని ఇద్దరని కో-ఆప్టు చేసుకున్నారు ఇక్కడ యిచ్చిన డబ్బంతా కోడిపెట్లక్రింద వెళ్లిపోతోంది మా జిల్లాకు సంబంధించినంతవరకు కరువు అని 20 కోట్ల 10 లక్షలు గవర్నమెంటువారు సానుభూతితో యిచ్చారు కరువు ప్రాంతాలలో నీరు కూడ లేక, పశువులకు గడ్డి లేక యిబ్బంది పడుతుంటే యీ డబ్బు బాగా మస్తుగా పండిన గ్రామాలకే పంచుకుంటున్నారు ఇదేమి ధర్మంగావుందో ఆలోచించమని కోరుతున్నాను ఆ డెవలప్‌మెంటు కమిటీలలో ఎం ఎల్. ఏలు కూడ వుండాలి కలెక్టరు, జిల్లాపరిషత్తు చైర్మన్, గవర్నమెంటు మొగమాటం వున్నవారని యింకెవరైనా వేసినా, శాసన సభ్యుడు లేని డెవలప్‌మెంటు కమిటీ వివాహం లేని * * వుంటుంది

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ —గున్నయ్యగారూ, అది బాగుండదేమో.

శ్రీ పి. గున్నయ్య —అయితే అది విత్‌డ్రా చేసుకుంటున్నాను

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —ఆ మాట వారు విత్‌డ్రా చేసుకున్నారు

శ్రీ పి. గున్నయ్య —దానిని గురించి బడ్జెటులో ఏమి కూడ చేర్చలేదు సెంట్రలు గవర్నమెంటువారు అనుమతి యిస్తే ఏదైనా చేస్తాము అంటున్నారు. ఇండియా మొత్తం మీద 20 రాష్ట్రాలు వున్నాయి అన్ని రాష్ట్రాలకంటె మన ముఖ్యమంత్రిగారికి సెంటరులో హెచ్చుబలం ఏర్పడింది ఈ బలాన్ని ఉపయోగించి వంశధార, పోచంపాడు, నాగార్జునసాగర్ వెంటనే చేయడానికి, సెంట్రలు గవర్నమెంటు తీసుకోడానికి గట్టి ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను ఈ పంచవర్ష ప్రణాళిక మొదట 57 కోట్ల రు లు అని ప్రకటన అయింది, ఇప్పుడు 37 కోట్లకు దిగింది వారితో దెబ్బలాడక, గ్రామాలలో పేదవారిమీద పన్నువేసి మేము గ్రామాలకు వెళ్లకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. చాల సంతోషం కొంత మంది సభ్యులు యీ ప్రొహిబిషను తీసేయాలంటున్నారు. నా ఏరియాలోనే 49 దుకాణాలు వున్నాయి. నా దగ్గర లిస్టు కూడ వున్నది అయితే, ఇది మంచిది కాదని నేను ప్రచారం చేస్తున్నాను. త్రాగితే అనర్థకాలు వస్తాయని మానిపిస్తున్నాను. హరిజనులు యీ నాడు పెళ్ళి చేసుకుంటే కల్లుక్రింద డబ్బు యివ్వక్కరలేదు. ఇదివరకు కల్లుక్రిందే వంద రూపాయలు అయిపోయేది ప్రొహిబిషను వున్నందువల్ల ఇప్పుడు కల్లు త్రాగడంలేదు, పెద్దవారు నా వంటి వారు మాత్రమే త్రాగుతున్నారు సామాన్యులెవ్వరూ త్రాగడం లేదు

ప్రొహిబిషను తీసేయమనడం మంచిది కాదు. కోటీశ్వరులు, లక్షాధికారులు, భూస్వాములు వున్నారు ఆదాయం పన్ను వంటిది వేసి, దేశ సౌభాగ్యానికి కావలసిన ప్రయత్నం చేయాలి శ్రీకాకుళం జిల్లాలో గత సంవత్సరం పంట పోయింది మూడు తాలూకాలలో — చీపురుపల్లి టెక్కలి, నరసన్నపేట, బొబ్బిలి, తాలూకాలలో పాతపట్నంలో 3-4 కోట్ల రూపాయలు నష్ట పోయింది. అంత నష్టపడితే 10 లక్షల రూపాయలు యిచ్చారు ఇదేమి ధర్మము ? మా జిల్లాకు కనీసం కోటి రూపాయలైనా యిచ్చి అన్నమో రామచంద్రా అనే పేదలకు సౌకర్యం కలిగించాలని, రైతులకు కావలసిన బావులు యివ్వాలని ప్రార్థిస్తున్నాను. 1952 నుండి నేను సభ్యుడుగా ఉన్నాను బడ్జెటులు జరుగుతున్నాయి. హరిజనులకు మద్రాసులో ఒక కోటి రూపాయాలు ఉండేది ఇప్పుడు నాలుగు కోట్లకు వచ్చింది సంతోషం. కాని ఆ డబ్బు దిగువన ఉన్న హరిజనులకు చేరడం లేదు ముఖ్యంగా సమితులు వచ్చినప్పటినుంచి, సమితులు అనే మొగలు సామ్రాజ్యాన్ని సృష్టించారు దానిని తీసివేసి జిల్లా పరిషత్తు లెవెలులో అయినా ఉంచి హరిజనుల భవిష్యత్తు నిర్ణయిస్తారని ప్రార్థిస్తున్నాను. హరిజనులకు ఉద్యోగాలు విషయంలో మొసలి కన్నీరు కారుస్తూంటారు జిల్లాలో 100 ఉద్యోగాలలో రెండు అయినా హరిజనులకు ఇవ్వడం కష్టం, సమితులలో అసలే లేదు. సమితులలోను జిల్లా పరిషత్తులలోను state level లోను అన్ని levels లోను హరిజనులకు 20 % రిజర్వేషను ఉండాలి, తినడానికి తిండిలేదు చెట్లక్రింద ఉంటున్నారు గత సంవత్సరం 13 లక్షలు రూపాయలు ఇచ్చారు ఈ సంవత్సరం 40 లక్షలు ఇచ్చారు అది చాలదు. మరొక 40 లక్షలైనా ఇచ్చి వారికి మేలు చేయాలని కోరుతున్నాను నివేశన స్థలాలు ఇచ్చినా ఇల్లు కట్టుకునేందుకుగాను ఒక్కొక్కరికి రు 250 లు ఇవ్వాలని అడిగితే ముఖ్య మంత్రిగారు రూ 100 లు చొప్పున ఇచ్చారు నా లాంటి వాడికి రూ 100లు సిగరెటు ఖర్చు అవుతుంది రూ. 100 లతో 100 వెదురుగడలు రావు. రూ 250లు అయినా ఇవ్వండి, లేకపోతె ఇదికూడా మానివేసినా సంతోషం రూ 250 చొప్పున ఇచ్చి వారి భవిష్యత్తును నిర్ణయిస్తారని ప్రార్థిస్తున్నాను ఒక State Offic r వెయ్యి రూపాయిలు జీతం తెచ్చుకొనే వాడు, పది మంది పిల్లలు గలవాడు రెండు మాసాలుగా ఇల్లు దొరకక బాధపడుతున్నాడు. రూ 250 లు ఇస్తానన్నా దొరకడంలేదు. పిల్లి పిల్లని పెట్టి త్రిప్పినట్లు పది ఇండ్లలో తిరుగుతున్నాడు. ఇండ్లకు సంబంధించి గౌరవనీయులైన మంత్రులను సెక్రటరీలను పదేపదే ప్రార్థించాను, రాజధాని నగరంలో కూడా అస్పృశ్యత ఉన్నదేమో అని నాకు అనుమానం ఉన్నది. ఇటువంటి పరిస్థితులలో హరిజనులు ఏ విధంగా ఉంటారు ముఖ్యమంత్రిగారు తప్పిస్తే హరిజన సభ్యులు ఏమైనాచెబితే కొంత మంది మంత్రులు లెక్క చేయారు 10,15 మంది శాసన సభ్యులు M L A క్వార్టర్సులో బియ్యం లేవని సంతకాలు పెట్టి ఇస్తే అందుకు సంబంధించిన మంత్రిగారు రాష్ట్ర లెవెలులోనే కాకుండా ఇండియా లెవెలులో మనిషి ఆయన-లక్ష్యపెట్టకుండా సమాధానం ఇవ్వలేదు అక్కడ బియ్యంలేవు, మాకు వెళ్ళేటప్పటికి భోజనం

ఉండదు. రొట్టెలుతిని బ్రతుకుతున్నాము ఇది ఎంత అన్యాయం. రూ 130 లు చొప్పున బ్లాకుమార్కెట్టులో తెచ్చి పెడుతున్నారు ఇటువంటివి చెప్పుకొంటే కూడా చాలా కష్టం గౌరవసభ్యులు నరసింగరావుగారు చెప్పారు—మంత్రివర్గ సభ్యులు tour వెళ్లినప్పుడు పేద ప్రజలుండే reserved constituency లను చూడా లని, అసలు వెళ్లడమే కష్టం 41 మంది హరిజన సభ్యులము ఉన్నాము గిరిజన సభ్యులము 11 మందిమి ఉన్నాము, 50 మంది కలిసి సంతకం పెడితే ముఖ్య మంత్రిగారయితే సానుభూతితో వింటున్నారు కాని మిగిలిన మంత్రులకు లెక్క లేదు పట్టిందని కూడా చెప్పరు. చాలా అన్యాయంగా ఉంది అందువల్ల చాలా నిరుత్సాహ పడుతున్నాము దాటేపు రెండు లక్షల ఎకరాల బంజరు భూములు పంచారు. ఆ భూమి 20 వేల మంది హరిజనులకు కూడా ముట్టదని నేను అనుకుంటున్నాను. ఒకవేళ ముట్టినా, పట్టా హరిజనుని పేర ఉంటుంది భుక్త స్వత్వం చేసుకుంటాడు. ఇటువంటి అన్యాయాలను అరికట్టాలని వినయ పూర్వకంగా ప్రార్థిస్తున్నాను

Sri P Venkatesan (Dharmavaram) —Speaker, Sir, I have to express my great disappointment as the Budget proposed by our Chief Minister is discouraging You know Sir, that we are on cross roads. Now the country is facing on one side frontier problem, on the other side food problem and also the language problem In Northern India, one after another, the non-Congress States are falling down and the President's rule is being enforced So there is no peace and amnesty in the country With regard to our State, I have to say that there is lot of dismay and disappointment When I say this, I have to refer to the unemployment problem in the State What about the fate of the agricultural demonstrators today? They are being appointed as Junior Telugu Pandits in the High Schools because they are not eligible to hold the Mathematics Classes and what about the plight of the present Engineers They are being appointed as L.D Cs in the taluk offices and other offices That is the plight and condition of our State With regard to the developmental activities, there is lot of discouragement With regard to electricty, I had high hopes atleast getting of prospective budget. But when I see the Budget, there is only Rs 3 crores allotted for rural electrification In this, it is mentioned that 30,000 pump sets are to be installed in villages But those 30,000 pump sets will be utilised only in the villages where there is electricity already But what about the villages which are to be electrified? In our District, there are villages which are far away from one to the other and our wells are far away from one to the other In such rural areas there is no remuneration. There is no proper rain-fal in our Anantapur District Such is the condition of our district Such backward places should be considered and electrification should be made on a relaxation system So, remuneration question should not be considered for Anantapur District as we are facing every year drought conditions The Government may plea that there are no funds to take up the scheme village-wise and take up extensively What about the Prohibition now? What is the condition of our Prohibition? It is encouraging corruption and lawlessness in the State So, why should you not scrap this Prohibition policy? With regard to allotments by the Centre, I have to say that we are

begging the Centre every year Why should you not ask the Centre on rightful lines? What are the maxims on which we have to ask? We have to stipulate some max ms and ask the Centre for our rightful claim From Rs 100 crores it has gone down to Rs 57 crores this year and next year it may go down to Rs 30 crores as mentioned in the newspaper So, we are afraid that the Centre may lessen allotment every year. It is mentioned in the Budget that to improve the districts industrially and agriculturally, developmental Council's are formed But no doubt the development is made with regard to making of 2 Collectors and one P A to Collector etc In that way it is developed But there are no developmental activities in the District When we approached the Collector and asked "What are the developmental steps taken?", he said "There are no funds for developmental activities What has to be done?" So, such is the position in the district activities With regard to the sinking of wells in Anantapur District, it is a rocky soil After one or two fathoms, we have to face rocks When our Revenue Minister visited our District, we requested him to supply drilling machines so that we can proceed with the sinking at lesser cost As the ryots are facing lot of difficulties in blasting the rocks, we have requested the Minister to supply the drilling machines I hope the Government will take necessary steps in the matter

Regarding Medical aid, with much regret, I have to state the deplorable conditions of the patients in taluk hospitals The patients are sleeping in varandahs as they are not being provided beds Our Dharmavaram hospital was provincialised 10 years back, but no pie was spent on exension of the hospital. No ward was constructed in the hospital Such is the condition With regard to supply of drugs, when I asked the Doctor, he said that only Rs 4,000 were allotted to the hospital For a taluk hospital, is Rs 4,000 enough? So, I request through the Speaker to supply enough drugs and see that some more quarters are constructed in our taluk headquarters hospital.

Regarding the plight of the Weavers nothing is mentioned in the Budget to ameliorate the conditions of the Weavers Weavers' Societies are now facing the crisis in our State There are lots of stocks and in the Budget nothing is mentioned with regard to allotment of share capital and loans The Reserve Bank, no doubt has promised to give loans to the Weavers' Societies But they are beyond the reach of the Weavers' Societies They are very stiff and no Society can be eligible to take loans from the Reserve Bank and with regard to Silk Societies, nothing is provided in the budget But to our surprise, in Sales Tax Bill, it is proposed to levy sales tax on Handloom, Pure Silk, etc They are not approaching the Government for any help Inspite of it, they want to levy tax on handlooms.

Lastly, I have to say with regard to corruption among teachers The present policy now in education is that class marks are to be considered at the time of the promotion in Secondary Grade Schools The Secondary Grade Teachers are having tuitions and giving more marks to the boys whereas poor boys are not able to engage tuitions and those inspite of getting pass marks in the annual examination, if

he gets less marks in the class, he is bound to be detained. So, such is the plight of poor boys, who cannot afford to have tuition with the class teachers. So, I request the Government not to consider the class marks at the time of promotion and to consider class marks only in such subjects where he fails. With these few words, I take my seat.

శ్రీ పి. మహేంద్రనాథ్ (అచ్చంపేట) :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు యీ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెటు ప్రతిపాదనలను నేను బలపరుస్తున్నాను. ఈ ప్రతిపాదనలలో ముఖ్యంగా చాలా కాలం నుంచి అసైనుమెంటు కార్యక్రమము ఆగిపోయి హరిజనులకు తదుపరి బీదప్రజలకు యిబ్బందికరంగా ఉన్న దానిని కొంతవరకు దూరము చేయడానికి యిటీవల సిబ్బందిని నియమించినందుకు గాను ప్రభుత్వాన్ని అభినందించుచున్నాను. ఇటీవల అంటే 23-6-67 నాడు జి. ఓ. 482 ను ప్రభుత్వము జారీచేసినారు. దీనిఫలితంగా మహబూబునగర్ జిల్లా, కర్నూలు జిల్లాలలో అసైనుమెంటు కార్యక్రమము నిషేధించడము జరిగింది. 50 యెకరాలుగాని అంతకుమించిఉన్న ప్రభుత్వభూమి విస్తీర్ణాన్ని శ్రీశైలం ప్రాజెక్టులో నిర్వాసులైన ప్రజలకు రిజర్వు చేయబోతున్నామన్నారు. వారు 10 సంవత్సరాలనుంచి, 20 సంవత్సరాలనుంచి సాగుచేస్తున్న హరిజనులు బీదప్రజలు యిదివరకు అమలులోఉన్న జి. ఓ. ను అనుసరించి పట్టాపొంది సర్వహక్కులు కలిగిఉన్నప్పటికి యీ జి. ఓ. మూలాన తీవ్రమైన నిరాశ, నిస్పృహ కల్పించబడినది. రెండవది యేఉద్దేశ్యముతో అయితే యీ ప్రత్యేక సిబ్బందిని ప్రభుత్వము నియమించడము జరిగిందో ఆ ఉద్దేశ్యము యీ జి. ఓ. ఫలితంగా నిష్ఫలము అయినది. అందువల్ల నేను ప్రభుత్వాన్ని కోరేది యేమిటంటే యెప్పుడో శ్రీశైలం ప్రాజెక్టు ననుసరించి నిర్వాసులు కాబోయే ప్రజలకు అవసరము అవుతుందేమోనని ఉద్దేశ్యముచేత యీ రిజర్వేషను చేయడము జరిగింది. చాలా కాలమునుంచి దున్నుతున్న భూములను రిజర్వుచేయడము న్యాయము కాదని జి. ఓ. ను రద్దుచేయవలసినదని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. విశాలాంధ్ర అవతరణకు పూర్వము తెలంగాణా ప్రభుత్వము వారు జి. ఓ. నంబరు 14 డేటెడ్ 8-11-54 ద్వారా కొన్ని ప్రత్యేక సదుపాయాలను భూమిలేని బీదప్రజలు సర్కారు భూమిని దున్నుకొనడానికి కల్పించినారు. తదుపరి 8-11-60 నాడు ప్రభుత్వము భూములను దున్నేప్రజానీకానికి వర్తించేటట్లు యీ జి. ఓ. ను సవరించవలసినదిగా 1964 వ సంవత్సరములో తెలంగాణా ప్రాంతీయ సమితి యేకగ్రీవంగా తీర్మానంచేసి ప్రభుత్వానికి పంపించినది. రెండు మూడు సంవత్సరాలు గడిచినప్పటికి ప్రాంతీయసమితిచేసిన యేకగ్రీవతీర్మానాన్ని యింతవరకు యీ ప్రభుతం ఆమోదించి ఆ జి. ఓ. ను సవరించినట్లులేదు. అందువల్ల నేను ప్రభుత్వాన్ని కోరేది యేమిటంటే కనీసము తెలంగాణా తీర్మానంమేరకైనా ఆ జి. ఓ. ను సవరించి బీదప్రజానీకానికి యీ రకమైన సదుపాయాలు కలిగించవలసినదని కోరుతున్నాను.

[Sri V Palavalli in the Chair]

నా నియోజక వర్గము మహబూబునగర్ జిల్లా అచ్చంపేట లో లింగాల, మున్ననూరు అనే ప్రాంతాలు ఏజన్సీ ప్రాంతాలుగా గుర్తించబడ్డాయి అక్కడ విముక్త జాతులు, అడవిజాతులు ఉన్నారు కొన్ని వేల యెకరాలభూమిని అడవిజాతుల సంక్షేమానికి రిజర్వు ఫారెస్టునుంచి హైదరాబాదు ప్రభుత్వకాలంలో తొలగించి ప్రత్యేకించినారు కాని ఆ పొలాలు యింతవరకు అక్కడ నివశించే అడవిజాతులవారికి విముక్తజాతుల వారికి పట్టాలు యివ్వబడలేదు 1962 వ సంవత్సరంలో శ్రీ సంజీవయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అక్కడ ప్రాంతాన్ని సందర్శించినప్పుడు ప్రత్యేక శ్రద్ధవహించి లింగాల ప్రాంతం 670 ఎకరాలు వారికి పట్టా మంజూరు చేయడం జరిగింది. కాని కలెక్టరు మంజూరు యిచ్చినా ఆ పట్టా సర్టిఫికెట్సు అయిదారు సంవత్సరాలు గడచినప్పటికి ప్రజానీకానికి అడవి జాతుల వారికి పంపిణి చేయలేదు పట్టాలు యిచ్చిన భూములను కూడ reserve forest లో చేర్చడానికి ప్రభుత్వ స్థాయిలో ప్రతిపాదనలు వున్నట్లు తెలుస్తున్నది అది నిజమైతే చాల అన్యాయమని మనవి చేస్తున్నాను. వారికి మంజూరు చేసిన 670 ఎకరాలకు పట్టాలు యిచ్చి పంపిణీ చేయాలని కోరుతున్నాను. పూర్వపు హైదరాబాదు ప్రభుత్వము అటవి జాతుల సంక్షేమము కొరకై మున్ననూరు, లింగాలలో ఏ భూములయితే reserve forest నుంచి తొలగించారో ఆ భూములను ప్రజలకు చెందునట్లు చూడాలని కోరుతున్నాను నైజాము నవాబు కాలములో లింగాలలో సెటిల్మెంట్ కమీషనరును ఒకరిని ఏర్పాటుచేసి tribal people వారి పిల్లలను విద్యావంతులను చేయడానికి అక్కడ ఒక ప్రత్యేకమైన స్కూల్సు, హాస్టలును ఏర్పాటు చేశారు. దానికి సంబంధించిన funds విద్యాశాఖకు అనుబంధముగా వుంచారు. Social Welfare Department, Tribal Welfare Department ఏర్పాటు అయినప్పటికి విద్యాశాఖ నుంచి ఈ శాఖాధికారులకు ఆ funds transfer కాలేదు. అక్కడి విద్యార్థులకు 11 రూపాయల కంటె ఎక్కువ ఆర్థిక సహాయము అందడం లేదు. అటవీ జాతుల, విముక్త జాతులకు చెందిన పిల్లలు నానా కష్టాలను ఎదుర్కొంటున్నారు కనుక ఈ hostel ను, వారికి సంబంధించిన స్కూలును Tribal Welfare Department కు transfer చేయాలని కోరుచున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాలో అచ్చంపేట తాలూకా చాల వెనుక బడిన ప్రాంతము. అచ్చంపేట తాలూకా కేంద్రము. ఆ తాలూకాలో ఒక్క గ్రామములో కూడ విద్యుద్దీకరణ జరగలేదు చుట్టుప్రక్కల గ్రామాలలో ఏ పద్ధతిలో విద్యుచ్ఛక్తిని యిచ్చారో అదే పద్ధతిలో విద్యుచ్ఛక్తిని supply చేయడానికి పూనుకోవాలని మనవి చేస్తున్నాను ఆ ప్రాంతములో రాకపోకల వసతులు లేవు మున్ననూరు నుంచి మహబూబ్‌నగర్ వరకు బస్సు సౌకర్యాలను అదనముగా ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను అచ్చంపేటలో subsidised hostel నడుపబడుతున్నది అందులో హరిజనుల, వెనుకబడిన జాతుల అటవిజాతులకు చెందిన పిల్లలు వున్నారు. గత సంవత్సరము నుంచి ఆ హాస్టలుకు అదనముగా యిచ్చే గ్రాంటును నిలిపివేయడము జరిగింది. ఎవరో కొందరు గాంధీ గారి సంప్రదాయములో

మిగిలిన వారిని ఈ జాతులకు సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో హాస్టల్సును నడుపుతున్నారు. అదనపు గ్రాంట్లను ఆపివేయడము వల్ల వారిలో నిరుత్సాహము ఏర్పడినది. ఇకముందు ఈ సంస్థలు మూసివేసే పరిస్థితులు ఏర్పడుతున్నవి. కనుక గత సంవత్సరము ఈ జిల్లాలో ఏయే hostels కి అదనపు గ్రాంటు ఇవ్వలేదో వెంటనే వారికి యిచ్చి కనీసము కొంత కాలమైన ఈ సంస్థలు నడిచేటట్లు చూడాలని కోరుతున్నాను. అట్లా చేయకపోతే ఎవరో కొంత సానుభూతితో నిర్వహించే కార్యక్రమాన్ని ఇకముందు నడవకుండా చేయాలని ప్రభుత్వమే ఆలోచించినట్లు నిర్ణయించుకోవలసి వస్తుంది. అందువల్ల దీనిని కొంత సానుభూతితో పరిశీలించాలని కోరుతున్నాను. మన్ననూరు, లింగాల గ్రామాలలో ఎన్నో చిన్న నీటి వనరులున్నవి. అవి అడవులలో వున్నవి. వాటిని పునర్నిర్మాణము చేస్తే ఆ ప్రాంతములో వున్న ఏజన్సీ ప్రజలు ఎంతో ఆర్థికముగా బాగుపడడానికి వీలుంటుంది. ఈ కార్యక్రమాలను వెంటనే చేపట్టాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ ఎ. రామిరెడ్డి (దుగ్గిరాల) — అధ్యక్షా, 4 వ జనరల్ ఎన్నికలు జరుపుకొన్న తరువాత 2 వ బడ్జెటును ప్రవేశ పెట్టుకొన్నాము. ఈ బడ్జెటును చూస్తూ వుంటే చాల నిరుత్సాహము కలుగుతున్నది. కాని ఈ రోజులలో ఇంతకంటె మంచి బడ్జెటును ప్రవేశ పెట్టలేమేమో. కాని economics, దేశములో వున్న పరిస్థితులు తెలిసిన వారికి అర్థమవుతుందేమో కాని మాబోటి వారికి ఆశాజనకముగా కన్పించడము లేదు. దేశములో అలజడి కల్గించే పరిస్థితులు కనుక చూస్తే ప్రజాస్వామ్య వ్యవస్థ ఏ విధంగా సమూలముగా నిర్మూలన చేయబడుతున్నది అర్థమవుతుంది. స్టేటు, సెంట్రల్, వీటికి వుండవలసిన అవినాభావ సంబంధము ఏమీ ఆశాజనకముగా కన్పించడములేదు. ఈమధ్య పార్లమెంటులో భాషా సమస్య మీద ఒక రిజల్యూషనును pass చేయడము, దానిమీద దేశము మొత్తము మీద ఆందోళన బయలుదేరి దానిని ప్రతిఘటించడము జరిగింది. నిన్న మొన్న ప్రధాన మంత్రి గారు ఇచ్చిన స్టేటుమెంటు ప్రకారము అపోజిషన్ పార్టీల లీడర్సును, రాష్ట్ర ముఖ్యమంత్రులను, పెద్దవారిని ఆ రోజున సంప్రదించి నిర్దుష్టమైన ఆలోచన చేసుకొన్నట్లయితే ఈ విధమైన ఆందోళన, విద్యార్థులలో అసంతృప్తి కల్గడము జరిగి వుండేది కాదు. 3 language formula ని ఆచరణ పద్ధతులలో రూపొందిస్తే ఈవిధమైన అలజడులు జరగడము, ఆస్తిపాస్తులకు నష్టము కల్గడము జరిగి వుండేది కాదు. అసలే డబ్బు లేని పరిస్థితులలో వీటిని replace చేసుకొనడము చాల కష్టమైన విషయము. అనేక విధాల తీరని నష్టాన్ని కేంద్ర ప్రభుత్వము మనకు కలుగ చేస్తున్నదని అనిపిస్తున్నది. Irrigation facilities కి కొన్ని రాష్ట్రాలకు సహాయము చేస్తున్నారు. కాని నాగార్జున సాగర్ ప్రాజక్టును కేంద్ర ప్రభుత్వమే take up చేయాలంటే చేయకుండా మన నెత్తి మీద వే రుద్ది. చిన్న నీటి వనరులను రాష్ట్రము కలుగ చేసుకొనే పరిస్థితి లేకుండా చేస్తున్నారు. ఉక్కు ఫ్యాక్టరీకి ఆందోళన జరిగింది. ముందు ఇస్తాము అన్నారు. తరువాత లేదు అన్నారు. దీనిలో కొంతమంది ప్రాణాలు పోగొట్టుకొనడం జరిగింది. అటువంటి విషయాలలో మనము mention చేసుకో

లేకుండా వున్నాము వ్యవసాయాభివృద్ధి కలిగిన ఆంధ్ర దేశములో మార్కెటింగ్ సొసైటీల యొక్క తీరుతెన్నులు చూస్తే చాల బాధ కలుగుతున్నది. డిస్ట్రిక్టు కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలలో చాల అవకతవకలు జరుగుతున్నవి కల్తీ ఎరువులను సరఫరా చేస్తున్న సొసైటీలు చాల వున్నవి. Private dealers supply చేయడానికి భయపడే ఈ రోజులలో గుత్త అధికారుల పెత్తనము క్రింద వున్న ఈ డిస్ట్రిక్టు కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలు మట్టితో కలిపిన కృత్రిమపు ఎరువులను సప్లయి చేయడము వల్ల రైతులు అనేక కష్టనష్టాలకు గురి అయి దేశ సంపదలకు, దేశ సౌభాగ్యానికి కావలసిన పంటను పండించలేక పోతున్నారని మనవి చేస్తున్నాను ఇటువంటి సొసైటీలపై నిఘా వేసి గవర్నమెంట్ చెక్ చేయిస్తు వుంటే గోడౌన్స్‌లో ఎంతో ఎరువు దొరుకుతుంది. అలా చేయించకపోతే రైతులకు తీరని అన్యాయం చేసినవారం అవుతాయి

ఇక గ్రామాలలో హాస్పిటల్ వుంటే డాక్టరు వుండడు, డాక్టరు వుంటే మెడిసిన్స్ వుండవు రైతుల నుండి మనం ఎన్నో రకాల పన్నును వసూలు చేస్తున్నాము కాని వారికి కావలసిన సహాయం అందచేయటం లేదు. ప్రభుత్వం మందుల కొరకు ఎక్కువ డబ్బు కేటాయించాలని కోరుతున్నాను గ్రామాలలో పంచదార ఎక్కువగా దొరకటంలేదు చీకటి బజారులో కిలో నాల్గు రూపాయలకు దొరుకుతున్నది కంట్రోలు పెట్టటంవల్ల ఈ అవస్థ వచ్చింది 40% ప్రైవేటుగా అమ్ముకొనే అవకాశం ఇవ్వటంవల్ల అంతా black market లోకి పోతున్నది ఎదో ఒక rate అందరకూ ఒకే rate fix చేస్తే బాగుంటుంది ప్రభుత్వం పంచదార గురించి తీవ్రంగా ఆలోచించి అందరికీ దొరికే ప్రయత్నాలు చేయాలని కోరుతున్నాను,

ఇక డ్రయినేజి ఫెసిలిటీస్ చూస్తే తెనాలి తాలూకాలో బాగా డెవలప్ అయిన ఏరియాలు కన్పించవచ్చు అక్కడ మురుగునీటి పారుదల సౌకర్యాలు చాలా అధ్వాన్నంగా వున్నాయి. ఆఫీసర్స్‌తో చెప్పాలంటే ఇన్‌ఫ్లుయన్స్ పీపుల్‌తో చెప్పించాలి కాని M L A లు చెప్పినా చేసే పరిస్థితి లేదు చిన్న కాల్వల పూడికకు 4, 5 వేల ఎస్టిమేషన్ పనికూడా చేయలేని దుస్థితిలో వున్నారు. ఇక్కడ అసెంబ్లీకి వచ్చి ప్రజలకు ఏమీ చేయలేకపోతున్నాము. కష్ట దశలో వచ్చామేమోనని బాధపడుతున్నాము.

ఇక R T C విషయం చూస్తే కండక్టర్ల క్లీనర్ల లెవెల్‌లో అక్రమాలు జరగటంలేదు. D V Cs పై లెవెల్‌లో వున్నవారే అనేక విధాల పీల్చి పిప్పి చేస్తున్నారు హైయ్యర్ అఫిషియల్స్ R T C సంస్థను బాగు చేయకపోతే మేలు జరగదు. ఈ నాడు కోపరేటివ్ సొసైటీలలో చాలా మంది మెంబర్స్‌గా చేరుతున్నారు కాని వారికి కావలసిన loans Central Bank మంజూరు చేయలేని పరిస్థితిలో వుంది కనుక వారికి కావలసిన credit facilities కలుగచేయాలని కోరుతున్నాను గుంటూరులో పోస్టు గ్రాడ్యుయేట్ centre open చేశారు. అదే University గా develop చేస్తారని ఆశిస్తున్నాను మా నియోజకవర్గంలో ఎకానమీవల్ల వేస్తూ వేస్తూవున్న రోడ్లు తారు వేసేసమయంలో

stop చేశారు. వారు వేయకపోతే రెండు నెలలుంటే ఎక్కువకాలం ఆ రోడ్డు వుండవు. లక్షా 25 వేలతో రోడ్డు వేసి 10 వేలు ఖర్చు చేసి తారు వేయకపోతే ఆ లక్షా 25 వేలు వృధా అయినట్లు అవుతుంది. కనుక ఆ రోడ్డుకు తారువేసే పని కూడా పూర్తి చేయాలని కోరుతున్నాను.

ఈ మధ్య రాష్ట్రంలో private colleges చాలా open చేస్తున్నారు. వారూ డబ్బుపెడుతున్నారు. గవర్నమెంటుకూడా అనేక విధాల సహాయం చేస్తున్నది. కాని లెక్చరర్స్‌ను appoint చేసే విషయం మేనేజిమెంటు వారు తమ ఇష్టంవచ్చినట్లుగా చేస్తున్నారు. ఏదోవిధంగా కాకా' పట్టి పాస్ అవుతున్నారు. తప్పవారికి teaching capacity లేదు. అటువంటి లెక్చరర్ల ఎప్పాయింట్‌మెంట్ విషయంలో గవర్నమెంటు శ్రద్ధతీసికొని 1st class లో pass అయినవారిని appoint చేస్తూ ప్రైవేటు కాలేజీల విషయంలో ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధచూపి పటిష్టం చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వి. రామారావు (విజయనగరం) —అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటు నిరుత్సాహంగా వుంది. ప్రణాళికలు వేయటం ప్రజాస్వామ్యంలో ప్రగతి సాధించటానికి ఒక కారణం. మన ప్రణాళికలు చూస్తే మాత్రం పేరాశతో వేసినట్లు కన్పిస్తున్నది. ప్రణాళికలు కేవలం డబ్బుతో పరిపూర్తికావు. ఇతరత్రా అన్ని రంగాలనుండి సహకారం కావాలి. అది ప్రభుత్వం ఆలోచించలేదనిపిస్తున్నది. ప్రణాళిక నుండి ప్రగతిని సాధించాలంటే ఇటు కార్మికుల నుండి, కర్షకులనుండి రైతులనుండి వర్తకులనుండి సహకారం వచ్చినప్పుడే సాధ్యం అవుతుంది. కాని ఈ ప్రణాళికలు రూపొందిన ధోరణి వారిలో నిరుత్సాహం కల్గించి సహకరించడానికి వారికి బుద్ధి పుట్టటం లేదు. రైతు తనకు కావలసిన ఎరువుల కోసం, నీటి వసతుల కోసం ఇతర సౌకర్యాల కోసం ప్రభుత్వం చుట్టూ అధికారుల చుట్టూ తిరిగితేకాని ఏమికూడటంలేదు. అందువల్ల తాను చేయవలసిన పనులు ఉత్సాహంగా చేయలేక పోతున్నాడు. ఈ దేశం నాది, ఏ ప్రగతి సాధించినా నాకు సంబంధించినదే అనే భావం ప్రజానీకంలో ఏర్పడకపోవటంవల్ల ప్రతివాడు ఏమిచేసినా స్వార్థంతో చేస్తున్నాడు తప్ప ప్రభుత్వానికి సహకరించటం లేదు. వ్యాపార రంగం చూస్తే పెట్టుబడి పెట్టగల్గినవాడు ప్రభుత్వాన్ని నమ్మలేకుండా వున్నాడు. డబ్బును ఇతర వాటిల్లో పెట్టటానికి సాహసించలేక పోతున్నాడు. కార్మికరంగంచూస్తే ప్రతివాడు ఆకలితో అలమటిస్తున్నాడు. అతను పెద్ద శ్రమకు తగిన ఫలితం దక్కటంలేదని నిరుత్సాహంగా గ్రాతురుతున్నాడు. మా జిల్లా ప్రతి విషయంలోనూ ఇతర జిల్లాల మీద ఆధారపడవలసి వస్తున్నది. విశాఖపట్టణం జిల్లా ఆహార పదార్థాలకు తూర్పు గోదావరి, శ్రీకాకుళం జిల్లాపై ఆధారపడవలసి వస్తున్నది. శ్రీకాకుళం జిల్లా మొదట నుండి మాకు సరాఫరా చేసే జిల్లా అయినప్పటిక గత సంవత్సరం ఎన్నో ఇక్కట్లుపడింది. పంటలుపోయాయి. అందువల్ల ఆ సహాయం లభించలేదు. తూర్పు గోదావరి జిల్లా మా విశాఖ జిల్లాకు సహాయం చేయగల్గిన అవకాశం వున్నప్పటికి రాజకీయ కారణాలవల్ల వారు సహాయం చేయుటంలేదు.

ఇతర జిల్లాలపై ఆహారానికి సంబంధించినంతవరకు ఆధారపడకుండా వ్యవసాయానికి మా జిల్లాలో కావలసిన పెట్టుబడి ఇచ్చి అక్కడ కావలసిన చిన్న చిన్న వనరులు ఏర్పాటుచేసి నదీ జలాల్లోని నీరు సముద్రంలో పడకుండా చెఱువులు త్రవ్వి ఏర్పాటు చేయాలని కోరుతున్నాను పంచాయితి లెవెల్‌లో కాని, సమితి లెవెల్‌లో కాని ఇచ్చే డబ్బు చాలా స్వల్పం ఆ డబ్బుతో అభివృద్ధి చేసుకోవటం వీలు కాని పరిస్థితిలో వుంది. యింకా industrial చూస్తే మాకు labour ఉన్నారు యీ industries పై దేశాలవారువచ్చి పెట్టుతున్నారుగా! మనవారు local గా నున్నవారు investment చేయడానికి యిష్టపడరు యీ labour sets రావడం వలన labour troubles వచ్చి industries నష్టపోవునేమో అన్న భయం వున్నందువల్ల local గా ఎవ్వరూ investment చేయుటంలేదు. పై రాష్ట్రాలవారు పెట్టిన industries కూడా యీ labour industries వల్ల కుంటుపడుతున్నాయి Labour అనేది కేవలం వ్యవసాయ రంగంపై ఆధారపడి వుండదు. వ్యాపార రంగంపై ఆధారపడినవారు ఉన్నారు పట్టణాలకు సంబంధించినంత వరకు దరిదాపు 22, లేక 23 వేలు జనాభా యీ labour పై ఆధారపడి వుంది ప్రభుత్వం యొక్క దృష్టి కూడా యీ వ్యాపారంపై పడింది దానిని సక్రమంగా నడవనివ్వక పోయినందువల్ల ప్రతి కార్మికుడు తనకు ఏవిధమైన అవకాశం దొరకనందువల్ల నిరుత్సాహపడి ప్రభుత్వాన్ని నిందుస్తున్నారు ఇక విద్యా రంగంలో చూస్తే విద్యాభివృద్ధిని పరిశీలిస్తే ప్రతి ఒక్కరు మనయొక్క స్థానాన్ని తెలుసుకోకుండా అడియాశలకు పోవడంవల్ల తనవిద్యార్థి ధర్మం మరచిపోయి లేనిపోని అల్లర్లను సృష్టిస్తున్నారు తమ బాధ్యతను నిర్వర్తించలేకపోతున్నారు ప్రత్యేకంగా మా side colleges ఉన్నయంటే రైతు బిడ్డలు మిగతా వృత్తులకు సంబంధించిన వారియొక్క బిడ్డలు కేవలం ఉద్యోగం కోసమే చదువుతున్నారు. తన యొక్క వృత్తి ధర్మాన్ని నెరవేర్చాలనే ఉద్దేశ్యం లేనందువల్ల ప్రతివారు ఉద్యోగం కోసం చదవడం వల్ల ప్రజానీకంలో నిరుద్యోగం పెరిగిపోతున్నది తరువాత అధ్యక్షా, విజయనగరం ప్రత్యేక జిల్లా కావాలని మేముకోరుతున్నాము. అనేక రకాలుగా అనేక విషయాలు చెప్పాము మా జిల్లా ఏర్పాటును గురించి ప్రభుత్వం యే విధమైన చర్యలు తీసుకొనలేదు విశాఖపట్టణం ముమ్మరంగా ప్రజానీకంతో కూడినది విజయనగరం దానిచుట్టూవున్న ప్రదేశాలు జిల్లా ఏర్పాటుకు అనువైన స్థలాలు గాని ప్రభుత్వం శ్రద్ధతీసుకొనడం లేదు యీ వికేంద్రీకరణ మూలంగా పరిపాలనా సౌలభ్యం లభించి కోర్టు విషయాలకు యింకా అధికార్ల పనులకు వేరే చోటికి పోవలసిన అవసరం వుండదు. యీ సమస్యా పరిష్కారానికి ప్రభుత్వం చర్య తీసుకోవాలని వినయ పూర్వకంగా ప్రార్థిస్తున్నాను. మాకు రాంపాదసాగర్ ప్రాజెక్టు వస్తుందనే వారు. దానికి ఒక పథకం వుండేది ఆప్రాజెక్టు మా జిల్లాకే కాకుండా 2 లేక 3 provinces కు ఉపకరిస్తుంది యీ ప్రణాళికలో కాకపోతే వచ్చే ప్రణాళికలోనైనా ప్రభుత్వం యీ ప్రాజెక్టు చేయగలిగినప్పుడు తూర్పుగోదావరి, శ్రీకాకుళం మొదలగు ప్రదేశాలపై బరువుతగ్గి మా జిల్లాకు చాలా ఉపకరించ

గలను కాబట్టి ప్రభుత్వం యీ ప్రాజెక్టుయందు అగు శ్రద్ధ తీసుకోవాలనికోరుతూ యింతటితో విరమిస్తున్నాను

శ్రీ కె సి శ్రీరంగయ్యశెట్టి (సింగనమల) —అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన బడ్జెటుకు బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్పదలచాను. యీ బడ్జెటు అంటెలచూ స్తే 'I love you how much you love me' అన్నట్లుగా వున్నది Electricity యిస్తామంటున్నారు నీవు ఎంత యిస్తావు అంటారు. పోనీ మేము 25 % యిస్తాగా, మీరు 25% యిస్తావా అని అడిగితే Reserve Bank వారు యిస్తారో లేదో State Bank వారు యిస్తారో లేదో తెలుసుకొని తరువాత మీకు electricity యిస్తాము అంటారు ఏం ప్రయోజనం వుంది అధ్యక్షా, కనీసం పంట పండించేందుకు రైతుకు electricity లేకపోతే చాలా కష్టంగా వుంటుంది. మాట మాట్లాడితే డబ్బు లేదంటారు ఎందుకులేదు. వుంది డబ్బు చాలావుంది. దానిని ఏ విధంగా సమకూర్చుకోవాలన్నదే అసలు విషయం పంచాయతీ సమితులు పెట్టారు. ఒక్కొక్క సమితిలో 20 మంది V L W.లు ఉన్నారు. ఒక్కొక్కరికి నెలకు 50 రూపాయలు జీతం యిస్తున్నారు సమితికి 3 వేలు రూపాయలు నెలకు అవుతుంది సంవత్సరంలో 36 వేలు రూపాయలు యీ V L W జీతాలకే అవుతుంది యింత జీతం యిస్తుంటే వారు చేస్తున్నది ఏమిటి? ఏమి పని చేస్తున్నారు. యింకా దీనికి తోడు D. A లు T A లు తీసుకొంటున్నారు యిటువంటి అనవసరపు ఖర్చులు తగ్గించితే దండిగా ఆదా వస్తుంది అటువంటి చేసేదానికి అవకాశాలు వున్నాయి పోతే యిక food grains విషయం చెప్పాలంటె చాలావుంది రైతు ధాన్యం పండిస్తున్నాడు సేద్యంచేసి పంటలు పండిస్తే ఆ ధాన్యాన్ని ప్రొక్యూర్ మెంటు వారు తీసుకొనిపోతారు. పల్లెలలో పెట్టిన యీ fair price shops లో చక్కెర గోధుమలు లేవంటారు. మైలో తీసుకుంటే తీసుకోండి లేకపోతే లేదు పొమ్మంటారు. రైతు తాను పండించే వస్తువు తాను తినడానికే లేకుండా పోతోంది అని చెప్పడానికి నాకు చాలా బాధగావుంది యిక యీ prohibition వుంది కస్తూరి దేవిగారు, గున్నయ్యగారు చెప్పారు కొట్లాట విషయం చెప్పారు వాస్తవమే జరుగుతున్నది. యిప్పుడు జరుగకుండా పోతున్నదా? త్రాగేవారు త్రాగుతూనే వున్నారు తిరిగేవారు తిరుగుతున్నారు. ఖర్చుపెట్టే వారు ఖర్చు పెట్టుతున్నారు ఈ డిపార్టు మెంటు మేసి బలిసి పోతున్నది. యిటువంటి డిపార్టుమెంటును తీసివేసి వీరిని defence లోకి తీసుకుంటె యీ బలిసినవారంతా డిఫెన్సులోకి ఉపయోగిస్తారని నా భావన, మనది ప్రజాస్వామ్యం dictatorship కాదు ఆ డిపార్టు మెంటు సక్రమంగా నడవనప్పుడు దానిని తీసివేసి ఆదాయాన్నివృద్ధి చేయడం అవసరం నా నియోజకవర్గంలో 192 పల్లెలు ఉన్నాయి వాటిలో కనీసం 10 పల్లెలకైనా electricity లేదంటె ఎంతో బాధ అనిపిస్తుంది. ప్రజలకు ఏ ముఖం చూపించాలనే భావన కలుగుతోంది. కనీసం రైతు పండించడానికి electricity యివ్వలేకపోయాం అంటే ఏమి చెప్పాలి అధ్యక్షా మాట్లాడితె డబ్బు లేదంటారు మే మెందుకు యం. యల్ ఏ. లు అయ్యాము? యిప్పుడు నాగసముద్రం ఫిర్కావుంది.

కనీసం water facility లేదు. Roads లేవు. మన్ను లేదు దుమ్ము లేదు రాళ్ళు మాత్రం వున్నాయి అధ్యక్షా (నవ్వులు) గుట్టలు ఉన్నాయి యిటువంటి పరిస్థితులలో మంత్రిగారిదగ్గరకు వచ్చి మా పరిస్థితులు ఇట్లా వున్నాయి అని మొరపెట్టుకుంటె ఏ మంత్రిగారికి నా నియోజకవర్గంలో తిరగడానికి అవకాశం లేకపోతోంది అధ్యక్షా ఏంచేస్తాం ? నా ఖర్మ. రాబీపంటకు నీళ్ళు కావాలంటె దొరకవు తుంగభద్ర high level canal Low canal అని రెండు వున్నాయి క్రొత్తగా తాడిపత్రి open అయింది దీనిలో 40 వేల ఎకరాలకు సరిపడిన నీళ్ళు వున్నాయి. కలెక్టరుగారు మరియు concerned department అంతా కూర్చొని discuss చేశాము తాడిపత్రి కెనాల్ లుండి కొంత నీరు మాకుకూడా యివ్వాలని అడిగాము మేమంతా ఒకబస్‌లో ముఖ్యమంత్రిగారికి, యింకా యితర మంత్రుల దగ్గరికిపెళ్ళి చెప్పాము పార్టీ మీటింగులోకూడా వాగ్దానం చేశారు. మంత్రిగారు ఒప్పుకున్నారు

శ్రీ టి నాగిరెడ్డి — పార్టీమీటింగు సంగతి యిక్కడ ఎందుకు ?

శ్రీ కె. సి శ్రీరంగయ్యశెట్టి —ఇంకొకటి అధ్యక్షా ! పోనీ వాళ్ళు నీళ్ళు ఇచ్చారుగదా ! దానిని అయినా సక్రమంగా పంపిణీ చేశారా అని అడుగుతున్నాను 45 వేల ఎకరాలకు నీళ్లు ఇస్తే, 25 వేల ఎకరాలకు కూడా నీళ్ళు పంపిణీ చేయలేదు ఎందుకు చేయలేదు అక్కడి ఉద్యోగస్తులందరూ ఒక group కి సంబంధించేన వాళ్లు, ఇంత దూరం వచ్చి మేము మొరపెట్టుకొన్నా మా మొర ఆలకించే నాథుడు లేడు. ఆ నీళ్లన్ని వృథా అయిపోయాయి. ఈ రోజు పుట్లూరు చెరువు తెగి, ఆ నీరంతా పెన్నలోకి పోతున్నాయి. ఏమి లాభం వచ్చింది. ఇంత మొరపెట్టుకున్న ఏమీ చేయకపోతే, ప్రజలకు మేము ఏమని సమాధానం చెప్పాలి ఇటువంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ప్రభుత్వం వారు, మంత్రివర్యులు, ఇటువంటి పరిస్థితులలో మేము చెప్పినది నిజమా ! లేక ఉద్యోగుల మాట నిజమా అని స్వయంగా పరిశీలించి చూడాలి.

అసెంబ్లీ జరుగుతుంది ప్రజలు ఏమైనా అంటారేమోనని ఈ మధ్యనే Revenue Minister గారు వచ్చారు ఎన్నో కోట్లు నష్టం వచ్చిందని చెప్పారు వాస్తవమే 10 కోట్లు నష్టం వస్తే 10 లక్షలు sanction చేస్తే, అది ఒక్క రోజు పనికి కూడా సరిపోతుందా అని అడుగుతున్నాను వెనుకబడిన ప్రాంతాల మీద దయలేకపోతె, Backward జిల్లాలు, backward గానే ఉండిపోవాలా ? ముందుకు పోవడానికి మార్గమే లేదా ? అటువంటి మార్గాలు కల్పించడానికి అవకాశమే లేదా ? అసలు మాకు మొగుడు లేడు మాకు మంత్రి అనేవాడు ఉంటే, ఆయనను పట్టుకొని ఊపేవాళ్లం అదే లోపమేమోనని మాకు అని పిస్తోంది

అధ్యక్షా ! Old Age Pensions చూస్తే - అవి sanction అవుతున్నా యన్నారు. కాని అవి వస్తూ వస్తూ మధ్యలో Post Office లలో నిల్చిపోయాయి, అక్కడికి పోయి విచారిస్తే Department లలో నిలిచిపోయాయని అంటున్నారు Department లలో విచారిస్తే, ప్రభుత్వంలోనే నిలిచి

పోయాయని అంటున్నారు దీన్ని గురించి ఇప్పటివరకు ఎవ్వరూ ఆలోచించ టమే లేదు మొన్న floods వచ్చినప్పుడు కొన్ని ఇండ్లు కూలిపోయాయి తక్షణం, స్వయంగా వచ్చి ప్రభుత్వానికి విన్నవించాం అప్పుడు రూ 50, 10, 20 ఆ ప్రకారంగా ఇచ్చారుగాని, కొంత మందికి అదికూడా ఇప్పటివరకు చేరలేదు ఆ ఇళ్ళు ఆ మాదిరిగానే వున్నాయి, ఆ బీద ప్రజలు అట్లాగే కష్టపడుతున్నారు ఎన్నిసార్లు కలెక్టరుగారికి మొర పెట్టుకొన్నా లాభం కలగటం లేదు అక్కడి Chairman గారు, వారిని కూర్చోమంటె కూర్చొంటాడు, లేవమంటే లేస్తాడు అంతకంటె ఏమీ చేయడు ఆయన "అరవ" వాడు క్రొత్తగా వచ్చాడు. తెలుగు సరిగా రాదు మేమంతా వచ్చి కలెక్టరు గారి పరిస్థితి, మంత్రిగారిక్కి చెబితే, మేము instructions ఇస్తాం అన్నారేగాని, ఇప్పటివరకు ఏమీ ఇవ్వలేదు ఒక్కసారి అయినా, ఆ area M L A ని తీసుకొని, ఆయన తిరిగితె, ఆ area పరిస్థితులు చెప్పుకోవడానికి అవకాశం ఉంటుంది కాని ఆ Chairman గారు ఎక్కడికి తీసుకుపోతే, అక్కడికి పోతారు మా పరిస్థితులు ఇట్లా ఉన్నాయి అధ్యక్షా ! నా నియోజకవర్గం చాలా వెనుకబడిన ప్రాంతం. ఆ విషయం నాగిరెడ్డిగారిక్కి బాగా తెలుసు అక్కడ Left, Right కమ్యూనిస్టులు కొట్లాడు కోవటం వలన, అదృష్టవశాత్తు నేను నెగ్గాను ఆ మర్యాదను కాపాడడానికి అయినా, కొన్ని మంచి పనులు నిర్వహించాలని కోరుతూ శలవు తీసు కొంటున్నాను

శ్రీ జి విష్ణుమూర్తి (చింతలపూడి) —అధ్యక్షా ! ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన Budget ను బలపరుస్తూ, కొన్ని విషయాలు మీకు మనవి చేయ దల్చుకొన్నాను Scheduled కులాలకు, scheduled జాతులకు, నివేశన స్థలాలకు సంబంధించి, క్రొత్తగా మార్పు చేసి, కొంత గ్రాంటుగా ఇస్తాం అని చెప్పారు విద్యలో P U C వరకు బాలికలకు ఉచిత విద్య, Higher Secondary వరకు బాలురకు ఉచిత విద్య అన్నారు. ఇవన్నీ పేద ప్రజా నీకానికి ఉపయోగపడేవిగానే ఉన్నాయి

ఇకపోతే, పశ్చిమ గోదావరి జిల్లాలో, మెట్ట తాలూకాలలో, ఈ Levy విషయంలో రైతాంగం చాలా ఆందోళన పడుతోందని ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చా పశ్చిమ గోదావరి జిల్లాలో మెట్ట ప్రాంతాలలో, ఈ ధాన్యపు అంచ నాలు September లో తయారు చేశారు. కాని అక్టోబరు, నవంబరు నెలలో వర్షాభావం వలన, సగం పంటలే పండినవి అందులో కూడా levy - ఎకరా నికి 4 quintals సేకరించాలని చెప్పారు అయితె పంటలు బాగా పండే delta area లో, తెనాలి, భీమవరం, గుడివాడ, అమలాపురం, రాజోలు మొదలైన ప్రాంతాలలో ఎకరానికి 20-25 బస్తాలు పండే చోట ఎకరానికి 4 quintals పెట్టి, ఒకే విధంగా మార్పు. పశ్చిమ గోదావరి జిల్లాలలో మెట్ట ప్రాంతాలు అయిన జగ్గయ్యపేట, తిరువూరు, నందిగామ, నూజివీడు, చింతలపూడి, ప్రగడ వరం, గోపాలపురం, కోయగూడెం, బుట్టాయగూడెం వగైరా ప్రదేశాలలో సంవత్సరానికి అర్ధ పంటలు పండే వాటికి కూడా

సమంగా, ఎకరానికి 4 Qunitals ఇవ్వమనటం వల్ల రైతులలో చాలా నిరుత్సాహం వచ్చింది. ఈ విషయం జిల్లా అధికారుల దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వానికి నివేదిస్తాం అన్నారు ఆ విధంగా నివేదికలు పంపారు అయితే, నా నియోజకవర్గంలో ఉండే, కామవరపు కోట రైతులంతా ఏకమై, ఈ ప్రభుత్వోద్యోగులు ఒత్తిడి భరించలేక High Court కి వెళ్ళి రక్షణ తెచ్చుకొని, కొంతవరకు ఉపశమనం చేసుకొన్నారని చెప్పడానికి నేను చాలా విచార పడుతున్నాను ఇటీవలనే levy విషయంలో రెవిన్యూ మంత్రిగార్ని కలుసుకొని మెట్ట ప్రాంతాలలో దీనిని వెంటనే ఆపుజేసి, విచారణచేయవలసిందని చెబితే, వారు దయతో అంగీకరించి Revenue Board కి, Collector గారికి ఉత్తర్వులు పంపిస్తాం అన్నారు ఆ order వెంటనే telegram ద్వారా అత్యవసరంగా పంపాలని కోరుతున్నాను మెట్టతాలుకాలలో రైతాంగం పరిస్థితి చాలా అల్లకల్లోలంగా ఉందన్నవిషయం ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తున్నాను ఇకపోతె, కృష్ణా, గోదావరి delta area లో మురుగు నీటి పథకాలు, చిరకాల పథకాలు గానే ఉండి పోయాయి ఇటీవలనే రాష్ట్ర నీటి పారుదల శాఖా మంత్రిగారు, కేంద్ర విద్యుచ్ఛక్తి, నీటి పారుదల శాఖా మంత్రిగారు, నానియోజకవర్గ ప్రధానస్థానమైనటువంటి చింతలపూడి దయచేసి, రైతు మహాసభలో మేము చెప్పిన వన్ని సానుభూతితో విని, ప్రణాళికాబద్ధంగా ఇవన్నీ చేస్తాం అని హామీ ఇచ్చారు దీనితో రైతులంతా చాలా ఉత్సాహంగా ఉన్నారు మిత్ర కమిటీ సూచనల ప్రకారంగా తమ్మిలేరుకు Top priority ఇవ్వాలి 40 ఏండ్ల క్రిందట, గాంధిగారు మా గ్రామం వచ్చినప్పుడు, కేంద్ర irrigation మంత్రిగారు, కాలేజిలో చదువుకొనె రోజులలోనె 40 ఏండ్ల క్రిందటనే ఈ తమ్మిలేరు విషయం విన్నివించాం ఎప్పుడడిగినా, మంత్రి వర్యులు Planning commission ఆమోదం కావాలని చెబుతూ వస్తున్నారు. నేను క్రొత్తగా ఎన్నికై వచ్చిన సభ్యుడిని. ఈ Planning Commission ఢిల్లీలో ఉంది దేశానికి ఏదో చేస్తుందనే స్థూలమైన అభిప్రాయం తప్ప నాకు పెద్దగా తెలియదు. కాని ఇప్పుడంత చూస్తే ఇది జాగుచేసే స్వభావం కలిగిన ప్రణాళికాగా ఉందని. ఇది రైతంగానికి నష్టం కలిగించె ప్రణాళికగా ఉందని చెప్పడానికి చాలా విచార పడుతున్నాను. తమ్మిలేరు ఎందుకు కట్టలేదంటే అది ప్రణాళిక సంఘం ఆమోదం పొందలేదని అంటున్నారు ప్రభుత్వ విధానంలో, ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేకపోవడం అనేది దురదృష్టమైన విషయం. ఇక అహార సమస్య తీరేది ఎట్లాగో నాకు అర్థం కావడం లేదు. తమ్మిలేరు Planning Commission యొక్క ఆమోదము పొందలేదు. సరే క్రిష్ణా, గోదావరి డెల్టాలో ఉన్నటువంటి బుడమేరు, బైనేరు, ఎర్ర కాల్వ, తమ్మిలేరు, నక్కలకాల్వ, పోలరాజు కాలవ, జిల్లేరు, గుండేరు, ఎనమదుర్రు. ఇవి స్వరాజ్యము వచ్చిన తరువాత, 20 ఏళ్లనుంచి ప్రణాళిక సంఘము ఆమోదము పొందలేదు అంటె, నేను ప్రభుత్వానికి వినయపూర్వకంగా మనవి చేసేది ఏమిటంటే, నాగార్జునసాగర్ తప్ప ఈ medium projects ఏవి ఆమోదించిందో చెపుతే మేము చాలా సంతోషిస్తాము. ఈ Planning Commission ఒక అడ్డంకిగా, ఒక పెనుభూతములాగానో, దయ్యములాగానో కనిపిస్తుంది ఈ

విషయంలో కేంద్ర ప్రభుత్వాని మనము గట్టిగా వత్తిడిచేసి చెప్పవలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను నాల్గవ ప్రణాళికలోనైనా తమ్మిలేరు డెల్టా area లో లక్షలాది టన్నుల ఆహార పంటలు పాడుచేసేటటువంటి ఆ తమ్మిలేరు 4 వ ప్రణాళికలోనైనా పూర్తి చేస్తారని, దానికి కావలసిన ఈ betterment levy ని 20 వేల ఎకరాలకు ఇవ్వడానికి రైతులు స్థూలంగా అంగీకరించినారని, తమ్మిలేరు కట్టినట్లయితే, ఏలూరు పట్టణానికి దెబ్బ తగలకుండా కొల్లేరులో 20 వేల ఎకరాలు రెండవ పంటకు పనికి వచ్చేటటువంటి అవకాశం ఉన్నది. వారు, మేము కలిసి క్రిష్ణా కలెక్టరు West Godavari collector కలిసి మేము ఒక సమాలోచనచేసి దానికొక రూపము ఇవ్వడానికి ఆలోచన చేస్తున్నాము దానికి ప్రభుత్వము తప్పకుండా సహాయము చేస్తుందని అనుకొంటాను చింతలపూడికి సంబంధించినంతవరకు ముఖ్యమంత్రిగారు మెట్ట తాలూకాలలో అగ్నిమాపక కేంద్రాలు లేనిదానివలన చాలా ప్రమాదాలు జరిగినాయని బడ్జెటులో లక్ష రూపాయలు కేటాయించారు. ఇటీవల మేము చక్కగా అగ్నిమాపక కేంద్రాన్ని కట్టుకొన్నాము. అది రైతాంగానికి చాలా సంతోషంగా ఉన్నది 57 లక్షల తోటి ఆరు మా సాల క్రితం కోస్తా జిల్లాల గొట్టపు బావుల పథకము క్రింద ఏలూరులో ఒక unit పెట్టినారు. కాని power drills అనేవి లేకపోవడం చేత ఆ పని సక్రమంగా జరగడం లేదు ఆ విషయంలో కూడా గొట్టపు బావుల పథకాలు కోస్తా జిల్లాలకు పెట్టినందుకు అభినందిస్తూ, దానికి కావలసిన సామగ్రిని, సిబ్బందిని త్వరలోనే, ఈ వేసంగి రాక పూర్వమే తగిన ఏర్పాటు చేస్తారని వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను అయితే ఈ ఉపాధ్యాయుల జీతాల విషయంలోకూడా ఆందోళనగానే ఉన్నది పశ్చిమ గోదావరి జిల్లాకు సంబంధించినంతవరకు, ప్రతి తాలూకా headquarters లో 4 పడకలతోటో 10 పడకంతోటో, 20 పడకంతోటో హాస్పిటల్ ఉన్నది చింతలపూడి taluk headquarters లో full fledged hospital కావాలని మూడవ ప్రణాళికలో చేర్పించినాము. అది ప్రణాళికలోనే ఉండిపోయింది. దానికేమీ కేటాయింపులు జరగలేదు. ప్రత్యేకంగా యిటు కమ్మంగాని, ఏలూరుగాని 40 మైళ్ళ, 70 మైళ్ళ దూరములోపల పడకల సదుపాయాలు లేనందువల్ల, మా నియోజకవర్గములో ప్రజానీకానికి చాల యిబ్బంది కలుగుతున్నదని మనవిచేస్తున్నాను ఇంకొక విషయము. పశ్చిమ గోదావరి మెట్ట తాలూకాలలో current విషయంలో మేము ఒక న్యాయమైన విధానాన్ని ఆలోచిస్తూ వచ్చాము. అయితే యిదివరకు కట్టినటువంటి 7 power కేంద్రాలు కూడా delta area లో కట్టారు ప్రభుత్వ విధానం మెట్ట తాలూకాలలో current యిస్తామనేటటువంటిదాని ప్రకారం, యిది పశ్చిమ గోదావరి జిల్లాలో మెట్ట తాలూకాలు అయినటువంటి చింతలపూడి, పోలవరం, కొవ్వూరు, తాడేపల్లిగూడెంలో సగం, ఏలూరులో సగం. ఈ మెట్ట తాలూకాలకు మాత్రం యిది ఉపయోగపడలేదు అయితే, ఆరేళ్ళగా మంజూరు అయినటువంటి ఎర్నగూడెం, చింతలపూడి power stations 5, 6 ఏళ్ళ క్రితం కట్టిఉన్నట్లయితే 20 లక్షలతో అయిపోయేవి. ఇప్పుడు 30 లక్షలు అయితేనేగాని కాదు. రాయలసీమ, తెలంగాణా జిల్లాలు మాదిరి కాకుండా మా బావులకు current యిచ్చినట్లయితే 2, 3, 4 ఏళ్ళు కావాలంటే advance

1500 కట్టడానికి మా పెట్ట తలూకా ప్రజలు అందరుకూడా ఉత్సాహంగా అంగీకరిస్తున్నారు పశ్చిమ గోదావరి మెట్ట తాలూకాలలో, 9 సమితులలో ఉన్నటువంటి ఒక Finance Corporation వారు, భూతనఖా బ్యాంకువారు subsidy నూతులు ఇచ్చేది గాక 50 వేల నూతులకు current సౌలభ్యము లేకుండా చిరకాలంగా అక్కడ రైతాంగం ఆందోళన పడుతున్నారు 50 నూతులకు current కావాలంటె, ఎర్నగూడెం, చింతలపూడిలో power stations కట్టి బావులకు, గ్రామాలకు current యిచ్చేటట్లయితే, అందుకుగాను అప్పుగా గాని, advance గా గాని, ఇవ్వడానికి అక్కడ రైతాంగము అంతా మేము సిద్ధంగా ఉన్నాము కాబట్టి ఈ సంవత్సరం ఎర్నగూడెం, చింతలపూడి power stations తప్పకుండా నిర్మిస్తారని ఆశిస్తున్నాను. ఈ ఆహార విషయంలో Revenue మంత్రిగారు వాగ్దానం చేసిన ప్రకారంగా త్వరగా telegraphic orders పంపించవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ, ఈ విషయాన్ని మీ దృష్టికి తీసుకొనివస్తూ ఇంతటితో సెలవు తీసుకొంటున్నాను

శ్రీ ఎమ్ సిహెచ్ నాగయ్య (ప్రత్తిపాడు) — అధ్యక్షా, యిప్పుడు మన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెటును చూస్తె చాలా నిరుత్సాహంగా ఉన్నదని చెప్పక తప్పదు మన ప్రభుత్వము ఒక నిర్దుష్టమైన పద్ధతిలో తనకు ఏమి తోస్తే అది చేపట్టి సాగించాలనే తలంపు తప్ప దీనిలో యింకొక రకంగా ప్రజలకు ఉపయోగకరమైన పద్ధతి ఏ విధంగాను కనుపించడం లేదు అని గట్టిగా చెప్పక తప్పదు అనేక రకాలయిన plans వేస్తూ వుంటారు అనేక రకాలయిన schemes తీసుకువచ్చి, వాటిని ఆచరణయోగ్యంగా అమలుజరపాలనే సంకల్పం ఉందో, లేక ఏదో మన కర్తవ్యం ప్రకారంగా duty చేయవలసియున్నది అనె రీతిగా చేస్తున్నారో ఏమో నాకు అర్థం కావడం లెదు కారణం, మన శాసనసభలో శాసన రీత్యా, చట్ట రీత్యా Rules ప్రకారంగా అమలు జరిపేదానికి కూడా ప్రతిబంధకాలు వెనువెంటనే అన్ని విధాలా అవరోధాలు కలిగేటట్లుగా ఆ Rules, Act కూడా రావడం, దరిమిలా ప్రజలకు ప్రశాంతమైన వాతావరణంలో అన్ని పరిస్థితులలో చూచినప్పటికీ, అవి ప్రజలను అల్లకల్లోలపరిచేటటువంటి పరిస్థితులకు దోహదం లేకపోలేదు కారణం— పంచాయితీ సమితుల Act లో యెన్ని రకాలైన అవరోధాలు ఉన్నాయో అవన్నీ యిప్పుడు చెప్పుకోవాలంటే time చాలదు. ఈ పంచాయితీ పరిపాలనా వ్యవస్థలో అనేక రకాలైన అవకతవకలు ఆ Act, నిర్మాణంలోనే ఉన్నాయి దానిని నిర్ధారణంగా కొన్ని instances తీసుకొని చెప్పవచ్చు ఈ పంచాయితీ సమితులు రావడంతోటే అవి సమితులా సపతులా అని అనడానికి మొదలుపెట్టారు అలాగే ఇవి సవతులు లాగానే తయారయ్యేటట్లుగా అధ్వాన్నం అయిపోయే పరిస్థితులలో పరిపాలన స్తబ్దత అయిపోతున్నది ఎందుకంటె, యిందులో పదవీకాంక్ష ఏర్పడి కేవలం వ్యక్తిగతమైన అధికారాన్ని దీనియందు చూస్తున్నాము. కాని ప్రజలకు ఉపయోగకరమైనవి ఏమీ వీటిలో చూడడంలేదు అంతేగాక పంచాయితీ సమితులలో చాలా దుబారా కూడా జరుగుతున్నది. అదంతా మంత్రివర్యులకు తెలియనిది కాదు జవహర్లాల్ నెహ్రూగారు యితర దేశాలలో చూచి వచ్చి, ఆ విధంగానే అధికార వికేంద్రీకరణ చేసి గ్రామ సీమలలో ప్రజలను సుఖవంతం చేయాలనే ఉద్దేశంతో ఈ పంచాయితీ సమితులను తీసుకొని వచ్చి మనమీద రుద్దారు.

అయితే అవి మన దేశానికి చాలా దూరంగా ఉంచవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అందులో దుబారా అయ్యే పరిస్థితి ఉంది. ఒక్కొక్క జీపుకు పెట్రోలు ఖర్చు ఎంత అవుతున్నదో ఆ సమితులలో సిబ్బంది క్రియారూపంగా చేస్తున్న పని ఏమిటో అందరికి తెలిసిన విషయమే. ఈ సమితులు పూర్తిగా ఎత్తివేయటం చాలా అవసరమని గత సెషన్‌లో కూడ చాలామంది గౌరవసభ్యులు చెప్పిఉన్నారు. ఈమధ్య జిల్లా డెవలప్ మెంట్ బోర్డులని కొత్తవి తీసుకువచ్చి పెట్టారు. అవి ఆచరణలో ఎట్లా పనిచేస్తాయో, ఎట్లా ఉంటాయో తెలియదు మా గుంటూరు జిల్లాలో జిల్లా డెవెలప్ మెంట్ బోర్డు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. దాని ఉద్దేశ్యం ఏమిటో అర్థం కాదు. ఇక ప్రభుత్వం వారు తనుకు ఎక్కడా అప్పు పుట్టదని తేల్చుకొని, ఓవర్ డ్రాఫ్ట్ వల్ల డబ్బు పుట్టదని తెలుసుకొని—యీ డెవెలప్ మెంట్ బోర్డులని పెట్టి కలెక్టర్ చేత, జిల్లా ఆఫీసర్సుచేత రైతులపై వత్తిడితెచ్చి, రైతుల భూములను లాండ్ మార్టిగేజ్ బ్యాంక్‌లో, ఇతర బ్యాంక్‌లలో తాకట్టు పెట్టించి రైతుల చేత అప్పులు చేయించి డబ్బుతెచ్చి అక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తారట. ప్రొహిబిషన్ సంగతి అందరు గోలపెట్టి చెబుతున్నారు. ప్రొహిబిషన్ ఎత్తివేస్తే తమకు ఏమి న్యూనత వస్తుందోనని ప్రభుత్వం కొంచెం సంకోచిస్తోంది ప్రభుత్వం ప్రొహిబిషన్ కొంచెం సడలించే విషయం ఆలోచిస్తున్నట్లు ఉన్నది సేల్సుటాక్స్ ఆఫీసర్స్ రాత్రిళ్లు జీపులు వేసుకొని తిరుగుతూ ఉంటారు. ఇతర డిపార్ట్ మెంటు ఆఫీసర్స్‌కు రెండు సంవత్సరాలు ఒక టైరు వస్తుంటే, యీ సేల్సు టాక్స్ ఆఫీసర్స్‌కు సంవత్సరం, ఆరు నెలలకే కొత్త టైర్స్ కావలసి వస్తోంది, వారు రాత్రిళ్లు తిరుగుతారు కాని ప్రభుత్వం బొక్కసానికి మాత్రం డబ్బురాదు రాత్రిళ్లు కేసులన్నీ బుక్ చేస్తారు. మరుసటి రోజు— ప్రభుత్వానికి వచ్చే ఆదాయం మాత్రం ఉండదు పెట్రోలు మాత్రం 50 లీటర్స ఖర్చవుతుంది ప్రభుత్వానికి వచ్చేది మాత్రం సూన్యం. అట్లాంటి దారుణ సంఘటనలు జరుగుతున్నాయి వారు రాత్రిళ్లు జీపులలో తిరగటం ఏమిటి? ఎవరైనా వారియొక్క డైరక్షన్‌లో మెలిగి, వారి జేబుల్లోకి వారి జవాన్ల ద్వారా డబ్బుపెట్టి వస్తే—అటువంటి వారి జోలికి పోరు వారు మిల్లర్స్ జోలికిపోరు. ఫుడ్ కార్పొరేషన్ ఏర్పాటు చేశారు రైతులకు ధాన్యం లెవీసిస్టమ్ తీసుకువచ్చి-వారినుండి ధాన్యం తీసుకొంటున్నారు. మిల్లర్స రైతుల వద్ద ధాన్యం తీసుకొంటున్నారుగాని, సకాలంలో ఆ రైతులకు డబ్బు చెల్లించటం లేదు, రైతులకు తొందరగా డబ్బు కట్టమంటే మిల్లర్స "మాకు ఫుడ్ కార్పొరేషన్ వారు డబ్బు ఇవ్వటం లేదు. ఆ చెక్కులు ఆనర్ కావటం లేదు, మమ్మల్ని ఏమి చావమంటారు? అని అంటున్నారు జిల్లా లెవెల్‌లో ఒక కాగితం పెడితే, ఆ కాగితం గురించి కలెక్టరును అడిగితే, ఆయన పెదాలు విరుస్తూ ముక్కులు ఎగిరేస్తూ, ఏమి చావనండి, అట్లా ఉన్నాయి." అంటారు ఈ ప్రభుత్వ పరిపాలనా వైఖరి ఏమిటో ఎంతవరకు పోతుందో ఎవరికి అర్థం కావటంలేదు కలెక్టర్—చావనా—అంటే, ఆయన మనం కలిసి ఏడుద్దామా అనే పరిస్థితి కలుగుతున్నది మంత్రిగారి దగ్గర కూడ సరస్థితి అట్లాగే ఉంది ఈ విధంగా పరిపాలనా వ్యవస్థ చాలా అధ్వాన్నంగా ఉంది

శ్రీ టి సి రాజన్ —అధ్యక్షా, యీ బడ్జెట్‌ను ప్రతిపక్షాల వారి కంటే ప్రభుత్వపక్ష సభ్యులే ఎక్కువగా విమర్శించారు, సరిగా మనం లెక్క వేసుకొంటే యీ బడ్జెట్ ఫెయిల్ అయిందనే చెప్పాలి ఇందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. ఇంతకాలానికైనా కాంగ్రెసు సోదరులు అంతా మనసిచ్చి మాట్లాడినందుకు వారిని అభినందిస్తున్నాను ఈ పర్యాయం ఎం ఎల్ ఏలుగా మనం ఎన్నిక కావటం మన దురదృష్టమని కొంత మంది అంటున్నారు. అది అక్షరాల సత్యము. ఏది మాట్లాడినా ఆర్థిక సంక్షోభమనే విషయాన్ని మన ముందు పెట్టి తమ ఏరియాలో తమకు కావలసిన కార్యక్రమాలు మాత్రం శాంక్షన్ చేస్తున్నారు. ఇతరత్రా కార్యక్రమాలన్నీ నిలిపివేస్తున్నారు ఇలా లెక్క వేసుకొంటే, ఏమీ చేతకాని ప్రభుత్వంలో మనం శాసన సభ్యులుగా ఎందుకు ఉండాలనే ఆలోచన ప్రతి ఒక్కరికీ తట్టటం ఆశ్చర్యం లేదు ఈ ఆర్థికమాంద్యంనుండి గట్టెక్కటానికి అనేక సూచనలు చేస్తున్నా, ప్రభుత్వం నిర్మాణాత్మకమైన దృష్టితో ఆ సలహాలు తీసుకోవటం లేదు కేవలం ప్రతిపక్షంవారు చెబుతున్నారు కాబట్టి వాటిని మనం తీసుకోరాదనే ఒక పట్టుదలతో వ్యవహారం చేస్తున్నారు ప్రతిపక్షంవారు నిజంగా సమస్యను పరిష్కరించటానికి చెబుతున్నారు అనే మంచి భావంతో దానిని తీసుకొంటే, యీ నాడు యీ ఆర్థిక మాంద్యంగాని, యీ దుర్భరస్థితిగాని వచ్చి ఉండేది గాదు ఒక్క కస్తూరిదేవిగారు మినహా చాలా మంది కాంగ్రెసు సభ్యులు ప్రొహిబిషన్ రద్దు చేయాలని చెబుతున్నారు ఇది చాలా మంచి సూచన అసలు ప్రొహిబిషన్ ఎపుడో రద్దు చేశారు ఇది ఫిజికల్‌గా రద్దు అయిపోయింది టెక్నికల్‌గా రద్దు చేయండి దానికి సంబంధించిన సిబ్బందిని తీసి, ఆ ఖర్చు లేకుండా చేసి, ఆ ఆదాయం ప్రభుత్వ ఖజానాకు వచ్చేటట్లు చేయండి ఇపుడు నీరా అంగళ్లు పెట్టారు. ఎవరైనా ప్రొహిబిషన్ ఉండాలని అనుకొనేవారు గుండెమీద చేయి వేసుకొని, యీ నీరా అంగళ్లలో నీరా అమ్ముతున్నారో, కల్లు సారాయి అమ్ముతున్నారో చెప్పమనండి ఎక్కడా నీరా అమ్మటం లేదు సారా బహిరంగంగా అమ్ముతున్నారు అట్లాంటప్పుడు ప్రొహిబిషన్ ఉన్నదని అనుకోవటం పొరపాటు అది ఎపుడో రద్దు అయిందని ఖచ్చితంగా చెబుతున్నాను ఎక్కడో త్రాగివచ్చి దౌర్జన్యాలు చేశారని కస్తూరిదేవిగారన్నారు ఎక్కడ చేశారు? ఎక్కడైతే ప్రొహిబిషన్ ఉన్నదో అక్కడ ఆంధ్రరాష్ట్రంలో చేశారన్నారు. ఎందువల్ల? మన అప్పారావుగారు చెప్పినట్లు—ఇంటికి ఒక బట్టి, ఇల్లాలుకు ఒక లోటా అన్నట్లు ప్రతి ఇంటా కాయటం అలవాటై, దొంగతనంగా త్రాగుతున్నారు. ఇట్లా జరుగుతున్నటువంటి యీ ప్రొహిబిషను సంగతి పట్టుకొని ఎందుకు ప్రాకులాడాలి అని ప్రశ్నిస్తున్నాను. ప్రొహిబిషన్ సంగతి వచ్చినప్పుడు గాంధీగారి మాట తీసుకువస్తున్నారు, నిజానికి గాంధిగారు ఇవాళ బ్రతికిఉంటే, దీని ఫలితాలు చూసి, తప్పకుండా ప్రొహిబిషన్ రద్దు చేయమనే వారు ఆయన లేరు కాబట్టి ఆయన పేరుతో దీనిని సాగించాలనే పట్టుదల చూపటం అది సవ్యంగా లేదు ప్రొహిబిషన్ రద్దు చేయటం అనేది దేశం ఎదుర్కొంటున్నటువంటి ఆర్థిక మాంద్యం నుండి గట్టెక్కటానికి తోడ్పడుతుంది.

R. T. C. బస్సుల గురించి చెప్పారు. ప్రతి జిల్లాలో కాంగ్రెసువారికి 1 నుండి 20, 30 బస్సులు ఉన్నాయి. ఈ బస్సులతో ఏమిలేని వారంతా ఈరోజు ఎంత కోటీశ్వరులు అయ్యారో మనకందరకు తెలుసు. మా జిల్లాలో ఒక ప్రముఖమైన కాంగ్రెసువాది 3 బస్సులను 2½ లక్షల రూపాయలకు అమ్మారు. మూడు బస్సుల వెల 60 వేలు కాదు, ఒట్టి route permit కాగితం, type చేసిన కాగితానికి లక్షలు చెల్లిస్తున్నారు. అలాంటప్పుడు తన బావమరదులకో, మామలకో లోపాయికారిగా యివ్వడంకంటె auction ఎందుకు పెట్టకూడదు. తద్వారా వచ్చే డబ్బుతో ప్రభుత్వం తన కష్టాలను గట్టెక్కడానికి ఎందుకు ప్రయత్నించకూడదు? ఇలాంటి మంచి సూచనలు చేస్తేకూడ తిరస్కరించడానికి ప్రభుత్వంలో ఏదో ఒక పట్టుదల ఉన్నదని అనుకోవడంలో పొరపాటు ఏమైన ఉన్నదా? ఇంత ఆర్థిక మాంద్యంలో ప్రభుత్వం ఎందుకు నడుస్తున్నదనేది ఆలోచన చేస్తే — మంత్రులు తిరుగుతూ ఉండె తిరుగడ, వారు చేస్తుండే దుబారా, సిబ్బంది చేస్తున్న దుబారా చూస్తున్నప్పుడు నిజంగా ప్రజల యోగక్షేమాలకోసం ప్రభుత్వం ఉన్నదా, వాళ్ళను గుర్తిస్తున్నారా అనే అనుమానం కలగడం తప్పదు. ఒక నిదర్శన చెపుతాను. మా జిల్లాకు తిమ్మారెడ్డిగారు శీలం సిద్దారెడ్డిగారు యిద్దరు మంత్రులు వచ్చారు. చిత్తూరునుండి కుప్పం పోయేటప్పుడు, నేను లెక్కవేసి వ్రాసి పెట్టుకొన్నాను, 18 జీపులు వీరి యిద్దరి వెనుక పరుగెత్తినాయి. ఎందువల్ల 18 జీపులు అవసరం అయినాయో తాము పోవడానికి నాకు ఆశ్చర్యం వేసినది. నేఫాలో మన సైనికులు ఎట్లా జీపులలో కొండలు ఎక్కినారో ఆమోస్తరుగా గ్రామాలలో వారంతా భయపడి పోయినారు. వీరు మంత్రులా లేకపోతే మిలిటరీవారా అని. ఇంత దుబారా చేయడానికి మనస్కరించేది ఎలా? కాంగ్రెసువారికి నిజంగా ఆర్థికయిబ్బందులలో గట్టెక్కాలని ఉన్నదా? కోట్లకొలది డబ్బు యిలాగ దుబారా జరుగుతున్నప్పుడు ఎట్లా మనం గట్టెక్కగలం? ఏ చిన్నవిషయం అడిగినా డబ్బులేదు, కస్తూరిదేవిగారు అడిగిన 13 వేల రూపాయల స్కీము sanction చేయడానికి వీలుకాలేదా? ఈ 18 జీపులు కుప్పానికిపోయి చిత్తూరుజిల్లా యావత్తు పర్యటన చేయడానికి ఖర్చు ఎంత అవుతుందో లెక్కవేసి చెప్పమనండి. ఎన్నివేలు అవుతుందో చూస్తాను. అంతే కాదు ఎవరికి పెండ్లి అయినా మంత్రులు తిరుచానూరు వస్తారు. ఏ మంత్రి అయినా కనీసం example కోసమైనా తన స్వంత ఖర్చుపైన ఒక పెండ్లికి attend అయినట్లు చెప్పగలరా? లేదు. తిరుచానూరులో పెండ్లి అయితే పలమనేరు, మదనపల్లి ఆ దగ్గర దగ్గరగా programmes వేసుకోవడం, ప్రభుత్వం ఖర్చుమీద పోయి పెండ్లిండ్లు చూసిరావడానికి మనస్కరిస్తుందా నిజంగా ప్రజా సేవకులు అనుకొనే ఈ మంత్రులకు? మనస్కరించదు. ఇలాంటి వాటన్నిటిలో ఎందువల్ల తగ్గించుకోరాదు? హైదరాబాద్ నుంచి షాకో చీరల అంగడి ప్రారంభోత్సవం చేయడానికి ఒక మంత్రి మదనపల్లి వస్తారు. ఎంత ఖర్చో ఆలోచన చేయండి, ఈ మంత్రి వచ్చి దానికి ప్రారంభోత్సవం చేయకపోతే చీరలు ఎవరూ కొనరా? ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేయకపోతే ప్రాజెక్టులు పూర్తి కావా? ఇలాంటివి తగ్గిస్తామని మంత్రులు ప్రమాణం చేశారు. కాని తగ్గించలేదు.

ఇలాగ డబ్బులు ఖర్చుచేస్తుంటే ప్రజల సమస్యలు తీరేది ఎలాగో చెప్పండి. పంచాయితీ సమితులు అన్నారు. ఈ సమితులు పూర్తిగా నిర్వీర్యం అయిపోయినాయి. వారికి డబ్బులేక అవస్థపడుతున్నారు. రద్దుచేయడం మంచిది అని నిర్ణయానికి వచ్చారు. కాని ముందుపెట్టిన అడుగు వెనక్కుతీస్తే ఎక్కడ ప్రతిష్ఠకు భంగమౌతుందని ఒక మంకుపట్టుతో ఉన్నారుగాని నిజంగా కాంగ్రెసు వారిలోకూడ ఈ సమితులవల్ల లాభంలేదు అనేది తేలిపోయింది. గ్రామాలలో సాధించింది ఏమిటి? 20 ఏండ్లు plan ప్రకారం చేసిన రాజ్య పాలనలో ఈరోజు దేశంలో జరుగుతున్న ఈ క్షోభానికి కారణం మీరు కాకపోతే యితరులు ఎవరు అవుతారు? ప్రజలు మీమీద ఎంతో విశ్వాసం, ఎంతో గౌరవం పెట్టి 20 ఏళ్లుగా ఏకధాటిగా రాజ్య పరిపాలన అప్పగిస్తే ఈరోజు నయాపైస లేకుండా ప్రభుత్వ చెక్కులు బ్యాంకుకు పోతే చెల్లకుండా దివాళా తీసినట్లు ప్రకటించుకోవలసిన దుర్గతి ఏమిపట్టింది? ఇలాంటి ప్రభుత్వం అధికారంలో ఉండడానికి నైతికంగాకూడ ఎక్కడ హక్కు వస్తుందని నేను అడుగుతున్నాను. అంతేకాదు. అసెంబ్లి సభ్యులు ప్రాంతీయ యిబ్బందుల గురించి వ్రాస్తే కనీసం జవాబు యివ్వగలిగిన మంత్రికూడ లేరు. ఇది చాలమంది చెప్పారు. మా నియోజకవర్గంలో ఒక రైతు వేరుసెనగ పంటను జప్తుచేశారు. అప్పు చెల్లించాలని. కరువు ప్రాంతం కాబట్టి అప్పుల వసూళ్ళు వాయిదా వేయమని రెవెన్యూబోర్డు మెంబరుగారిని మంత్రిగారిని కోరినాము. ఆ సందర్భంలో ఇలాగ పంటను జప్తుచేశారయ్యా, stay యివ్వాలని రెవెన్యూ మంత్రిగారికి telegram యిస్తే ఆ పంట అంతా ఎండిపోయి. కాయ అంతా భూమిలోనికి పోయిన 1½ నెలకు నాకు బదులువస్తుంది. ఇలాంటి ప్రభుత్వంలో ప్రజలదగ్గర శాసనసభ్యునిగా ముఖం ఎత్తుకొని తిరగడానికి—మాకు చెప్పడానికి హక్కు ఉన్నది, కాంగ్రెసువారు మా మాటలు వినటంలేదని చెప్పుకుంటాముగాని, పాపం, కాంగ్రెసువారి దయనీయ స్థితి చూస్తే నాకు బాధగా ఉన్నది. వారి కష్టాలను గట్టెక్కించడానికి కనీసం వారి కోరికలకోసం అయినా, వారి బాధలో మాదికూడ కొంత గమనించాలని ప్రార్థిస్తూ, నైతికంగా budget ఓడిపోయింది, దీనిమీద చర్చకూడ అనవసరం అంటూ నా ఉపన్యాసాన్ని ముగిస్తున్నాను.

(శ్రీ) ఎ. పున్నారెడ్డి (ఆలేరు).— అధ్యక్షా, ఇప్పుడు budget లో ఎక్కడ చూసినా డబ్బులేదు అంటున్నారు. Electricity లో మాకు చాల యిబ్బంది ఉన్నది. రాయలసీమ ఎంతో, మా నల్లగొండ జిల్లాకూడ ఆవిధంగానే ఉన్నది. కరువు అంటే ఒక రాయలసీమకాదు. నల్లగొండజిల్లాలోకూడ ఈనాడు కరువు పరిస్థితులు ఉన్నాయి. Current యివ్వడానికి మేము ¼th దాఖలుచేయాలని అంటున్నారు. అది తెలంగాణాలో సాధ్యం అయ్యేదికాదు. నేను ఎన్నికైన తరువాత రైతులు 1967 మార్చి 29 న రైతులు current motor పెడితే ఈనాటి వరకు fit చేయకుండా నిన్న యివ్వాళ ఏదో fit చేస్తున్నారు. భువనగిరి తాలూకాలో ఇంతకుముందు అవి జాగీరు గ్రామాలు. ఎవరూకూడ వెనకకుమళ్ళి చూడలేదు. ఇప్పుడేదో కాస్త అభివృద్ధి కావాలి అన్నప్పుడు ఎక్కడచూసినా

డబ్బులేదు ఈ సంవత్సరం ఏమి అభివృద్ధి అయింది. అక్కడ ఏ చెరువుగాని, ప్రాజెక్టుగాని రావు అటువంటప్పుడు కనీసం current అయినా వస్తుంది అంటే—మూడుమాసాలనుంచి తప్పించుకొని ప్రజలలో తిరగకుండా పోవడం సంభవిస్తూ ఉన్నది ఈ గ్రామాలలో కొన్ని work order అయి ఉండికూడ Executive Engineer దగ్గరకు పోతే—మా దగ్గర డబ్బు వచ్చినప్పటికీకూడ, ఒక సూపర్‌వైజర్ రెండుసార్లు తబదీ అయి ఉండె అతనిమీద షికాయత్ చేసినాక మళ్ళీ తిరిగి అతనినే వేశారు దురదృష్టం ఏమిటంటే దానిని close చేయడు, లెక్కలు close చేసి work order తీసుకోడు. అతనిని నేను పంపిస్తూ ఉన్నాను. పోవడంలేదు, మేము ఏమిచేయాలి అని మళ్ళీ పైనుంచి క్రిందికి చేశారు మేము ఎన్నోతీరుల బాధపడుతూ రోజురోజుకు బలహీనపడుతున్నాము చక్కెర ఉదాహరణ తీసుకోండి. మేము తాసిల్దారు దగ్గరకు పోయి దీపావళి పండుగకు చక్కెర అడిగితే కోటా ఉన్నప్పటికీ ఆ తాసిల్దారు, గ్రామ సర్పంచి పోయి అడిగితే నేను ఉండగానే మెడలుపట్టి బైటికి నూకమన్నాడు. ఏమిటి యింత అన్యాయము, నాకు చక్కెరయివ్వకున్నా మంచిదేనని అతను పోయినాడు అతను పోయిన తరువాత కొంతమందికి యిచ్చినాడు Licence తెచ్చుకున్నా యివ్వకుంటే R D O దగ్గర మొరపెట్టుకున్నా దిక్కుమొక్కు లేదు. Officers క్రిందనుంచి మీదిదాకా—గిర్దావరు పట్వారి అందరు ఒకటై పోయారు. యదార్థమైన విషయం ఏమంటే—గవర్నమెంటు డబ్బును, ప్రతి సంవత్సరం, శిస్తు వసూలుచేసి 5 వేలు 6 వేలు కాజేస్తూ ఉంటే తాసిల్దారుకు దరఖాస్తు పెట్టినాము. నేను ఎన్నికైన ఒక నెలరోజుల తర్వాత దరఖాస్తు పెట్టినాము ఇది యింతలోతుగా ఉన్నదని నేను అనుకోలేదు అనుకోక పెట్టించిన తరువాత ఆ రైతులు ముందుకువచ్చి ఈ విధంగా జరుగుతుందని చెప్పాడు 1963 సంవత్సరంనుంచి ఈ విధంగా ప్రతి సంవత్సరం రెండువేలు, మూడువేలు కాజేస్తున్నారు. ఇప్పుడు కొన్ని జమాబంది లెక్కలు తీశారు. సంవత్సరం పెట్టిన తరువాత నేను రెవెన్యూ మినిష్టరుగారి దగ్గరకు మూడుసార్లు పోతే కనబడకపోతే కొనకు వేగలేక తిరిగి ఆ దరఖాస్తు బైట వారి P A కు యిచ్చినాము రెండుసార్లు మూడుసార్లు పోయినా కలవలేదు. మూడవసారి వారి P A కు యిచ్చిపోతే కలెక్టరు దగ్గరకు పోయింది. పోయిన తరువాత తాసిల్దారు విచారిస్తూ వారిముందర రసీదులు పట్వారీ గుంజుకుంటాడు. ఏమిటి అని అడిగినప్పటికీ విచారణలేదు. R. D O కు సంబంధంలేదు ఒక్క ఆకేరుకు 8 బస్తాల చక్కెర యిస్తారు ఊళ్ళో ప్రతివానికి కూపన్‌లు ఉన్నాయి. ఆ కూపన్ ½ k g చొప్పున ¼ కిలో చొప్పున వారికి యిచ్చి బస్తా ఉంటే వారి జీప్‌లో వేసుకొని, నేను కలెక్టరు దృష్టికి, R. D O దృష్టికి తెచ్చాను;—Hyderabad తీసుకువచ్చి అమ్ముకుంటూ ఉంటే ఒకనాడు పట్టుకొని ప్రజలకు చూపించాను ఈ విధంగా షుగర్ కూడా యీనాడు దొరకని పరిస్థితులు ఊళ్ళో ఉన్నాయి. ఆర్. డి. ఒ గాని, తహసిల్దారుగాని ఏ ఆఫీసుకు వెళ్ళినప్పటికీ దిక్కుమొక్కు లేదు. అయిదువేలు తిన్నాడని కొడుకు తండ్రి మాలీ పటేల్ పై—(జనార్దనరెడ్డి) రిపోర్టు యిచ్చాడు ఇటువంటి పరిస్థితులు వున్నాయి. ఎలాట్

అయినదికూడా ప్రజలవరకూ రావడంలేదు బి. డి. ఓ. కు గాని, పంచాయతీ సమితి ప్రెసిడెంటువరకు గాని యిచ్చినట్లయితే కొన్ని అవకతవకలు తొలగి పరిస్థితి చక్కబడవచ్చు.

అలాగే మా ప్రాంతానికి ఎలక్ట్రిసిటీ సరఫరా చేసినట్లయితే యిప్పుడు పండుతున్న పదిపుట్లుగాక, ఇరవై పుట్లవరకూ అక్కడ రైతు పండించగలడు వ్యవసాయశాఖా మంత్రిగారు, డైరెక్టరుగారు ఆ ఏరియాలో తిరిగి బావుల కొరకు దాదాపు 21 కోట్ల రూపాయలవరకూ యిస్తామన్నారు. లాండ్ మార్ట్ గేజ్ బ్యాంక్స్‌కు అప్పుడే దరఖాస్తులుకూడా వస్తున్నవి. ఈ విషయాలన్నీ దృష్టిలో వుంచుకుని ఆ ప్రాంతానికి అవసరమైన సౌకర్యాలు వెంటనే కలుగ జెయ్యడానికి పూనుకుంటారని ఆశిస్తున్నాను ఈ సందర్భంలో మరొక విషయం కూడా మీద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకురావలసి వున్నది

నల్గొండ జిల్లాలో హత్యలు విపరీతంగా జరుగుతున్నాయి. మొన్న నవంబరు 20 వ తారీఖున స్థానిక కమ్యూనిస్టుపార్టీ మహాసభలు జరిగాయి. ఒక అమాయకుడైన రైతు బస్సుదిగి పోతుంటే అమాంతంగా అతన్ని చంపారు. రాత్రి 7 గంటలకు అతన్ని చంపితే ఉదయం 7 గంటలవరకూ అతని భార్యకీ, తల్లికీ ఆ విషయం తెలియలేదు భువనగిరి వెళ్లాడు, రావడం ఆలస్యం అయిందను కున్నారు వారు. ఇటువంటి ఘోరకృత్యాలు చాలా జరుగుతున్నాయి. వీటి విషయంలో శ్రద్ధతీసుకోవలసిందిగా ప్రభుత్వదృష్టికి తీసుకువస్తూ ముగిస్తున్నాను

శ్రీ కె అంజనరెడ్డి :—అధ్యక్షా, నాలుగవ సాధారణ ఎన్నికల తరువాత రెండవతూరి యీ 'దివాళాకోరు' బడ్జెటు వస్తుందని అనుకోలేదు స్వాతంత్ర్యం వస్తే దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆశించి ఎంతోమంది దేశ స్వాతంత్ర్యం కొరకు త్యాగాలు చేయడం జరిగింది కాని దేశభక్తి కలిగిన ప్రతివారికీకూడా దేశంలోని అరాచకపరిస్థితులను, యితర పరిస్థితులను ఏది చూసినా ఎంతో బాధ కలుగుతున్నది 20 సంవత్సరాల ఏకచ్ఛత్రాధిపత్య పరిపాలనతరువాత ఏ సమస్యా పరిష్కారం కాకపోగా, ఎక్కడ వేసినగొంగళి అక్కడేవున్నట్లుగా వున్న యీ దేశాన్ని, యీ సమస్యలనూ చూస్తుంటే ఎంతో విచారం కలుగుతున్నది ప్రతిపక్షసభ్యులుగాని, అధికారపక్ష సభ్యులుగాని, ఎవరి ఉపన్యాసాలు విన్నా అసంతృప్తి అనేది అందరిలోనూ వెల్లుబికిపోతున్నది. ఈరోజు ఆ సమస్యను నాలుగవ జనరల్ ఎన్నికలలో ప్రజలు పరిష్కరించడానికి ప్రయత్నం చేశారు ప్రతిపక్షాలలోని అనైక్యతవలన ఆ సమస్య పూర్తిగా పరిష్కారంకావడానికి వీలులేకపోయినది. కాని ఒకటిమాత్రం నేను కాంగ్రెసు సభ్యులకు విజ్ఞప్తి చేయదలచుకున్నాను. అధికారపక్షంలో వున్న ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యలు తీసుకొచ్చి యిక్కడ చెబుతున్నప్పటికీ వాటిని ఆ స్థాయిలో ఆలోచించి వాటిని పరిష్కరించడానికి ఎటువంటి ప్రయత్నమూ జరగడంలేదు కాబట్టి, వాటిని వారు పట్టించుకుని వినే ఓపికకూడా వారికి పూర్తిగా పోయింది కాబట్టి నేను ఆ సమస్యలను యిక్కడ చెబుతున్న గౌరవసభ్యులకు విన్నవించేదేమంటే —మీరు విమర్శ చేయడమేగాక, ఆ సమస్యలు నిజంగా పరిష్కారం

వల్లమన ఆర్థిక పరిస్థితి మెరుగుపరచుకోవచ్చునని చెబుతున్నాను. ఇది చాల హైటైం ప్రభుత్వం ఆలోచించి ఒక రూపమిచ్చి యీ శాసన సభలో సభ్యులందరికీకూడా స్వేచ్ఛా ఓటింగు యిచ్చినట్లయితేపరిష్కారం సునాయాసంగా జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఆంధ్ర ప్రాంతములో—చిత్తూరు జిల్లాలో 6 డిసెంబరు, 67 న ముఖ్యమంత్రిగారు శ్రీనివాస డిస్టిలరీస్ అని ఒకదానికి ప్రారంభం చేసినట్లున్నది, దీనిని ఆంధ్ర ప్రాంతానికికూడ ప్రాకించారు స్పిరిట్స్ అని చెబుతున్నారు కాని అది పచ్చిసారా తప్ప మరొకటి కాదని తమందరికి తెలుసు. ఈ రిలాక్సేషను దృష్టిలో పెట్టుకొని ఆలోచించాలి దీనికి ఎక్కువకాలం వృథా చేయవలసిన అవసరం కూడలేదు పరిపాలనచేసే ప్రభుత్వం విప్లవాత్మకమైన మార్పులు కూడ తేవాలి. పరిపాలన అంటే మెజారిటీ సభ్యుల పరిపాలన మాత్రమే కాదని చాలకాలంగా అనుశ్రుతంగా వస్తున్న డిఫినిషను వుంటున్నది Democracy is the rule of the people, by the people and for the people కాన్‌స్టిట్యూషను ఛీఫ్ ఆర్కిటెక్టు అయిన అంబేడ్కర్‌గారుకూడ డెమొక్రసీకి యింకొక రకంగా నిర్వచనం యిచ్చారు. Democracy is a Government and form of Government in the life of the people and without bloodshed ప్రజాస్వామికం అంటే మెజారిటీ, ప్రజలను పరిపాలన చేయడమే కాకుండా ప్రజల సాంఘిక, ఆర్థిక, రాజకీయాలలో రక్తపాతం లేని విప్లవాత్మకమైన మార్పులు తీసుకు రాగలిగినప్పుడే అది నిజమైన ప్రజాస్వామికమని చాలమంది పెద్దలు చెప్పారు. మనది వ్యవసాయిక దేశం. పారిశ్రామికంగా ముందుకు రావడానికి కొన్ని ప్రయత్నాలకు ప్రణాళికలను వేస్తున్నాము. మొదట పంచవర్ష ప్రణాళికలోగాని, రెండవ పంచవర్ష ప్రణాళికలోగాని, మూడవ దాట్లోగాని వేలకోట్ల రూపాయలు ఖర్చు చేసినప్పటికీ కూడ—ప్రణాళికల లక్ష్యాలు—అధికోత్పత్తి చేయడం, పారిశ్రామికాభివృద్ధి సాధించడం, ఎక్కువమందికి ఎంప్లాయిమెంటు కల్పించడం యివన్నీ సూత్రాలు. అయితే, స్వరాజ్యం వచ్చి 21 సంవత్సరాలయిన తరువాత, 18 సం॥ల రిపబ్లిక్ తరువాత నా దేశం యీ నాడుకూడా అనేక ప్రాంతాలలో—లేని ప్రాంతాలు, బ్యాక్‌వర్డ్ డిస్ట్రిక్ట్సు కానక్కరలేదు, ఎప్పుడుకూడ ధాన్యాలు పండని ప్రాంతాలకు పోనక్కరలేదు. పుష్కలంగా పంటలు పండే ఉభయ గోదావరి జిల్లాలుగాని, సర్కారు జిల్లాలుగాని—అక్కడకూడ ప్రజలు తిండికి కటకటలాడుతున్నారంటే ఇది దుర్భరమైన పరిస్థితి అయితే, ఇన్నివేల కోట్ల రూపాయలు ఎక్కడ ఏ పద్ధతిలో ఖర్చుచేశాము, ఏమి సాధించాము అనేది పునరాలోచించవలసిన అవసరంవుంది ఈ ప్రాజెక్ట్సుతోపాటు—ఇరిగేషను మంత్రిగారు ఇక్కడే వున్నారు కాబట్టి వారుకూడ దృష్టిలో పెట్టుకొని, చిన్న నీటిపనర్లు అభివృద్ధి చేయడంతో పాటు, డ్రెయినేజి ఫెసిలిటీస్ కూడ అభివృద్ధి చేయాలి. గోదావరి జిల్లాలో, కోనసీమ ప్రాంతములో పుష్కలంగా పంటలుపండే ప్రాంతములోకూడ కొద్ది లక్షల రూపాయలు ఖర్చుచేస్తే కొన్ని టన్నుల ధాన్యం పండించే అవకాశం వున్న చోటకూడ ఏమాత్రం శ్రద్ధ తిసుకోవడం లేదు. సోషల్—డెవలప్ మెంటు యాక్టివిటీస్‌గాని, నిమ్నజాతులకు, షెడ్యూల్డు తరగతులకు డబ్బు కేటాయించినంతమాత్రాన సరిపోదు. కాన్‌స్టిట్యూషను డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్‌లో 14 సం॥లు

వచ్చిన ప్రతిఒక్కరికీ—బాలబాలికలందరికీకూడ నిర్బంధ ప్రాథమిక ఉచితవిద్య కల్పించాలని ఉన్నప్పటికీకూడ ఇంతవరకు ఏమీ చేయలేకపోయాము. అవసరమైతే నిర్బంధంగా అయినాసరే, ఇన్‌సెంట్రేషను కాంప్స్‌గా పెట్టి ప్రభుత్వం పిల్లలను పేరెంట్సునుంచి సెపరేట్ చేసి ఐడియల్ ఎడ్యుకేషను యివ్వాలనేది భారత దేశంలో ఇంకా చాలా కాలం పట్టుతుందని డ్రాస్టిక్‌గా వున్నప్పటికీ, రివల్యూషనరీ ఛేంజస్ శాసనసభలో తేవడంలో సంప్రభుత్వం కృషి చేయాలని కోరుతున్నాను భారతదేశంలో ఉండే సామాజిక పరిస్థితులను సోషలిజం పేరుమీదుగా లాలించడం ఎంతోకాలం సాగదు, ప్రభుత్వంకాని ప్రజలు కాని దేశంలోని శ్రామిక ప్రజానీకం కష్టజీవులు, మధ్యతరగతి ప్రజలు—వీరందరిని బాగుచేయకపోతే ఈ ప్రజాస్వామికం ఎంతో కాలం నిలవదనే భయం అభిప్రాయం intelligentia లో ఉంది ప్రజాశ్రేయస్సు కోరే ప్రభుత్వ విధానాలద్వారా సేవ చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ కె. కన్నయ్యదొర (భద్రాచలం) —ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన 1968–69 వ బడ్జెట్టును బలపరుస్తూ కొన్ని విషయాలు మీ ద్వారా ప్రభుత్వదృష్టికి తెస్తూయున్నాను మా భద్రాచలం నియోజకవర్గం అన్ని ప్రాంతముల కంటెఅన్ని సమస్యలలో చాలా వెనుకబడియున్నది స్వాతంత్ర్యము వచ్చి యిప్పటికి సుమారు 20 సంవత్సరములు పైన అయింది కాని భద్రాచలం క్షీణదశలోనే యున్నది గాని అభివృద్ధి దశలో లేదు ఇప్పటికైన ఆ ప్రాంతము యందున్న ఆ ఏజన్సీ ప్రజలందు దయఉంచి అభివృద్ధి కార్యక్రమములు నిర్మించగలందులకు ప్రభుత్వము వారికి మనవి చేయుచున్నాను.

1 మా భద్రాచలం డివిజన్‌లో మిర్చి, నాటుపొగాకు, బేరన్ పొగాకు, వరి వగైరా పంటలు ఎక్కువగా పండించుటకు నీటి సౌకర్యం ముఖ్యముగా అవసరము యుండును, గాన భద్రాచలం నుండి వెంకటాపురం మీదుగా వాజేడు వరకును భద్రాచలం నుండి కూనవరం మీదుగా ఎడ్డుగూడెం వరకు వ్యవసాయమునకు ఉపయోగపడుటకు దిగ్గరలో నున్న పాల్వంచ విద్యుచ్ఛక్తిని సరఫరా చేయించవలసినదిగా కోరుచున్నాను

2 భద్రాచలం డివిజన్‌లో ప్రయాణ సౌకర్యములు సరిగా లేనందున ఆరు మాసములు సౌకర్యములు యుండును ఆరు మాసములు వర్షములు కురియుటచేత వాగులలో వరదలు ఎక్కువగా ప్రవహించుట చేత అచ్చట ప్రజలకు ఇబ్బందులు కలుగును. గాన మా ఏజన్సీ ప్రజలందు అనుగ్రహించి రోడ్ల మీదుగా ప్రవహించే వాగులమీద వంతెనలు కట్టించి ప్రయాణ సౌకర్యములు కలిగించవలెనని మనవి చేయుచున్నాను

3. గిరిజనులకు పట్టాభూములు లేనందున గవర్నమెంటు వారు అప్పులు ఇచ్చుట లేదు. గాన నిరక్షరాస్యులగు బీద అమాయక గిరిజన రైతుల యందు దయ ఉంచి, వారి భూములను త్వరగా సర్వేచేయించి పట్టాలు ఇప్పించవలసినదిగా మనవి చేయుచున్నాను

4. ప్రభుత్వం వారు గిరిజన ప్రతి గ్రామమునకు వసతి స్కూళ్లు నిర్మించియున్నారు. చాలా సంతోషం కాని కొన్ని స్కూళ్లలో పిల్లలుంటే పంతుళ్లు యుండరు పంతుళ్లు యుంటే పిల్లలుండరు ఎందుచేతననగా పిల్లలు తల్లిదండ్రులు అమాయకులు గాను బీదవాళ్లు అగుట చేత తినుటకు తిండిలేక కట్టుటకు బట్టలు లేక చాలా ఇబ్బందులు పడుచు జీవితం గడుపుచూ యుంటారు గాన ప్రభుత్వం వారు సెంటర్లు చూచి వసతి నిర్మించి భోజనం, బట్టలు, పుస్తకములు వగైరా సమస్త ఖర్చులు ప్రభుత్వం వారే భరించే పద్ధతి మీద ఏర్పాట్లు చేసిన ఎడల అభివృద్ధి చెందగలదని ఆశించుచున్నాను

5. గిరిజనులు పూర్వము నుండి సేద్యం చేసి వరి, జొన్న, రాగి అరికె ... పంటలు పండించే భూములన్నియు ఫారెస్టు డిపార్టుమెంటువారు క్రొత్త రిజర్వు లైనులో కలిపినారు వర్షాకాలములో ఈ ప్రాంత గోదావరి వరదలు వల్ల పంటలు నష్టం ఈ ప్రాంత ఫారెస్టు క్రొత్త రిజర్వులైనుల వలన పంటలు నష్టం అగుటవలన గిరిజనులు చాలా ఇబ్బందులకు గురి అగుచున్నారు గాన బీద గిరిజన ప్రజల యందు ... క్రొత్త రిజర్వు లైనులు ఎత్తివేసి పాత రిజర్వు లైనులుంచవలసినదిగా కోరుచున్నాను

6. బస్సులు సౌకర్యములు (1) విజయవాడ (2) హైదరాబాదు (3) ఖమ్మం (4) కొవ్వూరు నుండి భద్రాచలం వరకు వచ్చు ఎక్స్‌ప్రెస్ బస్సులను (ఆర్ టి సి) చర్ల వరకు పొడిగించిన యెడల రాత్రి పడి ఉండకుండా ప్రయాణీకులకు ఇబ్బందులు లేక సౌకర్యముగా ఉండునని కోరుచున్నాను. భద్రాచలం నుండి వెంకటాపురం వరకు బస్సులను వెంకటాపురం నుండి వాజేడు వరకు కూడా బస్సు రూటు ఇప్పించవలసినదిగా కోరుచున్నాను

7. చర్ల తాలూకాకు ముఖ్యముగా గిరిజనులకు పలు సమయములలో వర్షములు లేక పంట తక్కువగా పండుచున్నది. ఈ కారణముతో పాటు మిర్చి ధర తగ్గుటచేత రైతులకు నష్టం కలుగుచున్నది. కనిష్ట ధర నిర్ణయించుకొని ఫుడ్ కార్పొరేషన్ వారు కొనుటకు ఉత్తర్వులు ఇవ్వవలెనని ప్రభుత్వం వారికి మనవి చేయుచున్నాను

Mr Chairman.– The House is adjourned to 8-30 a.m. tomorrow

(The House then adjourned till Half Past Eight of the clock on Saturday, the 24th February 1968)